
BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# Telugu English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

# Table of Contents

adhyaayamu 1 ....................4
adhyaayamu 2 ....................9
adhyaayamu 3 ....................15
adhyaayamu 4 ....................19
adhyaayamu 5 ....................24
adhyaayamu 6 ....................28
adhyaayamu 7 ....................38
adhyaayamu 8 ....................44
adhyaayamu 9 ....................49
adhyaayamu 10 ....................56
adhyaayamu 11 ....................61
adhyaayamu 12 ....................66
adhyaayamu 13 ....................71
adhyaayamu 14 ....................77
adhyaayamu 15 ....................81
adhyaayamu 16 ....................86
adhyaayamu 17 ....................91
adhyaayamu 18 ....................96
adhyaayamu 19 ....................104
adhyaayamu 20 ....................108
adhyaayamu 21 ....................117
adhyaayamu 22 ....................122
adhyaayamu 23 ....................126
adhyaayamu 24 ....................132
adhyaayamu 25 ....................139
adhyaayamu 26 ....................146
adhyaayamu 27 ....................152
adhyaayamu 28 ....................155
adhyaayamu 29 ....................162
adhyaayamu 30 ....................171


adhyaayamu 31 ....................178
adhyaayamu 32 ....................184
adhyaayamu 33 ....................192
adhyaayamu 34 ....................199
adhyaayamu 35 ....................208
adhyaayamu 36 ....................215

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 1

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2దిన 1:1 దావీదు కుమారుడైన సొలొమోను తన రాజ్యమందు స్థిరపరచబడగా అతని దేవుడైన యెహోవా అతనితో కూడ ఉండి అతనిని బహు ఘనుడైన రాజునుగా చేసెను.

2dina 1:1 daaveedu kumaaruDaina solomOnu tana raajyamaMdu sthiraparachabaDagaa atani daevuDaina yehOvaa atanitO kooDa uMDi atanini bahu ghanuDaina raajunugaa chaesenu.

2దిన 1:2 యెహోవా సేవకుడైన మోషే అరణ్యమందు చేయించిన దేవుని సమాజపు గుడారము గిబియోనునందుండెను గనుక

2dina 1:2 yehOvaa saevakuDaina mOshae araNyamaMdu chaeyiMchina daevuni samaajapu guDaaramu gibiyOnunaMduMDenu ganuka

2దిన 1:3 సొలొమోను సహస్రాధిపతులకును శతాధిపతులకును న్యాయాధిపతులకును ఇశ్రాయేలీయుల పితరుల యిండ్లకు పెద్దలైనవారికందరికిని, అనగా ఇశ్రాయేలీయులకందరికిని ఆజ్ఞ ఇయ్యగా సమాజకులందరును

2dina 1:3 solomOnu sahasraadhipatulakunu Sataadhipatulakunu nyaayaadhipatulakunu iSraayaeleeyula pitarula yiMDlaku peddalainavaarikaMdarikini, anagaa iSraayaeleeyulakaMdarikini aaj~na iyyagaa samaajakulaMdarunu

2దిన 1:4 సొలొమోనుతో కూడ కలసి గిబియోనునందుండు బలిపీఠము నొద్దకు పోయిరి; దావీదు దేవుని మందసమును కిర్యత్యారీమునుండి తెప్పించి యెరూషలేమునందు దానికొరకు గుడారమువేసి తాను సిద్ధపరచిన స్థలమున నుంచెను.

2dina 1:4 solomOnutO kooDa kalasi gibiyOnunaMduMDu balipeeThamu noddaku pOyiri; daaveedu daevuni maMdasamunu kiryatyaareemunuMDi teppiMchi yerooshalaemunaMdu daanikoraku guDaaramuvaesi taanu siddhaparachina sthalamuna nuMchenu.

2దిన 1:5 హూరు కుమారుడైన ఊరికి పుట్టిన బెసలేలు చేసిన యిత్తడి బలిపీఠము అక్కడ యెహోవా నివాసస్థలము ఎదుట ఉండగా సొలొమోనును సమాజపువారును దానియొద్ద విచారణ చేసిరి.

2dina 1:5 hooru kumaaruDaina ooriki puTTina besalaelu chaesina yittaDi balipeeThamu akkaDa yehOvaa nivaasasthalamu eduTa uMDagaa solomOnunu samaajapuvaarunu daaniyodda vichaaraNa chaesiri.

2దిన 1:6 సమాజపు గుడారము ముందర యెహోవా సన్నిధినుండి ఇత్తడి బలిపీఠము నొద్దకు సొలొమోను పోయి దానిమీద వెయ్యి దహనబలులను అర్పించెను.

2dina 1:6 samaajapu guDaaramu muMdara yehOvaa sannidhinuMDi ittaDi balipeeThamu noddaku solomOnu pOyi daanimeeda veyyi dahanabalulanu arpiMchenu.

2దిన 1:7 ఆ రాత్రియందు దేవుడు సొలొమోనునకు ప్రత్యక్షమై నేను నీకు ఏమి ఇయ్యగోరుదువో దాని అడుగుమని సెలవియ్యగా

2dina 1:7 aa raatriyaMdu daevuDu solomOnunaku pratyakshamai naenu neeku aemi iyyagOruduvO daani aDugumani selaviyyagaa

2దిన 1:8 సొలొమోను దేవునితో ఈలాగు మనవిచేసెను నీవు నా తండ్రియైన దావీదుయెడల బహుగా కృప చూపి అతని స్థానమందు నన్ను రాజుగా నియమించియున్నావు గనుక

2dina 1:8 solomOnu daevunitO eelaagu manavichaesenu neevu naa taMDriyaina daaveeduyeDala bahugaa kRpa choopi atani sthaanamaMdu nannu raajugaa niyamiMchiyunnaavu ganuka

2దిన 1:9 దేవా యెహోవా, నీవు నా తండ్రియైన దావీదునకు చేసిన వాగ్దానమును స్థిరపరచుము; నేల ధూళియంత విస్తారమైన జనులమీద నీవు నన్ను రాజుగా నియమించియున్నావు

2dina 1:9 daevaa yehOvaa, neevu naa taMDriyaina daaveedunaku chaesina vaagdaanamunu sthiraparachumu; naela dhooLiyaMta vistaaramaina janulameeda neevu nannu raajugaa niyamiMchiyunnaavu

2దిన 1:10 ఈ నీ గొప్ప జనమునకు న్యాయము తీర్చ శక్తిగలవాడెవడు? నేను ఈ జనులమధ్యను ఉండి కార్యములను చక్కపెట్టునట్లు తగిన జ్ఞానమును తెలివిని నాకు దయచేయుము.

2dina 1:10 ee nee goppa janamunaku nyaayamu teercha SaktigalavaaDevaDu? naenu ee janulamadhyanu uMDi kaaryamulanu chakkapeTTunaTlu tagina j~naanamunu telivini naaku dayachaeyumu.

2దిన 1:11 అందుకు దేవుడు సొలొమోనుతో ఈలాగు సెలవిచ్చెను నీవు ఈ ప్రకారము యోచించుకొని, ఐశ్వర్యమునైనను సొమ్మునైనను ఘనతనైనను నీ శత్రువుల ప్రాణమునైనను దీర్ఘాయువునైనను అడుగక, నేను నిన్ను వారిమీద రాజుగా నియమించిన నా జనులకు న్యాయము తీర్చుటకు తగిన జ్ఞానమును తెలివిని అడిగియున్నావు.

2dina 1:11 aMduku daevuDu solomOnutO eelaagu selavichchenu neevu ee prakaaramu yOchiMchukoni, aiSvaryamunainanu sommunainanu ghanatanainanu nee Satruvula praaNamunainanu deerghaayuvunainanu aDugaka, naenu ninnu vaarimeeda raajugaa niyamiMchina naa janulaku nyaayamu teerchuTaku tagina j~naanamunu telivini aDigiyunnaavu.

2దిన 1:12 కాబట్టి జ్ఞానమును తెలివియు నీకియ్యబడును, నీకన్న ముందుగానున్న రాజులకైనను నీ తరువాత వచ్చు రాజులకైనను కలుగని ఐశ్వర్యమును సొమ్మును ఘనతను నీకిచ్చెదను అని చెప్పెను.

2dina 1:12 kaabaTTi j~naanamunu teliviyu neekiyyabaDunu, neekanna muMdugaanunna raajulakainanu nee taruvaata vachchu raajulakainanu kalugani aiSvaryamunu sommunu ghanatanu neekichchedanu ani cheppenu.

2దిన 1:13 పిమ్మట సొలొమోను గిబియోనులోనుండు సమాజపు గుడారము ఎదుటనున్న బలిపీఠమును విడచి యెరూషలేమునకు వచ్చి ఇశ్రాయేలీయులను ఏలుచుండెను.

2dina 1:13 pimmaTa solomOnu gibiyOnulOnuMDu samaajapu guDaaramu eduTanunna balipeeThamunu viDachi yerooshalaemunaku vachchi iSraayaeleeyulanu aeluchuMDenu.

2దిన 1:14 సొలొమోను రథములను గుఱ్ఱపు రౌతులను సమకూర్చెను, వెయ్యిన్ని నాలుగువందలు రథములును పండ్రెండు వేల గుఱ్ఱపు రౌతులును అతనికి ఉండెను; వీరిలో కొందరిని అతడు రథములుండు పట్టణములలో ఉంచెను, కొందరిని తన రాజసన్నిధిని ఉండుటకు యెరూషలేములో ఉంచెను.

2dina 1:14 solomOnu rathamulanu gu~r~rapu rautulanu samakoorchenu, veyyinni naaluguvaMdalu rathamulunu paMDreMDu vaela gu~r~rapu rautulunu ataniki uMDenu; veerilO koMdarini ataDu rathamuluMDu paTTaNamulalO uMchenu, koMdarini tana raajasannidhini uMDuTaku yerooshalaemulO uMchenu.

2దిన 1:15 రాజు యెరూషలేమునందు వెండి బంగారములను రాళ్లంత విస్తారముగాను, సరళ మ్రానులను షెఫేల ప్రదేశముననున్న మేడిచెట్లంత విస్తారముగాను సమకూర్చెను.

2dina 1:15 raaju yerooshalaemunaMdu veMDi baMgaaramulanu raaLlaMta vistaaramugaanu, saraLa mraanulanu shephaela pradaeSamunanunna maeDicheTlaMta vistaaramugaanu samakoorchenu.

2దిన 1:16 సొలొమోనునకుండు గుఱ్ఱములు ఐగుప్తులోనుండి తేబడెను, రాజు వర్తకులు ఒక్కొక్క గుంపునకు నియామకమైన ధరనిచ్చి గుంపులు గుంపులుగా కొని తెప్పించిరి.

2dina 1:16 solomOnunakuMDu gu~r~ramulu aiguptulOnuMDi taebaDenu, raaju vartakulu okkokka guMpunaku niyaamakamaina dharanichchi guMpulu guMpulugaa koni teppiMchiri.

2దిన 1:17 వారు ఐగుప్తునుండి కొనితెచ్చిన రథమొకటింటికి ఆరువందల తులముల వెండియు గుఱ్ఱమొకటింటికి నూటఏబది తులముల వెండియు నిచ్చిరి; హిత్తీయుల రాజులందరికొరకును సిరియా రాజులకొరకును వారు ఆ ధరకే వాటిని తీసికొనిరి.


2dina 1:17 vaaru aiguptunuMDi konitechchina rathamokaTiMTiki aaruvaMdala tulamula veMDiyu gu~r~ramokaTiMTiki nooTaaebadi tulamula veMDiyu nichchiri; hitteeyula raajulaMdarikorakunu siriyaa raajulakorakunu vaaru aa dharakae vaaTini teesikoniri.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 2

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 2:1 సొలొమోను యెహోవా నామ ఘనతకొరకు ఒక మందిరమును తన రాజ్య ఘనతకొరకు ఒక నగరును కట్టవలెనని తీర్మానము చేసికొని

2dina 2:1 solomOnu yehOvaa naama ghanatakoraku oka maMdiramunu tana raajya ghanatakoraku oka nagarunu kaTTavalenani teermaanamu chaesikoni

2దిన 2:2 బరువులు మోయుటకు డెబ్బది వేలమందిని, కొండలమీద మ్రానులు కొట్టుటకు ఎనుబది వేలమందిని ఏర్పరచుకొని వీరిమీద మూడు వేల ఆరువందల మందిని అధిపతులుగా ఉంచెను.

2dina 2:2 baruvulu mOyuTaku Debbadi vaelamaMdini, koMDalameeda mraanulu koTTuTaku enubadi vaelamaMdini aerparachukoni veerimeeda mooDu vaela aaruvaMdala maMdini adhipatulugaa uMchenu.

2దిన 2:3 సొలొమోను తూరు రాజైన హీరాము నొద్దకు దూతలచేత ఈ వర్తమానము పంపెను నా తండ్రియైన దావీదు నివాసమునకై యొక నగరును కట్టతలచియుండగా నీవు అతనికి సరళ మ్రానులను సిద్ధముచేసి పంపించినట్లు నాకును దయచేసి పంపించుము.

2dina 2:3 solomOnu tooru raajaina heeraamu noddaku dootalachaeta ee vartamaanamu paMpenu naa taMDriyaina daaveedu nivaasamunakai yoka nagarunu kaTTatalachiyuMDagaa neevu ataniki saraLa mraanulanu siddhamuchaesi paMpiMchinaTlu naakunu dayachaesi paMpiMchumu.

2దిన 2:4 నా దేవుడైన యెహోవా సన్నిధిని సుగంధ వర్గములను ధూపము వేయుటకును సన్నిధి రొట్టెలను నిత్యము ఉంచుటకును, ఉదయ సాయంకాలములయందును, విశ్రాంతిదినములయందును, అమావాస్యలయందును, మా దేవుడైన యెహోవాకు ఏర్పాటైన ఉత్సవములయందును, ఇశ్రాయేలీయులు నిత్యమును అర్పింపవలసిన దహనబలులను అర్పించుటకును, ఆయన నామ ఘనతకొరకు మందిరమొకటి ఆయనకు ప్రతిష్ఠితము చేయబడునట్లుగా నేను కట్టించబోవుచున్నాను.

2dina 2:4 naa daevuDaina yehOvaa sannidhini sugaMdha vargamulanu dhoopamu vaeyuTakunu sannidhi roTTelanu nityamu uMchuTakunu, udaya saayaMkaalamulayaMdunu, viSraaMtidinamulayaMdunu, amaavaasyalayaMdunu, maa daevuDaina yehOvaaku aerpaaTaina utsavamulayaMdunu, iSraayaeleeyulu nityamunu arpiMpavalasina dahanabalulanu arpiMchuTakunu, aayana naama ghanatakoraku maMdiramokaTi aayanaku pratishThitamu chaeyabaDunaTlugaa naenu kaTTiMchabOvuchunnaanu.

2దిన 2:5 నేను కట్టించు మందిరము గొప్పదిగానుండును; మా దేవుడు సకలమైన దేవతలకంటె మహనీయుడు గనుక

2dina 2:5 naenu kaTTiMchu maMdiramu goppadigaanuMDunu; maa daevuDu sakalamaina daevatalakaMTe mahaneeyuDu ganuka

2దిన 2:6 ఆకాశములును మహాకాశములును ఆయనను పట్టజాలవు, ఆయనకు మందిరమును కట్టించుటకు చాలినవాడెవడు? ఆయన సన్నిధిని ఆయనకు మందిరమును కట్టించుటకైనను నేనేమాత్రపువాడను? ధూపము వేయుటకే నేను ఆయనకు మందిరమును కట్టదలచియున్నాను.

2dina 2:6 aakaaSamulunu mahaakaaSamulunu aayananu paTTajaalavu, aayanaku maMdiramunu kaTTiMchuTaku chaalinavaaDevaDu? aayana sannidhini aayanaku maMdiramunu kaTTiMchuTakainanu naenaemaatrapuvaaDanu? dhoopamu vaeyuTakae naenu aayanaku maMdiramunu kaTTadalachiyunnaanu.

2దిన 2:7 నా తండ్రియైన దావీదు నియమించి యూదాదేశములోను యెరూషలేములోను నాయొద్ద ఉంచిన ప్రజ్ఞగలవారికి సహాయకుడైయుండి, బంగారముతోను వెండితోను ఇత్తడితోను ఇనుముతోను ఊదా నూలుతోను ఎఱ్ఱ నూలుతోను నీలి నూలుతోను చేయు పనియును అన్ని విధముల చెక్కడపు పనియును నేర్చిన ప్రజ్ఞగల మనుష్యునొకని నాయొద్దకు పంపుము.

2dina 2:7 naa taMDriyaina daaveedu niyamiMchi yoodaadaeSamulOnu yerooshalaemulOnu naayodda uMchina praj~nagalavaariki sahaayakuDaiyuMDi, baMgaaramutOnu veMDitOnu ittaDitOnu inumutOnu oodaa noolutOnu e~r~ra noolutOnu neeli noolutOnu chaeyu paniyunu anni vidhamula chekkaDapu paniyunu naerchina praj~nagala manushyunokani naayoddaku paMpumu.

2దిన 2:8 మరియు లెబానోనునందు మ్రానులు కొట్టుటకు మీ పనివారు నేర్పుగలవారని నాకు తెలిసేయున్నది.

2dina 2:8 mariyu lebaanOnunaMdu mraanulu koTTuTaku mee panivaaru naerpugalavaarani naaku telisaeyunnadi.

2దిన 2:9 కాగా లెబానోనునుండి సరళమ్రానులను దేవదారుమ్రానులను చందనపుమ్రానులను నాకు పంపుము; నేను కట్టించబోవు మందిరము గొప్పదిగాను ఆశ్చర్యకరమైనదిగాను ఉండును గనుక నాకు మ్రానులు విస్తారముగా సిద్ధపరచుటకై నా పనివారు మీ పనివారితో కూడ పోవుదురు.

2dina 2:9 kaagaa lebaanOnunuMDi saraLamraanulanu daevadaarumraanulanu chaMdanapumraanulanu naaku paMpumu; naenu kaTTiMchabOvu maMdiramu goppadigaanu aaScharyakaramainadigaanu uMDunu ganuka naaku mraanulu vistaaramugaa siddhaparachuTakai naa panivaaru mee panivaaritO kooDa pOvuduru.

2దిన 2:10 మ్రానులు కొట్టు మీ పనివారికి నాలుగువందల గరిసెల దంచిన గోధుమలను ఎనిమిదివందల పుట్ల యవలను నూట నలువదిపుట్ల ద్రాక్షారసమును నూట నలువదిపుట్ల నూనెను ఇచ్చెదను.

2dina 2:10 mraanulu koTTu mee panivaariki naaluguvaMdala garisela daMchina gOdhumalanu enimidivaMdala puTla yavalanu nooTa naluvadipuTla draakshaarasamunu nooTa naluvadipuTla noonenu ichchedanu.

2దిన 2:11 అప్పుడు తూరు రాజైన హీరాము సొలొమోనునకు వ్రాసి పంపిన ఉత్తరమేమనగా యెహోవా తన జనమును స్నేహించి నిన్ను వారిమీద రాజుగా నియమించియున్నాడు.

2dina 2:11 appuDu tooru raajaina heeraamu solomOnunaku vraasi paMpina uttaramaemanagaa yehOvaa tana janamunu snaehiMchi ninnu vaarimeeda raajugaa niyamiMchiyunnaaDu.

2దిన 2:12 యెహోవా ఘనతకొరకు ఒక మందిరమును నీ రాజ్య ఘనతకొరకు ఒక నగరును కట్టించుటకు తగిన జ్ఞానమును తెలివియుగల బుద్ధిమంతుడైన కుమారుని రాజైన దావీదునకు దయచేసిన, భూమ్యాకాశములకు సృష్టికర్తయగు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా స్తుతినొందునుగాక.

2dina 2:12 yehOvaa ghanatakoraku oka maMdiramunu nee raajya ghanatakoraku oka nagarunu kaTTiMchuTaku tagina j~naanamunu teliviyugala buddhimaMtuDaina kumaaruni raajaina daaveedunaku dayachaesina, bhoomyaakaaSamulaku sRshTikartayagu iSraayaeleeyula daevuDaina yehOvaa stutinoMdunugaaka.

2దిన 2:13 తెలివియు వివేచనయుగల హూరాము అనునొక చురుకైన పనివానిని నేను నీయొద్దకు పంపుచున్నాను.

2dina 2:13 teliviyu vivaechanayugala hooraamu anunoka churukaina panivaanini naenu neeyoddaku paMpuchunnaanu.

2దిన 2:14 అతడు దాను వంశపురాలగు ఒక స్త్రీకి పుట్టినవాడు, వాని తండ్రి తూరు సంబంధమైనవాడు, అతడు బంగారముతోను వెండితోను ఇత్తడితోను ఇనుముతోను రాళ్లతోను మ్రానులతోను ఊదా నూలుతోను నీలి నూలుతోను సన్నపు నూలుతోను ఎఱ్ఱ నూలుతోను పనిచేయగల నేర్పరియైనవాడు. సకలవిధముల చెక్కడపు పనియందును మచ్చులు కల్పించుటయందును యుక్తికలిగి, నీ పనివారికిని నీతండ్రియైన దావీదు అను నా యేలినవాడు నియమించిన ఉపాయశాలులకును సహకారియై వాటన్నిటిని నిరూపించుటకు తగిన సామర్థ్యము గలవాడు.

2dina 2:14 ataDu daanu vaMSapuraalagu oka streeki puTTinavaaDu, vaani taMDri tooru saMbaMdhamainavaaDu, ataDu baMgaaramutOnu veMDitOnu ittaDitOnu inumutOnu raaLlatOnu mraanulatOnu oodaa noolutOnu neeli noolutOnu sannapu noolutOnu e~r~ra noolutOnu panichaeyagala naerpariyainavaaDu. sakalavidhamula chekkaDapu paniyaMdunu machchulu kalpiMchuTayaMdunu yuktikaligi, nee panivaarikini neetaMDriyaina daaveedu anu naa yaelinavaaDu niyamiMchina upaayaSaalulakunu sahakaariyai vaaTanniTini niroopiMchuTaku tagina saamarthyamu galavaaDu.

2దిన 2:15 ఇప్పుడు నా యేలినవాడు చెప్పియున్న గోధుమలను యవలను నూనెను ద్రాక్షారసమును నీ సేవకుల చేతికిచ్చి వారిని సాగనంపినయెడల

2dina 2:15 ippuDu naa yaelinavaaDu cheppiyunna gOdhumalanu yavalanu noonenu draakshaarasamunu nee saevakula chaetikichchi vaarini saaganaMpinayeDala

2దిన 2:16 మేము నీకు కావలసిన మ్రానులన్నియు లెబానోనునందు కొట్టించి వాటిని నీకొరకు సముద్రముమీద తెప్పలుగా యొప్పేకు కొనివచ్చెదము, తరువాత నీవు వాటిని యెరూషలేమునకు తెప్పించుకొనవచ్చును అని వ్రాసెను.

2dina 2:16 maemu neeku kaavalasina mraanulanniyu lebaanOnunaMdu koTTiMchi vaaTini neekoraku samudramumeeda teppalugaa yoppaeku konivachchedamu, taruvaata neevu vaaTini yerooshalaemunaku teppiMchukonavachchunu ani vraasenu.

2దిన 2:17 సొలొమోను తన తండ్రియైన దావీదు ఇశ్రాయేలు దేశమందుండిన అన్యజాతివారినందరిని, ఎన్నిక వేయించిన యెన్నిక ప్రకారము వారిని లెక్కింపగా వారు లక్ష యెనుబదిమూడువేల ఆరువందలమందియైరి.

2dina 2:17 solomOnu tana taMDriyaina daaveedu iSraayaelu daeSamaMduMDina anyajaativaarinaMdarini, ennika vaeyiMchina yennika prakaaramu vaarini lekkiMpagaa vaaru laksha yenubadimooDuvaela aaruvaMdalamaMdiyairi.

2దిన 2:18 వీరిలో బరువులు మోయుటకు డెబ్బది వేల మందిని పర్వతములందు మ్రానులు కొట్టుటకు ఎనుబది వేల మందిని, జనులమీద అధిపతులుగానుండి పనిచేయించుటకు మూడు వేల ఆరు వందల మందిని అతడు ఏర్పరచెను.


2dina 2:18 veerilO baruvulu mOyuTaku Debbadi vaela maMdini parvatamulaMdu mraanulu koTTuTaku enubadi vaela maMdini, janulameeda adhipatulugaanuMDi panichaeyiMchuTaku mooDu vaela aaru vaMdala maMdini ataDu aerparachenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 3

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 3:1 తరువాత సొలొమోను యెరూషలేములో తన తండ్రియైన దావీదునకు యెహోవా ప్రత్యక్షమైనప్పుడు మోరీయా పర్వతమందు దావీదు సిద్ధపరచిన స్థలమున యెబూసీయుడైన ఒర్నాను కళ్లమందు దావీదు ఏర్పరచిన స్థలమున యెహోవాకు ఒక మందిరమును కట్టనారంభించెను.

2dina 3:1 taruvaata solomOnu yerooshalaemulO tana taMDriyaina daaveedunaku yehOvaa pratyakshamainappuDu mOreeyaa parvatamaMdu daaveedu siddhaparachina sthalamuna yebooseeyuDaina ornaanu kaLlamaMdu daaveedu aerparachina sthalamuna yehOvaaku oka maMdiramunu kaTTanaaraMbhiMchenu.

2దిన 3:2 తన యేలుబడిలో నాలుగవ సంవత్సరము రెండవ నెల రెండవ దినమందు దాని కట్టనారంభించెను.

2dina 3:2 tana yaelubaDilO naalugava saMvatsaramu reMDava nela reMDava dinamaMdu daani kaTTanaaraMbhiMchenu.

2దిన 3:3 దేవుని మందిరమునకు సొలొమోను పునాదులు ఏర్పరచెను, పూర్వపు కొలల ప్రకారము పొడవు అరువది మూరలు, వెడల్పు ఇరువది మూరలు.

2dina 3:3 daevuni maMdiramunaku solomOnu punaadulu aerparachenu, poorvapu kolala prakaaramu poDavu aruvadi mooralu, veDalpu iruvadi mooralu.

2దిన 3:4 మందిరపు ముఖమంటపము మందిరపు పొడుగునుబట్టి యిరువది మూరలు వెడల్పు, నూట ఇరువది మూరలు ఎత్తు, దాని లోపలిభాగమును ప్రసశ్తమైన బంగారముతో అతడు పొదిగించెను.

2dina 3:4 maMdirapu mukhamaMTapamu maMdirapu poDugunubaTTi yiruvadi mooralu veDalpu, nooTa iruvadi mooralu ettu, daani lOpalibhaagamunu prasaStamaina baMgaaramutO ataDu podigiMchenu.

2దిన 3:5 మందిరపు పెద్ద గదిని దేవదారు పలకలతో కప్పి వాటిపైన మేలిమి బంగారమును పొదిగించి పైభాగమున ఖర్జూరపుచెట్లవంటి పనియు గొలుసులవంటి పనియు చెక్కించి

2dina 3:5 maMdirapu pedda gadini daevadaaru palakalatO kappi vaaTipaina maelimi baMgaaramunu podigiMchi paibhaagamuna kharjoorapucheTlavaMTi paniyu golusulavaMTi paniyu chekkiMchi

2దిన 3:6 ప్రశస్తమైన రత్నములతో దానిని అలంకరించెను. ఆ బంగారము పర్వయీమునుండి వచ్చినది.

2dina 3:6 praSastamaina ratnamulatO daanini alaMkariMchenu. aa baMgaaramu parvayeemunuMDi vachchinadi.

2దిన 3:7 మందిరపు దూలములను స్తంభములను దాని గోడలను దాని తలుపులను బంగారముతో పొదిగించి గోడలమీద కెరూబులను చెక్కించెను.

2dina 3:7 maMdirapu doolamulanu staMbhamulanu daani gODalanu daani talupulanu baMgaaramutO podigiMchi gODalameeda keroobulanu chekkiMchenu.

2దిన 3:8 మరియు అతడు పరిశుద్ధ స్థలమొకటి కట్టించెను; దాని పొడవు మందిరపు వెడల్పునుబట్టి యిరువది మూరలు, దాని వెడల్పు ఇరువది మూరలు, వెయ్యిన్ని రెండు వందల మణుగుల మేలిమి బంగారుతో అతడు దాని పొదిగించెను.

2dina 3:8 mariyu ataDu pariSuddha sthalamokaTi kaTTiMchenu; daani poDavu maMdirapu veDalpunubaTTi yiruvadi mooralu, daani veDalpu iruvadi mooralu, veyyinni reMDu vaMdala maNugula maelimi baMgaarutO ataDu daani podigiMchenu.

2దిన 3:9 మేకుల యెత్తు ఏబది తులముల బంగారు; మీదిగదులను బంగారముతో పొదిగించెను.

2dina 3:9 maekula yettu aebadi tulamula baMgaaru; meedigadulanu baMgaaramutO podigiMchenu.

2దిన 3:10 అతిపరిశుద్ధ స్థలమునందు చెక్కడపు పనిగల రెండు కెరూబులను చేయించి వాటిని బంగారుతో పొదిగించెను.

2dina 3:10 atipariSuddha sthalamunaMdu chekkaDapu panigala reMDu keroobulanu chaeyiMchi vaaTini baMgaarutO podigiMchenu.

2దిన 3:11 ఆ కెరూబుల రెక్కల పొడవు ఇరువది మూరలు,

2dina 3:11 aa keroobula rekkala poDavu iruvadi mooralu,

2దిన 3:12 ఒక్కొక్క రెక్క అయిదు మూరల పొడుగు, అది మందిరపు గోడకు తగులుచుండెను, రెండవది జతగానున్న కెరూబు రెక్కకు తగులుచుండెను.

2dina 3:12 okkokka rekka ayidu moorala poDugu, adi maMdirapu gODaku taguluchuMDenu, reMDavadi jatagaanunna keroobu rekkaku taguluchuMDenu.

2దిన 3:13 ఈ ప్రకారము చాచుకొనిన ఈ కెరూబుల రెక్కలు ఇరువది మూరలు వ్యాపించెను, కెరూబులు పాదములమీద నిలువబడెను, వాటి ముఖములు మందిరపు లోతట్టు తిరిగియుండెను.

2dina 3:13 ee prakaaramu chaachukonina ee keroobula rekkalu iruvadi mooralu vyaapiMchenu, keroobulu paadamulameeda niluvabaDenu, vaaTi mukhamulu maMdirapu lOtaTTu tirigiyuMDenu.

2దిన 3:14 అతడు నీలి నూలుతోను ఊదా నూలుతోను ఎఱ్ఱ నూలుతోను సన్నపు నారనూలుతోను ఒక తెరను చేయించి దానిమీద కెరూబులను కుట్టించెను.

2dina 3:14 ataDu neeli noolutOnu oodaa noolutOnu e~r~ra noolutOnu sannapu naaranoolutOnu oka teranu chaeyiMchi daanimeeda keroobulanu kuTTiMchenu.

2దిన 3:15 ఇదియు గాక మందిరము ముందర ఉండుటకై ముప్పదియయిదు మూరల యెత్తుగల రెండు స్తంభములను వాటిమీదికి అయిదు మూరల యెత్తుగల పీటలను చేయించెను.

2dina 3:15 idiyu gaaka maMdiramu muMdara uMDuTakai muppadiyayidu moorala yettugala reMDu staMbhamulanu vaaTimeediki ayidu moorala yettugala peeTalanu chaeyiMchenu.

2దిన 3:16 గర్భాలయమునందు చేసినట్టు గొలుసు పని చేయించి, స్తంభముల పైభాగమున దాని ఉంచి, నూరు దానిమ్మపండ్లను చేయించి ఆ గొలుసు పనిమీద తగిలించెను.

2dina 3:16 garbhaalayamunaMdu chaesinaTTu golusu pani chaeyiMchi, staMbhamula paibhaagamuna daani uMchi, nooru daanimmapaMDlanu chaeyiMchi aa golusu panimeeda tagiliMchenu.

2దిన 3:17 ఆ రెండు స్థంభములను దేవాలయము ఎదుట కుడితట్టున ఒకటియు ఎడమతట్టున ఒకటియు నిలువబెట్టించి, కుడితట్టు దానికి యాకీను అనియు, ఎడమతట్టు దానికి బోయజు అనియు పేళ్లు పెట్టెను.


2dina 3:17 aa reMDu sthaMbhamulanu daevaalayamu eduTa kuDitaTTuna okaTiyu eDamataTTuna okaTiyu niluvabeTTiMchi, kuDitaTTu daaniki yaakeenu aniyu, eDamataTTu daaniki bOyaju aniyu paeLlu peTTenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 4

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 4:1 అతడు ఇరువది మూరలు పొడవును ఇరువది మూరలు వెడల్పును పది మూరలు ఎత్తునుగల యొక యిత్తడి బలిపీఠ మును చేయించెను.

2dina 4:1 ataDu iruvadi mooralu poDavunu iruvadi mooralu veDalpunu padi mooralu ettunugala yoka yittaDi balipeeTha munu chaeyiMchenu.

2దిన 4:2 పోతపోసిన సముద్రపు తొట్టి యొకటి చేయించెను, అది యీ యంచుకు ఆ యంచుకు పది మూరల యెడము గలది; దానియెత్తు అయిదు మూరలు, దాని కైవారము ముప్పది మూరలు,

2dina 4:2 pOtapOsina samudrapu toTTi yokaTi chaeyiMchenu, adi yee yaMchuku aa yaMchuku padi moorala yeDamu galadi; daaniyettu ayidu mooralu, daani kaivaaramu muppadi mooralu,

2దిన 4:3 దాని క్రిందితట్టున ఎద్దులు రూపింపబడియుండెను, అవి ఒక్కొక్క మూరకు పదేసియుండెను, అవి ఆ సముద్రపు తొట్టిని ఆవరించెను; ఎద్దులు రెండు వరుసలు తీరియుండెను, అవి తొట్టితోకూడనే పోతపోయబడెను.

2dina 4:3 daani kriMditaTTuna eddulu roopiMpabaDiyuMDenu, avi okkokka mooraku padaesiyuMDenu, avi aa samudrapu toTTini aavariMchenu; eddulu reMDu varusalu teeriyuMDenu, avi toTTitOkooDanae pOtapOyabaDenu.

2దిన 4:4 అది పంద్రెండు ఎద్దులమీద నిలువబడెను, మూడు ఎద్దులు ఉత్తరపుతట్టు మూడు పడమటితట్టు మూడు దక్షిణపుతట్టు మూడు తూర్పుతట్టు చూచుచుండెను. సముద్రపు తొట్టి వాటిపై నుంచబడెను, వాటి వెనుకటి పార్శ్వములన్నియు లోపలికి తిరిగియుండెను.

2dina 4:4 adi paMDreMDu eddulameeda niluvabaDenu, mooDu eddulu uttaraputaTTu mooDu paDamaTitaTTu mooDu dakshiNaputaTTu mooDu toorputaTTu choochuchuMDenu. samudrapu toTTi vaaTipai nuMchabaDenu, vaaTi venukaTi paarSvamulanniyu lOpaliki tirigiyuMDenu.

2దిన 4:5 అది బెత్తెడు దళముగలది, దాని అంచు గిన్నెయంచువంటిదై తామర పుష్పములు తేల్చబడియుండెను; అది ముప్పది పుట్ల నీళ్లు పట్టును.

2dina 4:5 adi betteDu daLamugaladi, daani aMchu ginneyaMchuvaMTidai taamara pushpamulu taelchabaDiyuMDenu; adi muppadi puTla neeLlu paTTunu.

2దిన 4:6 మరియు దహనబలులుగా అర్పించువాటిని కడుగుటకై కుడి తట్టుకు అయిదును ఎడమ తట్టుకు అయిదును పది స్నానపు గంగాళములను చేయించెను; సముద్రమువంటి తొట్టియందు యాజకులు మాత్రము స్నానము చేయుదురు.

2dina 4:6 mariyu dahanabalulugaa arpiMchuvaaTini kaDuguTakai kuDi taTTuku ayidunu eDama taTTuku ayidunu padi snaanapu gaMgaaLamulanu chaeyiMchenu; samudramuvaMTi toTTiyaMdu yaajakulu maatramu snaanamu chaeyuduru.

2దిన 4:7 మరియు వాటినిగూర్చిన విధి ననుసరించి పది బంగారపు దీపస్తంభములను చేయించి, దేవాలయమందు కుడి తట్టున అయిదును ఎడమ తట్టున అయిదును ఉంచెను.

2dina 4:7 mariyu vaaTinigoorchina vidhi nanusariMchi padi baMgaarapu deepastaMbhamulanu chaeyiMchi, daevaalayamaMdu kuDi taTTuna ayidunu eDama taTTuna ayidunu uMchenu.

2దిన 4:8 పది బల్లలను చేయించి దేవాలయమందు కుడి తట్టున అయిదును ఎడమ తట్టున అయిదును ఉంచెను; నూరు బంగారపు తొట్లను చేయించెను.

2dina 4:8 padi ballalanu chaeyiMchi daevaalayamaMdu kuDi taTTuna ayidunu eDama taTTuna ayidunu uMchenu; nooru baMgaarapu toTlanu chaeyiMchenu.

2దిన 4:9 అతడు యాజకుల ఆవరణమును పెద్ద ఆవరణమును దీనికి వాకిండ్లను చేయించి దీని తలుపులను ఇత్తడితో పొదిగించెను.

2dina 4:9 ataDu yaajakula aavaraNamunu pedda aavaraNamunu deeniki vaakiMDlanu chaeyiMchi deeni talupulanu ittaDitO podigiMchenu.

2దిన 4:10 సముద్రపు తొట్టిని తూర్పుతట్టున కుడిపార్శ్వమందు దక్షిణ ముఖముగా ఉంచెను.

2dina 4:10 samudrapu toTTini toorputaTTuna kuDipaarSvamaMdu dakshiNa mukhamugaa uMchenu.

2దిన 4:11 హూరాము పాత్రలను బూడిదెనెత్తు చిప్పకోలలను తొట్లను చేసెను; రాజైన సొలొమోను ఆజ్ఞప్రకారము దేవుని మందిరమునకు చేయవలసిన పనియంతయు హూరాము సమాప్తిచేసెను.

2dina 4:11 hooraamu paatralanu booDidenettu chippakOlalanu toTlanu chaesenu; raajaina solomOnu aaj~naprakaaramu daevuni maMdiramunaku chaeyavalasina paniyaMtayu hooraamu samaaptichaesenu.

2దిన 4:12 దాని వివరమేమనగా, రెండు స్తంభములు, వాటి పళ్లెములు, వాటి పైభాగమునకు చేసిన పీటలు, వీటి పళ్లెములు, ఆ స్తంభముల శీర్షముల రెండు పళ్లెములను కప్పుటకైన రెండు అల్లికలు,

2dina 4:12 daani vivaramaemanagaa, reMDu staMbhamulu, vaaTi paLlemulu, vaaTi paibhaagamunaku chaesina peeTalu, veeTi paLlemulu, aa staMbhamula Seershamula reMDu paLlemulanu kappuTakaina reMDu allikalu,

2దిన 4:13 ఆ స్తంభముల శీర్షముల రెండు పళ్లెములను కప్పునట్టి అల్లిక, అల్లికకు రెండేసి వరుసలుగా చేయబడిన నాలుగు వందల దానిమ్మపండ్లు.

2dina 4:13 aa staMbhamula Seershamula reMDu paLlemulanu kappunaTTi allika, allikaku reMDaesi varusalugaa chaeyabaDina naalugu vaMdala daanimmapaMDlu.

2దిన 4:14 మట్లు, మట్లమీదనుండు తొట్లు,

2dina 4:14 maTlu, maTlameedanuMDu toTlu,

2దిన 4:15 సముద్రపుతొట్టి దాని క్రిందనుండు పండ్రెండు ఎద్దులు,

2dina 4:15 samudraputoTTi daani kriMdanuMDu paMDreMDu eddulu,

2దిన 4:16 పాత్రలు, బూడిదెనెత్తు చిప్పకోలలు, ముండ్లకొంకులు మొదలైన ఉపకరణములు. వీటిని హూరాము రాజైన సొలొమోను ఆజ్ఞ ప్రకారము యెహోవా మందిరముకొరకు మంచి వన్నెగల యిత్తడితో చేసెను.

2dina 4:16 paatralu, booDidenettu chippakOlalu, muMDlakoMkulu modalaina upakaraNamulu. veeTini hooraamu raajaina solomOnu aaj~na prakaaramu yehOvaa maMdiramukoraku maMchi vannegala yittaDitO chaesenu.

2దిన 4:17 యొర్దాను మైదానమందు సుక్కోతునకును జెరేదాతాకును మధ్యను జిగటమంటి భూమియందు రాజు వాటిని పోత పోయించెను.

2dina 4:17 yordaanu maidaanamaMdu sukkOtunakunu jeraedaataakunu madhyanu jigaTamaMTi bhoomiyaMdu raaju vaaTini pOta pOyiMchenu.

2దిన 4:18 ఎత్తు చూడలేనంత యిత్తడి తనయొద్ద నుండగా సొలొమోను ఈ ఉపకరణములన్నిటిని బహు విస్తారముగా చేయించెను.

2dina 4:18 ettu chooDalaenaMta yittaDi tanayodda nuMDagaa solomOnu ee upakaraNamulanniTini bahu vistaaramugaa chaeyiMchenu.

2దిన 4:19 దేవుని మందిరమునకు కావలసిన ఉపకరణములన్నిటిని బంగారపు పీఠమును సన్నిధి రొట్టెలు ఉంచు బల్లలను,

2dina 4:19 daevuni maMdiramunaku kaavalasina upakaraNamulanniTini baMgaarapu peeThamunu sannidhi roTTelu uMchu ballalanu,

2దిన 4:20 వాటినిగూర్చిన విధిప్రకారము గర్భాలయము ఎదుట వెలుగుచుండుటకై ప్రశస్తమైన బంగారపు దీపస్తంభములను,

2dina 4:20 vaaTinigoorchina vidhiprakaaramu garbhaalayamu eduTa veluguchuMDuTakai praSastamaina baMgaarapu deepastaMbhamulanu,

2దిన 4:21 పుష్పములను ప్రమిదెలను కత్తెరలను కారులను తొట్లను గిన్నెలను ధూపకలశములను సొలొమోను మేలిమి బంగారముతో చేయించెను.

2dina 4:21 pushpamulanu pramidelanu katteralanu kaarulanu toTlanu ginnelanu dhoopakalaSamulanu solomOnu maelimi baMgaaramutO chaeyiMchenu.

2దిన 4:22 మరియు మందిరద్వారము లోపలి తలుపులును అతి పరిశుద్ధ స్థలముయొక్క లోపలి తలుపులును దేవాలయపు తలుపులును అన్నియు బంగారముతో చేయబడెను.


2dina 4:22 mariyu maMdiradvaaramu lOpali talupulunu ati pariSuddha sthalamuyokka lOpali talupulunu daevaalayapu talupulunu anniyu baMgaaramutO chaeyabaDenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 5

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 5:1 సొలొమోను యెహోవా మందిరమునకు తాను చేసిన పనియంతయు సమాప్తముచేసి, తన తండ్రియైన దావీదు ప్రతిష్ఠించిన వెండిని బంగారమును ఉపకరణములన్నిటిని దేవుని మందిరపు బొక్కసములలో చేర్చెను.

2dina 5:1 solomOnu yehOvaa maMdiramunaku taanu chaesina paniyaMtayu samaaptamuchaesi, tana taMDriyaina daaveedu pratishThiMchina veMDini baMgaaramunu upakaraNamulanniTini daevuni maMdirapu bokkasamulalO chaerchenu.

2దిన 5:2 తరువాత యెహోవా నిబంధన మందసమును సీయోను అను దావీదు పురమునుండి తీసికొనివచ్చుటకై సొలొమోను ఇశ్రాయేలీయుల పెద్దలను ఇశ్రాయేలీయుల వంశములకు అధికారులగు గోత్రముల పెద్దలనందరిని యెరూషలేమునందు సమకూర్చెను.

2dina 5:2 taruvaata yehOvaa nibaMdhana maMdasamunu seeyOnu anu daaveedu puramunuMDi teesikonivachchuTakai solomOnu iSraayaeleeyula peddalanu iSraayaeleeyula vaMSamulaku adhikaarulagu gOtramula peddalanaMdarini yerooshalaemunaMdu samakoorchenu.

2దిన 5:3 ఏడవ నెలను పండుగ జరుగుకాలమున ఇశ్రాయేలీయులందరును రాజునొద్దకు వచ్చిరి.

2dina 5:3 aeDava nelanu paMDuga jarugukaalamuna iSraayaeleeyulaMdarunu raajunoddaku vachchiri.

2దిన 5:4 ఇశ్రాయేలీయుల పెద్దలందరును వచ్చిన తరువాత లేవీయులు మందసమును ఎత్తుకొనిరి

2dina 5:4 iSraayaeleeyula peddalaMdarunu vachchina taruvaata laeveeyulu maMdasamunu ettukoniri

2దిన 5:5 రాజైన సొలొమోనును ఇశ్రాయేలీయుల సమాజకులందరును సమకూడి, లెక్కింప శక్యముకాని గొఱ్ఱలను పశువులను బలిగా అర్పించిరి.

2dina 5:5 raajaina solomOnunu iSraayaeleeyula samaajakulaMdarunu samakooDi, lekkiMpa Sakyamukaani go~r~ralanu paSuvulanu baligaa arpiMchiri.

2దిన 5:6 లేవీయులును యాజకులును మందసమును సమాజపు గుడారమును గుడారమందుండు ప్రతిష్ఠితములగు ఉపకరణములన్నిటిని తీసికొనివచ్చిరి.

2dina 5:6 laeveeyulunu yaajakulunu maMdasamunu samaajapu guDaaramunu guDaaramaMduMDu pratishThitamulagu upakaraNamulanniTini teesikonivachchiri.

2దిన 5:7 మరియు యాజకులు యెహోవా నిబంధన మందసమును తీసికొని గర్భాలయమగు అతి పరిశుద్ధస్థలమందు కెరూబుల రెక్కలక్రింద దానిని ఉంచిరి.

2dina 5:7 mariyu yaajakulu yehOvaa nibaMdhana maMdasamunu teesikoni garbhaalayamagu ati pariSuddhasthalamaMdu keroobula rekkalakriMda daanini uMchiri.

2దిన 5:8 మందసముండు స్థలమునకు మీదుగా కెరూబులు తమ రెండు రెక్కలను చాచుకొని మందసమును దాని దండెలను కమ్మెను.

2dina 5:8 maMdasamuMDu sthalamunaku meedugaa keroobulu tama reMDu rekkalanu chaachukoni maMdasamunu daani daMDelanu kammenu.

2దిన 5:9 వాటి కొనలు గర్భాలయము ఎదుట కనబడునంత పొడవుగా ఆ దండెలుంచబడెను గాని అవి బయటికి కనబడలేదు. నేటి వరకు అవి అచ్చటనే యున్నవి.

2dina 5:9 vaaTi konalu garbhaalayamu eduTa kanabaDunaMta poDavugaa aa daMDeluMchabaDenu gaani avi bayaTiki kanabaDalaedu. naeTi varaku avi achchaTanae yunnavi.

2దిన 5:10 ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి బయలువెళ్లిన తరువాత యెహోవా హోరేబునందు వారితో నిబంధన చేసినప్పుడు మోషే ఆ మందసమునందు ఉంచిన రెండు రాతిపలకలు తప్ప దానియందు మరేమియు లేదు.

2dina 5:10 iSraayaeleeyulu aiguptulOnuMDi bayaluveLlina taruvaata yehOvaa hOraebunaMdu vaaritO nibaMdhana chaesinappuDu mOshae aa maMdasamunaMdu uMchina reMDu raatipalakalu tappa daaniyaMdu maraemiyu laedu.

2దిన 5:11 యాజకులు పరిశుద్ధస్థలమునుండి బయలుదేరి వచ్చినప్పుడు అచ్చట కూడియున్న యాజకులందరును తమ వంతులు చూడకుండ తమ్మును తాము ప్రతిష్ఠించుకొనిరి.

2dina 5:11 yaajakulu pariSuddhasthalamunuMDi bayaludaeri vachchinappuDu achchaTa kooDiyunna yaajakulaMdarunu tama vaMtulu chooDakuMDa tammunu taamu pratishThiMchukoniri.

2దిన 5:12 ఆసాపు హేమాను యెదూతూనుల సంబంధమైనవారును, వారి కుమారులకును సహోదరులకును సంబంధికులగు పాటకులైన లేవీయులందరును, సన్నపు నారవస్త్రములను

ధరించుకొని తాళములను తంబురలను సితారాలనుచేత పట్టుకొని బలిపీఠమునకు తూర్పుతట్టున నిలిచిరి,

2dina 5:12 aasaapu haemaanu yedootoonula saMbaMdhamainavaarunu, vaari kumaarulakunu sahOdarulakunu saMbaMdhikulagu paaTakulaina laeveeyulaMdarunu, sannapu naaravastramulanu dhariMchukoni taaLamulanu taMburalanu sitaaraalanuchaeta paTTukoni balipeeThamunaku toorputaTTuna nilichiri,

2దిన 5:13 వారితో కూడ బూరలు ఊదు యాజకులు నూట ఇరువదిమంది నిలిచిరి; బూరలు ఊదువారును పాటకులును ఏక స్వరముతో యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు గానము చేయగా యాజకులు పరిశుద్ధస్థలములోనుండి బయలువెళ్లి, ఆ బూరలతోను తాళములతోను వాద్యములతోను కలిసి స్వరమెత్తి యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండునని స్తోత్రము చేసిరి.

2dina 5:13 vaaritO kooDa booralu oodu yaajakulu nooTa iruvadimaMdi nilichiri; booralu ooduvaarunu paaTakulunu aeka svaramutO yehOvaaku kRtaj~nataastutulu chelliMchuchu gaanamu chaeyagaa yaajakulu pariSuddhasthalamulOnuMDi bayaluveLli, aa booralatOnu taaLamulatOnu vaadyamulatOnu kalisi svarametti yehOvaa dayaaLuDu, aayana kRpa niraMtaramuMDunani stOtramu chaesiri.

2దిన 5:14 అప్పుడొక మేఘము యెహోవా మందిరము నిండ నిండెను; యెహోవా తేజస్సుతో దేవుని మందిరము నిండుకొనగా సేవ చేయుటకు యాజకులు ఆ మేఘమున్నచోట నిలువలేకపోయిరి.


2dina 5:14 appuDoka maeghamu yehOvaa maMdiramu niMDa niMDenu; yehOvaa taejassutO daevuni maMdiramu niMDukonagaa saeva chaeyuTaku yaajakulu aa maeghamunnachOTa niluvalaekapOyiri.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 6

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 6:1 అప్పుడు సొలొమోను ఈలాగు ప్రకటన చేసెను గాఢాంధకారమందు నేను నివాసము చేయుదునని యెహోవా సెలవిచ్చియున్నాడు.

2dina 6:1 appuDu solomOnu eelaagu prakaTana chaesenu gaaDhaaMdhakaaramaMdu naenu nivaasamu chaeyudunani yehOvaa selavichchiyunnaaDu.

2దిన 6:2 నీవు నిత్యము కాపురముండుటకై నిత్యనివాసస్థలముగా నేనొక ఘనమైన మందిరమును నీకు కట్టించియున్నాను అని చెప్పి

2dina 6:2 neevu nityamu kaapuramuMDuTakai nityanivaasasthalamugaa naenoka ghanamaina maMdiramunu neeku kaTTiMchiyunnaanu ani cheppi

2దిన 6:3 రాజు తన ముఖము ప్రజలతట్టు త్రిప్పుకొని ఇశ్రాయేలీయుల సమాజకులందరును నిలుచుచుండగా వారిని దీవించెను.

2dina 6:3 raaju tana mukhamu prajalataTTu trippukoni iSraayaeleeyula samaajakulaMdarunu niluchuchuMDagaa vaarini deeviMchenu.

2దిన 6:4 మరియు రాజు ఇట్లు ప్రకటన చేసెను నా తండ్రియైన దావీదునకు మాట యిచ్చి, తానే స్వయముగా నెరవేర్చిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు స్తోత్రము కలుగునుగాక.

2dina 6:4 mariyu raaju iTlu prakaTana chaesenu naa taMDriyaina daaveedunaku maaTa yichchi, taanae svayamugaa neravaerchina iSraayaeleeyula daevuDaina yehOvaaku stOtramu kalugunugaaka.

2దిన 6:5 ఆయన సెలవిచ్చినదేమనగా నేను నా జనులను ఐగుప్తు దేశములోనుండి రప్పించిన దినము మొదలుకొని నా నామముండుటకై యొక మందిరమును కట్టింపవలెనని నేను ఇశ్రాయేలీయుల గోత్రస్థానములలో ఏ పట్టణమునైనను కోరుకొనలేదు, నా జనులైన ఇశ్రాయేలీయులమీద అధిపతిగానుండుటకై యే మనుష్యునియైనను నేను నియమింపలేదు.

2dina 6:5 aayana selavichchinadaemanagaa naenu naa janulanu aiguptu daeSamulOnuMDi rappiMchina dinamu modalukoni naa naamamuMDuTakai yoka maMdiramunu kaTTiMpavalenani naenu iSraayaeleeyula gOtrasthaanamulalO ae paTTaNamunainanu kOrukonalaedu, naa janulaina iSraayaeleeyulameeda adhipatigaanuMDuTakai yae manushyuniyainanu naenu niyamiMpalaedu.

2దిన 6:6 ఇప్పుడు నా నామముండుటకై యెరూషలేమును కోరుకొంటిని, నా జనులైన ఇశ్రాయేలీయులమీద అధిపతిగానుండుటకై దావీదును కోరుకొంటిని.

2dina 6:6 ippuDu naa naamamuMDuTakai yerooshalaemunu kOrukoMTini, naa janulaina iSraayaeleeyulameeda adhipatigaanuMDuTakai daaveedunu kOrukoMTini.

2దిన 6:7 ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నామ ఘనతకొరకు ఒక మందిరమును కట్టింపవలెనని నా తండ్రియైన దావీదు మనోభిలాష గలవాడాయెను.

2dina 6:7 iSraayaeleeyula daevuDaina yehOvaa naama ghanatakoraku oka maMdiramunu kaTTiMpavalenani naa taMDriyaina daaveedu manObhilaasha galavaaDaayenu.

2దిన 6:8 అయితే యెహోవా నా తండ్రియైన దావీదుతో సెలవిచ్చినదేమనగా నా నామ ఘనతకొరకు మందిరమును కట్టింపవలెనని నీవు ఉద్దేశించిన యుద్దేశము మంచిదే గాని

2dina 6:8 ayitae yehOvaa naa taMDriyaina daaveedutO selavichchinadaemanagaa naa naama ghanatakoraku maMdiramunu kaTTiMpavalenani neevu uddaeSiMchina yuddaeSamu maMchidae gaani

2దిన 6:9 నీవు ఆ మందిరమును కట్టరాదు, నీకు పుట్టబోవు నీ కుమారుడే నా నామమునకు ఆ మందిరమును కట్టును.

2dina 6:9 neevu aa maMdiramunu kaTTaraadu, neeku puTTabOvu nee kumaaruDae naa naamamunaku aa maMdiramunu kaTTunu.

2దిన 6:10 అప్పుడు తాను అట్లు చెప్పియున్న మాటను యెహోవా ఇప్పుడు నెరవేర్చియున్నాడు, యెహోవా సెలవు ప్రకారము నేను నా తండ్రియైన దావీదునకు ప్రతిగా రాజునై ఇశ్రాయేలీయుల రాజాసనమందు కూర్చుండి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు మందిరమును కట్టించి

2dina 6:10 appuDu taanu aTlu cheppiyunna maaTanu yehOvaa ippuDu neravaerchiyunnaaDu, yehOvaa selavu prakaaramu naenu naa taMDriyaina daaveedunaku pratigaa raajunai iSraayaeleeyula raajaasanamaMdu koorchuMDi iSraayaeleeyula daevuDaina yehOvaaku maMdiramunu kaTTiMchi

2దిన 6:11 యెహోవా ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనకు గురుతైన మందసమును దానియందు ఉంచితినని చెప్పి

2dina 6:11 yehOvaa iSraayaeleeyulatO chaesina nibaMdhanaku gurutaina maMdasamunu daaniyaMdu uMchitinani cheppi

2దిన 6:12 ఇశ్రాయేలీయులందరు సమాజముగా కూడి చూచుచుండగా యెహోవా బలిపీఠము ఎదుట నిలిచి తన చేతులు చాపి ప్రార్థన చేసెను.

2dina 6:12 iSraayaeleeyulaMdaru samaajamugaa kooDi choochuchuMDagaa yehOvaa balipeeThamu eduTa nilichi tana chaetulu chaapi praarthana chaesenu.

2దిన 6:13 తాను చేయించిన అయిదు మూరల పొడవును అయిదు మూరల వెడల్పును మూడు మూరల యెత్తునుగల యిత్తడి చప్పరమును ముంగిటి ఆవరణమునందుంచి, దానిమీద నిలిచియుండి, సమాజముగా కూడియున్న ఇశ్రాయేలీయులందరి యెదుటను మోకాళ్లూని, చేతులు ఆకాశమువైపు చాపి సొలొమోను ఇట్లని ప్రార్థన చేసెను.

2dina 6:13 taanu chaeyiMchina ayidu moorala poDavunu ayidu moorala veDalpunu mooDu moorala yettunugala yittaDi chapparamunu muMgiTi aavaraNamunaMduMchi, daanimeeda nilichiyuMDi, samaajamugaa kooDiyunna iSraayaeleeyulaMdari yeduTanu mOkaaLlooni, chaetulu aakaaSamuvaipu chaapi solomOnu iTlani praarthana chaesenu.

2దిన 6:14 యెహోవా ఇశ్రాయేలీయుల దేవా, హృదయపూర్వకముగా నిన్ను అనుసరించు నీ భక్తులకు నిబంధనను నెరవేర్చుచు కృపను చూపుచునుండు నీవంటి దేవుడు ఆకాశమందైనను భూమియందైనను లేడు.

2dina 6:14 yehOvaa iSraayaeleeyula daevaa, hRdayapoorvakamugaa ninnu anusariMchu nee bhaktulaku nibaMdhananu neravaerchuchu kRpanu choopuchunuMDu neevaMTi daevuDu aakaaSamaMdainanu bhoomiyaMdainanu laeDu.

2దిన 6:15 నీ సేవకుడైన దావీదు అను నా తండ్రితో నీవు సెలవిచ్చినమాట నెరవేర్చియున్నావు; నీవు వాగ్దానముచేసి యీ దినమున కనబడుచున్నట్టుగా దానిని నెరవేర్చియున్నావు.

2dina 6:15 nee saevakuDaina daaveedu anu naa taMDritO neevu selavichchinamaaTa neravaerchiyunnaavu; neevu vaagdaanamuchaesi yee dinamuna kanabaDuchunnaTTugaa daanini neravaerchiyunnaavu.

2దిన 6:16 నీవు నాముందర నడచినట్లుగా నీ కుమారులును తమ ప్రవర్తన కాపాడుకొని, నా ధర్మశాస్త్రముచొప్పున నడచినయెడల ఇశ్రాయేలీయుల సింహాసనముమీద కూర్చుండువాడు నా యెదుట నీకుండకపోడని నీవు నీ సేవకుడైన దావీదు అను నా తండ్రితో సెలవిచ్చినమాట, ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, దయచేసి నెరవేర్చుము.

2dina 6:16 neevu naamuMdara naDachinaTlugaa nee kumaarulunu tama pravartana kaapaaDukoni, naa dharmaSaastramuchoppuna naDachinayeDala iSraayaeleeyula siMhaasanamumeeda koorchuMDuvaaDu naa yeduTa neekuMDakapODani neevu nee saevakuDaina daaveedu anu naa taMDritO selavichchinamaaTa, iSraayaeleeyula daevaa yehOvaa, dayachaesi neravaerchumu.

2దిన 6:17 ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, నీవు నీ సేవకుడైన దావీదుతో సెలవిచ్చిన మాట ఇప్పుడు స్థిరమవును గాక.

2dina 6:17 iSraayaeleeyula daevaa yehOvaa, neevu nee saevakuDaina daaveedutO selavichchina maaTa ippuDu sthiramavunu gaaka.

2దిన 6:18 మనుష్యులతో కలిసి దేవుడు భూమియందు నివాసము చేయునా? ఆకాశమును మహాకాశమును నిన్ను పట్టచాలవే; నేను కట్టిన యీ మందిరము నిన్ను పట్టునా?

2dina 6:18 manushyulatO kalisi daevuDu bhoomiyaMdu nivaasamu chaeyunaa? aakaaSamunu mahaakaaSamunu ninnu paTTachaalavae; naenu kaTTina yee maMdiramu ninnu paTTunaa?

2దిన 6:19 దేవా యెహోవా, నీ సేవకుడు నీ సన్నిధిని చేయు ప్రార్థనయందును విన్నపమునందును లక్ష్యముంచి, నీ సేవకుడనైన నేను చేయు ప్రార్థనను పెట్టు మొఱ్ఱను ఆలకించుము.

2dina 6:19 daevaa yehOvaa, nee saevakuDu nee sannidhini chaeyu praarthanayaMdunu vinnapamunaMdunu lakshyamuMchi, nee saevakuDanaina naenu chaeyu praarthananu peTTu mo~r~ranu aalakiMchumu.

2దిన 6:20 నీ సేవకులు ఈ స్థలము తట్టు తిరిగి చేయు విన్నపములను వినుటకై నా నామమును అచ్చట ఉంచెదనని నీవు సెలవిచ్చిన స్థలముననున్న యీ మందిరముమీద నీ కనుదృష్టి రాత్రింబగళ్లు నిలుచునుగాక.

2dina 6:20 nee saevakulu ee sthalamu taTTu tirigi chaeyu vinnapamulanu vinuTakai naa naamamunu achchaTa uMchedanani neevu selavichchina sthalamunanunna yee maMdiramumeeda nee kanudRshTi raatriMbagaLlu niluchunugaaka.

2దిన 6:21 నీ సేవకుడును నీ జనులైన ఇశ్రాయేలీయులును ఈ స్థలముతట్టు తిరిగి చేయబోవు ప్రార్థనలను నీవు ఆలకించుము, ఆకాశముననున్న నీ నివాసస్థలమందు ఆలకించుము, ఆలకించునప్పుడు క్షమించుము.

2dina 6:21 nee saevakuDunu nee janulaina iSraayaeleeyulunu ee sthalamutaTTu tirigi chaeyabOvu praarthanalanu neevu aalakiMchumu, aakaaSamunanunna nee nivaasasthalamaMdu aalakiMchumu, aalakiMchunappuDu kshamiMchumu.

2దిన 6:22 ఎవడైనను తన పొరుగువానియెడల తప్పుచేసినప్పుడు అతనిచేత ప్రమాణము చేయించుటకై అతనిమీద ఒట్టు పెట్టబడి ఆ ఒట్టు ఈ మందిరమందుండు నీ బలిపీఠము ఎదుటికి వచ్చినప్పుడు

2dina 6:22 evaDainanu tana poruguvaaniyeDala tappuchaesinappuDu atanichaeta pramaaNamu chaeyiMchuTakai atanimeeda oTTu peTTabaDi aa oTTu ee maMdiramaMduMDu nee balipeeThamu eduTiki vachchinappuDu

2దిన 6:23 నీవు ఆకాశమందు విని, నీ దాసులకు న్యాయముతీర్చి, హాని చేసినవాని తలమీదికి శిక్ష రప్పించి, నీతిపరుని నీతిచొప్పున వానికిచ్చి వాని నీతిని నిర్ధారణ చేయుము.

2dina 6:23 neevu aakaaSamaMdu vini, nee daasulaku nyaayamuteerchi, haani chaesinavaani talameediki Siksha rappiMchi, neetiparuni neetichoppuna vaanikichchi vaani neetini nirdhaaraNa chaeyumu.

2దిన 6:24 నీజనులైన ఇశ్రాయేలీయులు నీ దృష్టియెదుట పాపము చేసినవారై తమ శత్రువుల బలమునకు నిలువలేక పడిపోయినప్పుడు, వారు నీయొద్దకు తిరిగివచ్చి నీ నామమును ఒప్పుకొని, యీ మందిరమునందు నీ సన్నిధిని ప్రార్థించి విన్నపము చేసినయెడల

2dina 6:24 neejanulaina iSraayaeleeyulu nee dRshTiyeduTa paapamu chaesinavaarai tama Satruvula balamunaku niluvalaeka paDipOyinappuDu, vaaru neeyoddaku tirigivachchi nee naamamunu oppukoni, yee maMdiramunaMdu nee sannidhini praarthiMchi vinnapamu chaesinayeDala

2దిన 6:25 ఆకాశమందు నీవు విని, నీ జనులైన ఇశ్రాయేలీయులు చేసిన పాపమును క్షమించి, వారికిని వారి పితరులకును నీవిచ్చిన దేశమునకు వారిని మరల రప్పించుదువుగాక.

2dina 6:25 aakaaSamaMdu neevu vini, nee janulaina iSraayaeleeyulu chaesina paapamunu kshamiMchi, vaarikini vaari pitarulakunu neevichchina daeSamunaku vaarini marala rappiMchuduvugaaka.

2దిన 6:26 వారు నీ దృష్టియెదుట పాపము చేసినందున ఆకాశము మూయబడి వాన కురియకున్నప్పుడు, వారు ఈ స్థలముతట్టు తిరిగి ప్రార్థనచేసి నీ నామమును ఒప్పుకొని, నీవు వారిని శ్రమపెట్టినప్పుడు వారు తమ పాపములను విడిచిపెట్టి తిరిగినయెడల

2dina 6:26 vaaru nee dRshTiyeduTa paapamu chaesinaMduna aakaaSamu mooyabaDi vaana kuriyakunnappuDu, vaaru ee sthalamutaTTu tirigi praarthanachaesi nee naamamunu oppukoni, neevu vaarini SramapeTTinappuDu vaaru tama paapamulanu viDichipeTTi tiriginayeDala

2దిన 6:27 ఆకాశమందున్న నీవు ఆలకించి, నీ సేవకులును నీ జనులునగు ఇశ్రాయేలీయులు చేసిన పాపమును క్షమించి, వారు నడువవలసిన మంచిమార్గము వారికి బోధించి,నీవు నీ జనులకు స్వాస్థ్యముగా ఇచ్చిన నీ దేశమునకు వాన దయచేయుదువుగాక.

2dina 6:27 aakaaSamaMdunna neevu aalakiMchi, nee saevakulunu nee janulunagu iSraayaeleeyulu chaesina paapamunu kshamiMchi, vaaru naDuvavalasina maMchimaargamu vaariki bOdhiMchi,neevu nee janulaku svaasthyamugaa ichchina nee daeSamunaku vaana dayachaeyuduvugaaka.

2దిన 6:28 దేశమునందు కరవుగాని తెగులుగాని కనబడినప్పుడైనను, గాడ్పు దెబ్బగాని చిత్తపట్టుటగాని తగిలినప్పుడైనను, మిడతలుగాని చీడపురుగులుగాని దండు దిగినప్పుడైనను, వారి శత్రువులు వారి దేశపు పట్టణములలో వారిని ముట్టడివేసినప్పుడైనను, ఏ బాధగాని యే రోగముగాని వచ్చినప్పుడైనను

2dina 6:28 daeSamunaMdu karavugaani tegulugaani kanabaDinappuDainanu, gaaDpu debbagaani chittapaTTuTagaani tagilinappuDainanu, miDatalugaani cheeDapurugulugaani daMDu diginappuDainanu, vaari Satruvulu vaari daeSapu paTTaNamulalO vaarini muTTaDivaesinappuDainanu, ae baadhagaani yae rOgamugaani vachchinappuDainanu

2దిన 6:29 ఎవడైనను ఇశ్రాయేలీయులగు నీ జనులందరు కలిసియైనను, నొప్పిగాని కష్టముగాని అనుభవించుచు, ఈ మందిరముతట్టు చేతులు చాపి చేయు విన్నపములన్నియు ప్రార్థనలన్నియు నీ నివాసస్థలమైన ఆకాశమునుండి నీవు ఆలకించి క్షమించి

2dina 6:29 evaDainanu iSraayaeleeyulagu nee janulaMdaru kalisiyainanu, noppigaani kashTamugaani anubhaviMchuchu, ee maMdiramutaTTu

chaetulu chaapi chaeyu vinnapamulanniyu praarthanalanniyu nee nivaasasthalamaina aakaaSamunuMDi neevu aalakiMchi kshamiMchi

2దిన 6:30 నీవు మా పితరులకిచ్చిన దేశమందు వారు తమ జీవితకాలమంతయు నీయందు భయభక్తులు కలిగి

2dina 6:30 neevu maa pitarulakichchina daeSamaMdu vaaru tama jeevitakaalamaMtayu neeyaMdu bhayabhaktulu kaligi

2దిన 6:31 నీ మార్గములలో నడుచునట్లుగా వారి వారి హృదయములను ఎరిగియున్న నీవు వారి సకల ప్రవర్తనకు తగినట్లు ప్రతిఫలమును దయచేయుదువు గాక. నీవు ఒక్కడవే మానవుల హృదయము నెరిగినవాడవు గదా.

2dina 6:31 nee maargamulalO naDuchunaTlugaa vaari vaari hRdayamulanu erigiyunna neevu vaari sakala pravartanaku taginaTlu pratiphalamunu dayachaeyuduvu gaaka. neevu okkaDavae maanavula hRdayamu neriginavaaDavu gadaa.

2దిన 6:32 మరియు నీ జనులైన ఇశ్రాయేలీయుల సంబంధులు కాని అన్యులు నీ ఘనమైన నామమునుగూర్చియు, నీ బాహుబలమునుగూర్చియు, చాచిన చేతులనుగూర్చియు వినినవారై, దూరదేశమునుండి వచ్చి ఈ మందిరముతట్టు తిరిగి విన్నపము చేసినపుడు

2dina 6:32 mariyu nee janulaina iSraayaeleeyula saMbaMdhulu kaani anyulu nee ghanamaina naamamunugoorchiyu, nee baahubalamunugoorchiyu, chaachina chaetulanugoorchiyu vininavaarai, dooradaeSamunuMDi vachchi ee maMdiramutaTTu tirigi vinnapamu chaesinapuDu

2దిన 6:33 నీ నివాసస్థలమగు ఆకాశమునుండి నీవు వారి ప్రార్థన నంగీకరించి, నీ జనులగు ఇశ్రాయేలీయులు తెలిసికొనినట్లు భూజనులందరును నీ నామమును తెలిసికొని, నీయందు భయభక్తులు కలిగి, నేను కట్టిన యీ మందిరమునకు నీ పేరు పెట్టబడెనని గ్రహించునట్లుగా ఆ యన్యులు నీకు మొఱ్ఱపెట్టిన దానిని నీవు దయచేయుదువు గాక.

2dina 6:33 nee nivaasasthalamagu aakaaSamunuMDi neevu vaari praarthana naMgeekariMchi, nee janulagu iSraayaeleeyulu telisikoninaTlu bhoojanulaMdarunu nee naamamunu telisikoni, neeyaMdu bhayabhaktulu kaligi, naenu kaTTina yee maMdiramunaku nee paeru peTTabaDenani grahiMchunaTlugaa aa yanyulu neeku mo~r~rapeTTina daanini neevu dayachaeyuduvu gaaka.

2దిన 6:34 నీ జనులు నీవు పంపిన మార్గమందు తమ శత్రువులతో యుద్ధము చేయుటకై బయలుదేర నుద్దేశించి, నీవు కోరుకొనిన యీ పట్టణము తట్టును నీ నామమునకు నేను కట్టించిన యీ మందిరముతట్టు తిరిగి విన్నపము చేసినయెడల

2dina 6:34 nee janulu neevu paMpina maargamaMdu tama SatruvulatO yuddhamu chaeyuTakai bayaludaera nuddaeSiMchi, neevu kOrukonina yee paTTaNamu taTTunu nee naamamunaku naenu kaTTiMchina yee maMdiramutaTTu tirigi vinnapamu chaesinayeDala

2దిన 6:35 ఆకాశమునుండి నీవు వారి విన్నపమును ప్రార్థనను ఆలకించి వారి కార్యమును నిర్వహించుదువుగాక.

2dina 6:35 aakaaSamunuMDi neevu vaari vinnapamunu praarthananu aalakiMchi vaari kaaryamunu nirvahiMchuduvugaaka.

2దిన 6:36 పాపము చేయనివాడెవడును లేడు గనుక వారు నీ దృష్టి యెదుట పాపము చేసినప్పుడు నీవు వారిమీద ఆగ్రహించి, శత్రువులచేతికి వారిని అప్పగింపగా, చెరపట్టువారు వారిని దూరమైనట్టి గాని సమీపమైనట్టి గాని తమ దేశములకు పట్టుకొనిపోగా

2dina 6:36 paapamu chaeyanivaaDevaDunu laeDu ganuka vaaru nee dRshTi yeduTa paapamu chaesinappuDu neevu vaarimeeda aagrahiMchi, Satruvulachaetiki vaarini appagiMpagaa, cherapaTTuvaaru vaarini dooramainaTTi gaani sameepamainaTTi gaani tama daeSamulaku paTTukonipOgaa

2దిన 6:37 వారు చెరకుపోయిన దేశమందు బుద్ధి తెచ్చుకొని మనస్సు త్రిప్పుకొని మేము పాపము చేసితివిు, దోషులమైతివిు, భక్తిహీనముగా నడచితివిు అని ఒప్పుకొని

2dina 6:37 vaaru cherakupOyina daeSamaMdu buddhi techchukoni manassu trippukoni maemu paapamu chaesitiviu, dOshulamaitiviu, bhaktiheenamugaa naDachitiviu ani oppukoni

2దిన 6:38 తాము చెరలోనున్న దేశమందు పూర్ణహృదయముతోను పూర్ణాత్మతోను నీయొద్దకు మళ్లుకొని, తమ పితరులకు నీవిచ్చిన తమ దేశముమీదికిని, నీవు కోరుకొనిన యీ పట్టణముమీదికిని, నీ నామ ఘనతకొరకు నేను కట్టించిన యీ మందిరముమీదికిని మనస్సు త్రిప్పి విన్నపము చేసినయెడల

2dina 6:38 taamu cheralOnunna daeSamaMdu poorNahRdayamutOnu poorNaatmatOnu neeyoddaku maLlukoni, tama pitarulaku neevichchina

tama daeSamumeedikini, neevu kOrukonina yee paTTaNamumeedikini, nee naama ghanatakoraku naenu kaTTiMchina yee maMdiramumeedikini manassu trippi vinnapamu chaesinayeDala

2దిన 6:39 నీ నివాసస్థలమైన ఆకాశమునుండి నీవు వారి విన్నపమును ప్రార్థనను ఆలకించి వారి కార్యమును నిర్వహించి, నీ దృష్టియెదుట పాపము చేసిన నీ జనులను క్షమించుదువుగాక.

2dina 6:39 nee nivaasasthalamaina aakaaSamunuMDi neevu vaari vinnapamunu praarthananu aalakiMchi vaari kaaryamunu nirvahiMchi, nee dRshTiyeduTa paapamu chaesina nee janulanu kshamiMchuduvugaaka.

2దిన 6:40 నా దేవా, యీ స్థలమందు చేయబడు విన్నపముమీద నీ కనుదృష్టి యుంచుదువుగాక, నీ చెవులు దానిని ఆలకించునుగాక.

2dina 6:40 naa daevaa, yee sthalamaMdu chaeyabaDu vinnapamumeeda nee kanudRshTi yuMchuduvugaaka, nee chevulu daanini aalakiMchunugaaka.

2దిన 6:41 నా దేవా, యెహోవా, బలమునకాధారమగు నీ మందసమును దృష్టించి లెమ్ము; నీ విశ్రాంతి స్థలమందు ప్రవేశించుము; దేవా యెహోవా, నీ యాజకులు రక్షణ ధరించుకొందురుగాక; నీ భక్తులు నీ మేలునుబట్టి సంతోషింతురు గాక.

2dina 6:41 naa daevaa, yehOvaa, balamunakaadhaaramagu nee maMdasamunu dRshTiMchi lemmu; nee viSraaMti sthalamaMdu pravaeSiMchumu; daevaa yehOvaa, nee yaajakulu rakshaNa dhariMchukoMdurugaaka; nee bhaktulu nee maelunubaTTi saMtOshiMturu gaaka.

2దిన 6:42 దేవా యెహోవా, నీవు నీచేత అభిషేకము నొందిన వానికి పరాఙ్ముఖుడవై యుండకుము,నీవు నీ భక్తుడైన దావీదునకు వాగ్దానము చేసిన కృపలను జ్ఞాపకము చేసికొనుము.

2dina 6:42 daevaa yehOvaa, neevu neechaeta abhishaekamu noMdina vaaniki paraajmukhuDavai yuMDakumu,neevu nee bhaktuDaina daaveedunaku vaagdaanamu chaesina kRpalanu j~naapakamu chaesikonumu.


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 7

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 7:1 సొలొమోను తాను చేయు ప్రార్థనను ముగించినప్పుడు అగ్ని ఆకాశమునుండి దిగి దహనబలులను ఇతరమైన బలులను దహించెను; యెహోవా తేజస్సు మందిరమునిండ నిండెను,

2dina 7:1 solomOnu taanu chaeyu praarthananu mugiMchinappuDu agni aakaaSamunuMDi digi dahanabalulanu itaramaina balulanu dahiMchenu; yehOvaa taejassu maMdiramuniMDa niMDenu,

2దిన 7:2 యెహోవా తేజస్సుతో మందిరము నిండినందున యాజకులు అందులో ప్రవేశింపలేకయుండిరి.

2dina 7:2 yehOvaa taejassutO maMdiramu niMDinaMduna yaajakulu aMdulO pravaeSiMpalaekayuMDiri.

2దిన 7:3 అగ్నియు యెహోవా తేజస్సును మందిరముమీదికి దిగగా చూచి ఇశ్రాయేలీయులందరును సాష్టాంగనమస్కారము చేసి యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండునని చెప్పి ఆయనను ఆరాధించి స్తుతించిరి.

2dina 7:3 agniyu yehOvaa taejassunu maMdiramumeediki digagaa choochi iSraayaeleeyulaMdarunu saashTaaMganamaskaaramu chaesi yehOvaa dayaaLuDu, aayana kRpa niraMtaramuMDunani cheppi aayananu aaraadhiMchi stutiMchiri.

2దిన 7:4 రాజును జనులందరును యెహోవా ఎదుట బలులు అర్పించిరి.

2dina 7:4 raajunu janulaMdarunu yehOvaa eduTa balulu arpiMchiri.

2దిన 7:5 రాజైన సొలొమోను ఇరువది రెండువేల పశువులను లక్ష యిరువది వేల గొఱ్ఱలను బలులుగా అర్పించెను; యాజకులు తమ తమ సేవాధర్మములలో నిలుచుచుండగను, లేవీయులు యెహోవా కృప నిరంతరము నిలుచున్నదని వారిచేత ఆయనను స్తుతించుటకై రాజైన దావీదు కల్పించిన యెహోవా గీతములను పాడుచు వాద్యములను వాయించుచు నిలుచుచుండగను, యాజకులు వారికి ఎదురుగా నిలిచి బూరలు ఊదుచుండగను, ఇశ్రాయేలీయులందరును నిలిచియుండగను

2dina 7:5 raajaina solomOnu iruvadi reMDuvaela paSuvulanu laksha yiruvadi vaela go~r~ralanu balulugaa arpiMchenu; yaajakulu tama tama saevaadharmamulalO niluchuchuMDaganu, laeveeyulu yehOvaa kRpa niraMtaramu niluchuchunnadani vaarichaeta aayananu stutiMchuTakai raajaina daaveedu kalpiMchina yehOvaa geetamulanu paaDuchu vaadyamulanu vaayiMchuchu niluchuchuMDaganu, yaajakulu vaariki

edurugaa nilichi booralu ooduchuMDaganu, iSraayaeleeyulaMdarunu nilichiyuMDaganu

2దిన 7:6 రాజును జనులందరును కూడి దేవుని మందిరమును ప్రతిష్ఠచేసిరి.

2dina 7:6 raajunu janulaMdarunu kooDi daevuni maMdiramunu pratishThachaesiri.

2దిన 7:7 మరియు తాను చేయించిన యిత్తడి బలిపీఠము దహన బలులకును నైవేద్యములకును క్రొవ్వుకును చాలనందున యెహోవా మందిరము ముంగిటనున్న నడిమి ఆవరణమును సొలొమోను ప్రతిష్ఠించి, అక్కడ దహనబలులను సమాధాన బలిపశువుల క్రొవ్వును అర్పించెను.

2dina 7:7 mariyu taanu chaeyiMchina yittaDi balipeeThamu dahana balulakunu naivaedyamulakunu krovvukunu chaalanaMduna yehOvaa maMdiramu muMgiTanunna naDimi aavaraNamunu solomOnu pratishThiMchi, akkaDa dahanabalulanu samaadhaana balipaSuvula krovvunu arpiMchenu.

2దిన 7:8 ఆ సమయమందు సొలొమోనును, అతనితో కూడ హమాతునకు పోవు మార్గము మొదలుకొని ఐగుప్తు నదివరకున్న దేశములో నుండి బహు గొప్ప సమూహముగా కూడివచ్చిన ఇశ్రాయేలీయులందరును ఏడు దినములు పండుగ ఆచరించి

2dina 7:8 aa samayamaMdu solomOnunu, atanitO kooDa hamaatunaku pOvu maargamu modalukoni aiguptu nadivarakunna daeSamulO nuMDi bahu goppa samoohamugaa kooDivachchina iSraayaeleeyulaMdarunu aeDu dinamulu paMDuga aachariMchi

2దిన 7:9 యెనిమిదవనాడు పండుగ ముగించిరి; ఏడు దినములు బలిపీఠమును ప్రతిష్ఠచేయుచు ఏడు దినములు పండుగ ఆచరించిరి.

2dina 7:9 yenimidavanaaDu paMDuga mugiMchiri; aeDu dinamulu balipeeThamunu pratishThachaeyuchu aeDu dinamulu paMDuga aachariMchiri.

2దిన 7:10 ఏడవ నెల యిరువది మూడవ దినమందు దావీదునకును సొలొమోనునకును తన జనులైన ఇశ్రాయేలీయులకును యెహోవా చేసిన మేలుల విషయమై సంతోషించుచును మనోత్సాహము నొందుచును, ఎవరి గుడారములకు వారు వెళ్లునట్లు అతడు జనులకు సెలవిచ్చి వారిని పంపివేసెను.

2dina 7:10 aeDava nela yiruvadi mooDava dinamaMdu daaveedunakunu solomOnunakunu tana janulaina iSraayaeleeyulakunu yehOvaa chaesina maelula vishayamai saMtOshiMchuchunu manOtsaahamu noMduchunu,

evari guDaaramulaku vaaru veLlunaTlu ataDu janulaku selavichchi vaarini paMpivaesenu.

2దిన 7:11 ఆ ప్రకారము సొలొమోను యెహోవా మందిరమును రాజనగరును కట్టించి, యెహోవా మందిరమందును తన నగరునందును చేయుటకు తాను ఆలోచించినదంతయు ఏ లోపము లేకుండ నెరవేర్చి పని ముగించెను.

2dina 7:11 aa prakaaramu solomOnu yehOvaa maMdiramunu raajanagarunu kaTTiMchi, yehOvaa maMdiramaMdunu tana nagarunaMdunu chaeyuTaku taanu aalOchiMchinadaMtayu ae lOpamu laekuMDa neravaerchi pani mugiMchenu.

2దిన 7:12 అప్పుడు యెహోవా రాత్రియందు సొలొమోనునకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను నేను నీ విన్నపము నంగీకరించి యీ స్థలమును నాకు బలులు అర్పించు మందిరముగా కోరుకొంటిని.

2dina 7:12 appuDu yehOvaa raatriyaMdu solomOnunaku pratyakshamai yeelaagu selavichchenu naenu nee vinnapamu naMgeekariMchi yee sthalamunu naaku balulu arpiMchu maMdiramugaa kOrukoMTini.

2దిన 7:13 వాన కురియకుండ నేను ఆకాశమును మూసివేసినప్పుడే గాని, దేశమును నాశనము చేయుటకు మిడతలకు సెలవిచ్చినప్పుడే గాని, నా జనులమీదికి తెగులు రప్పించినప్పుడే గాని,

2dina 7:13 vaana kuriyakuMDa naenu aakaaSamunu moosivaesinappuDae gaani, daeSamunu naaSanamu chaeyuTaku miDatalaku selavichchinappuDae gaani, naa janulameediki tegulu rappiMchinappuDae gaani,

2దిన 7:14 నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును.

2dina 7:14 naa paeru peTTabaDina naa janulu tammutaamu taggiMchukoni praarthanachaesi nannu vedaki tama cheDumaargamulanu viDichinayeDala, aakaaSamunuMDi naenu vaari praarthananu vini, vaari paapamunu kshamiMchi, vaari daeSamunu svasthaparachudunu.

2దిన 7:15 ఈ స్థలమందు చేయబడు ప్రార్థనమీద నా కనుదృష్టి నిలుచును, నా చెవులు దానిని ఆలకించును,

2dina 7:15 ee sthalamaMdu chaeyabaDu praarthanameeda naa kanudRshTi niluchunu, naa chevulu daanini aalakiMchunu,

2దిన 7:16 నా పేరు ఈ మందిరమునకు నిత్యము ఉండునట్లుగా నేను దాని కోరుకొని పరిశుద్ధపరచితిని, నా దృష్టియు నా మనస్సును నిత్యము దానిమీద నుండును.

2dina 7:16 naa paeru ee maMdiramunaku nityamu uMDunaTlugaa naenu daani kOrukoni pariSuddhaparachitini, naa dRshTiyu naa manassunu nityamu daanimeeda nuMDunu.

2దిన 7:17 నీ తండ్రియైన దావీదు నడచినట్లుగా నీవును నా కనుకూలవర్తనుడవై నడచి, నేను నీకాజ్ఞాపించిన దానియంతటి ప్రకారముచేసి, నా కట్టడలను నా న్యాయవిధులను అనుసరించినయెడల

2dina 7:17 nee taMDriyaina daaveedu naDachinaTlugaa neevunu naa kanukoolavartanuDavai naDachi, naenu neekaaj~naapiMchina daaniyaMtaTi prakaaramuchaesi, naa kaTTaDalanu naa nyaayavidhulanu anusariMchinayeDala

2దిన 7:18 ఇశ్రాయేలీయులను ఏలుటకు స్వసంతతివాడు ఒకడు నీకుండకపోడని నేను నీ తండ్రియైన దావీదుతో చేసియున్న నిబంధననుబట్టి నేను నీ రాజ్యసింహాసనమును స్థిరపరచుదును.

2dina 7:18 iSraayaeleeyulanu aeluTaku svasaMtativaaDu okaDu neekuMDakapODani naenu nee taMDriyaina daaveedutO chaesiyunna nibaMdhananubaTTi naenu nee raajyasiMhaasanamunu sthiraparachudunu.

2దిన 7:19 అయితే మీరు త్రోవ తప్పి, నేను మీకు నియమించిన కట్టడలను ఆజ్ఞలను విడచి, యితర దేవతలను అనుసరించి వాటికి పూజానమస్కారములు చేసినయెడల

2dina 7:19 ayitae meeru trOva tappi, naenu meeku niyamiMchina kaTTaDalanu aaj~nalanu viDachi, yitara daevatalanu anusariMchi vaaTiki poojaanamaskaaramulu chaesinayeDala

2దిన 7:20 నేను మీకిచ్చిన నా దేశములోనుండి మిమ్మును పెల్లగించి, నా నామమునకు నేను పరిశుద్ధపరచిన యీ మందిరమును నా సన్నిధినుండి తీసివేసి, సమస్త జనములలో దానిని సామెత కాస్పదముగాను నింద కాస్పదముగాను చేయుదును.

2dina 7:20 naenu meekichchina naa daeSamulOnuMDi mimmunu pellagiMchi, naa naamamunaku naenu pariSuddhaparachina yee maMdiramunu naa sannidhinuMDi teesivaesi, samasta janamulalO daanini saameta kaaspadamugaanu niMda kaaspadamugaanu chaeyudunu.

2దిన 7:21 అప్పుడు ప్రఖ్యాతి నొందిన యీ మందిరమార్గమున పోవు ప్రయాణస్థులందరును విస్మయమొంది యెహోవా ఈ దేశమునకును ఈ మందిరమునకును ఎందుకు ఈ ప్రకారముగా చేసెనని యడుగగా

2dina 7:21 appuDu prakhyaati noMdina yee maMdiramaargamuna pOvu prayaaNasthulaMdarunu vismayamoMdi yehOvaa ee daeSamunakunu ee maMdiramunakunu eMduku ee prakaaramugaa chaesenani yaDugagaa

2దిన 7:22 జనులు ఈ దేశస్థులు తమ పితరులను ఐగుప్తు దేశమునుండి రప్పించిన తమ దేవుడైన యెహోవాను విసర్జించి యితర దేవతలను అనుసరించి వాటికి పూజానమస్కారములు చేసినందున యెహోవా ఈ కీడంతయు వారిమీదికి రప్పించెనని ప్రత్యుత్తరమిచ్చెదరు.

2dina 7:22 janulu ee daeSasthulu tama pitarulanu aiguptu daeSamunuMDi rappiMchina tama daevuDaina yehOvaanu visarjiMchi yitara daevatalanu anusariMchi vaaTiki poojaanamaskaaramulu chaesinaMduna yehOvaa ee keeDaMtayu vaarimeediki rappiMchenani pratyuttaramichchedaru.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 8

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 8:1 సొలొమోను యెహోవా మందిరమును తన నగరును కట్టించిన యిరువది సంవత్సరముల కాలము తీరిన తరువాత

2dina 8:1 solomOnu yehOvaa maMdiramunu tana nagarunu kaTTiMchina yiruvadi saMvatsaramula kaalamu teerina taruvaata

2దిన 8:2 హీరాము తనకిచ్చిన పట్టణములను సొలొమోను కట్టించి వాటిలో ఇశ్రాయేలీయులను కాపురముంచెను.

2dina 8:2 heeraamu tanakichchina paTTaNamulanu solomOnu kaTTiMchi vaaTilO iSraayaeleeyulanu kaapuramuMchenu.

2దిన 8:3 తరువాత సొలొమోను హమాతుసోబా అను స్థలమునకు పోయి దానిని పట్టుకొనెను.

2dina 8:3 taruvaata solomOnu hamaatusobaa anu sthalamunaku pOyi daanini paTTukonenu.

2దిన 8:4 మరియు అరణ్యమందుండు తద్మోరుకును హమాతు దేశమందు ఖజానా ఉంచు పట్టణములన్నిటికిని ప్రాకారములను కట్టించెను.

2dina 8:4 mariyu araNyamaMduMDu tadmOrukunu hamaatu daeSamaMdu khajaanaa uMchu paTTaNamulanniTikini praakaaramulanu kaTTiMchenu.

2దిన 8:5 ఇదియు గాక అతడు ఎగువ బేత్హోరోను దిగువ బేత్హోరోను గవునులు అడ్డగడలుగల ప్రాకార పట్టణములుగా కట్టించెను.

2dina 8:5 idiyu gaaka ataDu eguva baet^hOrOnu diguva baet^hOrOnu gavunulu aDDagaDalugala praakaara paTTaNamulugaa kaTTiMchenu.

2దిన 8:6 బయలతును, ఖజానా ఉంచు పట్టణములన్నిటిని, రథములుంచు పట్టణములన్నిటిని, గుఱ్ఱపు రౌతులుండు పట్టణములన్నిటిని కట్టించెను. మరియు యెరూషలేమునందును లెబానోనునందును తాను ఏలు దేశములన్నిటియందును ప్రాకారపురములుగా కట్టించవలెనని తానుద్దేశించిన పట్టణములన్నిటిని సొలొమోను కట్టించెను.

2dina 8:6 bayalatunu, khajaanaa uMchu paTTaNamulanniTini, rathamuluMchu paTTaNamulanniTini, gu~r~rapu rautuluMDu paTTaNamulanniTini kaTTiMchenu. mariyu yerooshalaemunaMdunu lebaanOnunaMdunu taanu aelu daeSamulanniTiyaMdunu praakaarapuramulugaa kaTTiMchavalenani taanuddaeSiMchina paTTaNamulanniTini solomOnu kaTTiMchenu.

2దిన 8:7 ఇశ్రాయేలీయుల సంబంధులు కాని హిత్తీయులలోనుండియు అమోరీయులలోనుండియు, పెరిజ్జీయులలోనుండియు, హివ్వీయులలోనుండియు, యెబూసీయులలోనుండియు, శేషించియున్న సకల జనులను

2dina 8:7 iSraayaeleeyula saMbaMdhulu kaani hitteeyulalOnuMDiyu amOreeyulalOnuMDiyu, perijjeeyulalOnuMDiyu, hivveeyulalOnuMDiyu, yebooseeyulalOnuMDiyu, SaeshiMchiyunna sakala janulanu

2దిన 8:8 ఇశ్రాయేలీయులు నాశనముచేయక వదలివేసిన ఆ యా జనుల సంతతివారిని సొలొమోను నేటివరకును తనకు వెట్టిపనులు చేయువారినిగా చేసికొనియుండెను.

2dina 8:8 iSraayaeleeyulu naaSanamuchaeyaka vadalivaesina aa yaa janula saMtativaarini solomOnu naeTivarakunu tanaku veTTipanulu chaeyuvaarinigaa chaesikoniyuMDenu.

2దిన 8:9 అయితే ఇశ్రాయేలీయులలో ఒకనినైనను సొలొమోను తన పనిచేయుటకు దాసునిగా నియమింపలేదు; వారిని యోధులుగాను తన అధిపతులలో ప్రధానులుగాను రథములకును గుఱ్ఱపు రౌతులకును అధిపతులుగాను నియమించెను.

2dina 8:9 ayitae iSraayaeleeyulalO okaninainanu solomOnu tana panichaeyuTaku daasunigaa niyamiMpalaedu; vaarini yOdhulugaanu tana adhipatulalO pradhaanulugaanu rathamulakunu gu~r~rapu rautulakunu adhipatulugaanu niyamiMchenu.

2దిన 8:10 వీరిలో శ్రేష్ఠులైన రెండువందల ఏబదిమంది రాజైన సొలొమోను క్రింద అధిపతులై ప్రజలమీద అధికారులై యుండిరి.

2dina 8:10 veerilO SraeshThulaina reMDuvaMdala aebadimaMdi raajaina solomOnu kriMda adhipatulai prajalameeda adhikaarulai yuMDiri.

2దిన 8:11 ఇశ్రాయేలీయుల రాజైన దావీదు నగరునందు నా భార్య నివాసము చేయవలదు, యెహోవా మందసమున్న స్థలములు ప్రతిష్ఠితములు అని చెప్పి, సొలొమోను ఫరో కుమార్తెను దావీదు పట్టణమునుండి తాను ఆమె కొరకు కట్టించిన నగరునకు రప్పించెను.

2dina 8:11 iSraayaeleeyula raajaina daaveedu nagarunaMdu naa bhaarya nivaasamu chaeyavaladu, yehOvaa maMdasamunna sthalamulu pratishThitamulu ani cheppi, solomOnu pharO kumaartenu daaveedu paTTaNamunuMDi taanu aame koraku kaTTiMchina nagarunaku rappiMchenu.

2దిన 8:12 అది మొదలుకొని సొలొమోను తాను మంటపము ఎదుట కట్టించిన యెహోవా బలిపీఠముమీద దహనబలులు అర్పించుచు వచ్చెను. అతడు అనుదిన నిర్ణయముచొప్పున

2dina 8:12 adi modalukoni solomOnu taanu maMTapamu eduTa kaTTiMchina yehOvaa balipeeThamumeeda dahanabalulu arpiMchuchu vachchenu. ataDu anudina nirNayamuchoppuna

2దిన 8:13 మోషే యిచ్చిన ఆజ్ఞనుబట్టి విశ్రాంతిదినములయందును, అమావాస్యలయందును, నియామక కాలములయందును, సంవత్సరమునకు ముమ్మారు జరుగు పండుగలయందును, అనగా పులియని రొట్టెల పండుగయందును వారముల పండుగయందును పర్ణశాలల పండుగయందును యెహోవాకు దహనబలులు అర్పించుచు వచ్చెను.

2dina 8:13 mOshae yichchina aaj~nanubaTTi viSraaMtidinamulayaMdunu, amaavaasyalayaMdunu, niyaamaka kaalamulayaMdunu, saMvatsaramunaku mummaaru jarugu paMDugalayaMdunu, anagaa puliyani roTTela paMDugayaMdunu vaaramula paMDugayaMdunu parNaSaalala paMDugayaMdunu yehOvaaku dahanabalulu arpiMchuchu vachchenu.

2దిన 8:14 అతడు తన తండ్రియైన దావీదు చేసిన నిర్ణయమునుబట్టి వారి వారి సేవాధర్మములను జరుపుకొనుటకై వారి వారి వంతుల చొప్పున యాజకులను వారి సేవకును, కట్టడనుబట్టి అనుదినమున యాజకుల సముఖమున స్తుతి చేయుటకును, ఉపచారకులుగా ఉండుటకును, వంతులచొప్పున లేవీయులను, ద్వారములన్నిటి దగ్గర కావలియుండుటకై వారి వారి వంతులచొప్పున ద్వారపాలకులను నియమించెను; దైవజనుడైన దావీదు ఆలాగుననే యాజ్ఞ ఇచ్చియుండెను.

2dina 8:14 ataDu tana taMDriyaina daaveedu chaesina nirNayamunubaTTi vaari vaari saevaadharmamulanu jarupukonuTakai vaari vaari vaMtula choppuna yaajakulanu vaari saevakunu, kaTTaDanubaTTi anudinamuna yaajakula samukhamuna stuti chaeyuTakunu, upachaarakulugaa uMDuTakunu, vaMtulachoppuna laeveeyulanu, dvaaramulanniTi daggara kaavaliyuMDuTakai vaari vaari vaMtulachoppuna dvaarapaalakulanu niyamiMchenu; daivajanuDaina daaveedu aalaagunanae yaaj~na ichchiyuMDenu.

2దిన 8:15 ఏ విషయమును గూర్చియే గాని బొక్కసములను గూర్చియే గాని రాజు యాజకులకును లేవీయులకును చేసియున్న నిర్ణయమునుబట్టి వారు సమస్తమును జరుపుచువచ్చిరి

2dina 8:15 ae vishayamunu goorchiyae gaani bokkasamulanu goorchiyae gaani raaju yaajakulakunu laeveeyulakunu chaesiyunna nirNayamunubaTTi vaaru samastamunu jarupuchuvachchiri

2దిన 8:16 యెహోవా మందిరమునకు పునాదివేసిన దినము మొదలుకొని అది సంపూర్ణమగువరకు సొలొమోను పనియంతయు చేయించెను; అప్పుడు యెహోవా మందిరము సమాప్తమాయెను.

2dina 8:16 yehOvaa maMdiramunaku punaadivaesina dinamu modalukoni adi saMpoorNamaguvaraku solomOnu paniyaMtayu chaeyiMchenu; appuDu yehOvaa maMdiramu samaaptamaayenu.

2దిన 8:17 సొలొమోను ఎదోము దేశముయొక్క సముద్రపు దరినున్న ఎసోన్గెబెరునకును ఏలతునకును పోగా

2dina 8:17 solomOnu edOmu daeSamuyokka samudrapu darinunna esOngeberunakunu aelatunakunu pOgaa

2దిన 8:18 హీరాము తన పనివారిద్వారా ఓడలను ఓడ నడుపుటయందు యుక్తి గల పనివారిని పంపెను. వీరు సొలొమోను పనివారితో కూడ ఓఫీరునకు పోయి అక్కడనుండి తొమ్మిదివందల మణుగుల బంగారమును ఎక్కించుకొని రాజైన సొలొమోను నొద్దకు తీసికొనివచ్చిరి.


2dina 8:18 heeraamu tana panivaaridvaaraa ODalanu ODa naDupuTayaMdu yukti gala panivaarini paMpenu. veeru solomOnu panivaaritO kooDa Opheerunaku pOyi akkaDanuMDi tommidivaMdala maNugula baMgaaramunu ekkiMchukoni raajaina solomOnu noddaku teesikonivachchiri.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 9

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 9:1 షేబదేశపు రాణి సొలొమోనునుగూర్చిన ప్రసిద్ధిని వినినప్పుడు గూఢమైన ప్రశ్నలచేత సొలొమోనును శోధింపవలెనని కోరి, మిక్కిలి గొప్ప పరివారమును వెంటబెట్టుకొని, గంధవర్గములను విస్తారము బంగారమును రత్నములను ఒంటెలమీద ఎక్కించుకొని యెరూషలేమునకు వచ్చెను. ఆమె సొలొమోనునొద్దకు వచ్చి తన మనస్సులోని విషయములన్నిటిని గురించి అతనితో మాటలాడెను.

2dina 9:1 shaebadaeSapu raaNi solomOnunugoorchina prasiddhini vininappuDu gooDhamaina praSnalachaeta solomOnunu SOdhiMpavalenani kOri, mikkili goppa parivaaramunu veMTabeTTukoni, gaMdhavargamulanu vistaaramu baMgaaramunu ratnamulanu oMTelameeda ekkiMchukoni yerooshalaemunaku vachchenu. aame solomOnunoddaku vachchi tana manassulOni vishayamulanniTini guriMchi atanitO maaTalaaDenu.

2దిన 9:2 సొలొమోను ఆమె ప్రశ్నలన్నియు ఆమెకు విడదీసి చెప్పెను; సొలొమోను ఆమెకు ప్రత్యుత్తరము చెప్పలేని మరుగైన మాట యేదియు లేకపోయెను.

2dina 9:2 solomOnu aame praSnalanniyu aameku viDadeesi cheppenu; solomOnu aameku pratyuttaramu cheppalaeni marugaina maaTa yaediyu laekapOyenu.

2దిన 9:3 షేబ దేశపు రాణి సొలొమోనునకు కలిగిన జ్ఞానమును, అతడు కట్టించిన నగరును,

2dina 9:3 shaeba daeSapu raaNi solomOnunaku kaligina j~naanamunu, ataDu kaTTiMchina nagarunu,

2దిన 9:4 అతని బల్లమీది భోజనపదార్థములను, అతని సేవకులు కూర్చుండుటను, అతని యుపచారులు కనిపెట్టుటను వారి వస్త్రములను, అతనికి గిన్నెలనందించువారిని వారి వస్త్రములను, యెహోవా మందిరమందు అతడు అర్పించు దహనబలులను చూచినప్పుడు, ఆమె విస్మయమొంది రాజుతో ఇట్లనెను

2dina 9:4 atani ballameedi bhOjanapadaarthamulanu, atani saevakulu koorchuMDuTanu, atani yupachaarulu kanipeTTuTanu vaari vastramulanu, ataniki ginnelanaMdiMchuvaarini vaari vastramulanu, yehOvaa maMdiramaMdu ataDu arpiMchu dahanabalulanu choochinappuDu, aame vismayamoMdi raajutO iTlanenu

2దిన 9:5 నీ కార్యములనుగూర్చియు జ్ఞానమునుగూర్చియు నేను నా దేశమందు వినిన వర్తమానము నిజవర్తమానమే గాని, నేను వచ్చి దాని కన్నులార చూచువరకు వారి మాటలను నమ్మకయుంటిని.

2dina 9:5 nee kaaryamulanugoorchiyu j~naanamunugoorchiyu naenu naa daeSamaMdu vinina vartamaanamu nijavartamaanamae gaani, naenu vachchi daani kannulaara choochuvaraku vaari maaTalanu nammakayuMTini.

2దిన 9:6 నీ యధిక జ్ఞానమునుగూర్చి సగమైనను వారు నాకు తెలుపలేదు. నిన్నుగూర్చి నేను వినినదానికంటె నీ కీర్తి యెంతో హెచ్చుగానున్నది.

2dina 9:6 nee yadhika j~naanamunugoorchi sagamainanu vaaru naaku telupalaedu. ninnugoorchi naenu vininadaanikaMTe nee keerti yeMtO hechchugaanunnadi.

2దిన 9:7 నీ సేవకుల భాగ్యము మంచిది, ఎల్లప్పుడును నీ సముఖమున నిలిచి నీ జ్ఞానసంభాషణ వినుచుండు నీ సేవకులైన వీరి భాగ్యము మంచిది.

2dina 9:7 nee saevakula bhaagyamu maMchidi, ellappuDunu nee samukhamuna nilichi nee j~naanasaMbhaashaNa vinuchuMDu nee saevakulaina veeri bhaagyamu maMchidi.

2దిన 9:8 నీ దేవుడైన యెహోవా సన్నిధిని నీవు రాజువై ఆయన సింహాసనముమీద ఆసీనుడవై యుండునట్లు నీయందు అనుగ్రహము చూపినందుకు నీ దేవుడైన యెహోవాకు స్తోత్రములు కలుగునుగాక. ఇశ్రాయేలీయులను నిత్యము స్థిరపరచవలెనన్న దయాలోచన నీ దేవునికి కలిగియున్నందున నీతి న్యాయములను జరిగించుటకై ఆయన నిన్ను వారిమీద రాజుగా నియమించెను అని చెప్పెను.

2dina 9:8 nee daevuDaina yehOvaa sannidhini neevu raajuvai aayana siMhaasanamumeeda aaseenuDavai yuMDunaTlu neeyaMdu anugrahamu choopinaMduku nee daevuDaina yehOvaaku stOtramulu kalugunugaaka. iSraayaeleeyulanu nityamu sthiraparachavalenanna dayaalOchana nee daevuniki kaligiyunnaMduna neeti nyaayamulanu jarigiMchuTakai aayana ninnu vaarimeeda raajugaa niyamiMchenu ani cheppenu.

2దిన 9:9 ఆమె రాజునకు రెండువందల నలుబది మణుగుల బంగారమును విస్తారమైన గంధవర్గములను రత్నములను ఇచ్చెను; షేబ దేశపు రాణి రాజైన సొలొమోనున కిచ్చిన గంధవర్గములతో సాటియైన దేదియులేదు.

2dina 9:9 aame raajunaku reMDuvaMdala nalubadi maNugula baMgaaramunu vistaaramaina gaMdhavargamulanu ratnamulanu ichchenu; shaeba daeSapu raaNi raajaina solomOnuna kichchina gaMdhavargamulatO saaTiyaina daediyulaedu.

2దిన 9:10 ఇదియుగాక ఓఫీరునుండి బంగారము తెచ్చిన హీరాము పనివారును సొలొమోను పనివారును చందనపు మ్రానులను ప్రశస్తమైన రత్నములనుకూడ కొనివచ్చిరి.

2dina 9:10 idiyugaaka OpheerunuMDi baMgaaramu techchina heeraamu panivaarunu solomOnu panivaarunu chaMdanapu mraanulanu praSastamaina ratnamulanukooDa konivachchiri.

2దిన 9:11 ఆ చందనపు మ్రానులచేత రాజు యెహోవా మందిరమునకును రాజనగరునకును సౌపానములను, గాయకులకు తంబురలను సితారాలను చేయించెను, అటువంటి పని అంతకుముందు యూదాదేశమందు ఎవ్వరును చూచియుండలేదు.

2dina 9:11 aa chaMdanapu mraanulachaeta raaju yehOvaa maMdiramunakunu raajanagarunakunu saupaanamulanu, gaayakulaku taMburalanu sitaaraalanu chaeyiMchenu, aTuvaMTi pani aMtakumuMdu yoodaadaeSamaMdu evvarunu choochiyuMDalaedu.

2దిన 9:12 షేబ దేశపు రాణి రాజునకు తీసికొనివచ్చిన వాటికి అతడిచ్చిన ప్రతి బహుమానములు గాక ఆమె మక్కువ పడి అడిగినదంతయు రాజైన సొలొమోను ఆమెకిచ్చెను; తరువాత ఆమె తన సేవకులను వెంటబెట్టుకొని మరలి తన దేశమునకు వెళ్లిపోయెను.

2dina 9:12 shaeba daeSapu raaNi raajunaku teesikonivachchina vaaTiki ataDichchina prati bahumaanamulu gaaka aame makkuva paDi aDiginadaMtayu raajaina solomOnu aamekichchenu; taruvaata aame tana saevakulanu veMTabeTTukoni marali tana daeSamunaku veLlipOyenu.

2దిన 9:13 గంధవర్గములు అమ్ము వర్తకులును ఇతర వర్తకులును కొనివచ్చు బంగారము గాక సొలొమోనునకు ఏటేట వచ్చు బంగారము వెయ్యిన్ని మూడువందల ముప్పది రెండు మణుగుల యెత్తు.

2dina 9:13 gaMdhavargamulu ammu vartakulunu itara vartakulunu konivachchu baMgaaramu gaaka solomOnunaku aeTaeTa vachchu baMgaaramu veyyinni mooDuvaMdala muppadi reMDu maNugula yettu.

2దిన 9:14 అరబీదేశపు రాజులందరును దేశాధిపతులును సొలొమోనునొద్దకు బంగారమును వెండియు తీసికొనివచ్చిరి.

2dina 9:14 arabeedaeSapu raajulaMdarunu daeSaadhipatulunu solomOnunoddaku baMgaaramunu veMDiyu teesikonivachchiri.

2దిన 9:15 రాజైన సొలొమోను సాగగొట్టిన బంగారముతో అలుగులుగల రెండువందల డాళ్లను చేయించెను; ఒక్కొక డాలునకు ఆరువందల తులముల బంగారము పట్టెను.

2dina 9:15 raajaina solomOnu saagagoTTina baMgaaramutO alugulugala reMDuvaMdala DaaLlanu chaeyiMchenu; okkoka Daalunaku aaruvaMdala tulamula baMgaaramu paTTenu.

2దిన 9:16 మరియు సాగగొట్టిన బంగారముతో మూడువందల కేడెములను చేయించెను; ఒక్కొక కేడెమునకు మూడువందల తులముల బంగారము పట్టెను; వాటిని రాజు లెబానోను అరణ్యపు నగరునందుంచెను.

2dina 9:16 mariyu saagagoTTina baMgaaramutO mooDuvaMdala kaeDemulanu chaeyiMchenu; okkoka kaeDemunaku mooDuvaMdala tulamula baMgaaramu paTTenu; vaaTini raaju lebaanOnu araNyapu nagarunaMduMchenu.

2దిన 9:17 మరియు రాజు దంతముతో ఒక గొప్ప సింహాసనము చేయించి ప్రశస్తమైన బంగారముతో దాని పొదిగించెను.

2dina 9:17 mariyu raaju daMtamutO oka goppa siMhaasanamu chaeyiMchi praSastamaina baMgaaramutO daani podigiMchenu.

2దిన 9:18 ఆ సింహాసనమునకు దానితో కలిసియున్న ఆరు బంగారపు సోపానములును సింహాసనమునకు కట్టియున్న బంగారపు పాదపీఠమును ఉండెను, కూర్చుండుచోటికి ఇరుప్రక్కల ఊతలుండెను, ఊతలదగ్గర రెండు సింహములుండెను;

2dina 9:18 aa siMhaasanamunaku daanitO kalisiyunna aaru baMgaarapu sOpaanamulunu siMhaasanamunaku kaTTiyunna baMgaarapu paadapeeThamunu uMDenu, koorchuMDuchOTiki iruprakkala ootaluMDenu, ootaladaggara reMDu siMhamuluMDenu;

2దిన 9:19 ఆ యారు సోపానములమీద ఇరుప్రక్కల పండ్రెండు సింహములు నిలిచియుండెను, ఏ రాజ్యమందైనను అటువంటి పని చేయబడలేదు.

2dina 9:19 aa yaaru sOpaanamulameeda iruprakkala paMDreMDu siMhamulu nilichiyuMDenu, ae raajyamaMdainanu aTuvaMTi pani chaeyabaDalaedu.

2దిన 9:20 మరియు రాజైన సొలొమోనునకున్న పానపాత్రలన్నియును బంగారపువై యుండెను; లెబానోను అరణ్యపు నగరునన్న ఉపకరణములన్నియు బంగారముతో చేసినవి; హీరాముయొక్క పనివారితో కూడ రాజు ఓడలు తర్షీషుకు పోయి మూడు సంవత్సరములకు ఒక మారు బంగారము, వెండి, యేనుగు దంతము, కోతులు, నెమళ్లు అను సరకులతో వచ్చుచుండెను గనుక

2dina 9:20 mariyu raajaina solomOnunakunna paanapaatralanniyunu baMgaarapuvai yuMDenu; lebaanOnu araNyapu nagarunanunna upakaraNamulanniyu baMgaaramutO chaesinavi; heeraamuyokka panivaaritO kooDa raaju ODalu tarsheeshuku pOyi mooDu saMvatsaramulaku oka maaru baMgaaramu, veMDi, yaenugu daMtamu, kOtulu, nemaLlu anu sarakulatO vachchuchuMDenu ganuka

2దిన 9:21 సొలొమోను దినములలో వెండి యెన్నికకు రానిదాయెను

2dina 9:21 solomOnu dinamulalO veMDi yennikaku raanidaayenu

2దిన 9:22 రాజైన సొలొమోను భూరాజులందరికంటెను ఐశ్వర్యమందును జ్ఞానమందును అధికుడాయెను.

2dina 9:22 raajaina solomOnu bhooraajulaMdarikaMTenu aiSvaryamaMdunu j~naanamaMdunu adhikuDaayenu.

2దిన 9:23 దేవుడు సొలొమోనుయొక్క హృదయమందుంచిన జ్ఞానోక్తులను వినుటకై భూరాజులందరును అతని ముఖదర్శనము చేయగోరిరి.

2dina 9:23 daevuDu solomOnuyokka hRdayamaMduMchina j~naanOktulanu vinuTakai bhooraajulaMdarunu atani mukhadarSanamu chaeyagOriri.

2దిన 9:24 మరియు ప్రతివాడును ఏటేట వెండి వస్తువులను బంగారు వస్తువులను వస్త్రములను ఆయుధములను గంధవర్గములను గుఱ్ఱములను కంచరగాడిదలను కానుకలుగా తీసికొనివచ్చెను.

2dina 9:24 mariyu prativaaDunu aeTaeTa veMDi vastuvulanu baMgaaru vastuvulanu vastramulanu aayudhamulanu gaMdhavargamulanu gu~r~ramulanu kaMcharagaaDidalanu kaanukalugaa teesikonivachchenu.

2దిన 9:25 రథములు నిలువయుంచు పట్టణములలోను రాజునొద్ద యెరూషలేములోను సొలొమోనునకు నాలుగువేల గుఱ్ఱపు సాలలును రథములును పండ్రెండువేల గుఱ్ఱపు రౌతులును కలిగియుండెను.

2dina 9:25 rathamulu niluvayuMchu paTTaNamulalOnu raajunodda yerooshalaemulOnu solomOnunaku naaluguvaela gu~r~rapu saalalunu rathamulunu paMDreMDuvaela gu~r~rapu rautulunu kaligiyuMDenu.

2దిన 9:26 యూఫ్రటీసు నది మొదలుకొని ఫిలిష్తీయుల దేశమువరకును ఐగుప్తు సరిహద్దువరకును ఉండు రాజులందరి పైని అతడు ఏలుబడి చేసెను.

2dina 9:26 yoophraTeesu nadi modalukoni philishteeyula daeSamuvarakunu aiguptu sarihadduvarakunu uMDu raajulaMdari paini ataDu aelubaDi chaesenu.

2దిన 9:27 రాజు యెరూషలేమునందు వెండి రాళ్లంత విస్తారముగా నుండునట్లును, దేవదారు మ్రానులు షెఫేలా ప్రదేశముననున్న మేడివృక్షములంత విస్తారముగా నుండునట్లును చేసెను.

2dina 9:27 raaju yerooshalaemunaMdu veMDi raaLlaMta vistaaramugaa nuMDunaTlunu, daevadaaru mraanulu shephaelaa pradaeSamunanunna maeDivRkshamulaMta vistaaramugaa nuMDunaTlunu chaesenu.

2దిన 9:28 ఐగుప్తునుండియు సకల దేశములనుండియు సొలొమోనునకు గుఱ్ఱములు తేబడెను.

2dina 9:28 aiguptunuMDiyu sakala daeSamulanuMDiyu solomOnunaku gu~r~ramulu taebaDenu.

2దిన 9:29 సొలొమోను చేసిన కార్యములన్నిటినిగూర్చి ప్రవక్తయైన నాతాను రచించిన గ్రంథమందును, షిలోనీయుడైన అహీయా రచించిన ప్రవచన గ్రంథమందును, నెబాతు కుమారుడైన యరొబామునుగూర్చి దీర్ఘదర్శియైన ఇద్దోకు గ్రంథమందును వ్రాయబడియున్నది.

2dina 9:29 solomOnu chaesina kaaryamulanniTinigoorchi pravaktayaina naataanu rachiMchina graMthamaMdunu, shilOneeyuDaina aheeyaa rachiMchina pravachana graMthamaMdunu, nebaatu kumaaruDaina yarobaamunugoorchi deerghadarSiyaina iddOku graMthamaMdunu vraayabaDiyunnadi.

2దిన 9:30 సొలొమోను యెరూషలేమునందు ఇశ్రాయేలీయులందరిమీద నలుబది సంవత్సరములు ఏలుబడి చేసెను.

2dina 9:30 solomOnu yerooshalaemunaMdu iSraayaeleeyulaMdarimeeda nalubadi saMvatsaramulu aelubaDi chaesenu.

2దిన 9:31 తరువాత సొలొమోను తన పితరులతో కూడ నిద్రించి తన తండ్రియైన దావీదు పట్టణమందు పాతిపెట్టబడెను; అతనికి బదులుగా అతని కుమారుడైన రెహబాము రాజాయెను.

2dina 9:31 taruvaata solomOnu tana pitarulatO kooDa nidriMchi tana taMDriyaina daaveedu paTTaNamaMdu paatipeTTabaDenu; ataniki badulugaa atani kumaaruDaina rehabaamu raajaayenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# adhyaayamu 10

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 10:1 రెహబాామునకు పట్టాభిషేకము చేయుటకై ఇశ్రాయేలీయులందరును షెకెమునకు వెళ్లగా రెహబాము షెకెమునకు పోయెను.

2dina 10:1 rehabaamunaku paTTaabhishaekamu chaeyuTakai iSraayaeleeyulaMdarunu shekemunaku veLlagaa rehabaamu shekemunaku pOyenu.

2దిన 10:2 రాజైన సొలొమోను సమక్షమునుండి పారిపోయి ఐగుప్తులో వాసము చేయుచున్న నెబాతు కుమారుడైన యరొబాము అది విని ఐగుప్తునుండి తిరిగిరాగా జనులు అతని పిలిపించిరి.

2dina 10:2 raajaina solomOnu samakshamunuMDi paaripOyi aiguptulO vaasamu chaeyuchunna nebaatu kumaaruDaina yarobaamu adi vini aiguptunuMDi tirigiraagaa janulu atani pilipiMchiri.

2దిన 10:3 యరొబామును ఇశ్రాయేలువారందరును కూడి వచ్చి నీ తండ్రి మా కాడిని బరువుచేసెను;

2dina 10:3 yarobaamunu iSraayaeluvaaraMdarunu kooDi vachchi nee taMDri maa kaaDini baruvuchaesenu;

2దిన 10:4 నీ తండ్రి నియమించిన కఠిన దాస్యమును అతడు మామీద ఉంచిన బరువైన కాడిని నీవు ఇప్పుడు చులుకన చేసినయెడల మేము నిన్ను సేవింతుమని రెహబాముతో మనవిచేయగా

2dina 10:4 nee taMDri niyamiMchina kaThina daasyamunu ataDu maameeda uMchina baruvaina kaaDini neevu ippuDu chulukana chaesinayeDala maemu ninnu saeviMtumani rehabaamutO manavichaeyagaa

2దిన 10:5 అతడు మీరు మూడు దినములు తాళి మరల నాయొద్దకు రండని చెప్పెను గనుక జనులు వెళ్లిపోయిరి.

2dina 10:5 ataDu meeru mooDu dinamulu taaLi marala naayoddaku raMDani cheppenu ganuka janulu veLlipOyiri.

2దిన 10:6 అప్పుడు రాజైన రెహబాము తన తండ్రియైన సొలొమోను సజీవియైయుండగా అతని సమక్షమున నిలిచిన పెద్దలను పిలిపించి--యీ జనులకు నేనేమి ప్రత్యుత్తరమియ్యవలెను? మీరు చెప్పు ఆలోచన ఏది అని అడుగగా

2dina 10:6 appuDu raajaina rehabaamu tana taMDriyaina solomOnu sajeeviyaiyuMDagaa atani samakshamuna nilichina peddalanu pilipiMchi--yee janulaku naenaemi pratyuttaramiyyavalenu? meeru cheppu aalOchana aedi ani aDugagaa

2దిన 10:7 వారు నీవు ఈ జనులయెడల దయా దాక్షిణ్యములు చూపి వారితో మంచి మాటలాడినయెడల వారు ఎప్పటికిని నీకు దాసులగుదురని అతనితో చెప్పిరి.

2dina 10:7 vaaru neevu ee janulayeDala dayaa daakshiNyamulu choopi vaaritO maMchi maaTalaaDinayeDala vaaru eppaTikini neeku daasulagudurani atanitO cheppiri.

2దిన 10:8 అయితే అతడు పెద్దలు తనకు చెప్పిన ఆలోచన త్రోసివేసి, తనతోకూడ పెరిగి తన యెదుటనున్న యౌవనస్థులతో ఆలోచనచేసి

2dina 10:8 ayitae ataDu peddalu tanaku cheppina aalOchana trOsivaesi, tanatOkooDa perigi tana yeduTanunna yauvanasthulatO aalOchanachaesi

2దిన 10:9 నీ తండ్రి మామీద ఉంచిన కాడిని చులుకన చేయుమని నన్నడిగిన యీ జనులకు ప్రత్యుత్తరమేమి ఇయ్యవలెనని మీరు యోచింతురో చెప్పుడని వారినడుగగా

2dina 10:9 nee taMDri maameeda uMchina kaaDini chulukana chaeyumani nannaDigina yee janulaku pratyuttaramaemi iyyavalenani meeru yOchiMturO cheppuDani vaarinaDugagaa

2దిన 10:10 అతనితో కూడ పెరిగిన యీ యౌవనస్థులు అతనితో ఇట్లనిరి నీ తండ్రి మా కాడిని బరువుచేసెను, నీవు దానిని చులుకన చేయుమని నీతో పలికిన యీ జనులతో నీవు చెప్పవలసినదేమనగా నా చిటికెనవ్రేలు నా తండ్రియొక్క నడుముకంటె బరువుగా ఉండును;

2dina 10:10 atanitO kooDa perigina yee yauvanasthulu atanitO iTlaniri nee taMDri maa kaaDini baruvuchaesenu, neevu daanini chulukana chaeyumani neetO palikina yee janulatO neevu cheppavalasinadaemanagaa naa chiTikenavraelu naa taMDriyokka naDumukaMTe baruvugaa uMDunu;

2దిన 10:11 నా తండ్రి బరువైన కాడి మీమీద మోపెను గాని నేను మీ కాడిని మరింత బరువు చేయుదును; నా తండ్రి మిమ్మును చబుకులతో దండించెను గాని నేను కొరడాలతో మిమ్మును దండించెదనని చెప్పుము.

2dina 10:11 naa taMDri baruvaina kaaDi meemeeda mOpenu gaani naenu mee kaaDini mariMta baruvu chaeyudunu; naa taMDri mimmunu chabukulatO daMDiMchenu gaani naenu koraDaalatO mimmunu daMDiMchedanani cheppumu.

2దిన 10:12 మూడవ దినమందు నాయొద్దకు తిరిగిరండని రాజు చెప్పిన ప్రకారము యరొబామును జనులందరును మూడవ దినమందు రెహబామునొద్దకు రాగా

2dina 10:12 mooDava dinamaMdu naayoddaku tirigiraMDani raaju cheppina prakaaramu yarobaamunu janulaMdarunu mooDava dinamaMdu rehabaamunoddaku raagaa

2దిన 10:13 రాజైన రెహబాము పెద్దల ఆలోచనను త్రోసివేసి, యౌవనస్థులు చెప్పిన ప్రకారము వారితో మాటలాడి

2dina 10:13 raajaina rehabaamu peddala aalOchananu trOsivaesi, yauvanasthulu cheppina prakaaramu vaaritO maaTalaaDi

2దిన 10:14 వారికి కఠినమైన ప్రత్యుత్తరమిచ్చెను; ఎట్లనగా నా తండ్రి మీ కాడిని బరువుచేసెను, నేను దానిని మరింత బరువు చేయుదును; నా తండ్రి మిమ్మును చబుకులతో దండించెను, నేను మిమ్మును కొరడాలతో దండించెదనని చెప్పెను.

2dina 10:14 vaariki kaThinamaina pratyuttaramichchenu; eTlanagaa naa taMDri mee kaaDini baruvuchaesenu, naenu daanini mariMta baruvu chaeyudunu; naa taMDri mimmunu chabukulatO daMDiMchenu, naenu mimmunu koraDaalatO daMDiMchedanani cheppenu.

2దిన 10:15 యెహోవా షిలోనీయుడైన అహీయాద్వారా నెబాతు కుమారుడైన యరొబాముతో సెలవిచ్చిన తన మాటను స్థిరపరచునట్లు దేవుని నిర్ణయ ప్రకారము జనులు చేసిన మనవి రాజు ఆలకించకపోయెను.

2dina 10:15 yehOvaa shilOneeyuDaina aheeyaadvaaraa nebaatu kumaaruDaina yarobaamutO selavichchina tana maaTanu sthiraparachunaTlu daevuni nirNaya prakaaramu janulu chaesina manavi raaju aalakiMchakapOyenu.

2దిన 10:16 రాజు తాము చేసిన మనవి అంగీకరింపకపోవుట చూచి జనులు దావీదులో మాకు భాగము ఏది? యెష్షయి కుమారునియందు మాకు స్వాస్థ్యము లేదు; ఇశ్రాయేలువారలారా, మీ గుడారమునకు పోవుడి; దావీదూ, నీ సంతతివారిని నీవే చూచుకొనుమని రాజునకు ప్రత్యుత్తరమిచ్చి ఇశ్రాయేలువారందరును ఎవరి గుడారమునకు వారు వెళ్లిపోయిరి.

2dina 10:16 raaju taamu chaesina manavi aMgeekariMpakapOvuTa choochi janulu daaveedulO maaku bhaagamu aedi? yeshshayi kumaaruniyaMdu maaku svaasthyamu laedu; iSraayaeluvaaralaaraa, mee guDaaramunaku

pOvuDi; daaveedoo, nee saMtativaarini neevae choochukonumani raajunaku pratyuttaramichchi iSraayaeluvaaraMdarunu evari guDaaramunaku vaaru veLlipOyiri.

2దిన 10:17 అయితే యూదా పట్టణములలో కాపురముండు ఇశ్రాయేలువారిమీద రెహబాము ఏలుబడి చేసెను.

2dina 10:17 ayitae yoodaa paTTaNamulalO kaapuramuMDu iSraayaeluvaarimeeda rehabaamu aelubaDi chaesenu.

2దిన 10:18 రాజైన రెహబాము వెట్టిపనివారిమీద అధికారియైన హదోరమును పంపగా ఇశ్రాయేలు వారు రాళ్లతో అతని చావగొట్టిరి గనుక రాజైన రెహబాము యెరూషలేమునకు పారిపోవలెనని త్వరపడి తన రథము ఎక్కెను.

2dina 10:18 raajaina rehabaamu veTTipanivaarimeeda adhikaariyaina hadOramunu paMpagaa iSraayaelu vaaru raaLlatO atani chaavagoTTiri ganuka raajaina rehabaamu yerooshalaemunaku paaripOvalenani tvarapaDi tana rathamu ekkenu.

2దిన 10:19 ఇశ్రాయేలువారు ఇప్పటికిని దావీదు సంతతివారిమీద తిరుగుబాటు చేసి నేటివరకును వారికి లోబడకయున్నారు.

2dina 10:19 iSraayaeluvaaru ippaTikini daaveedu saMtativaarimeeda tirugubaaTu chaesi naeTivarakunu vaariki lObaDakayunnaaru.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 11

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 11:1 రెహబాము యెరూషలేమునకు వచ్చినప్పుడు ఇశ్రాయేలువారితో యుద్ధము చేయుటకును, రాజ్యమును తనకు మరల రప్పించుకొనుటకును అతడు యూదావారిలోనుండియు బెన్యామీనీయులలోనుండియు ఏర్పరచబడిన యుద్ధ శాలులను లక్ష యెనుబది వేలమందిని సమకూర్చగా

2dina 11:1 rehabaamu yerooshalaemunaku vachchinappuDu iSraayaeluvaaritO yuddhamu chaeyuTakunu, raajyamunu tanaku marala rappiMchukonuTakunu ataDu yoodaavaarilOnuMDiyu benyaameeneeyulalOnuMDiyu aerparachabaDina yuddha Saalulanu laksha yenubadi vaelamaMdini samakoorchagaa

2దిన 11:2 దైవజనుడైన షెమయాకు యెహోవా వాక్కు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను

2dina 11:2 daivajanuDaina shemayaaku yehOvaa vaakku pratyakshamai yeelaagu selavichchenu

2దిన 11:3 నీవు యూదా రాజును సొలొమోను కుమారుడునగు రెహబాముతోను, యూదా యందును బెన్యామీనీయుల ప్రదేశమందును ఉండు ఇశ్రాయేలు వారందరితోను ఈ మాట ప్రకటించుము

2dina 11:3 neevu yoodaa raajunu solomOnu kumaaruDunagu rehabaamutOnu, yoodaa yaMdunu benyaameeneeyula pradaeSamaMdunu uMDu iSraayaelu vaaraMdaritOnu ee maaTa prakaTiMchumu

2దిన 11:4 ఈ కార్యము నావలన జరుగుచున్నదని యెహోవా సెలవిచ్చుచున్నాడు గనుక, బయలుదేరకుండను మీ సహోదరులతో యుద్ధము చేయకుండను మీరందరును మీ మీ యిండ్లకు తిరిగిపోవుడి అని చెప్పెను. కావున వారు యెహోవా మాటలు విని యరొబాముతో యుద్ధము చేయుట మాని వెళ్లిపోయిరి.

2dina 11:4 ee kaaryamu naavalana jaruguchunnadani yehOvaa selavichchuchunnaaDu ganuka, bayaludaerakuMDanu mee sahOdarulatO yuddhamu chaeyakuMDanu meeraMdarunu mee mee yiMDlaku tirigipOvuDi ani cheppenu. kaavuna vaaru yehOvaa maaTalu vini yarobaamutO yuddhamu chaeyuTa maani veLlipOyiri.

2దిన 11:5 రెహబాము యెరూషలేమునందు కాపురముండి యూదా ప్రదేశమందు ప్రాకారపురములను కట్టించెను.

2dina 11:5 rehabaamu yerooshalaemunaMdu kaapuramuMDi yoodaa pradaeSamaMdu praakaarapuramulanu kaTTiMchenu.

2దిన 11:6 అతడు బేత్లెహేము, ఏతాము, తెకోవ, బేత్సూరు,

2dina 11:6 ataDu baetlehaemu, aetaamu, tekOva, baetsooru,

2దిన 11:7 శోకో, అదుల్లాము, గాతు,

2dina 11:7 SOkO, adullaamu, gaatu,

2దిన 11:8 మారేషా, జీపు, అదోరయీము,

2dina 11:8 maaraeshaa, jeepu, adOrayeemu,

2దిన 11:9 లాకీషు, అజేకా,

2dina 11:9 laakeeshu, ajaekaa,

2దిన 11:10 జొర్యా, అయ్యాలోను, హెబ్రోను అను యూదా బెన్యామీను ప్రదేశములందుండు ప్రాకార పురములను కట్టించి

2dina 11:10 joryaa, ayyaalOnu, hebrOnu anu yoodaa benyaameenu pradaeSamulaMduMDu praakaara puramulanu kaTTiMchi

2దిన 11:11 దుర్గములను బలపరచి, వాటిలో అధిపతులను ఉంచి, ఆహారమును నూనెను ద్రాక్షారసమును సమకూర్చెను.

2dina 11:11 durgamulanu balaparachi, vaaTilO adhipatulanu uMchi, aahaaramunu noonenu draakshaarasamunu samakoorchenu.

2దిన 11:12 మరియు వాటిలో డాళ్లను బల్లెములను ఉంచి ఆ పట్టణములను బహు బలవంతమైన వాటిగా చేసెను. యూదావారును బెన్యామీనీయులును అతని పక్షముననుండిరి.

2dina 11:12 mariyu vaaTilO DaaLlanu ballemulanu uMchi aa paTTaNamulanu bahu balavaMtamaina vaaTigaa chaesenu. yoodaavaarunu benyaameeneeyulunu atani pakshamunanuMDiri.

2దిన 11:13 ఇశ్రాయేలువారి మధ్యనుండు యాజకులును లేవీయులును తామున్న ప్రదేశముల సరిహద్దులను దాటి అతనియొద్దకు వచ్చి చేరిరి.

2dina 11:13 iSraayaeluvaari madhyanuMDu yaajakulunu laeveeyulunu taamunna pradaeSamula sarihaddulanu daaTi ataniyoddaku vachchi chaeriri.

2దిన 11:14 యరొబాామును అతని కుమారులును యెహోవాకు యాజకసేవ జరుగకుండ లేవీయులను త్రోసివేయగా, వారు తమ గ్రామములను స్వాస్థ్యములను విడచి, యూదా దేశమునకును యెరూషలేమునకును వచ్చిరి.

2dina 11:14 yarobaamunu atani kumaarulunu yehOvaaku yaajakasaeva jarugakuMDa laeveeyulanu trOsivaeyagaa, vaaru tama graamamulanu svaasthyamulanu viDachi, yoodaa daeSamunakunu yerooshalaemunakunu vachchiri.

2దిన 11:15 యరొబాాము బలిపీఠములకును దయ్యములకును తాను చేయించిన దూడలకును యాజకులను ఏర్పరచుకొనెను.

2dina 11:15 yarobaamu balipeeThamulakunu dayyamulakunu taanu chaeyiMchina dooDalakunu yaajakulanu aerparachukonenu.

2దిన 11:16 వారి చర్యలట్లుండగా ఇశ్రాయేలీయుల గోత్రములయందంతటను ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను వెదకుటకు మనస్సు నిలుపుకొనినవారు తమ పితరుల దేవుడైన యెహోవాకు బలులనర్పించుటకై యెరూషలేమునకు వచ్చిరి.

2dina 11:16 vaari charyalaTluMDagaa iSraayaeleeyula gOtramulayaMdaMtaTanu iSraayaeleeyula daevuDaina yehOvaanu vedakuTaku manassu nilupukoninavaaru tama pitarula daevuDaina yehOvaaku balulanarpiMchuTakai yerooshalaemunaku vachchiri.

2దిన 11:17 దావీదును సొలొమోనును నడచిన మార్గమందు మూడు సంవత్సరములు వారు నడచి, యూదా రాజ్యమును బలపరచి మూడు సంవత్సరములు సొలొమోను కుమారుడైన రెహబామునకు సహాయకులైరి.

2dina 11:17 daaveedunu solomOnunu naDachina maargamaMdu mooDu saMvatsaramulu vaaru naDachi, yoodaa raajyamunu balaparachi mooDu saMvatsaramulu solomOnu kumaaruDaina rehabaamunaku sahaayakulairi.

2దిన 11:18 రెహబాము, దావీదు కుమారుడైన యెరీమోతు కుమార్తెయగు మహలతును యెష్షయి కుమారుడైన ఏలీయాబు కుమార్తెయగు అబీహాయిలును వివాహము చేసికొనెమ.

2dina 11:18 rehabaamu, daaveedu kumaaruDaina yereemOtu kumaarteyagu mahalatunu yeshshayi kumaaruDaina aeleeyaabu kumaarteyagu abeehaayilunu vivaahamu chaesikonema.

2దిన 11:19 అతనికి యూషు షెమర్యా జహము అను కుమారులు కలిగిరి.

2dina 11:19 ataniki yooshu shemaryaa jahamu anu kumaarulu kaligiri.

2దిన 11:20 పిమ్మట అతడు అబ్షాలోము కుమార్తెయైన మయకాను వివాహము చేసికొనగా ఆమె అతనికి అబీయాను అత్తయిని జీజాను షెలోమీతును కనెను.

2dina 11:20 pimmaTa ataDu abshaalOmu kumaarteyaina mayakaanu vivaahamu chaesikonagaa aame ataniki abeeyaanu attayini jeejaanu shelOmeetunu kanenu.

2దిన 11:21 రెహబాము పదునెనిమిదిమంది భార్యలను పెండ్లిచేసికొని అరువదిమంది ఉపపత్నులను తెచ్చుకొని యిరువది యెనిమిదిమంది కుమారులను అరువదిమంది కుమార్తెలను కనెను; అయితే తన భార్యలందరికంటెను ఉపపత్నులందరికంటెను అబ్షాలోము కుమార్తెయైన మయకాను అతడు ఎక్కువగా ప్రేమించెను.

2dina 11:21 rehabaamu padunenimidimaMdi bhaaryalanu peMDlichaesikoni aruvadimaMdi upapatnulanu techchukoni yiruvadi yenimidimaMdi kumaarulanu aruvadimaMdi kumaartelanu kanenu; ayitae tana bhaaryalaMdarikaMTenu upapatnulaMdarikaMTenu abshaalOmu kumaarteyaina mayakaanu ataDu ekkuvagaa praemiMchenu.

2దిన 11:22 రెహబాము మయకాకు పుట్టిన కుమారుడైన అబీయాను రాజును చేయతలచి, అతని సహోదరులమీద ప్రధానునిగాను అధిపతినిగాను అతని నియమించెను.

2dina 11:22 rehabaamu mayakaaku puTTina kumaaruDaina abeeyaanu raajunu chaeyatalachi, atani sahOdarulameeda pradhaanunigaanu adhipatinigaanu atani niyamiMchenu.

2దిన 11:23 అతడు మంచి మెలకువగలవాడై తన కుమారులలో శేషించినవారిని యూదా బెన్యామీను సంబంధములైన ఆ యా ప్రదేశములలోని ఆ యా ప్రాకారపురములయందు అధిపతులుగా నియమించి వారికి విస్తారమైన సొత్తు ఇచ్చి వారికి పెండ్లిండ్లు చేసెను.


2dina 11:23 ataDu maMchi melakuvagalavaaDai tana kumaarulalO SaeshiMchinavaarini yoodaa benyaameenu saMbaMdhamulaina aa yaa pradaeSamulalOni aa yaa praakaarapuramulayaMdu adhipatulugaa niyamiMchi vaariki vistaaramaina sottu ichchi vaariki peMDliMDlu chaesenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# adhyaayamu 12

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 12:1 రెహబాము రాజ్యము స్థిరపడి తాను బలపరచబడిన తరువాత అతడును ఇశ్రాయేలీయులందరును యెహోవా ధర్మశాస్త్రమును విసర్జించిరి.

2dina 12:1 rehabaamu raajyamu sthirapaDi taanu balaparachabaDina taruvaata ataDunu iSraayaeleeyulaMdarunu yehOvaa dharmaSaastramunu visarjiMchiri.

2దిన 12:2 వారు యెహోవా యెడల ద్రోహము చేసినందున రాజైన రెహబాము యొక్క అయిదవ సంవత్సరమందు ఐగుప్తు రాజైన షీషకు వెయ్యిన్ని రెండువందల రథములతోను అరువదివేల గుఱ్ఱపు రౌతులతోను యెరూషలేముమీదికి వచ్చెను.

2dina 12:2 vaaru yehOvaa yeDala drOhamu chaesinaMduna raajaina rehabaamu yokka ayidava saMvatsaramaMdu aiguptu raajaina sheeshaku veyyinni reMDuvaMdala rathamulatOnu aruvadivaela gu~r~rapu rautulatOnu yerooshalaemumeediki vachchenu.

2దిన 12:3 అతనితో కూడ ఐగుప్తునుండి వచ్చిన లూబీయులు సుక్కీయులు కూషీయులు అనువారు లెక్కకు మించియుండిరి.

2dina 12:3 atanitO kooDa aiguptunuMDi vachchina loobeeyulu sukkeeyulu koosheeyulu anuvaaru lekkaku miMchiyuMDiri.

2దిన 12:4 అతడు యూదాకు సమీపమైన ప్రాకార పురములను పట్టుకొని యెరూషలేమువరకు రాగా

2dina 12:4 ataDu yoodaaku sameepamaina praakaara puramulanu paTTukoni yerooshalaemuvaraku raagaa

2దిన 12:5 ప్రవక్తయైన షెమయా రెహబామునొద్దకును, షీషకునకును భయపడి యెరూషలేమునకు వచ్చి కూడియున్న యూదావారి అధిపతులయొద్దకును వచ్చి మీరు నన్ను విసర్జించితిరి గనుక నేను మిమ్మును షీషకుచేతిలో పడనిచ్చియున్నానని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పెను.

2dina 12:5 pravaktayaina shemayaa rehabaamunoddakunu, sheeshakunakunu bhayapaDi yerooshalaemunaku vachchi kooDiyunna yoodaavaari adhipatulayoddakunu vachchi meeru nannu visarjiMchitiri ganuka naenu mimmunu sheeshakuchaetilO paDanichchiyunnaanani yehOvaa selavichchuchunnaaDani cheppenu.

2దిన 12:6 అప్పుడు ఇశ్రాయేలీయుల అధిపతులును రాజును తమ్మును తాము తగ్గించుకొని యెహోవా న్యాయస్థుడని ఒప్పుకొనిరి.

2dina 12:6 appuDu iSraayaeleeyula adhipatulunu raajunu tammunu taamu taggiMchukoni yehOvaa nyaayasthuDani oppukoniri.

2దిన 12:7 వారు తమ్మును తాము తగ్గించుకొనుట యెహోవా చూచెను గనుక యెహోవా వాక్కు షెమయాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను వారు తమ్మును తాము తగ్గించుకొనిరి గనుక నేను వారిని నాశనముచేయక, షీషకు ద్వారా నా ఉగ్రతను యెరూషలేముమీద కుమ్మరింపక త్వరలోనే వారికి రక్షణ దయచేసెదను.

2dina 12:7 vaaru tammunu taamu taggiMchukonuTa yehOvaa choochenu ganuka yehOvaa vaakku shemayaaku pratyakshamai yeelaagu selavichchenu vaaru tammunu taamu taggiMchukoniri ganuka naenu vaarini naaSanamuchaeyaka, sheeshaku dvaaraa naa ugratanu yerooshalaemumeeda kummariMpaka tvaralOnae vaariki rakshaNa dayachaesedanu.

2దిన 12:8 అయితే నన్ను సేవించుటకును, భూరాజులకు దాసులైయుండుటకును ఎంత భేదమున్నదో వారు తెలిసికొనునట్లు వారు అతనికి దాసులగుదురు.

2dina 12:8 ayitae nannu saeviMchuTakunu, bhooraajulaku daasulaiyuMDuTakunu eMta bhaedamunnadO vaaru telisikonunaTlu vaaru ataniki daasulaguduru.

2దిన 12:9 ఐగుప్తురాజైన షీషకు యెరూషలేముమీదికి వచ్చి యెహోవా మందిరపు బొక్కసములన్నిటిని రాజనగరులోని బొక్కసములన్నిటిని దోచుకొని, సొలొమోను చేయించిన బంగారపు డాళ్లను తీసికొనిపోయెను.

2dina 12:9 aigupturaajaina sheeshaku yerooshalaemumeediki vachchi yehOvaa maMdirapu bokkasamulanniTini raajanagarulOni bokkasamulanniTini dOchukoni, solomOnu chaeyiMchina baMgaarapu DaaLlanu teesikonipOyenu.

2దిన 12:10 వాటికి బదులుగా రాజైన రెహబాము ఇత్తడి డాళ్లను చేయించి వాటిని రాజనగరుయొక్క ద్వారమును కాయు సేవకుల యొక్క అధిపతులకు అప్పగించెను.

2dina 12:10 vaaTiki badulugaa raajaina rehabaamu ittaDi DaaLlanu chaeyiMchi vaaTini raajanagaruyokka dvaaramunu kaayu saevakula yokka adhipatulaku appagiMchenu.

2దిన 12:11 రాజు యెహోవా మందిరములోనికి ప్రవేశించినప్పుడెల్ల నగరు సేవకులు వచ్చి వాటిని ఎత్తి తరువాత వాటిని మరల గదిలో ఉంచుచు వచ్చిరి.

2dina 12:11 raaju yehOvaa maMdiramulOniki pravaeSiMchinappuDella nagaru saevakulu vachchi vaaTini etti taruvaata vaaTini marala gadilO uMchuchu vachchiri.

2దిన 12:12 అతడు తన్ను తాను తగ్గించుకొనినందున యెహోవా అతని బొత్తిగా నిర్మూలముచేయక, యూదావారు కొంతమట్టుకు మంచితనము ననుసరించుట చూచి తన కోపము అతనిమీదనుండి త్రిప్పుకొనెను.

2dina 12:12 ataDu tannu taanu taggiMchukoninaMduna yehOvaa atani bottigaa nirmoolamuchaeyaka, yoodaavaaru koMtamaTTuku maMchitanamu nanusariMchuTa choochi tana kOpamu atanimeedanuMDi trippukonenu.

2దిన 12:13 రాజైన రెహబాము యెరూషలేమునందు స్థిరపడి యేలుబడి చేసెను; రెహబాము ఏలనారంభించినప్పుడు నలుబదియొక సంవత్సరముల యీడుగలవాడై యుండెను; తన నామమును అచ్చట ఉంచుటకై ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలోనుండి యెహోవా కోరుకొనిన పట్టణమగు యెరూషలేమునందు అతడు పదునేడు సంవత్సరములు ఏలెను, అతని తల్లి పేరు నయమా, ఆమె అమ్మోనీయురాలు.

2dina 12:13 raajaina rehabaamu yerooshalaemunaMdu sthirapaDi yaelubaDi chaesenu; rehabaamu aelanaaraMbhiMchinappuDu nalubadiyoka saMvatsaramula yeeDugalavaaDai yuMDenu; tana naamamunu achchaTa uMchuTakai iSraayaeleeyula gOtramulanniTilOnuMDi yehOvaa kOrukonina paTTaNamagu yerooshalaemunaMdu ataDu padunaeDu saMvatsaramulu aelenu, atani talli paeru nayamaa, aame ammOneeyuraalu.

2దిన 12:14 అతడు తన మనస్సు యెహోవాను వెదకుటయందు నిలుపుకొనక చెడుక్రియలు చేసెను.

2dina 12:14 ataDu tana manassu yehOvaanu vedakuTayaMdu nilupukonaka cheDukriyalu chaesenu.

2దిన 12:15 రెహబాము చేసిన కార్యములన్నిటినిగూర్చియు షెమయా రచించిన గ్రంథమందును దీర్ఘదర్శియైన ఇద్దో రచించిన వంశావళియందును వ్రాయబడియున్నది.

2dina 12:15 rehabaamu chaesina kaaryamulanniTinigoorchiyu shemayaa rachiMchina graMthamaMdunu deerghadarSiyaina iddO rachiMchina vaMSaavaLiyaMdunu vraayabaDiyunnadi.

2దిన 12:16 రెహబాామునకును యరొబాామునకును యుద్ధము యెడతెగక జరిగెను. రెహబాాము తన పితరులతో కూడ నిద్రించి దావీదు పట్టణమందు పాతిపెట్టబడెను, అతని కుమారుడైన అబీయా అతనికి బదులుగా రాజాయెను.

2dina 12:16 rehabaamunakunu yarobaamunakunu yuddhamu yeDategaka jarigenu. rehabaamu tana pitarulatO kooDa nidriMchi daaveedu paTTaNamaMdu paatipeTTabaDenu, atani kumaaruDaina abeeyaa ataniki badulugaa raajaayenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# adhyaayamu 13

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 13:1 రాజైన యరొబాము ఏలుబడిలో పదునెనిమిదవ సంవత్సరమందు అబీయా
యూదావారిమీద ఏలనారంభించెను.

2dina 13:1 raajaina yarobaamu aelubaDilO padunenimidava saMvatsaramaMdu abeeyaa yoodaavaarimeeda aelanaaraMbhiMchenu.

2దిన 13:2 అతడు మూడు సంవత్సరములు యెరూషలేమునందు ఏలెను; అతని తల్లిపేరు మీకాయా,
ఆమె గిబియా ఊరివాడైన ఊరియేలు కుమార్తె.

2dina 13:2 ataDu mooDu saMvatsaramulu yerooshalaemunaMdu aelenu; atani tallipaeru meekaayaa, aame gibiyaa oorivaaDaina ooriyaelu kumaarte.

2దిన 13:3 అబీయాకును యరొబామునకును యుద్ధము కలుగగా అబీయా నాలుగు లక్షలమంది
పరాక్రమశాలుల సైన్యము ఏర్పరచుకొని యుద్ధమునకు సిద్ధము చేసెను; యరొబామును ఎనిమిది
లక్షలమంది పరాక్రమశాలులను ఏర్పరచుకొని అతనికి ఎదురుగా వారిని యుద్ధమునకు
వ్యూహపరచెను.

2dina 13:3 abeeyaakunu yarobaamunakunu yuddhamu kalugagaa abeeyaa naalugu lakshalamaMdi paraakramaSaalula sainyamu aerparachukoni yuddhamunaku siddhamu chaesenu; yarobaamunu enimidi lakshalamaMdi paraakramaSaalulanu aerparachukoni ataniki edurugaa vaarini yuddhamunaku vyoohaparachenu.

2దిన 13:4 అప్పుడు అబీయా ఎఫ్రాయిము మన్యమందుండు సెమరాయిము కొండమీద నిలిచి
ప్రకటించినదేమనగా యరొబామా, ఇశ్రాయేలు వారలారా, మీరందరును నాకు చెవియొగ్గుడి.

2dina 13:4 appuDu abeeyaa ephraayimu manyamaMduMDu semaraayimu koMDameeda nilichi prakaTiMchinadaemanagaa yarobaamaa, iSraayaelu vaaralaaraa, meeraMdarunu naaku cheviyogguDi.

2దిన 13:5 ఇశ్రాయేలు రాజ్యమును ఎల్లప్పుడును ఏలునట్లుగా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా
దావీదుతోను అతని సంతతివారితోను భంగము కాజాలని1 నిబంధన చేసి దానిని వారికిచ్చెనని మీరు
తెలిసికొందురు గదా.

2dina 13:5 iSraayaelu raajyamunu ellappuDunu aelunaTlugaa iSraayaeleeyula daevuDaina yehOvaa daaveedutOnu atani saMtativaaritOnu bhaMgamu kaajaalani1 nibaMdhana chaesi daanini vaarikichchenani meeru telisikoMduru gadaa.

2దిన 13:6 అయినను దావీదు కుమారుడైన సొలొమోనుకు దాసుడును నెబాతు కుమారుడునగు యరొబాము పనికిమాలిన దుష్టులతో కలిసి లేచి తన యజమానునిమీద తిరుగుబాటు చేసెను.

2dina 13:6 ayinanu daaveedu kumaaruDaina solomOnuku daasuDunu nebaatu kumaaruDunagu yarobaamu panikimaalina dushTulatO kalisi laechi tana yajamaanunimeeda tirugubaaTu chaesenu.

2దిన 13:7 సొలొమోను కుమారుడైన రెహబాము ఇంకను బాల్యదశలోనుండి ధైర్యము లేనివాడై వారిని ఎదిరించుటకు తగిన శక్తిలేకున్నప్పుడు వారు అతనితో యుద్ధము చేయుటకు సిద్ధమైరి.

2dina 13:7 solomOnu kumaaruDaina rehabaamu iMkanu baalyadaSalOnuMDi dhairyamu laenivaaDai vaarini ediriMchuTaku tagina SaktilaekunnappuDu vaaru atanitO yuddhamu chaeyuTaku siddhamairi.

2దిన 13:8 ఇప్పుడు దావీదు సంతతివారి వశమునను్న యెహోవా రాజ్యముతో మీరు యుద్ధముచేయ తెగించెదమని తలంచుచున్నారు. మీరు గొప్ప సైన్యముగా ఉన్నారు; యరొబాము మీకు దేవతలుగా చేయించిన బంగారు దూడలును మీయొద్ద ఉన్నవి.

2dina 13:8 ippuDu daaveedu saMtativaari vaSamunanunna yehOvaa raajyamutO meeru yuddhamuchaeya tegiMchedamani talaMchuchunnaaru. meeru goppa sainyamugaa unnaaru; yarobaamu meeku daevatalugaa chaeyiMchina baMgaaru dooDalunu meeyodda unnavi.

2దిన 13:9 మీరు అహరోను సంతతివారైన యెహోవా యాజకులను, లేవీయులను త్రోసివేసి, అన్యదేశముల జనులు చేయునట్లు మీకొరకు యాజకులను నియమించుకొంటిరి గదా? ఒక కోడెతోను ఏడు గొఱ్ఱ పొట్టేళ్లతోను తన్ను ప్రతిష్ఠించుటకైవచ్చు ప్రతివాడు, దైవములు కాని వాటికి యాజకుడగుచున్నాడు.

2dina 13:9 meeru aharOnu saMtativaaraina yehOvaa yaajakulanu, laeveeyulanu trOsivaesi, anyadaeSamula janulu chaeyunaTlu meekoraku yaajakulanu niyamiMchukoMTiri gadaa? oka kODetOnu aeDu go~r~ra poTTaeLlatOnu tannu pratishThiMchuTakaivachchu prativaaDu, daivamulu kaani vaaTiki yaajakuDaguchunnaaDu.

2దిన 13:10 అయితే యెహోవా మాకు దేవుడైయున్నాడు; మేము ఆయనను విసర్జించినవారము కాము; అహరోను సంతతివారు యెహోవాకు సేవచేయు యాజకులై యున్నారు; లేవీయులు చేయవలసిన పనులను లేవీయులే చేయుచున్నారు.

2dina 13:10 ayitae yehOvaa maaku daevuDaiyunnaaDu; maemu aayananu visarjiMchinavaaramu kaamu; aharOnu saMtativaaru yehOvaaku saevachaeyu yaajakulai yunnaaru; laeveeyulu chaeyavalasina panulanu laeveeyulae chaeyuchunnaaru.

2దిన 13:11 వారు ఉదయాస్తమయములయందు యెహోవాకు దహనబలులు అర్పించుచు, సుగంధద్రవ్యములతో ధూపము వేయుచు, పవిత్రమైన బల్లమీద సన్నిధిరొట్టెలు ఉంచుచు, బంగారు దీపస్తంభమును ప్రమిదెలను ప్రతి సాయంత్రము ముట్టించుచు వచ్చుచున్నారు; మేము మా దేవుడైన యెహోవా యేర్పరచిన విధినిబట్టి సమస్తము జరిగించుచున్నాము గాని మీరు ఆయనను విసర్జించిన వారైతిరి.

2dina 13:11 vaaru udayaastamayamulayaMdu yehOvaaku dahanabalulu arpiMchuchu, sugaMdhadravyamulatO dhoopamu vaeyuchu, pavitramaina ballameeda sannidhiroTTelu uMchuchu, baMgaaru deepastaMbhamunu pramidelanu prati saayaMtramu muTTiMchuchu vachchuchunnaaru; maemu maa daevuDaina yehOvaa yaerparachina vidhinibaTTi samastamu jarigiMchuchunnaamu gaani meeru aayananu visarjiMchina vaaraitiri.

2దిన 13:12 ఆలోచించుడి, దేవుడే మాకు తోడై మాకు అధిపతిగానున్నాడు, మీ మీద ఆర్భాటము చేయుటకై బూరలు పట్టుకొని ఊదునట్టి ఆయన యాజకులు మా పక్షమున ఉన్నారు; ఇశ్రాయేలువారలారా, మీ పితరుల దేవుడైన యెహోవాతో యుద్ధము చేయకుడి, చేసినను మీరు జయమొందరు.

2dina 13:12 aalOchiMchuDi, daevuDae maaku tODai maaku adhipatigaanunnaaDu, mee meeda aarbhaaTamu chaeyuTakai booralu paTTukoni oodunaTTi aayana yaajakulu maa pakshamuna unnaaru; iSraayaeluvaaralaaraa, mee pitarula daevuDaina yehOvaatO yuddhamu chaeyakuDi, chaesinanu meeru jayamoMdaru.

2దిన 13:13 యరొబాము వారి వెనుకటి భాగమందు మాటుగాండ్రను కొందరిని ఉంచి, సైన్యము యూదావారికి ముందును మాటుగాండ్ర వారికి వెనుకను ఉండునట్లు చేసెను.

2dina 13:13 yarobaamu vaari venukaTi bhaagamaMdu maaTugaaMDranu koMdarini uMchi, sainyamu yoodaavaariki muMdunu maaTugaaMDra vaariki venukanu uMDunaTlu chaesenu.

2దిన 13:14 యూదావారు తిరిగిచూచి యోధులు తమకు ముందును వెనుకను ఉన్నట్టు తెలిసికొని యెహోవాకు ప్రార్థన చేసిరి, యాజకులును బూరలు ఊదిరి.

2dina 13:14 yoodaavaaru tirigichoochi yOdhulu tamaku muMdunu venukanu unnaTTu telisikoni yehOvaaku praarthana chaesiri, yaajakulunu booralu oodiri.

2దిన 13:15 అప్పుడు యూదావారు ఆర్భటించిరి; యూదావారు ఆర్భటించినప్పుడు యరొబాామును ఇశ్రాయేలువారందరును అబీయా యెదుటను యూదావారి యెదుటను నిలువలేకుండునట్లు దేవుడు వారిని మొత్తినందున

2dina 13:15 appuDu yoodaavaaru aarbhaTiMchiri; yoodaavaaru aarbhaTiMchinappuDu yarobaamunu iSraayaeluvaaraMdarunu abeeyaa yeduTanu yoodaavaari yeduTanu niluvalaekuMDunaTlu daevuDu vaarini mottinaMduna

2దిన 13:16 ఇశ్రాయేలువారు యూదా వారి యెదుటనుండి పారిపోయిరి. దేవుడు వారిని యూదా వారిచేతికి అప్పగించినందున

2dina 13:16 iSraayaeluvaaru yoodaa vaari yeduTanuMDi paaripOyiri. daevuDu vaarini yoodaa vaarichaetiki appagiMchinaMduna

2దిన 13:17 అబీయాయును అతని జనులును వారిని ఘోరముగా సంహరించిరి. ఇశ్రాయేలు వారిలో అయిదు లక్షలమంది పరాక్రమశాలులు హతులైరి.

2dina 13:17 abeeyaayunu atani janulunu vaarini ghOramugaa saMhariMchiri. iSraayaelu vaarilO ayidu lakshalamaMdi paraakramaSaalulu hatulairi.

2దిన 13:18 ఈ ప్రకారము ఇశ్రాయేలువారు ఆ కాలమందు తగ్గింపబడిరి గాని యూదావారు తమ పితరుల దేవుడైన యెహోవాను ఆశ్రయించిన హేతువుచేత జయమొందిరి.

2dina 13:18 ee prakaaramu iSraayaeluvaaru aa kaalamaMdu taggiMpabaDiri gaani yoodaavaaru tama pitarula daevuDaina yehOvaanu aaSrayiMchina haetuvuchaeta jayamoMdiri.

2దిన 13:19 అబీయా యరొబామును తరిమి, బేతేలును దాని గ్రామములను యెషానాను దాని గ్రామములను ఎఫ్రోనును దాని గ్రామములను పట్టుకొనెను.

2dina 13:19 abeeyaa yarobaamunu tarimi, baetaelunu daani graamamulanu yeshaanaanu daani graamamulanu ephrOnunu daani graamamulanu paTTukonenu.

2దిన 13:20 అబీయా బ్రదికిన కాలమున యరొబాము మరల బలము పొందలేదు,యెహోవా అతని మొత్తినందుచేత అతడు మరణమొందెను.

2dina 13:20 abeeyaa bradikina kaalamuna yarobaamu marala balamu poMdalaedu,yehOvaa atani mottinaMduchaeta ataDu maraNamoMdenu.

2దిన 13:21 అబీయా వృద్ధినొందెను, అతడు పదునాలుగుమంది భార్యలను వివాహము చేసికొని యిరువది యిద్దరు కుమారులను పదునారుగురు కుమార్తెలను కనెను.

2dina 13:21 abeeyaa vRddhinoMdenu, ataDu padunaalugumaMdi bhaaryalanu vivaahamu chaesikoni yiruvadi yiddaru kumaarulanu padunaaruguru kumaartelanu kanenu.

2దిన 13:22 అబీయా చేసిన యితర కార్యములనుగూర్చియు, అతని చర్యనుగూర్చియు, అతని కాలమున జరిగిన సంగతులనుగూర్చియు ప్రవక్తయైన ఇద్దో రచించిన సటీక గ్రంథమునందు వ్రాయబడియున్నది.


2dina 13:22 abeeyaa chaesina yitara kaaryamulanugoorchiyu, atani charyanugoorchiyu, atani kaalamuna jariginasaMgatulanugoorchiyu pravaktayaina iddO rachiMchina saTeeka graMthamunaMdu vraayabaDiyunnadi.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 14

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 14:1 అబీయా తన పితరులతో కూడ నిద్రింపగా జనులు అతనిని దావీదు పట్టణమందు పాతిపెట్టిరి; అతనికి బదులుగా అతని కుమారుడైన ఆసా రాజాయెను. ఇతని దినములలో దేశము పది సంవత్సరములు నెమ్మది పొందెను.

2dina 14:1 abeeyaa tana pitarulatO kooDa nidriMpagaa janulu atanini daaveedu paTTaNamaMdu paatipeTTiri; ataniki badulugaa atani kumaaruDaina aasaa raajaayenu. itani dinamulalO daeSamu padi saMvatsaramulu nemmadi poMdenu.

2దిన 14:2 ఆసా తన దేవుడైన యెహోవా దృష్టికి అనుకూలముగాను యథార్థముగాను నడచినవాడై

2dina 14:2 aasaa tana daevuDaina yehOvaa dRshTiki anukoolamugaanu yathaarthamugaanu naDachinavaaDai

2దిన 14:3 అన్యదేవతల బలిపీఠములను పడగొట్టి ఉన్నత స్థలములను పాడుచేసి ప్రతిమలను పగులగొట్టి దేవతా స్తంభములను కొట్టివేయించి

2dina 14:3 anyadaevatala balipeeThamulanu paDagoTTi unnata sthalamulanu paaDuchaesi pratimalanu pagulagoTTi daevataa staMbhamulanu koTTivaeyiMchi

2దిన 14:4 వారి పితరుల దేవుడైన యెహోవాను ఆశ్రయించుటకును, ధర్మశాస్త్రమునుబట్టియు విధినిబట్టియు క్రియలు జరిగించుటకును, యూదావారికి ఆజ్ఞాపించి

2dina 14:4 vaari pitarula daevuDaina yehOvaanu aaSrayiMchuTakunu, dharmaSaastramunubaTTiyu vidhinibaTTiyu kriyalu jarigiMchuTakunu, yoodaavaariki aaj~naapiMchi

2దిన 14:5 ఉన్నత స్థలములను సూర్య దేవతాస్తంభములను యూదావారి పట్టణములన్నిటిలోనుండి తీసివేసెను. అతని యేలుబడియందు రాజ్యము నెమ్మదిగా ఉండెను.

2dina 14:5 unnata sthalamulanu soorya daevataastaMbhamulanu yoodaavaari paTTaNamulanniTilOnuMDi teesivaesenu. atani yaelubaDiyaMdu raajyamu nemmadigaa uMDenu.

2దిన 14:6 ఆ సంవత్సరములలో అతనికి యుద్ధములు లేకపోవుటచేత దేశములో నెమ్మదికలిగియుండెను; యెహోవా అతనికి విశ్రాంతి దయచేసియుండగా అతడు యూదా దేశమున ప్రాకారములుగల పట్టణములను కట్టించెను.

2dina 14:6 aa saMvatsaramulalO ataniki yuddhamulu laekapOvuTachaeta daeSamulO nemmadikaligiyuMDenu; yehOvaa ataniki viSraaMti

dayachaesiyuMDagaa ataDu yoodaa daeSamuna praakaaramulugala paTTaNamulanu kaTTiMchenu.

2దిన 14:7 అతడు యూదావారికి ఈలాగు ప్రకటన చేసెను మన దేవుడైన యెహోవాను మనము ఆశ్రయించితివిు, ఆశ్రయించినందున ఆయన మన చుట్టును నెమ్మది కలుగజేసియున్నాడు; దేశమందు మనము నిరభ్యంతరముగా తిరుగవచ్చును, మనము ఈ పట్టణములను కట్టించి, వాటికి ప్రాకారములను గోపురములను గుమ్మములను ద్వారబంధములను అమర్చుదము. కాగా వారు పట్టణములను కట్టి వృద్ధినొందిరి.

2dina 14:7 ataDu yoodaavaariki eelaagu prakaTana chaesenu mana daevuDaina yehOvaanu manamu aaSrayiMchitiviu, aaSrayiMchinaMduna aayana mana chuTTunu nemmadi kalugajaesiyunnaaDu; daeSamaMdu manamu nirabhyaMtaramugaa tirugavachchunu, manamu ee paTTaNamulanu kaTTiMchi, vaaTiki praakaaramulanu gOpuramulanu gummamulanu dvaarabaMdhamulanu amarchudamu. kaagaa vaaru paTTaNamulanu kaTTi vRddhinoMdiri.

2దిన 14:8 ఆ కాలమున డాళ్లను ఈటెలను పట్టుకొను మూడు లక్షలమంది యూదావారును, కేడెములు ధరించి విల్లువేయు రెండు లక్షల ఎనుబది వేలమంది బెన్యామీనీయులును కూడిన సైన్యము ఆసాకు ఉండెను; వీరందరును పరాక్రమశాలులై యుండిరి.

2dina 14:8 aa kaalamuna DaaLlanu eeTelanu paTTukonu mooDu lakshalamaMdi yoodaavaarunu, kaeDemulu dhariMchi villuvaeyu reMDu lakshala enubadi vaelamaMdi benyaameeneeyulunu kooDina sainyamu aasaaku uMDenu; veeraMdarunu paraakramaSaalulai yuMDiri.

2దిన 14:9 కూషీయుడైన జెరహు వారిమీద దండెత్తి వేయి వేల సైన్యమును మూడువందల రథములను కూర్చుకొని బయలుదేరి మారేషావరకు రాగా ఆసా అతనికి ఎదురుబోయెను.

2dina 14:9 koosheeyuDaina jerahu vaarimeeda daMDetti vaeyi vaela sainyamunu mooDuvaMdala rathamulanu koorchukoni bayaludaeri maaraeshaavaraku raagaa aasaa ataniki edurubOyenu.

2దిన 14:10 వారు మారేషానొద్ద జెపాతా అను పల్లపు స్థలమందు పంక్తులు తీర్చి యుద్ధము కలుపగా

2dina 14:10 vaaru maaraeshaanodda jepaataa anu pallapu sthalamaMdu paMktulu teerchi yuddhamu kalupagaa

2దిన 14:11 ఆసా తన దేవుడైన యెహోవాకు మొఱ్ఱపెట్టి యెహోవా, విస్తారమైన సైన్యము చేతిలో ఓడిపోకుండ బలములేనివారికి సహాయము చేయుటకు నీకన్న ఎవరును లేరు; మా దేవా యెహోవా,

మాకు సహాయము చేయుము, నిన్నే నమ్ముకొని యున్నాము, నీ నామమునుబట్టియే యీ సైన్యమును ఎదిరించుటకు బయలుదేరియున్నాము. యెహోవా నీవే మా దేవుడవు, నరమాత్రులను నీ పైని జయమొందనియ్యకుము అని ప్రార్థింపగా

2dina 14:11 aasaa tana daevuDaina yehOvaaku mo~r~rapeTTi yehOvaa, vistaaramaina sainyamu chaetilO ODipOkuMDa balamulaenivaariki sahaayamu chaeyuTaku neekanna evarunu laeru; maa daevaa yehOvaa, maaku sahaayamu chaeyumu, ninnae nammukoni yunnaamu, nee naamamunubaTTiyae yee sainyamunu ediriMchuTaku bayaludaeriyunnaamu. yehOvaa neevae maa daevuDavu, naramaatrulanu nee paini jayamoMdaniyyakumu ani praarthiMpagaa

2దిన 14:12 యెహోవా ఆ కూషీయులను ఆసా యెదుటను యూదావారి యెదుటను నిలువనియ్యక వారిని మొత్తినందున వారు పారిపోయిరి.

2dina 14:12 yehOvaa aa koosheeyulanu aasaa yeduTanu yoodaavaari yeduTanu niluvaniyyaka vaarini mottinaMduna vaaru paaripOyiri.

2దిన 14:13 ఆసాయును అతనితో కూడనున్న వారును గెరారువరకు వారిని తరుమగా కూషీయులు మరల పంక్తులు తీర్చలేక యెహోవా భయముచేతను ఆయన సైన్యపు భయముచేతను పారిపోయిరి. యూదావారు విశేషమైన కొల్లసొమ్ము పట్టుకొనిరి.

2dina 14:13 aasaayunu atanitO kooDanunna vaarunu geraaruvaraku vaarini tarumagaa koosheeyulu marala paMktulu teerchalaeka yehOvaa bhayamuchaetanu aayana sainyapu bhayamuchaetanu paaripOyiri. yoodaavaaru viSaeshamaina kollasommu paTTukoniri.

2దిన 14:14 గెరారు చుట్టునున్న పట్టణములలోని వారందరి మీదికి యెహోవా భయము వచ్చెను గనుక ఆ పట్టణములన్నిటిని కొల్లపెట్టి, వాటిలోనున్న మిక్కుటమైన కొల్లసొమ్మంతయు దోచుకొనిరి.

2dina 14:14 geraaru chuTTununna paTTaNamulalOni vaaraMdari meediki yehOvaa bhayamu vachchenu ganuka aa paTTaNamulanniTini kollapeTTi, vaaTilOnunna mikkuTamaina kollasommaMtayu dOchukoniri.

2దిన 14:15 మరియు వారు పసులసాలలను పడగొట్టి విస్తారమైన గొఱ్ఱలను ఒంటెలను సమకూర్చుకొని యెరూషలేమునకు తిరిగివచ్చిరి.


2dina 14:15 mariyu vaaru pasulasaalalanu paDagoTTi vistaaramaina go~r~ralanu oMTelanu samakoorchukoni yerooshalaemunaku tirigivachchiri.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 15

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 15:1 ఆ కాలమున దేవుని ఆత్మ ఓదేదు కుమారుడైన అజర్యామీదికి రాగా అతడు ఆసాను ఎదుర్కొనబోయి యీలాగు ప్రకటించెను

2dina 15:1 aa kaalamuna daevuni aatma Odaedu kumaaruDaina ajaryaameediki raagaa ataDu aasaanu edurkonabOyi yeelaagu prakaTiMchenu

2దిన 15:2 ఆసా, యూదావారలారా, బెన్యామీనీయులారా, మీరందరు నా మాట వినుడి. మీరు యెహోవా పక్షపువారైనయెడల ఆయన మీ పక్షమున నుండును; మీరు ఆయనయొద్ద విచారణచేసినయెడల ఆయన మీకు ప్రత్యక్షమగును; మీరు ఆయనను విసర్జించినయెడల ఆయన మిమ్మును విసర్జించును,

2dina 15:2 aasaa, yoodaavaaralaaraa, benyaameeneeyulaaraa, meeraMdaru naa maaTa vinuDi. meeru yehOvaa pakshapuvaarainayeDala aayana mee pakshamuna nuMDunu; meeru aayanayodda vichaaraNachaesinayeDala aayana meeku pratyakshamagunu; meeru aayananu visarjiMchinayeDala aayana mimmunu visarjiMchunu,

2దిన 15:3 నిజమైన దేవుడైనను ఉపదేశముచేయు యాజకులైనను, ధర్మశాస్త్రమైనను చాలా దినములు ఇశ్రాయేలీయులకు లేకుండపోవును.

2dina 15:3 nijamaina daevuDainanu upadaeSamuchaeyu yaajakulainanu, dharmaSaastramainanu chaalaa dinamulu iSraayaeleeyulaku laekuMDapOvunu.

2దిన 15:4 తమ శ్రమయందు వారు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయొద్దకు మళ్లుకొని ఆయనను వెదకినపుడు ఆయన వారికి ప్రత్యక్షమాయెను.

2dina 15:4 tama SramayaMdu vaaru iSraayaeleeyula daevuDaina yehOvaayoddaku maLlukoni aayananu vedakinapuDu aayana vaariki pratyakshamaayenu.

2దిన 15:5 ఆ కాలములలో దేశముల కాపురస్థులందరిలోను గొప్ప కల్లోలములు కలిగెను గనుక తమ పనిపాటలను చక్కపెట్టుకొనుటకై తిరుగువారికి సమాధానము లేకుండెను.

2dina 15:5 aa kaalamulalO daeSamula kaapurasthulaMdarilOnu goppa kallOlamulu kaligenu ganuka tama panipaaTalanu chakkapeTTukonuTakai tiruguvaariki samaadhaanamu laekuMDenu.

2దిన 15:6 దేవుడు జనములను సకలవిధములైన బాధలతో శ్రమపరచెను గనుక జనము జనమును, పట్టణము పట్టణమును, పాడుచేసెను.

2dina 15:6 daevuDu janamulanu sakalavidhamulaina baadhalatO Sramaparachenu ganuka janamu janamunu, paTTaNamu paTTaNamunu, paaDuchaesenu.

2దిన 15:7 కాగా మీరు బలహీనులు కాక ధైర్యము వహించుడి, మీ కార్యము సఫలమగును.

2dina 15:7 kaagaa meeru balaheenulu kaaka dhairyamu vahiMchuDi, mee kaaryamu saphalamagunu.

2దిన 15:8 ప్రవక్తయైన ఓదేదు ప్రవచించిన యీ మాటలు ఆసా వినినప్పుడు అతడు ధైర్యము తెచ్చుకొని యూదా బెన్యామీనీయుల దేశమంతటినుండియు, ఎఫ్రాయిము మన్యములో తాను పట్టుకొనిన పట్టణములలోనుండియు హేయములైన విగ్రహములన్నిటిని తీసివేసి, యెహోవా మంటపము ఎదుటనుండు యెహోవా బలిపీఠమును మరల కట్టించి

2dina 15:8 pravaktayaina Odaedu pravachiMchina yee maaTalu aasaa vininappuDu ataDu dhairyamu techchukoni yoodaa benyaameeneeyula daeSamaMtaTinuMDiyu, ephraayimu manyamulO taanu paTTukonina paTTaNamulalOnuMDiyu haeyamulaina vigrahamulanniTini teesivaesi, yehOvaa maMTapamu eduTanuMDu yehOvaa balipeeThamunu marala kaTTiMchi

2దిన 15:9 యూదా వారినందరిని బెన్యామీనీయులనందరిని, ఎఫ్రాయిము మనష్షే షిమ్యోను గోత్రస్థానములలోనుండి వచ్చి వారిమధ్య నివసించు పరదేశులను సమకూర్చెను. అతని దేవుడైన యెహోవా అతనికి సహాయుడై యుండుట చూచి ఇశ్రాయేలువారిలోనుండి విస్తారమైన జనులు అతని పక్షము చేరిరి.

2dina 15:9 yoodaa vaarinaMdarini benyaameeneeyulanaMdarini, ephraayimu manashshae shimyOnu gOtrasthaanamulalOnuMDi vachchi vaarimadhya nivasiMchu paradaeSulanu samakoorchenu. atani daevuDaina yehOvaa ataniki sahaayuDai yuMDuTa choochi iSraayaeluvaarilOnuMDi vistaaramaina janulu atani pakshamu chaeriri.

2దిన 15:10 ఆసా యేలుబడియందు పదునైదవ సంవత్సరమున మూడవ నెలను వారు యెరూషలేములో కూడి

2dina 15:10 aasaa yaelubaDiyaMdu padunaidava saMvatsaramuna mooDava nelanu vaaru yerooshalaemulO kooDi

2దిన 15:11 తాము తీసికొనివచ్చిన కొల్లసొమ్ములోనుండి ఆ దినమున ఏడువందల యెద్దులను ఏడువేల గొఱ్ఱలను యెహోవాకు బలులుగా అర్పించి

2dina 15:11 taamu teesikonivachchina kollasommulOnuMDi aa dinamuna aeDuvaMdala yeddulanu aeDuvaela go~r~ralanu yehOvaaku balulugaa arpiMchi

2దిన 15:12 పూర్ణహృదయముతోను పూర్ణాత్మతోను తమ పితరుల దేవుడైన యెహోవాయొద్ద తాము విచారణ చేయుదుమనియు

2dina 15:12 poorNahRdayamutOnu poorNaatmatOnu tama pitarula daevuDaina yehOvaayodda taamu vichaaraNa chaeyudumaniyu

2దిన 15:13 పిన్నలేగాని పెద్దలేగాని పురుషులేగాని స్త్రీలే గాని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయొద్ద విచారణ చేయనివారికందరికిని మరణము విధించుదుమనియు నిష్కర్ష చేసికొనిరి.

2dina 15:13 pinnalaegaani peddalaegaani purushulaegaani streelae gaani iSraayaeleeyula daevuDaina yehOvaayodda vichaaraNa chaeyanivaarikaMdarikini maraNamu vidhiMchudumaniyu nishkarsha chaesikoniri.

2దిన 15:14 వారు ఎలుగెత్తి బొబ్బలిడుచు, మేళములతోను బూరల నాదముతోను భేరీధ్వనులతోను యెహోవా సన్నిధిని ప్రమాణము చేసిరి.

2dina 15:14 vaaru elugetti bobbaliDuchu, maeLamulatOnu boorala naadamutOnu bhaereedhvanulatOnu yehOvaa sannidhini pramaaNamu chaesiri.

2దిన 15:15 ఈలాగు ప్రమాణము చేయబడగా యూదావారందరును సంతోషించిరి; వారు పూర్ణహృదయముతో ప్రమాణముచేసి పూర్ణమనస్సుతో ఆయనను వెదకియుండిరి గనుక యెహోవా వారికి ప్రత్యక్షమై చుట్టునున్న దేశస్థులతో యుద్ధములు లేకుండ వారికి నెమ్మది కలుగజేసెను.

2dina 15:15 eelaagu pramaaNamu chaeyabaDagaa yoodaavaaraMdarunu saMtOshiMchiri; vaaru poorNahRdayamutO pramaaNamuchaesi poorNamanassutO aayananu vedakiyuMDiri ganuka yehOvaa vaariki pratyakshamai chuTTununna daeSasthulatO yuddhamulu laekuMDa vaariki nemmadi kalugajaesenu.

2దిన 15:16 మరియు తన తల్లియైన మయకా అసహ్యమైన యొక దేవతా స్తంభమును నిలిపినందున ఆమె యిక పట్టపుదేవియై యుండకుండ రాజైన ఆసా ఆమెను త్రోసివేసి, ఆమె నిలిపిన విగ్రహమును పడగొట్టి ఛిన్నాభిన్నము చేసి కిద్రోను వాగుదగ్గర దాని కాల్చివేసెను.

2dina 15:16 mariyu tana talliyaina mayakaa asahyamaina yoka daevataa staMbhamunu nilipinaMduna aame yika paTTapudaeviyai yuMDakuMDa raajaina aasaa aamenu trOsivaesi, aame nilipina vigrahamunu paDagoTTi Chinnaabhinnamu chaesi kidrOnu vaagudaggara daani kaalchivaesenu.

2దిన 15:17 ఆసా ఉన్నత స్థలములను ఇశ్రాయేలీయులలోనుండి తీసివేయలేదు గాని యితడు బ్రదికిన కాలమంతయు ఇతని హృదయము యథార్థముగా ఉండెను.

2dina 15:17 aasaa unnata sthalamulanu iSraayaeleeyulalOnuMDi teesivaeyalaedu gaani yitaDu bradikina kaalamaMtayu itani hRdayamu yathaarthamugaa uMDenu.

2దిన 15:18 తన తండ్రి ప్రతిష్ఠించినట్టియు, తాను ప్రతిష్ఠించినట్టియు వెండిని బంగారమును ఉపకరణములను అతడు తీసికొని దేవుని మందిరమునందుంచెను.

2dina 15:18 tana taMDri pratishThiMchinaTTiyu, taanu pratishThiMchinaTTiyu veMDini baMgaaramunu upakaraNamulanu ataDu teesikoni daevuni maMdiramunaMduMchenu.

2దిన 15:19 ఆసా యేలుబడియందు ముప్పది యయిదవ సంవత్సరమువరకు యుద్ధములు జరుగలేదు.


2dina 15:19 aasaa yaelubaDiyaMdu muppadi yayidava saMvatsaramuvaraku yuddhamulu jarugalaedu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 16

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 16:1 ఆసా యేలుబడియందు ముప్పది ఆరవ సంవత్సరమున ఇశ్రాయేలు రాజైన బయెషా యూదావారిమీద దండెత్తి బయలుదేరి యూదా రాజైన ఆసాయొద్దకు రాకపోకలు జరుగకుండునట్లు రామాను కట్టింపగా

2dina 16:1 aasaa yaelubaDiyaMdu muppadi aarava saMvatsaramuna iSraayaelu raajaina bayeshaa yoodaavaarimeeda daMDetti bayaludaeri yoodaa raajaina aasaayoddaku raakapOkalu jarugakuMDunaTlu raamaanu kaTTiMpagaa

2దిన 16:2 ఆసా యెహోవా మందిరమందును రాజనగరునందును ఉన్న బొక్కసములలోని వెండి బంగారములను తీసి, దమస్కులో నివాసముచేయు సిరియా రాజగు బెన్హదదు నొద్దకు దూతలచేత పంపించి

2dina 16:2 aasaa yehOvaa maMdiramaMdunu raajanagarunaMdunu unna bokkasamulalOni veMDi baMgaaramulanu teesi, damaskulO nivaasamuchaeyu siriyaa raajagu benhadadu noddaku dootalachaeta paMpiMchi

2దిన 16:3 నా తండ్రికిని నీ తండ్రికిని కలిగియున్నట్లు నాకును నీకును సంధి కలిగియున్నది, వెండిని బంగారమును నీకు పంపియున్నాను, ఇశ్రాయేలు రాజైన బయెషా నన్ను విడిచి ఆవలికి పోవునట్లుగా నీవు అతనితో చేసియున్న సంధిని భంగము చేయుమని వర్తమానము చేసెను.

2dina 16:3 naa taMDrikini nee taMDrikini kaligiyunnaTlu naakunu neekunu saMdhi kaligiyunnadi, veMDini baMgaaramunu neeku paMpiyunnaanu, iSraayaelu raajaina bayeshaa nannu viDichi aavaliki pOvunaTlugaa neevu atanitO chaesiyunna saMdhini bhaMgamu chaeyumani vartamaanamu chaesenu.

2దిన 16:4 బెన్హదదు రాజైన ఆసా మాట అంగీకరించి, తన సైన్యముల అధిపతులను ఇశ్రాయేలువారి పట్టణములమీదికి పంపగా వీరు ఈయోనును దానును ఆబేల్మాయీమును నఫ్తాలి ప్రదేశమునకు చేరిన పట్టణములలోని కొట్లను కొల్లపెట్టిరి.

2dina 16:4 benhadadu raajaina aasaa maaTa aMgeekariMchi, tana sainyamula adhipatulanu iSraayaeluvaari paTTaNamulameediki paMpagaa veeru eeyOnunu daanunu aabaelmaayeemunu naphtaali pradaeSamunaku chaerina paTTaNamulalOni koTlanu kollapeTTiri.

2దిన 16:5 బయెషా అది విని రామాను ప్రాకారములతో కట్టించుట మానివేసి తాను చేయుచున్న పని చాలించెను.

2dina 16:5 bayeshaa adi vini raamaanu praakaaramulatO kaTTiMchuTa maanivaesi taanu chaeyuchunna pani chaaliMchenu.

2దిన 16:6 అప్పుడు రాజైన ఆసా యూదా వారినందరిని సమకూర్చెను; వీరు పోయి బయెషా కట్టించుచుండిన రామా పట్టణపు రాళ్లను దూలములను తీసికొనివచ్చిరి, వాటితో ఆసా గెబను మిస్పాను ప్రాకార పురములుగా కట్టించెను.

2dina 16:6 appuDu raajaina aasaa yoodaa vaarinaMdarini samakoorchenu; veeru pOyi bayeshaa kaTTiMchuchuMDina raamaa paTTaNapu raaLlanu doolamulanu teesikonivachchiri, vaaTitO aasaa gebanu mispaanu praakaara puramulugaa kaTTiMchenu.

2దిన 16:7 ఆ కాలమందు దీర్ఘదర్శియైన హనానీ యూదా రాజైన ఆసాయొద్దకు వచ్చి అతనితో ఈలాగు ప్రకటించెను నీవు నీ దేవుడైన యెహోవాను నమ్ముకొనక సిరియా రాజును నమ్ముకొంటివే? సిరియా రాజుయొక్క సైన్యము నీ వశమునుండి తప్పించుకొనిపోయెను.

2dina 16:7 aa kaalamaMdu deerghadarSiyaina hanaanee yoodaa raajaina aasaayoddaku vachchi atanitO eelaagu prakaTiMchenu neevu nee daevuDaina yehOvaanu nammukonaka siriyaa raajunu nammukoMTivae? siriyaa raajuyokka sainyamu nee vaSamunuMDi tappiMchukonipOyenu.

2దిన 16:8 బహు విస్తారమైన రథములును గుఱ్ఱపు రౌతులునుగల కూషీయులును లూబీయులును గొప్ప దండై వచ్చిరిగదా? అయినను నీవు యెహోవాను నమ్ముకొనినందున ఆయన వారిని నీచేతి కప్పగించెను.

2dina 16:8 bahu vistaaramaina rathamulunu gu~r~rapu rautulunugala koosheeyulunu loobeeyulunu goppa daMDai vachchirigadaa? ayinanu neevu yehOvaanu nammukoninaMduna aayana vaarini neechaeti kappagiMchenu.

2దిన 16:9 తనయెడల యథార్థహృదయము గలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది; యీ విషయమందు నీవు మతితప్పి ప్రవర్తించితివి గనుక ఇది మొదలుకొని నీకు యుద్ధములే కలుగును.

2dina 16:9 tanayeDala yathaarthahRdayamu galavaarini balaparachuTakai yehOvaa kanudRshTi lOkamaMdaMtaTa saMchaaramu chaeyuchunnadi;

yee vishayamaMdu neevu matitappi pravartiMchitivi ganuka idi modalukoni neeku yuddhamulae kalugunu.

2దిన 16:10 ఆ దీర్ఘదర్శి అట్లు ప్రకటించినందుకు ఆసా అతనిమీద కోపగించి రౌద్రము చూపి అతనిని బందీగృహములో వేసెను, ఇదియు గాక ఆ సమయమందే ఆసా జనులలో కొందరిని బాధపరచెను.

2dina 16:10 aa deerghadarSi aTlu prakaTiMchinaMduku aasaa atanimeeda kOpagiMchi raudramu choopi atanini baMdeegRhamulO vaesenu, idiyu gaaka aa samayamaMdae aasaa janulalO koMdarini baadhaparachenu.

2దిన 16:11 ఆసా చేసిన కార్యములన్నిటినిగూర్చి యూదా ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2dina 16:11 aasaa chaesina kaaryamulanniTinigoorchi yoodaa iSraayaelu raajula graMthamaMdu vraayabaDiyunnadi.

2దిన 16:12 ఆసా తన యేలుబడియందు ముప్పది తొమ్మిదవ సంవత్సరమున పాదములలో జబ్బుపుట్టి తాను బహు బాధపడినను దాని విషయములో అతడు యెహోవాయొద్ద విచారణచేయక వైద్యులను పట్టుకొనెను.

2dina 16:12 aasaa tana yaelubaDiyaMdu muppadi tommidava saMvatsaramuna paadamulalO jabbupuTTi taanu bahu baadhapaDinanu daani vishayamulO ataDu yehOvaayodda vichaaraNachaeyaka vaidyulanu paTTukonenu.

2దిన 16:13 ఆసా తన పితరులతో కూడ నిద్రించి తన యేలుబడియందు నలువది యొకటవ సంవత్సరమున మృతినొందగా

2dina 16:13 aasaa tana pitarulatO kooDa nidriMchi tana yaelubaDiyaMdu naluvadi yokaTava saMvatsaramuna mRtinoMdagaa

2దిన 16:14 అత్తరు పనివారిచేత సిద్ధము చేయబడిన సుగంధ వర్గములతోను పరిమళద్రవ్యములతోను నిండిన పడకమీద జనులు అతని ఉంచి, అతని నిమిత్తము బహు విస్తారమైన గంధవర్గములను దహించి, దావీదు పట్టణమందు అతడు తనకొరకై తొలిపించుకొనిన సమాధియందు అతని పాతిపెట్టిరి.

2dina 16:14 attaru panivaarichaeta siddhamu chaeyabaDina sugaMdha vargamulatOnu parimaLadravyamulatOnu niMDina paDakameeda janulu atani uMchi, atani nimittamu bahu vistaaramaina gaMdhavargamulanu

dahiMchi, daaveedu paTTaNamaMdu ataDu tanakorakai tolipiMchukonina samaadhiyaMdu atani paatipeTTiri.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 17

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 17:1 తరువాత అతనికి బదులుగా అతని కుమారుడైన యెహోషాపాతు రాజై ఇశ్రాయేలు తన మీదికి రాకుండ తన రాజ్యమును బలపరచుకొనెను.

2dina 17:1 taruvaata ataniki badulugaa atani kumaaruDaina yehOshaapaatu raajai iSraayaelu tana meediki raakuMDa tana raajyamunu balaparachukonenu.

2దిన 17:2 అతడు యూదా దేశములోని ప్రాకార పురములన్నిటియందును సైన్యములను ఉంచి, యూదా దేశమందును తన తండ్రియైన ఆసా పట్టుకొనిన ఎఫ్రాయిము పట్టణములయందును కావలి బలములను ఉంచెను.

2dina 17:2 ataDu yoodaa daeSamulOni praakaara puramulanniTiyaMdunu sainyamulanu uMchi, yoodaa daeSamaMdunu tana taMDriyaina aasaa paTTukonina ephraayimu paTTaNamulayaMdunu kaavali balamulanu uMchenu.

2దిన 17:3 యెహోవా అతనికి సహాయుడై యుండగా యెహోషాపాతు తన తండ్రియైన దావీదు ప్రారంభదినములలో నడచిన మార్గమందు నడచుచు

2dina 17:3 yehOvaa ataniki sahaayuDai yuMDagaa yehOshaapaatu tana taMDriyaina daaveedu praaraMbhadinamulalO naDachina maargamaMdu naDachuchu

2దిన 17:4 బయలు దేవతను ఆశ్రయింపక తన తండ్రి దేవుని ఆశ్రయించుచు, ఇశ్రాయేలువారి చర్యలను వెంబడింపక ఆయన ఆజ్ఞలననుసరించి నడిచెను.

2dina 17:4 bayalu daevatanu aaSrayiMpaka tana taMDri daevuni aaSrayiMchuchu, iSraayaeluvaari charyalanu veMbaDiMpaka aayana aaj~nalananusariMchi naDichenu.

2దిన 17:5 కాబట్టి యెహోవా అతనిచేత రాజ్యమును స్థిరపరచెను, యూదావారందరును యెహోషాపాతునకు పన్ను ఇచ్చుచుండిరి, అతనికి ఐశ్వర్యమును ఘనతయు మెండుగా కలిగెను.

2dina 17:5 kaabaTTi yehOvaa atanichaeta raajyamunu sthiraparachenu, yoodaavaaraMdarunu yehOshaapaatunaku pannu ichchuchuMDiri, ataniki aiSvaryamunu ghanatayu meMDugaa kaligenu.

2దిన 17:6 యెహోవా మార్గములయందు నడుచుకొనుటకు అతడు తన మనస్సును దృఢపరచుకొనినవాడై ఉన్నత స్థలములను దేవతాస్తంభములను యూదాలోనుండి తీసివేసెను.

2dina 17:6 yehOvaa maargamulayaMdu naDuchukonuTaku ataDu tana manassunu dRDhaparachukoninavaaDai unnata sthalamulanu daevataastaMbhamulanu yoodaalOnuMDi teesivaesenu.

2దిన 17:7 తన యేలుబడియందు మూడవ సంవత్సరమున యూదా పట్టణములలో జనులకు ధర్మశాస్త్రమును బోధించుటకై అతడు పెద్దలైన బెన్హయీలును ఓబద్యాను జెకర్యాను నెతనేలును మీకాయాను

2dina 17:7 tana yaelubaDiyaMdu mooDava saMvatsaramuna yoodaa paTTaNamulalO janulaku dharmaSaastramunu bOdhiMchuTakai ataDu peddalaina benhayeelunu Obadyaanu jekaryaanu netanaelunu meekaayaanu

2దిన 17:8 షెమయా నెతన్యా జెబద్యా అశాహేలు షెమీరామోతు యెహోనాతాను అదోనీయా టోబీయా టోబదోనీయా అను లేవీయులను, యాజకులైన ఎలీషామాను యెహోరామును బంపెను.

2dina 17:8 shemayaa netanyaa jebadyaa aSaahaelu shemiraamOtu yehOnaataanu adOneeyaa TObeeyaa TObadOneeyaa anu laeveeyulanu, yaajakulaina eleeshaamaanu yehOraamunu baMpenu.

2దిన 17:9 వారు యెహోవా ధర్మశాస్త్రగ్రంథమును చేతపుచ్చుకొని యూదావారిమధ్య ప్రకటన చేయుచు, యూదా పట్టణములన్నిటను సంచరించుచు జనులకు బోధించిరి.

2dina 17:9 vaaru yehOvaa dharmaSaastragraMthamunu chaetapuchchukoni yoodaavaarimadhya prakaTana chaeyuchu, yoodaa paTTaNamulanniTanu saMchariMchuchu janulaku bOdhiMchiri.

2దిన 17:10 యూదా దేశము చుట్టు ఉండు దేశముల రాజ్యములన్నిటి మీదికి యెహోవా భయము వచ్చినందున వారు యెహోషాపాతుతో యుద్ధము చేయకుండిరి.

2dina 17:10 yoodaa daeSamu chuTTu uMDu daeSamula raajyamulanniTi meediki yehOvaa bhayamu vachchinaMduna vaaru yehOshaapaatutO yuddhamu chaeyakuMDiri.

2దిన 17:11 ఫిలిష్తీయులలో కొందరు యెహోషాపాతునకు పన్నును కానుకలను ఇచ్చుచు వచ్చిరి; అరబీయులును అతనికి ఏడువేల ఏడు వందల గొఱ్ఱపొట్టేళ్లను ఏడువేల ఏడు వందల మేకపోతులను తెచ్చుచు వచ్చిరి.

2dina 17:11 philishteeyulalO koMdaru yehOshaapaatunaku pannunu kaanukalanu ichchuchu vachchiri; arabeeyulunu ataniki aeDuvaela aeDu vaMdala go~r~rapoTTaeLlanu aeDuvaela aeDu vaMdala maekapOtulanu techchuchu vachchiri.

2దిన 17:12 యెహోషాపాతు అంతకంతకు గొప్పవాడై యూదా దేశమునందు కోటలను సామగ్రిని నిలువచేయు పట్టణములను కట్టించెను.

2dina 17:12 yehOshaapaatu aMtakaMtaku goppavaaDai yoodaa daeSamunaMdu kOTalanu saamagrini niluvachaeyu paTTaNamulanu kaTTiMchenu.

2దిన 17:13 యూదాదేశపు పట్టణములలో అతనికి బహు ధనము సమకూర్చబడెను. అతనిక్రింది పరాక్రమశాలులు యెరూషలేములో కూడియుండిరి.

2dina 17:13 yoodaadaeSapu paTTaNamulalO ataniki bahu dhanamu samakoorchabaDenu. atanikriMdi paraakramaSaalulu yerooshalaemulO kooDiyuMDiri.

2దిన 17:14 వీరి పితరుల వంశములచొప్పున వీరి సంఖ్య యెంతనగా, యూదాలో సహస్రాధిపతులైన వారికి ప్రధానుడగు అద్నాయొద్ద మూడు లక్షలమంది పరాక్రమశాలులుండిరి.

2dina 17:14 veeri pitarula vaMSamulachoppuna veeri saMkhya yeMtanagaa, yoodaalO sahasraadhipatulaina vaariki pradhaanuDagu adnaayodda mooDu lakshalamaMdi paraakramaSaaluluMDiri.

2దిన 17:15 రెండవవాడగు యెహోహానాను అను అధిపతియొద్ద రెండు లక్షల ఎనుబదివేలమంది యుండిరి.

2dina 17:15 reMDavavaaDagu yehOhaanaanu anu adhipatiyodda reMDu lakshala enubadivaelamaMdi yuMDiri.

2దిన 17:16 మూడవవాడు జిఖ్రీ కుమారుడై యెహోవాకు తన్నుతాను మనఃపూర్వకముగా సమర్పించుకొనిన అమస్యా; అతనియొద్ద రెండు లక్షలమంది పరాక్రమశాలులుండిరి.

2dina 17:16 mooDavavaaDu jikhree kumaaruDai yehOvaaku tannutaanu mana@hpoorvakamugaa samarpiMchukonina amasyaa; ataniyodda reMDu lakshalamaMdi paraakramaSaaluluMDiri.

2దిన 17:17 బెన్యామీనీయులలో ఎల్యాదా అను పరాక్రమశాలి యొకడుండెను; వీనియొద్ద వింటిని కేడెమును పట్టుకొనువారు రెండు లక్షలమంది యుండిరి.

2dina 17:17 benyaameeneeyulalO elyaadaa anu paraakramaSaali yokaDuMDenu; veeniyodda viMTini kaeDemunu paTTukonuvaaru reMDu lakshalamaMdi yuMDiri.

2దిన 17:18 రెండవవాడు యెహోజాబాదు; వీనియొద్ద లక్షయెనుబదివేలమంది యుద్ధసన్నద్ధులుండిరి.

2dina 17:18 reMDavavaaDu yehOjaabaadu; veeniyodda lakshayenubadivaelamaMdi yuddhasannaddhuluMDiri.

2దిన 17:19 రాజు యూదాయందంతటనుండు ప్రాకార పురములలో ఉంచినవారు గాక వీరు రాజుయొక్క పరివారములో చేరినవారై యుండిరి.

2dina 17:19 raaju yoodaayaMdaMtaTanuMDu praakaara puramulalO uMchinavaaru gaaka veeru raajuyokka parivaaramulO chaerinavaarai yuMDiri.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 18

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 18:1 తనకు ఐశ్వర్యమును ఘనతయు అధికముగా కలిగిన తరువాత యెహోషాపాతు అహాబుతో వియ్యమంది

2dina 18:1 tanaku aiSvaryamunu ghanatayu adhikamugaa kaligina taruvaata yehOshaapaatu ahaabutO viyyamaMdi

2దిన 18:2 కొన్ని సంవత్సరములు గతించినమీదట షోమ్రోనులోనుండు అహాబునొద్దకు పోయెను; అహాబు అతనికొరకును అతని వెంటవచ్చిన జనులకొరకును అనేకమైన గొఱ్ఱలను పశువులను కోయించి, తనతోకూడ రామోత్గిలాదుమీదికి పోవుటకు అతని ప్రేరేపించెను.

2dina 18:2 konni saMvatsaramulu gatiMchinameedaTa shOmrOnulOnuMDu ahaabunoddaku pOyenu; ahaabu atanikorakunu atani veMTavachchina janulakorakunu anaekamaina go~r~ralanu paSuvulanu kOyiMchi, tanatOkooDa raamOtgilaadumeediki pOvuTaku atani praeraepiMchenu.

2దిన 18:3 ఇశ్రాయేలు రాజైన అహాబు యూదారాజైన యెహోషాపాతును చూచి నీవు నాతోకూడ రామోత్గిలాదునకు వచ్చెదవా అని అడుగగా యెహోషాపాతు నేను నీవాడను, నా జనులు నీ జనులు, మేము నీతో కూడ యుద్ధమునకు వచ్చెదమని చెప్పెను.

2dina 18:3 iSraayaelu raajaina ahaabu yoodaaraajaina yehOshaapaatunu choochi neevu naatOkooDa raamOtgilaadunaku vachchedavaa ani aDugagaa yehOshaapaatu naenu neevaaDanu, naa janulu nee janulu, maemu neetO kooDa yudhdamunaku vachchedamani cheppenu.

2దిన 18:4 మరియు యెహోషాపాతు ఇశ్రాయేలు రాజుతో నేడు యెహోవాయొద్ద సంగతి విచారణ చేయుదము రండనగా

2dina 18:4 mariyu yehOshaapaatu iSraayaelu raajutO naeDu yehOvaayodda saMgati vichaaraNa chaeyudamu raMDanagaa

2దిన 18:5 ఇశ్రాయేలురాజు నాలుగువందల మంది ప్రవక్తలను సమకూర్చి నేను రామోత్గిలాదుమీదికి యుద్ధమునకు పోవుదునా మానుదునా అని వారినడిగెను. అందుకువారు పొమ్ము, దేవుడు రాజుచేతికి దానినప్పగించునని చెప్పిరి.

2dina 18:5 iSraayaeluraaju naaluguvaMdala maMdi pravaktalanu samakoorchi naenu raamOtgilaadumeediki yuddhamunaku pOvudunaa maanudunaa ani vaarinaDigenu. aMdukuvaaru pommu, daevuDu raajuchaetiki daaninappagiMchunani cheppiri.

2దిన 18:6 అయితే యెహోషాపాతు మనము అడిగి విచారణ చేయుటకై వీరు తప్ప యెహోవా ప్రవక్తలలో ఒకడైనను ఇచ్చట లేడా? అని యడుగగా

2dina 18:6 ayitae yehOshaapaatu manamu aDigi vichaaraNa chaeyuTakai veeru tappa yehOvaa pravaktalalO okaDainanu ichchaTa laeDaa? ani yaDugagaa

2దిన 18:7 ఇశ్రాయేలు రాజు యెహోవాయొద్ద విచారణ చేయుటకు ఇవ్లా కుమారుడైన మీకాయా అను ఒకడు ఇచ్చట ఉన్నాడు; అయితే అతడు నన్నుగూర్చి మేలు ప్రవచింపక నిత్యము కీడునే ప్రవచించుచున్నాడు గనుక నేను వానియందు పగగలిగి యున్నాననగా యెహోషాపాతు రాజు ఆలా గనవద్దనెను.

2dina 18:7 iSraayaelu raaju yehOvaayodda vichaaraNa chaeyuTaku ivloo kumaaruDaina meekaayaa anu okaDu ichchaTa unnaaDu; ayitae ataDu nannugoorchi maelu pravachiMpaka nityamu keeDunae pravachiMchuchunnaaDu ganuka naenu vaaniyaMdu pagagaligi yunnaananagaa yehOshaapaatu raaju aalaa ganavaddanenu.

2దిన 18:8 అప్పుడు ఇశ్రాయేలు రాజు తన పరివారములోనున్న యొకని పిలిపించి ఇవ్లా కుమారుడైన మీకాయాను శీఘ్రముగా రప్పించుమని ఆజ్ఞ ఇచ్చెను.

2dina 18:8 appuDu iSraayaelu raaju tana parivaaramulOnunna yokani pilipiMchi ivloo kumaaruDaina meekaayaanu Seeghramugaa rappiMchumani aaj~na ichchenu.

2దిన 18:9 ఇశ్రాయేలు రాజును యూదారాజగు యెహోషాపాతును షోమ్రోను ఊరు గవిని ముందరి బయలునందు తమ తమ వస్త్రములను ధరించుకొని తమ తమ సింహాసనములమీద కూర్చునియుండగా ప్రవక్తలందరును వారి ముందర ప్రవచించుచుండిరి.

2dina 18:9 iSraayaelu raajunu yoodaaraajagu yehOshaapaatunu shOmrOnu ooru gavini muMdari bayalunaMdu tama tama vastramulanu dhariMchukoni tama tama siMhaasanamulameeda koorchuniyuMDagaa pravaktalaMdarunu vaari muMdara pravachiMchuchuMDiri.

2దిన 18:10 అప్పుడు కెనయనా కుమారుడైన సిద్కియా యినుపకొమ్ములు చేయించుకొనివచ్చి సిరియనులు నిర్మూలమగు వరకు వీటితో వారిని నీవు పొడిచెదవని యెహోవా సెలవిచ్చుచున్నాడని ప్రకటించెను.

2dina 18:10 appuDu kenayanaa kumaaruDaina sidkiyaa yinupakommulu chaeyiMchukonivachchi siriyanulu nirmoolamagu varaku veeTitO vaarini neevu poDichedavani yehOvaa selavichchuchunnaaDani prakaTiMchenu.

2దిన 18:11 ప్రవక్తలందరును ఆ ప్రకారముగానే ప్రవచించుచు యెహోవా రామోత్గిలాదును రాజు చేతికి అప్పగించును, దానిమీదికి పోయి జయమొందుము అనిరి.

2dina 18:11 pravaktalaMdarunu aa prakaaramugaanae pravachiMchuchu yehOvaa raamOtgilaadunu raaju chaetiki appagiMchunu, daanimeediki pOyi jayamoMdumu aniri.

2దిన 18:12 మీకాయాను పిలుచుటకు పోయిన దూత అతని కనుగొని ప్రవక్తలు రాజు విషయమై యేక ముఖముగా మేలునే పలుకుచున్నారు, దయచేసి నీమాటను వారి మాటలకు అనుకూలపరచి మేలునే ప్రవచింపుమనగా

2dina 18:12 meekaayaanu piluchuTaku pOyina doota atani kanugoni pravaktalu raaju vishayamai yaeka mukhamugaa maelunae palukuchunnaaru, dayachaesi neemaaTanu vaari maaTalaku anukoolaparachi maelunae pravachiMpumanagaa

2దిన 18:13 మీకాయా యెహోవా జీవముతోడు నా దేవుడు సెలవిచ్చునదేదో దానినే ప్రవచింతునని చెప్పెను.

2dina 18:13 meekaayaa yehOvaa jeevamutODu naa daevuDu selavichchunadaedO daaninae pravachiMtunani cheppenu.

2దిన 18:14 అతడు రాజునొద్దకు రాగా రాజు అతని చూచి మీకాయా, యుద్ధమునకు రామోత్గిలాదునకు మేము పోవుదుమా, మానుదుమా అని యడుగగా అతడు పోయి జయించుడి, వారు మీచేతికి అప్పగింపబడుదురనెను.

2dina 18:14 ataDu raajunoddaku raagaa raaju atani choochi meekaayaa, yuddhamunaku raamOtgilaadunaku maemu pOvudumaa, maanudumaa ani yaDugagaa ataDu pOyi jayiMchuDi, vaaru meechaetiki appagiMpabaDuduranenu.

2దిన 18:15 అప్పుడు రాజు యెహోవా నామమునుబట్టి అబద్ధముకాక సత్యమే పలుకుమని నేను ఎన్ని మారులు నీచేత ఒట్టు పెట్టించుకొందునని అతనితో అనగా

2dina 18:15 appuDu raaju yehOvaa naamamunubaTTi abaddhamukaaka satyamae palukumani naenu enni maarulu neechaeta oTTu peTTiMchukoMdunani atanitO anagaa

2దిన 18:16 అతడు కాపరిలేని గొఱ్ఱలవలెనే ఇశ్రాయేలు వారందరును పర్వతములమీద చెదరిపోవుట చూచితిని; వీరికి యజమానుడు లేడనియు, వీరిలో ప్రతివాడు తన తన యింటికి సమాధానముగా పోవలెననియు యెహోవా సెలవిచ్చియున్నాడనెను.

2dina 18:16 ataDu kaaparilaeni go~r~ralavalenae iSraayaelu vaaraMdarunu parvatamulameeda chedaripOvuTa choochitini; veeriki yajamaanuDu laeDaniyu, veerilO prativaaDu tana tana yiMTiki samaadhaanamugaa pOvalenaniyu yehOvaa selavichchiyunnaaDanenu.

2దిన 18:17 ఇశ్రాయేలురాజు ఇది విని యెహోషాపాతుతో ఇట్లనెను ఇతడు కీడునేగాని నా విషయమై మేలును ప్రవచింపడని నేను నీతో చెప్పలేదా అని యనగా

2dina 18:17 iSraayaeluraaju idi vini yehOshaapaatutO iTlanenu itaDu keeDunaegaani naa vishayamai maelunu pravachiMpaDani naenu neetO cheppalaedaa ani yanagaa

2దిన 18:18 మీకాయా యెహోవా మాట వినుడి, యెహోవా తన సింహాసనముమీద ఆసీనుడైయుండుటయు, పరమండల సైన్యమంతయు ఆయన కుడిప్రక్కను ఎడమప్రక్కను నిలువబడుటయు నేను చూచితిని.

2dina 18:18 meekaayaa yehOvaa maaTa vinuDi, yehOvaa tana siMhaasanamumeeda aaseenuDaiyuMDuTayu, paramaMDala sainyamaMtayu aayana kuDiprakkanu eDamaprakkanu niluvabaDuTayu naenu choochitini.

2దిన 18:19 ఇశ్రాయేలు రాజైన అహాబు రామోత్గిలాదుమీదికి పోయి పడిపోవునట్లు ఎవడు అతని ప్రేరేపించునని యెహోవా అడుగగా, ఒకడు ఈ విధముగాను ఇంకొకడు ఆ విధముగాను ప్రత్యుత్తరమిచ్చిరి.

2dina 18:19 iSraayaelu raajaina ahaabu raamOtgilaadumeediki pOyi paDipOvunaTlu evaDu atani praeraepiMchunani yehOvaa aDugagaa, okaDu ee vidhamugaanu iMkokaDu aa vidhamugaanu pratyuttaramichchiri.

2దిన 18:20 అప్పుడు ఒక ఆత్మవచ్చి యెహోవా యెదుట నిలువబడి నేను అతని ప్రేరేపించెదనని చెప్పగా యెహోవా దేనిచేతనని అతని నడిగెను.

2dina 18:20 appuDu oka aatmavachchi yehOvaa yeduTa niluvabaDi naenu atani praeraepiMchedanani cheppagaa yehOvaa daenichaetanani atani naDigenu.

2దిన 18:21 అందుకు ఆ యాత్మ నేను బయలుదేరి అతని ప్రవక్తలందరి నోటను అబద్ధములాడు ఆత్మగా ఉందునని చెప్పగా యెహోవా నీవు అతనిని ప్రేరేపించి జయింతువు, పోయి ఆ ప్రకారముగా చేయుమని సెలవిచ్చెను.

2dina 18:21 aMduku aa yaatma naenu bayaludaeri atani pravaktalaMdari nOTanu abaddhamulaaDu aatmagaa uMdunani cheppagaa yehOvaa neevu atanini praeraepiMchi jayiMtuvu, pOyi aa prakaaramugaa chaeyumani selavichchenu.

2దిన 18:22 యెహోవా నీ ప్రవక్తలగు వీరినోట అబద్ధములాడు ఆత్మను ఉంచియున్నాడు, యెహోవా నీమీద కీడు పలికించియున్నాడని చెప్పెను.

2dina 18:22 yehOvaa nee pravaktalagu veerinOTa abaddhamulaaDu aatmanu uMchiyunnaaDu, yehOvaa neemeeda keeDu palikiMchiyunnaaDani cheppenu.

2దిన 18:23 అప్పుడు కెనయనా కుమారుడైన సిద్కియా దగ్గరకు వచ్చి మీకాయాను చెంపమీద కొట్టి నీతో మాటలాడుటకు యెహోవా ఆత్మ నాయొద్దనుండి ఏ మార్గమున పోయెననెను.

2dina 18:23 appuDu kenayanaa kumaaruDaina sidkiyaa daggaraku vachchi meekaayaanu cheMpameeda koTTi neetO maaTalaaDuTaku yehOvaa aatma naayoddanuMDi ae maargamuna pOyenanenu.

2దిన 18:24 అందుకు మీకాయా దాగుటకై నీవు లోపలి గదిలోనికి వెళ్లు దినమున దాని తెలిసికొందువని చెప్పెను.

2dina 18:24 aMduku meekaayaa daaguTakai neevu lOpali gadilOniki veLlu dinamuna daani telisikoMduvani cheppenu.

2దిన 18:25 అప్పుడు ఇశ్రాయేలు రాజు పట్టణపు అధిపతియైన ఆమోనునొద్దకును రాజు కుమారుడైన యోవాషునొద్దకును మీరు మీకాయాను తీసికొనిపోయి వారితో రాజు మీకిచ్చిన సెలవు ఇదియే యనుడి,

2dina 18:25 appuDu iSraayaelu raaju paTTaNapu adhipatiyaina aamOnunoddakunu raaju kumaaruDaina yOvaashunoddakunu meeru meekaayaanu teesikonipOyi vaaritO raaju meekichchina selavu idiyae yanuDi,

2దిన 18:26 నేను సురక్షితముగా తిరిగి వచ్చువరకు వీనిని చెరలోపెట్టి క్లేషాన్నపానములు ఇయ్యుడి.

2dina 18:26 naenu surakshitamugaa tirigi vachchuvaraku veenini cheralOpeTTi klaeshaannapaanamulu iyyuDi.

2దిన 18:27 అప్పుడు మీకాయా యిట్లనెను నీవు సురక్షితముగా తిరిగివచ్చినయెడల యెహోవా నా ద్వారా పలుకనే లేదనిచెప్పి, సమస్త జనులారా ఆలకించుడనెను.

2dina 18:27 appuDu meekaayaa yiTlanenu neevu surakshitamugaa tirigivachchinayeDala yehOvaa naa dvaaraa palukanae laedanicheppi, samasta janulaaraa aalakiMchuDanenu.

2దిన 18:28 అంతట ఇశ్రాయేలు రాజును యూదారాజైన యెహోషాపాతును రామోత్గిలాదుమీదికి పోయిరి.

2dina 18:28 aMtaTa iSraayaelu raajunu yoodaaraajaina yehOshaapaatunu raamOtgilaadumeediki pOyiri.

2దిన 18:29 ఇశ్రాయేలు రాజునేను మారువేషము వేసికొని యుద్ధమునకు పోవుదును, నీవు నీ వస్త్రములనే ధరించుకొనుమని యెహోషాపాతుతో చెప్పి తాను మారువేషము వేసికొనెను, తరువాత వారు యుద్ధమునకు పోయిరి.

2dina 18:29 iSraayaelu raajunaenu maaruvaeshamu vaesikoni yuddhamunaku pOvudunu, neevu nee vastramulanae dhariMchukonumani yehOshaapaatutO cheppi taanu maaruvaeshamu vaesikonenu, taruvaata vaaru yuddhamunaku pOyiri.

2దిన 18:30 సిరియా రాజు మీరు ఇశ్రాయేలు రాజుతోనే యుద్ధము చేయుడి, అధములతోనైనను అధికులతోనైనను చేయవద్దని తనతో కూడనున్న తన రథాధిపతులకు ఆజ్ఞ ఇచ్చియుండెను.

2dina 18:30 siriyaa raaju meeru iSraayaelu raajutOnae yuddhamu chaeyuDi, adhamulatOnainanu adhikulatOnainanu chaeyavaddani tanatO kooDanunna tana rathaadhipatulaku aaj~na ichchiyuMDenu.

2దిన 18:31 కాగా యెహోషాపాతు కనబడుటతోనే రథాధిపతులు అతడు ఇశ్రాయేలు రాజనుకొని యుద్ధము చేయుటకు అతని చుట్టుకొనిరి, గాని యెహోషాపాతు మొఱ్ఱపెట్టినందున యెహోవా అతనికి సహాయము చేసెను, దేవుడు అతనియొద్దనుండి వారు తొలగిపోవునట్లు చేసెను.

2dina 18:31 kaagaa yehOshaapaatu kanabaDuTatOnae rathaadhipatulu ataDu iSraayaelu raajanukoni yuddhamu chaeyuTaku atani chuTTukoniri, gaani yehOshaapaatu mo~r~rapeTTinaMduna yehOvaa ataniki sahaayamu chaesenu, daevuDu ataniyoddanuMDi vaaru tolagipOvunaTlu chaesenu.

2దిన 18:32 ఎట్లనగా రథాధిపతులు అతడు ఇశ్రాయేలు రాజుకాడని తెలిసికొని అతని తరుముట మాని తిరిగిపోయిరి.

2dina 18:32 eTlanagaa rathaadhipatulu ataDu iSraayaelu raajukaaDani telisikoni atani tarumuTa maani tirigipOyiri.

2దిన 18:33 అప్పుడు ఒకడు గురిచూడకయే తన వింటిని ఎక్కుబెట్టి, ఇశ్రాయేలు రాజును అతని కవచపు బందులసందున కొట్టగా అతడు నాకు గాయము తగిలినది, నీ చెయ్యి త్రిప్పి దండులోనుండి నన్ను కొనిపొమ్మని తన సారథితో అనెను.

2dina 18:33 appuDu okaDu gurichooDakayae tana viMTini ekkubeTTi, iSraayaelu raajunu atani kavachapu baMdulasaMduna koTTagaa ataDu naaku gaayamu tagilinadi, nee cheyyi trippi daMDulOnuMDi nannu konipommani tana saaradhitO anenu.

2దిన 18:34 ఆ దినమున యుద్ధము ప్రబలమాయెను; అయినను ఇశ్రాయేలు రాజు అస్తమయమువరకు సిరియనులకెదురుగా తన రథమునందు నిలిచెను, ప్రొద్దుగ్రుంకువేళ అతడు చనిపోయెను.

2dina 18:34 aa dinamuna yuddhamu prabalamaayenu; ayinanu iSraayaelu raaju astamayamuvaraku siriyanulakedurugaa tana rathamunaMdu nilichenu, proddugruMkuvaeLa ataDu chanipOyenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 19

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2దిన 19:1 యూదారాజైన యెహోషాపాతు ఏ యపాయమును చెందకుండ యెరూషలేమునందుండు తన నగరునకు తిరిగిరాగా

2dina 19:1 yoodaaraajaina yehOshaapaatu ae yapaayamunu cheMdakuMDa yerooshalaemunaMduMDu tana nagarunaku tirigiraagaa

2దిన 19:2 దీర్ఘదర్శి హనానీ కుమారుడునగు యెహూ అతనిని ఎదుర్కొనబోయి, రాజైన యెహోషాపాతుకు ఈలాగు ప్రకటన చేసెను నీవు భక్తిహీనులకు సహాయముచేసి యెహోవా శత్రువులకు స్నేహితుడవైతివి గదా? అందువలన యెహోవా సన్నిధినుండి కోపము నీమీదికి వచ్చును.

2dina 19:2 deerghadarSi hanaanee kumaaruDunagu yehoo atanini edurkonabOyi, raajaina yehOshaapaatuku eelaagu prakaTana chaesenu neevu bhaktiheenulaku sahaayamuchaesi yehOvaa Satruvulaku snaehituDavaitivi gadaa? aMduvalana yehOvaa sannidhinuMDi kOpamu neemeediki vachchunu.

2దిన 19:3 అయితే దేశములోనుండి నీవు దేవతాస్తంభములను తీసివేసి దేవునియొద్ద విచారణ చేయుటకు నీవు మనస్సు నిలుపుకొనియున్నావు, నీయందు మంచి క్రియలు కనబడుచున్నవి.

2dina 19:3 ayitae daeSamulOnuMDi neevu daevataastaMbhamulanu teesivaesi daevuniyodda vichaaraNa chaeyuTaku neevu manassu nilupukoniyunnaavu, neeyaMdu maMchi kriyalu kanabaDuchunnavi.

2దిన 19:4 యెహోషాపాతు యెరూషలేములో నివాసముచేయుచు బేయేర్షెబానుండి ఎఫ్రాయిము మన్యమువరకు జనులమధ్యను సంచరించుచు, వారి పితరుల దేవుడైన యెహోవా వైపునకు వారిని మళ్లించెను.

2dina 19:4 yehOshaapaatu yerooshalaemulO nivaasamuchaeyuchu baeyaershebaanuMDi ephraayimu manyamuvaraku janulamadhyanu saMchariMchuchu, vaari pitarula daevuDaina yehOvaa vaipunaku vaarini maLliMchenu.

2దిన 19:5 మరియు అతడు ఆ యా పట్టణములలో, అనగా దేశమందు యూదావారున్న బురుజులుగల పట్టణములన్నిటిలో న్యాయాధిపతులను నిర్ణయించి వారికీలాగున ఆజ్ఞాపించెను

2dina 19:5 mariyu ataDu aa yaa paTTaNamulalO, anagaa daeSamaMdu yoodaavaarunna burujulugala paTTaNamulanniTilO nyaayaadhipatulanu nirNayiMchi vaarikeelaaguna aaj~naapiMchenu

2దిన 19:6 మీరు యెహోవా నియమమును బట్టియే గాని మనుష్యుల నియమమునుబట్టి తీర్పు తీర్చవలసినవారు కారు; ఆయన మీతో కూడ నుండును గనుక మీరు తీర్చు తీర్పు బహు జాగ్రత్తగా చేయుడి.

2dina 19:6 meeru yehOvaa niyamamunu baTTiyae gaani manushyula niyamamunubaTTi teerpu teerchavalasinavaaru kaaru; aayana meetO kooDa nuMDunu ganuka meeru teerchu teerpu bahu jaagrattagaa chaeyuDi.

2దిన 19:7 యెహోవా భయము మీమీద ఉండునుగాక; హెచ్చరికగానుండి తీర్పు తీర్చుడి; మన దేవుడైన యెహోవాయందు దౌష్ట్యములేదు,ఆయన పక్షపాతికాడు, లంచము పుచ్చుకొనువాడు కాడు.

2dina 19:7 yehOvaa bhayamu meemeeda uMDunugaaka; hechcharikagaanuMDi teerpu teerchuDi; mana daevuDaina yehOvaayaMdu daushTyamulaedu,aayana pakshapaatikaaDu, laMchamu puchchukonuvaaDu kaaDu.

2దిన 19:8 మరియు తాను యెరూషలేమునకు వచ్చినప్పుడు యెహోవా నిర్ణయించిన న్యాయమును జరిగించుటకును, సందేహాంశములను పరిష్కరించుటకును, యెహోషాపాతు లేవీయులలోను యాజకులలోను ఇశ్రాయేలీయుల పితరుల యిండ్ల పెద్దలలోను కొందరిని నియమించి

2dina 19:8 mariyu taanu yerooshalaemunaku vachchinappuDu yehOvaa nirNayiMchina nyaayamunu jarigiMchuTakunu, saMdaehaaMSamulanu parishkariMchuTakunu, yehOshaapaatu laeveeyulalOnu yaajakulalOnu iSraayaeleeyula pitarula yiMDla peddalalOnu koMdarini niyamiMchi

2దిన 19:9 వారికీలాగున ఆజ్ఞాపించెను యెహోవాయందు భయభక్తులు కలిగినవారై, నమ్మకముతోను యథార్థ మనస్సుతోను మీరు ప్రవర్తింపవలెను.

2dina 19:9 vaarikeelaaguna aaj~naapiMchenu yehOvaayaMdu bhayabhaktulu kaliginavaarai, nammakamutOnu yathaartha manassutOnu meeru pravartiMpavalenu.

2దిన 19:10 నరహత్యను గూర్చియు, ధర్మశాస్త్రమును గూర్చియు, ధర్మమును గూర్చియు, కట్టడలను గూర్చియు, న్యాయవిధులను గూర్చియు,ఆ యా పట్టణములలో నివసించు మీ సహోదరులు తెచ్చు ఏ సంగతినేగాని మీరు విమర్శించునప్పుడు, మీమీదికిని మీ సహోదరులమీదికిని కోపము రాకుండునట్లు వారు యెహోవా దృష్టికి ఏ అపరాధమును చేయకుండ వారిని హెచ్చరిక చేయవలెను; మీరాలాగు చేసినయెడల అపరాధులు కాకయుందురు.

2dina 19:10 narahatyanu goorchiyu, dharmaSaastramunu goorchiyu, dharmamunu goorchiyu, kaTTaDalanu goorchiyu, nyaayavidhulanu goorchiyu,aa yaa paTTaNamulalO nivasiMchu mee sahOdarulu techchu ae saMgatinaegaani meeru vimarSiMchunappuDu, meemeedikini mee sahOdarulameedikini kOpamu raakuMDunaTlu vaaru yehOvaa dRshTiki ae aparaadhamunu chaeyakuMDa vaarini hechcharika chaeyavalenu; meeraalaagu chaesinayeDala aparaadhulu kaakayuMduru.

2దిన 19:11 మరియు ప్రధానయాజకుడైన అమర్యా యెహోవాకు చెందు సకల విషయములను కనిపెట్టుటకు మీమీద ఉన్నాడు, యూదా సంతతివారికి అధిపతియు ఇష్మాయేలు కుమారుడునగు జెబద్యా రాజు సంగతుల విషయములో పైవాడుగా ఉన్నాడు, లేవీయులు మీకు పరిచారకులుగా ఉన్నారు. ధైర్యము వహించుడి, మేలుచేయుటకై యెహోవా మీతో కూడ ఉండును.

2dina 19:11 mariyu pradhaanayaajakuDaina amaryaa yehOvaaku cheMdu sakala vishayamulanu kanipeTTuTaku meemeeda unnaaDu, yoodaa saMtativaariki adhipatiyu ishmaayaelu kumaaruDunagu jebadyaa raaju saMgatula vishayamulO paivaaDugaa unnaaDu, laeveeyulu meeku parichaarakulugaa unnaaru. dhairyamu vahiMchuDi, maeluchaeyuTakai yehOvaa meetO kooDa uMDunu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# adhyaayamu 20

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 20:1 ఇది యయిన తరువాత మోయాబీయులును అమ్మోనీయులును మెయోనీయులలో కొందరును దండెత్తి యెహోషాపాతుమీదికి వచ్చిరి.

2dina 20:1 idi yayina taruvaata mOyaabeeyulunu ammOneeyulunu meyOneeyulalO koMdarunu daMDetti yehOshaapaatumeediki vachchiri.

2దిన 20:2 అంతలో కొందరు వచ్చి సముద్రము ఆవలనుండు సిరియనుల తట్టునుండి గొప్ప సైన్యమొకటి నీమీదికి వచ్చుచున్నది; చిత్తగించుము, వారు హససోన్‌తామారు అను ఏన్గెదీలో ఉన్నారని యెహోషాపాతునకు తెలియజేసిరి.

2dina 20:2 aMtalO koMdaru vachchi samudramu aavalanuMDu siriyanula taTTunuMDi goppa sainyamokaTi neemeediki vachchuchunnadi; chittagiMchumu, vaaru hasasOn^taamaaru anu aengedeelO unnaarani yehOshaapaatunaku teliyajaesiri.

2దిన 20:3 అందుకు యెహోషాపాతు భయపడి యెహోవాయొద్ద విచారించుటకు మనస్సు నిలుపుకొని, యూదాయంతట ఉపవాసదినము ఆచరింపవలెనని చాటింపగా

2dina 20:3 aMduku yehOshaapaatu bhayapaDi yehOvaayodda vichaariMchuTaku manassu nilupukoni, yoodaayaMtaTa upavaasadinamu aachariMpavalenani chaaTiMpagaa

2దిన 20:4 యూదావారు యెహోవావలని సహాయమును వేడుకొనుటకై కూడుకొనిరి, యెహోవాయొద్ద విచారించుటకు యూదా పట్టణములన్నిటిలోనుండి జనులు వచ్చిరి.

2dina 20:4 yoodaavaaru yehOvaavalani sahaayamunu vaeDukonuTakai kooDukoniri, yehOvaayodda vichaariMchuTaku yoodaa paTTaNamulanniTilOnuMDi janulu vachchiri.

2దిన 20:5 యెహోషాపాతు యెహోవా మందిరములో క్రొత్తశాల యెదుట సమాజముగా కూడిన యూదా యెరూషలేముల జనులమధ్యను నిలువబడి

2dina 20:5 yehOshaapaatu yehOvaa maMdiramulO krottaSaala yeduTa samaajamugaa kooDina yoodaa yerooshalaemula janulamadhyanu niluvabaDi

2దిన 20:6 మా పితరుల దేవా యెహోవా, నీవు ఆకాశమందు దేవుడవై యున్నావు, అన్యజనుల రాజ్యములను ఏలువాడవు నీవే; నీవు బాహుబలము గలవాడవు, పరాక్రమము గలవాడవు, నిన్నెదిరించుటకెవరికిని బలము చాలదు.

2dina 20:6 maa pitarula daevaa yehOvaa, neevu aakaaSamaMdu daevuDavai yunnaavu, anyajanula raajyamulanu aeluvaaDavu neevae; neevu baahubalamu galavaaDavu, paraakramamu galavaaDavu, ninnediriMchuTakevarikini balamu chaaladu.

2దిన 20:7 నీ జనులైన ఇశ్రాయేలీయుల యెదుటనుండి ఈ దేశపు కాపురస్థులను తోలివేసి, నీ స్నేహితుడైన అబ్రాహాముయొక్క సంతతికి దీనిని శాశ్వతముగానిచ్చిన మా దేవుడవు నీవే.

2dina 20:7 nee janulaina iSraayaeleeyula yeduTanuMDi ee daeSapu kaapurasthulanu tOlivaesi, nee snaehituDaina abraahaamuyokka saMtatiki deenini SaaSvatamugaanichchina maa daevuDavu neevae.

2దిన 20:8 వారు అందులో నివాసము చేసి, కీడైనను యుద్ధమైనను తీర్పైనను తెగులైనను కరవైనను, మామీదికి వచ్చినప్పుడు మేము ఈ మందిరము ఎదుటను నీ యెదుటను నిలువబడి మా శ్రమలో నీకు మొఱ్ఱపెట్టినయెడల

2dina 20:8 vaaru aMdulO nivaasamu chaesi, keeDainanu yuddhamainanu teerpainanu tegulainanu karavainanu, maameediki vachchinappuDu maemu ee maMdiramu eduTanu nee yeduTanu niluvabaDi maa SramalO neeku mo~r~rapeTTinayeDala

2దిన 20:9 నీవు ఆలకించి మమ్మును రక్షించుదువని అనుకొని, యిచ్చట నీ నామ ఘనతకొరకు ఈ పరిశుద్ధ స్థలమును కట్టించిరి. నీ పేరు ఈ మందిరమునకు పెట్టబడెను గదా.

2dina 20:9 neevu aalakiMchi mammunu rakshiMchuduvani anukoni, yichchaTa nee naama ghanatakoraku ee pariSuddha sthalamunu kaTTiMchiri. nee paeru ee maMdiramunaku peTTabaDenu gadaa.

2దిన 20:10 ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి వచ్చినప్పుడు నీవు వారిని అమ్మోనీయులతోను మోయాబీయులతోను శేయీరు మన్యవాసులతోను యుద్ధము చేయనియ్యలేదు గనుక ఇశ్రాయేలీయులు వారిని నిర్మూలము చేయక వారియొద్దనుండి తొలగిపోయిరి.

2dina 20:10 iSraayaeleeyulu aiguptulOnuMDi vachchinappuDu neevu vaarini ammOneeyulatOnu mOyaabeeyulatOnu Saeyeeru manyavaasulatOnu yuddhamu chaeyaniyyalaedu ganuka iSraayaeleeyulu vaarini nirmoolamu chaeyaka vaariyoddanuMDi tolagipOyiri.

2దిన 20:11 మేము స్వతంత్రించుకొనవలెనని నీవు మా కిచ్చిన నీ స్వాస్థ్యములోనుండి మమ్మును తోలివేయుటకై వారు బయలుదేరి వచ్చి మాకెట్టి ప్రత్యుపకారము చేయుచున్నారో దృష్టించుము.

2dina 20:11 maemu svataMtriMchukonavalenani neevu maa kichchina nee svaasthyamulOnuMDi mammunu tOlivaeyuTakai vaaru bayaludaeri vachchi maakeTTi pratyupakaaramu chaeyuchunnaarO dRshTiMchumu.

2దిన 20:12 మా దేవా, నీవు వారికి తీర్పు తీర్చవా? మా మీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్ధము చేయుటకును మాకు శక్తి చాలదు; ఏమి చేయుటకును మాకు తోచదు; నీవే మాకు దిక్కు అని ప్రార్థన చేసెను.

2dina 20:12 maa daevaa, neevu vaariki teerpu teerchavaa? maa meediki vachchu ee goppa sainyamutO yuddhamu chaeyuTakunu maaku Sakti chaaladu; aemi chaeyuTakunu maaku tOchadu; neevae maaku dikku ani praarthana chaesenu.

2దిన 20:13 యూదావారందరును తమ శిశువులతోను భార్యలతోను పిల్లలతోను యెహోవా సన్నిధిని నిలువబడిరి.

2dina 20:13 yoodaavaaraMdarunu tama SiSuvulatOnu bhaaryalatOnu pillalatOnu yehOvaa sannidhini niluvabaDiri.

2దిన 20:14 అప్పుడు మత్తన్యాకు పుట్టిన యెహీయేలు కుమారుడైన బెనాయాకు జననమైన జెకర్యా కుమారుడును ఆసాపు సంతతివాడును లేవీయుడునగు యహజీయేలు సమాజములో ఉండెను. యెహోవా ఆత్మ అతనిమీదికి రాగా అతడీలాగు ప్రకటించెను

2dina 20:14 appuDu mattanyaaku puTTina yeheeyaelu kumaaruDaina benaayaaku jananamaina jekaryaa kumaaruDunu aasaapu saMtativaaDunu laeveeyuDunagu yahajeeyaelu samaajamulO uMDenu. yehOvaa aatma atanimeediki raagaa ataDeelaagu prakaTiMchenu

2దిన 20:15 యూదావారలారా, యెరూషలేము కాపురస్థులారా, యెహోషాపాతు రాజా, మీరందరును ఆలకించుడి; యెహోవా సెలవిచ్చునదేమనగా ఈ గొప్ప సైన్యమునకు మీరు భయపడకుడి, జడియకుడి, యీ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును.

2dina 20:15 yoodaavaaralaaraa, yerooshalaemu kaapurasthulaaraa, yehOshaapaatu raajaa, meeraMdarunu aalakiMchuDi; yehOvaa selavichchunadaemanagaa ee goppa sainyamunaku meeru bhayapaDakuDi, jaDiyakuDi, yee yuddhamu meeru kaadu daevuDae jarigiMchunu.

2దిన 20:16 రేపు వారిమీదికి పోవుడి; వారు జీజు అను ఎక్కుడు మార్గమున వచ్చెదరు, మీరు యెరూవేలు అరణ్యము ముందరనున్న వాగు కొనదగ్గర వారిని కనుగొందురు.

2dina 20:16 raepu vaarimeediki pOvuDi; vaaru jeeju anu ekkuDu maargamuna vachchedaru, meeru yeroovaelu araNyamu muMdaranunna vaagu konadaggara vaarini kanugoMduru.

2దిన 20:17 ఈ యుద్ధములో మీరు పోట్లాడవలసిన నిమిత్తము లేదు; యూదా వారలారా, యెరూషలేము వారలారా, మీరు యుద్ధపంక్తులు తీర్చి నిలువబడుడి; మీతో కూడనున్న యెహోవా దయచేయు రక్షణను మీరు చూచెదరు; భయపడకుడి జడియకుడి, రేపు వారిమీదికి పోవుడి, యెహోవా మీతో కూడ ఉండును.

2dina 20:17 ee yuddhamulO meeru pOTlaaDavalasina nimittamu laedu; yoodaa vaaralaaraa, yerooshalaemu vaaralaaraa, meeru yuddhapaMktulu teerchi niluvabaDuDi; meetO kooDanunna yehOvaa dayachaeyu rakshaNanu meeru choochedaru; bhayapaDakuDi jaDiyakuDi, raepu vaarimeediki pOvuDi, yehOvaa meetO kooDa uMDunu.

2దిన 20:18 అప్పుడు యెహోషాపాతు సాష్టాంగ నమస్కారము చేసెను; యూదావారును యెరూషలేము కాపురస్థులును యెహోవా సన్నిధిని సాగిలపడి నమస్కరించిరి.

2dina 20:18 appuDu yehOshaapaatu saashTaaMga namaskaaramu chaesenu; yoodaavaarunu yerooshalaemu kaapurasthulunu yehOvaa sannidhini saagilapaDi namaskariMchiri.

2దిన 20:19 కహాతీయుల సంతతివారును కోరహీయుల సంతతివారునగు లేవీయులు నిలువబడి గొప్ప శబ్దముతో ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను స్తుతించిరి.

2dina 20:19 kahaateeyula saMtativaarunu kOraheeyula saMtativaarunagu laeveeyulu niluvabaDi goppa SabdamutO iSraayaeleeyula daevuDaina yehOvaanu stutiMchiri.

2దిన 20:20 అంతట వారు ఉదయముననే లేచి తెకోవ అరణ్యమునకు పోయిరి; వారు పోవుచుండగా యెహోషాపాతు నిలువబడి యూదా వారలారా, యెరూషలేము కాపురస్థులారా, నా మాట వినుడి; మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి, అప్పుడు మీరు స్థిరపరచబడుదురు; ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి, అప్పుడు మీరు కృతార్థులగుదురని చెప్పెను.

2dina 20:20 aMtaTa vaaru udayamunanae laechi tekOva araNyamunaku pOyiri; vaaru pOvuchuMDagaa yehOshaapaatu niluvabaDi yoodaa vaaralaaraa, yerooshalaemu kaapurasthulaaraa, naa maaTa vinuDi; mee daevuDaina yehOvaanu nammukonuDi, appuDu meeru sthiraparachabaDuduru; aayana pravaktalanu nammukonuDi, appuDu meeru kRtaarthulagudurani cheppenu.

2దిన 20:21 మరియు అతడు జనులను హెచ్చరిక చేసిన తరువాత యెహోవాను స్తుతించుటకు గాయకులను ఏర్పరచి, వారు పరిశుద్ధాలంకారములు ధరించి సైన్యము ముందర నడచుచు యెహోవా కృప నిరంతరముండును, ఆయనను స్తుతించుడి అని స్తోత్రము చేయుటకు వారిని నియమించెను.

2dina 20:21 mariyu ataDu janulanu hechcharika chaesina taruvaata yehOvaanu stutiMchuTaku gaayakulanu aerparachi, vaaru pariSuddhaalaMkaaramulu dhariMchi sainyamu muMdara naDachuchu yehOvaa kRpa niraMtaramuMDunu, aayananu stutiMchuDi ani stOtramu chaeyuTaku vaarini niyamiMchenu.

2దిన 20:22 వారు పాడుటకును స్తుతించుటకును మొదలుపెట్టగా యెహోవా యూదావారిమీదికి వచ్చిన అమ్మోనీయులమీదను మోయాబీయులమీదను శేయీరు మన్యవాసులమీదను మాటుగాండ్రను పెట్టెను గనుక వారు హతులైరి.

2dina 20:22 vaaru paaDuTakunu stutiMchuTakunu modalupeTTagaa yehOvaa yoodaavaarimeediki vachchina ammOneeyulameedanu mOyaabeeyulameedanu Saeyeeru manyavaasulameedanu maaTugaaMDranu peTTenu ganuka vaaru hatulairi.

2దిన 20:23 అమ్మోనీయులును మోయాబీయులును శేయీరు మన్యనివాసులను బొత్తిగా చంపి నిర్మూలము చేయవలెనని పొంచియుండి వారిమీద పడిరి; వారు శేయీరు కాపురస్థులను కడముట్టించిన తరువాత తమలో ఒకరినొకరు చంపుకొనుటకు మొదలుపెట్టిరి.

2dina 20:23 ammOneeyulunu mOyaabeeyulunu Saeyeeru manyanivaasulanu bottigaa chaMpi nirmoolamu chaeyavalenani poMchiyuMDi vaarimeeda paDiri; vaaru Saeyeeru kaapurasthulanu kaDamuTTiMchina taruvaata tamalO okarinokaru chaMpukonuTaku modalupeTTiri.

2దిన 20:24 యూదా వారు అరణ్యమందున్న కాపరుల దుర్గము దగ్గరకు వచ్చి సైన్యముతట్టు చూడగా వారు శవములై నేలపడియుండిరి, ఒకడును తప్పించుకొనలేదు.

2dina 20:24 yoodaa vaaru araNyamaMdunna kaaparula durgamu daggaraku vachchi sainyamutaTTu chooDagaa vaaru Savamulai naelapaDiyuMDiri, okaDunu tappiMchukonalaedu.

2దిన 20:25 యెహోషాపాతును అతని జనులును వారి వస్తువులను దోచుకొనుటకు దగ్గరకు రాగా ఆ శవములయొద్ద విస్తారమైన ధనమును ప్రశస్తమైన నగలును కనబడెను; వారు

తమకిష్టమైనంతమట్టుకు తీసికొని తాము కొనిపోగలిగినంతకంటె ఎక్కువగా ఒలుచుకొనిరి; కొల్లసొమ్ము అతి విస్తారమైనందున దానిని కూర్చుటకు మూడు దినములు పట్టెను.

2dina 20:25 yehOshaapaatunu atani janulunu vaari vastuvulanu dOchukonuTaku daggaraku raagaa aa Savamulayodda vistaaramaina dhanamunu praSastamaina nagalunu kanabaDenu; vaaru tamakishTamainaMtamaTTuku teesikoni taamu konipOgaliginaMtakaMTe ekkuvagaa oluchukoniri; kollasommu ati vistaaramainaMduna daanini koorchuTaku mooDu dinamulu paTTenu.

2దిన 20:26 నాల్గవ దినమున వారు బెరాకా1 లోయలో కూడిరి; అక్కడ వారు యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించినందున నేటివరకును ఆ చోటికి బెరాకా1 లోయయని పేరు.

2dina 20:26 naalgava dinamuna vaaru beraakaa1 lOyalO kooDiri; akkaDa vaaru yehOvaaku kRtaj~nataastutulu chelliMchinaMduna naeTivarakunu aa chOTiki beraakaa1 lOyayani paeru.

2దిన 20:27 ఈలాగున యెహోవా వారి శత్రువులమీద వారికి జయము అనుగ్రహించి వారిని సంతోషపరచెను గనుక యెరూషలేమునకు ఉత్సవముతో మరలవలెనని యూదావారును యెరూషలేమువారును వారందరికి ముందు యెహోషాపాతును సాగి వెళ్లిరి;

2dina 20:27 eelaaguna yehOvaa vaari Satruvulameeda vaariki jayamu anugrahiMchi vaarini saMtOshaparachenu ganuka yerooshalaemunaku utsavamutO maralavalenani yoodaavaarunu yerooshalaemuvaarunu vaaraMdariki muMdu yehOshaapaatunu saagi veLliri;

2దిన 20:28 వారు యెరూషలేములోనున్న యెహోవా మందిరమునకు స్వరమండలములను సితారాలను వాయించుచు బూరలు ఊదుచువచ్చిరి.

2dina 20:28 vaaru yerooshalaemulOnunna yehOvaa maMdiramunaku svaramaMDalamulanu sitaaraalanu vaayiMchuchu booralu ooduchuvachchiri.

2దిన 20:29 ఇశ్రాయేలీయుల శత్రువులతో యెహోవా యుద్ధము చేసెనని దేశముల రాజ్యముల వారందరు వినగా దేవుని భయము వారందరిమీదికి వచ్చెను.

2dina 20:29 iSraayaeleeyula SatruvulatO yehOvaa yuddhamu chaesenani daeSamula raajyamula vaaraMdaru vinagaa daevuni bhayamu vaaraMdarimeediki vachchenu.

2దిన 20:30 ఈ ప్రకారము అతని దేవుడు చుట్టునున్నవారిని జయించి అతనికి నెమ్మది నను గ్రహింపగా యెహోషాపాతు రాజ్యము నిమ్మళముగా నుండెను.

2dina 20:30 ee prakaaramu atani daevuDu chuTTununnavaarini jayiMchi ataniki nemmadi nanugrahiMpagaa yehOshaapaatu raajyamu nimmaLamugaa nuMDenu.

2దిన 20:31 యెహోషాపాతు యూదా రాజ్యమును ఏలెను. అతడు ఏలనారంభించినప్పుడు ముప్పదియయిదు సంవత్సరములవాడై యెరూషలేములో ఇరువదియయిదు సంవత్సరములు ఏలెను; అతని తల్లి షిల్హీ కుమార్తె, ఆమె పేరు అజూబా,

2dina 20:31 yehOshaapaatu yoodaa raajyamunu aelenu. ataDu aelanaaraMbhiMchinappuDu muppadiyayidu saMvatsaramulavaaDai yerooshalaemulO iruvadiyayidu saMvatsaramulu aelenu; atani talli shilhee kumaarte, aame paeru ajoobaa,

2దిన 20:32 అతడు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించి తన తండ్రియైన ఆసా మార్గమందు నడచుచు దానిలోనుండి తొలగిపోకుండెను.

2dina 20:32 ataDu yehOvaa dRshTiki yathaarthamugaa pravartiMchi tana taMDriyaina aasaa maargamaMdu naDachuchu daanilOnuMDi tolagipOkuMDenu.

2దిన 20:33 అయితే అప్పటికింకను జనులు తమ పితరుల దేవుని వెదకుటకు తమ హృదయములను స్థిరపరచుకొనలేదు, అతడు ఉన్నత స్థలములను తీసివేయలేదు.

2dina 20:33 ayitae appaTikiMkanu janulu tama pitarula daevuni vedakuTaku tama hRdayamulanu sthiraparachukonalaedu, ataDu unnata sthalamulanu teesivaeyalaedu.

2దిన 20:34 యెహోషాపాతు చేసిన కార్యములన్నిటినిగూర్చి హనానీ కుమారుడైన యెహూ రచించిన గ్రంథమందు వ్రాయబడియున్నది. ఈ యెహూ పేరు, ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు కనబడుచున్నది.

2dina 20:34 yehOshaapaatu chaesina kaaryamulanniTinigoorchi hanaanee kumaaruDaina yehoo rachiMchina graMthamaMdu vraayabaDiyunnadi. ee yehoo paeru, iSraayaelu raajula graMthamaMdu kanabaDuchunnadi.

2దిన 20:35 ఇది యయిన తరువాత యూదా రాజైన యెహోషాపాతు మిక్కిలి దుర్మార్గముగా ప్రవర్తించిన ఇశ్రాయేలు రాజైన అహజ్యాతో స్నేహము చేసెను.

2dina 20:35 idi yayina taruvaata yoodaa raajaina yehOshaapaatu mikkili durmaargamugaa pravartiMchina iSraayaelu raajaina ahajyaatO snaehamu chaesenu.

2దిన 20:36 తర్షీషునకు పోదగిన ఓడలను చేయింపవలెనని యెహోషాపాతు అతనితో స్నేహము చేయగా వారు ఎసోన్గెబెరులో ఆ ఓడలను చేయించిరి.

2dina 20:36 tarsheeshunaku pOdagina ODalanu chaeyiMpavalenani yehOshaapaatu atanitO snaehamu chaeyagaa vaaru esOngeberulO aa ODalanu chaeyiMchiri.

2దిన 20:37 అప్పుడు మారేషా వాడును దోదావాహు కుమారుడునగు ఎలీయెజెరు నీవు అహజ్యాతో స్నేహము చేసికొంటివి గనుక యెహోవా నీ పనులను భంగము చేయునని యెహోషాపాతుమీద ప్రవచనమొకటి చెప్పెను. ఆ ఓడలు తర్షీషునకు వెళ్లజాలకుండ బద్దలైపోయెను.


2dina 20:37 appuDu maaraeshaa vaaDunu dOdaavaahu kumaaruDunagu eleeyejeru neevu ahajyaatO snaehamu chaesikoMTivi ganuka yehOvaa nee panulanu bhaMgamu chaeyunani yehOshaapaatumeeda pravachanamokaTi cheppenu. aa ODalu tarsheeshunaku veLlajaalakuMDa baddalaipOyenu.

BIBLE Nestam
*Disciples of JESUS*

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 21

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 21:1 యెహోషాపాతు తన పితరులతోకూడ నిద్రించితన పితరుల చెంతను దావీదు పురమందు పాతిపెట్టబడెను, అతని కుమారుడైన యెహోరాము అతనికి బదులుగా రాజాయెను.

2dina 21:1 yehOshaapaatu tana pitarulatOkooDa nidriMchitana pitarula cheMtanu daaveedu puramaMdu paatipeTTabaDenu, atani kumaaruDaina yehOraamu ataniki badulugaa raajaayenu.

2దిన 21:2 యెహోషాపాతు కుమారులైన అజర్యా యెహీయేలు జెకర్యా అజర్యా మిఖాయేలు షెఫట్య అను వారు ఇతనికి సహోదరులు; వీరందరును ఇశ్రాయేలు రాజైన యెహోషాపాతు కుమారులు.

2dina 21:2 yehOshaapaatu kumaarulaina ajaryaa yeheeyaelu jekaryaa ajaryaa mikhaayaelu shephaTya anu vaaru itaniki sahOdarulu; veeraMdarunu iSraayaelu raajaina yehOshaapaatu kumaarulu.

2దిన 21:3 వారి తండ్రి వెండి బంగారములను బహుమానములుగా ప్రశస్త వస్తువులనేకములను యూదా దేశములో ప్రాకారముగల పట్టణములను వారికిచ్చెను; అయితే యెహోరాము జ్యేష్ఠుడు గనుక అతనికి రాజ్యమును ఇచ్చెను.

2dina 21:3 vaari taMDri veMDi baMgaaramulanu bahumaanamulugaa praSasta vastuvulanaekamulanu yoodaa daeSamulO praakaaramugala paTTaNamulanu vaarikichchenu; ayitae yehOraamu jyaeshThuDu ganuka ataniki raajyamunu ichchenu.

2దిన 21:4 యెహోరాము తన తండ్రి రాజ్యమును ఏలనారంభించినప్పుడు తన్ను స్థిరపరచుకొని, తన సహోదరులనందరిని ఇశ్రాయేలీయుల అధిపతులలో కొందరిని హతముచేసెను.

2dina 21:4 yehOraamu tana taMDri raajyamunu aelanaaraMbhiMchinappuDu tannu sthiraparachukoni, tana sahOdarulanaMdarini iSraayaeleeyula adhipatulalO koMdarini hatamuchaesenu.

2దిన 21:5 యెహోరాము ఏలనారంభించినప్పుడు ముప్పది రెండేండ్లవాడు. అతడు యెరూషలేములో ఎనిమిది సంవత్సరములు ఏలెను.

2dina 21:5 yehOraamu aelanaaraMbhiMchinappuDu muppadi reMDaeMDlavaaDu. ataDu yerooshalaemulO enimidi saMvatsaramulu aelenu.

2దిన 21:6 అతడు అహాబు కుమార్తెను పెండ్లిచేసికొని అహాబు సంతతివారు నడచిన ప్రకారముగా ఇశ్రాయేలు రాజుల మార్గమందు నడచెను; అతడు యెహోవా దృష్టికి ప్రతికూలముగా ప్రవర్తించెను.

2dina 21:6 ataDu ahaabu kumaartenu peMDlichaesikoni ahaabu saMtativaaru naDachina prakaaramugaa iSraayaelu raajula maargamaMdu naDachenu; ataDu yehOvaa dRshTiki pratikoolamugaa pravartiMchenu.

2దిన 21:7 అయినను యెహోవా తాను దావీదుతో చేసిన నిబంధన నిమిత్తమును, అతనికిని అతని కుమారులకును నిత్యము దీపమిచ్చెదనని చేసిన వాగ్దానము నిమిత్తమును దావీదు సంతతిని నశింపజేయుటకు మనస్సులేక యుండెను.

2dina 21:7 ayinanu yehOvaa taanu daaveedutO chaesina nibaMdhana nimittamunu, atanikini atani kumaarulakunu nityamu deepamichchedanani chaesina vaagdaanamu nimittamunu daaveedu saMtatini naSiMpajaeyuTaku manassulaeka yuMDenu.

2దిన 21:8 అతని దినములలో ఎదోమీయులు తిరుగబడి యూదావారి అధికారము త్రోసివేసి తమకు ఒక రాజును చేసికొనగా

2dina 21:8 atani dinamulalO edOmeeyulu tirugabaDi yoodaavaari adhikaaramu trOsivaesi tamaku oka raajunu chaesikonagaa

2దిన 21:9 యెహోరాము తనచేతిక్రిందనున్న అధికారులను వెంటబెట్టుకొని, తన రథములన్నిటితో బయలుదేరి రాత్రివేళ లేచి తన్ను చుట్టుకొనిన ఎదోమీయులను రథాధిపతులను హతముచేసెను.

2dina 21:9 yehOraamu tanachaetikriMdanunna adhikaarulanu veMTabeTTukoni, tana rathamulanniTitO bayaludaeri raatrivaeLa laechi tannu chuTTukonina edOmeeyulanu rathaadhipatulanu hatamuchaesenu.

2దిన 21:10 కాగా నేటివరకును జరుగుచున్నట్టు ఎదోమీయులు యూదావారి చేతిక్రింద నుండక తిరుగబడిరి. యెహోరాము తన పితరుల దేవుడైన యెహోవాను విసర్జించినందున ఆ కాలమందు లిబ్నాయును అతని చేతిక్రిందనుండి తిరుగబడెను.

2dina 21:10 kaagaa naeTivarakunu jaruguchunnaTTu edOmeeyulu yoodaavaari chaetikriMda nuMDaka tirugabaDiri. yehOraamu tana pitarula daevuDaina yehOvaanu visarjiMchinaMduna aa kaalamaMdu libnaayunu atani chaetikriMdanuMDi tirugabaDenu.

2దిన 21:11 మరియు అతడు యూదా పర్వతములయందు బలిపీఠములను కట్టించి యెరూషలేము కాపురస్థులు దేవుని విసర్జించునట్లు చేసెను. యూదావారిని విగ్రహపూజకు లోపరచెను.

2dina 21:11 mariyu ataDu yoodaa parvatamulayaMdu balipeeThamulanu kaTTiMchi yerooshalaemu kaapurasthulu daevuni visarjiMchunaTlu chaesenu. yoodaavaarini vigrahapoojaku lOparachenu.

2దిన 21:12 అంతట ప్రవక్తయైన ఏలీయా యొక ప్రతిక వ్రాసి అతనియొద్దకు పంపెను నీ పితరుడగు దావీదునకు దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా నీవు నీ తండ్రియైన యెహోషాపాతు మార్గములందైనను యూదారాజైన ఆసా మార్గములందైనను నడువక

2dina 21:12 aMtaTa pravaktayaina aeleeyaa yoka patrika vraasi ataniyoddaku paMpenu nee pitaruDagu daaveedunaku daevuDaina yehOvaa selavichchunadaemanagaa neevu nee taMDriyaina yehOshaapaatu maargamulaMdainanu yoodaaraajaina aasaa maargamulaMdainanu naDuvaka

2దిన 21:13 ఇశ్రాయేలు రాజుల మార్గమందు నడచి అహాబు సంతతివారు చేసిన వ్యభిచారముల చొప్పున యూదాను యెరూషలేము కాపురస్థులను వ్యభిచరింపజేసి, నీకంటె యోగ్యులైన నీ తండ్రి సంతతివారగు నీ సహోదరులను నీవు చంపియున్నావు.

2dina 21:13 iSraayaelu raajula maargamaMdu naDachi ahaabu saMtativaaru chaesina vyabhichaaramula choppuna yoodaanu yerooshalaemu kaapurasthulanu vyabhichariMpajaesi, neekaMTe yOgyulaina nee taMDri saMtativaaragu nee sahOdarulanu neevu chaMpiyunnaavu.

2దిన 21:14 కాబట్టి గొప్ప తెగులుచేత యెహోవా నీ జనులను నీ పిల్లలను నీ భార్యలను నీ వస్తువాహనములన్నిటిని మొత్తును.

2dina 21:14 kaabaTTi goppa teguluchaeta yehOvaa nee janulanu nee pillalanu nee bhaaryalanu nee vastuvaahanamulanniTini mottunu.

2దిన 21:15 నీవు ఉదరమున వ్యాధి కలిగి మిక్కిలి రోగివై యుందువు; దిన క్రమేణ ఆ వ్యాధిచేత నీ పేగులు పడిపోవును.

2dina 21:15 neevu udaramuna vyaadhi kaligi mikkili rOgivai yuMduvu; dina kramaeNa aa vyaadhichaeta nee paegulu paDipOvunu.

2దిన 21:16 మరియు యెహోవా యెహోరాముమీదికి ఫిలిష్తీయులను కూషీయుల చేరువనున్న అరబీయులను రేపగా

2dina 21:16 mariyu yehOvaa yehOraamumeediki philishteeyulanu koosheeyula chaeruvanunna arabeeyulanu raepagaa

2దిన 21:17 వారు యూదా దేశముమీదికి వచ్చి దానిలో చొరబడి రాజ నగరునందు దొరకిన సమస్త పదార్థములను అతని కుమారులను భార్యలను పట్టుకొనిపోయిరి; అతని కుమారులలో కనిష్ఠుడైన యెహోయాహాజు తప్ప అతనికి ఒక్క కుమారుడైనను విడువబడలేదు.

2dina 21:17 vaaru yoodaa daeSamumeediki vachchi daanilO chorabaDi raaja nagarunaMdu dorakina samasta padaarthamulanu atani kumaarulanu bhaaryalanu paTTukonipOyiri; atani kumaarulalO kanishThuDaina yehOyaahaaju tappa ataniki okka kumaaruDainanu viDuvabaDalaedu.

2దిన 21:18 ఇదియంతయు అయిన తరువాత యెహోవా కుదరచాలని వ్యాధిచేత అతనిని ఉదరమున మొత్తినందున

2dina 21:18 idiyaMtayu ayina taruvaata yehOvaa kudarachaalani vyaadhichaeta atanini udaramuna mottinaMduna

2దిన 21:19 రెండు సంవత్సరములు వ్యాధి బలమగుచు వచ్చి ఆ వ్యాధిచేత అతని పేగులు పడిపోయి బహు వేదననొందుచు అతడు మరణమాయెను. అతని జనులు అతని పితరులకు చేసిన ఉత్తరక్రియలు అతనికి చేయలేదు.

2dina 21:19 reMDu saMvatsaramulu vyaadhi balamaguchu vachchi aa vyaadhichaeta atani paegulu paDipOyi bahu vaedananoMduchu ataDu maraNamaayenu. atani janulu atani pitarulaku chaesina uttarakriyalu ataniki chaeyalaedu.

2దిన 21:20 అతడు ఏలనారంభించినప్పుడు ముప్పది రెండేండ్లవాడు; యెరూషలేములో ఎనిమిది సంవత్సరములు ఏలి యెవరికిని ఇష్టము లేనివాడై అతడు చనిపోయెను; రాజుల సమాధులలో గాక దావీదు పురమందు వేరుచోట జనులు అతని పాతిపెట్టిరి.


2dina 21:20 ataDu aelanaaraMbhiMchinappuDu muppadi reMDaeMDlavaaDu; yerooshalaemulO enimidi saMvatsaramulu aeli yevarikini ishTamu laenivaaDai ataDu chanipOyenu; raajula samaadhulalO gaaka daaveedu puramaMdu vaeruchOTa janulu atani paatipeTTiri.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 22

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 22:1 అరబీయులతో కూడ దండు విడియుచోటికి వచ్చినవారు పెద్దవారినందరిని చంపిరిగనుక యెరూషలేము కాపురస్థులు అతని కడగొట్టు కుమారుడైన అహజ్యాను అతనికి బదులుగా రాజును చేసిరి. ఈ ప్రకారము యూదారాజగు యెహోరాము కుమారుడైన అహజ్యా రాజ్యము బొందెను.

2dina 22:1 arabeeyulatO kooDa daMDu viDiyuchOTiki vachchinavaaru peddavaarinaMdarini chaMpiriganuka yerooshalaemu kaapurasthulu atani kaDagoTTu kumaaruDaina ahajyaanu ataniki badulugaa raajunu chaesiri. ee prakaaramu yoodaaraajagu yehOraamu kumaaruDaina ahajyaa raajyamu boMdenu.

2దిన 22:2 అహజ్యా యేలనారంభించినప్పుడు నలువది రెండేండ్లవాడై యెరూషలేములో ఒక సంవత్సరము ఏలెను; అతని తల్లి ఒమీ కుమార్తె, ఆమె పేరు అతల్యా

2dina 22:2 ahajyaa yaelanaaraMbhiMchinappuDu naluvadi reMDaeMDlavaaDai yerooshalaemulO oka saMvatsaramu aelenu; atani talli omee kumaarte, aame paeru atalyaa

2దిన 22:3 దుర్మార్గముగా ప్రవర్తించుటకు అతని తల్లి అతనికి నేర్పుచు వచ్చెను గనుక అతడును అహాబు సంతతివారి మార్గములందు నడచెను.

2dina 22:3 durmaargamugaa pravartiMchuTaku atani talli ataniki naerpuchu vachchenu ganuka ataDunu ahaabu saMtativaari maargamulaMdu naDachenu.

2దిన 22:4 అహాబు సంతతివారివలెనే అతడు యెహోవా దృష్టికి చెడునడత నడచెను; అతని తండ్రి మరణమైన తరువాత వారు అతనికి ఆలోచనకర్తలై అతని నాశమునకు కారుకులైరి.

2dina 22:4 ahaabu saMtativaarivalenae ataDu yehOvaa dRshTiki cheDunaData naDachenu; atani taMDri maraNamaina taruvaata vaaru ataniki aalOchanakartalai atani naaSamunaku kaarukulairi.

2దిన 22:5 వారి ఆలోచనచొప్పున అతడు ప్రవర్తించి, రామోత్గిలాదులో సిరియారాజైన హజాయేలుతో యుద్ధము చేయుటకై అహాబు కుమారుడైన ఇశ్రాయేలు రాజగు యెహోరాముతోకూడ పోయెను; సిరియనులచేత యెహోరామునకు గాయములు తగిలెను.

2dina 22:5 vaari aalOchanachoppuna ataDu pravartiMchi, raamOtgilaadulO siriyaaraajaina hajaayaelutO yuddhamu chaeyuTakai ahaabu kumaaruDaina iSraayaelu raajagu yehOraamutOkooDa pOyenu; siriyanulachaeta yehOraamunaku gaayamulu tagilenu.

2దిన 22:6 సిరియా రాజైన హజాయేలుతో తాను రామాలో చేసిన యుద్ధమునందు తనకు తగిలిన గాయములను బాగుచేసికొనుటకై అతడు యెజ్రెయేలునకు మరల వచ్చెను. అహాబు కుమారుడైన యెహోరాము రోగియైయున్నాడని విని యూదా రాజైన యెహోరాము కుమారుడగు అహజ్యా అతని దర్శించుటకై యెజ్రెయేలునకు పోయెను.

2dina 22:6 siriyaa raajaina hajaayaelutO taanu raamaalO chaesina yuddhamunaMdu tanaku tagilina gaayamulanu baaguchaesikonuTakai ataDu yejreyaelunaku marala vachchenu. ahaabu kumaaruDaina yehOraamu rOgiyaiyunnaaDani vini yoodaa raajaina yehOraamu kumaaruDagu ahajyaa atani darSiMchuTakai yejreyaelunaku pOyenu.

2దిన 22:7 యెహోరాము నొద్దకు అతడు వచ్చుటచేత దేవునివలన అతనికి నాశము కలిగెను; ఎట్లనగా అతడు వచ్చినప్పుడు అహాబు సంతతివారిని నిర్మూలము చేయుటకై యెహోవా అభిషేకించిన నింషీకుమారుడైన యెహూమీదికి అతడు యెహోరాముతోకూడ పోగా

2dina 22:7 yehOraamu noddaku ataDu vachchuTachaeta daevunivalana ataniki naaSamu kaligenu; eTlanagaa ataDu vachchinappuDu ahaabu saMtativaarini nirmoolamu chaeyuTakai yehOvaa abhishaekiMchina niMsheekumaaruDaina yehoomeediki ataDu yehOraamutOkooDa pOgaa

2దిన 22:8 యెహూ అహాబు సంతతివారిమీద తీర్పు తీర్చుటకై వచ్చినప్పుడు అతడు యూదావారి అధిపతులను, అహజ్యాకు పరిచారకులుగానున్న అహజ్యా సహోదరుల కుమారులను చూచి వారిని హతముచేసెను.

2dina 22:8 yehoo ahaabu saMtativaarimeeda teerpu teerchuTakai vachchinappuDu ataDu yoodaavaari adhipatulanu, ahajyaaku parichaarakulugaanunna ahajyaa sahOdarula kumaarulanu choochi vaarini hatamuchaesenu.

2దిన 22:9 అతడు అహజ్యాను వెదకెను. అతడు షోమ్రోనులో దాగియుండగా వారు అతని పట్టుకొని యెహూనొద్దకు తీసికొనివచ్చిరి; వారు అతని చంపిన తరువాత ఇతడు యెహోవాను హృదయపూర్వకముగా వెదకిన యెహోషాపాతు కుమారుడు గదా అనుకొని అతని పాతిపెట్టిరి; కాగా రాజ్యమేలుటకు అహజ్యా యింటివారు ఇక నెవరును లేకపోయిరి.

2dina 22:9 ataDu ahajyaanu vedakenu. ataDu shOmrOnulO daagiyuMDagaa vaaru atani paTTukoni yehoonoddaku teesikonivachchiri; vaaru atani chaMpina taruvaata itaDu yehOvaanu hRdayapoorvakamugaa

vedakina yehOshaapaatu kumaaruDu gadaa anukoni atani paatipeTTiri; kaagaa raajyamaeluTaku ahajyaa yiMTivaaru ika nevarunu laekapOyiri.

2దిన 22:10 అహజ్యా తల్లియైన అతల్యా తన కుమారుడు చనిపోయెనని వినినప్పుడు ఆమె లేచి యూదావారి సంబంధులగు రాజవంశజులనందరిని హతము చేసెను.

2dina 22:10 ahajyaa talliyaina atalyaa tana kumaaruDu chanipOyenani vininappuDu aame laechi yoodaavaari saMbaMdhulagu raajavaMSajulanaMdarini hatamu chaesenu.

2దిన 22:11 అయితే రాజునకు కుమార్తెయైన యెహోషబతు అహజ్యా కుమారుడైన యోవాషును హతులైన రాజకుమారులలోనుండి దొంగిలించి, అతనిని అతని దాదిని ఒక పడకటింటిలో ఉంచెను. యెహోరాము రాజు కుమార్తెయును యెహోయాదా అను యాజకుని భార్యయునైన యెహోషబతు అతల్యాకు కనబడకుండ అతని దాచిపెట్టెను గనుక ఆమె అతని చంపలేకపోయెను; ఈ యెహోషబతు అహజ్యాకు సహోదరి.

2dina 22:11 ayitae raajunaku kumaarteyaina yehOshabatu ahajyaa kumaaruDaina yOvaashunu hatulaina raajakumaarulalOnuMDi doMgiliMchi, atanini atani daadini oka paDakaTiMTilO uMchenu. yehOraamu raaju kumaarteyunu yehOyaadaa anu yaajakuni bhaaryayunaina yehOshabatu atalyaaku kanabaDakuMDa atani daachipeTTenu ganuka aame atani chaMpalaekapOyenu; ee yehOshabatu ahajyaaku sahOdari.

2దిన 22:12 ఆరు సంవత్సరములు అతడు వారితోకూడ దేవుని మందిరములో దాచబడియుండెను; ఆ కాలమున అతల్యా దేశమును పాలించెను.

2dina 22:12 aaru saMvatsaramulu ataDu vaaritOkooDa daevuni maMdiramulO daachabaDiyuMDenu; aa kaalamuna atalyaa daeSamunu paaliMchenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 23

## English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 23:1 అంతట ఏడవ సంవత్సరమందు యెహోయాదా ధైర్యము తెచ్చుకొని, శతాధిపతులతోను యెరోహాము కుమారుడైన అజర్యాతోను యెహోహానాను కుమారుడైన ఇష్మాయేలుతోను ఓబేదు కుమారుడైన అజర్యాతోను అదాయా కుమారుడైన మయశేయాతోను జిఖ్రీ కుమారుడైన ఎలీషాపాతుతోను నిబంధనచేయగా

2dina 23:1 aMtaTa aeDava saMvatsaramaMdu yehOyaadaa dhairyamu techchukoni, SataadhipatulatOnu yerOhaamu kumaaruDaina ajaryaatOnu yehOhaanaanu kumaaruDaina ishmaayaelutOnu Obaedu kumaaruDaina ajaryaatOnu adaayaa kumaaruDaina mayaSaeyaatOnu jikhree kumaaruDaina eleeshaapaatutOnu nibaMdhanachaeyagaa

2దిన 23:2 వారు యూదా దేశమందంతటను సంచరించి, యూదావారి పట్టణములన్నిటిలోనుండి లేవీయులను ఇశ్రాయేలీయుల పితరుల యిండ్ల పెద్దలను సమకూర్చి యెరూషలేమునకు తోడుకొనివచ్చిరి.

2dina 23:2 vaaru yoodaa daeSamaMdaMtaTanu saMchariMchi, yoodaavaari paTTaNamulanniTilOnuMDi laeveeyulanu iSraayaeleeyula pitarula yiMDla peddalanu samakoorchi yerooshalaemunaku tODukonivachchiri.

2దిన 23:3 జనులందరు సమాజముగా కూడి దేవుని మందిరములో రాజుతో నిబంధన చేసికొనినప్పుడు అతడు వారితో ఇట్లనెను--యెహోవా దావీదు కుమారులనుగూర్చి యిచ్చిన సెలవుచొప్పున రాజకుమారుడు రాజ్యమేలవలెను.

2dina 23:3 janulaMdaru samaajamugaa kooDi daevuni maMdiramulO raajutO nibaMdhana chaesikoninappuDu ataDu vaaritO iTlanenu--yehOvaa daaveedu kumaarulanugoorchi yichchina selavuchoppuna raajakumaaruDu raajyamaelavalenu.

2దిన 23:4 కాబట్టి మీరు చేయవలసినదేమనగా, మీలో యాజకులైనవారేమి లేవీయులైనవారేమి విశ్రాంతిదినమున లోపల ప్రవేశించువారు మూడు భాగములై, యొక భాగము ద్వారపాలకులుగా ఉండవలెను.

2dina 23:4 kaabaTTi meeru chaeyavalasinadaemanagaa, meelO yaajakulainavaaraemi laeveeyulainavaaraemi viSraaMtidinamuna lOpala pravaeSiMchuvaaru mooDu bhaagamulai, yoka bhaagamu dvaarapaalakulugaa uMDavalenu.

2దిన 23:5 ఒక భాగము రాజనగరునొద్ద ఉండవలెను. ఒక భాగము పునాది గుమ్మమునొద్ద ఉండవలెను, జనులందరు యెహోవా మందిరపు ఆవరణములలో ఉండవలెను.

2dina 23:5 oka bhaagamu raajanagarunodda uMDavalenu. oka bhaagamu punaadi gummamunodda uMDavalenu, janulaMdaru yehOvaa maMdirapu aavaraNamulalO uMDavalenu.

2దిన 23:6 యాజకులును లేవీయులలో పరిచారము చేయువారును తప్ప యెహోవా మందిరము లోపలికి మరి ఎవరును రాకూడదు, వారు ప్రతిష్ఠింపబడిన వారు గనుక వారు లోపలికి రావచ్చునుగాని జనులందరు యెహోవా ఇచ్చిన ఆజ్ఞచొప్పున బయట ఉండవలెను.

2dina 23:6 yaajakulunu laeveeyulalO parichaaramu chaeyuvaarunu tappa yehOvaa maMdiramu lOpaliki mari evarunu raakooDadu, vaaru pratishThiMpabaDina vaaru ganuka vaaru lOpaliki raavachchunugaani janulaMdaru yehOvaa ichchina aaj~nachoppuna bayaTa uMDavalenu.

2దిన 23:7 లేవీయులందరు తమ తమ ఆయుధములను చేతపట్టుకొని రాజుచుట్టును ఉండవలెను, మందిరము లోపలికి మరి ఎవరైనను వచ్చినయెడల ఆ వచ్చినవారికి మరణశిక్ష విధించుడి; రాజు లోపలికి వచ్చినప్పుడేమి బయటికి వెళ్లునప్పుడేమి మీరు అతనితోకూడ ఉండవలెను.

2dina 23:7 laeveeyulaMdaru tama tama aayudhamulanu chaetapaTTukoni raajuchuTTunu uMDavalenu, maMdiramu lOpaliki mari evarainanu vachchinayeDala aa vachchinavaariki maraNaSiksha vidhiMchuDi; raaju lOpaliki vachchinappuDaemi bayaTiki veLlunappuDaemi meeru atanitOkooDa uMDavalenu.

2దిన 23:8 కాబట్టి లేవీయులును యూదావారందరును యాజకుడైన యెహోయాదా ఆజ్ఞ యంతటి ప్రకారము చేసిరి; యాజకుడైన యెహోయాదా వంతులవారికి సెలవియ్యలేదు గనుక ప్రతివాడు విశ్రాంతిదినమున బయటికి వెళ్లవలసిన తనవారిని ఆ దినమున లోపలికి రావలసిన తనవారిని తీసికొనివచ్చెను.

2dina 23:8 kaabaTTi laeveeyulunu yoodaavaaraMdarunu yaajakuDaina yehOyaadaa aaj~na yaMtaTi prakaaramu chaesiri; yaajakuDaina yehOyaadaa vaMtulavaariki selaviyyalaedu ganuka prativaaDu viSraaMtidinamuna bayaTiki veLlavalasina tanavaarini aa dinamuna lOpaliki raavalasina tanavaarini teesikonivachchenu.

2దిన 23:9 మరియు యాజకుడైన యెహోయాదా దేవుని మందిరమందు రాజైన దావీదు ఉంచిన బల్లెములను కేడెములను డాళ్లను శతాధిపతులకు అప్పగించెను.

2dina 23:9 mariyu yaajakuDaina yehOyaadaa daevuni maMdiramaMdu raajaina daaveedu uMchina ballemulanu kaeDemulanu DaaLlanu Sataadhipatulaku appagiMchenu.

2దిన 23:10 అతడు ఆయుధము చేతపట్టుకొనిన జనులందరిని మందిరపు కుడివైపునుండి యెడమవైపువరకు బలిపీఠము ప్రక్కను మందిరముప్రక్కను రాజుచుట్టును ఉంచెను.

2dina 23:10 ataDu aayudhamu chaetapaTTukonina janulaMdarini maMdirapu kuDivaipunuMDi yeDamavaipuvaraku balipeeThamu prakkanu maMdiramuprakkanu raajuchuTTunu uMchenu.

2దిన 23:11 అప్పుడు వారు రాజకుమారుని బయటికి తోడుకొనివచ్చి, అతనిమీద కిరీటముంచి, ధర్మశాస్త్ర గ్రంథమును అతని చేతికిచ్చి అతనికి పట్టాభిషేకము చేసిరి; యెహోయాదాయును అతని కుమారులును అతనిని అభిషేకించి రాజు చిరంజీవియగునుగాక యనిరి.

2dina 23:11 appuDu vaaru raajakumaaruni bayaTiki tODukonivachchi, atanimeeda kireeTamuMchi, dharmaSaastra graMthamunu atani chaetikichchi ataniki paTTaabhishaekamu chaesiri; yehOyaadaayunu atani kumaarulunu atanini abhishaekiMchi raaju chiraMjeeviyagunugaaka yaniri.

2దిన 23:12 పరుగులెత్తుచు రాజును కొనియాడుచు ఉన్న జనులు చేయు ధ్వని అతల్యా విని యెహోవా మందిరమందున్న జనులయొద్దకు వచ్చి

2dina 23:12 paruguletuchu raajunu koniyaaDuchu unna janulu chaeyu dhvani atalyaa vini yehOvaa maMdiramaMdunna janulayoddaku vachchi

2దిన 23:13 ప్రవేశస్థలము దగ్గరనున్న అతనికి ఏర్పాటైన స్తంభమునొద్ద రాజు నిలువబడి యుండుటయు, అధిపతులును బూరలు ఊదువారును రాజునొద్ద నుండుటయు, దేశపు జనులందరును సంతోషించుచు బూరలతో నాదములు చేయుచుండుటయు, గాయకులును వాద్యములతో స్తుతిపాటలు పాడుచుండుటయు చూచి వస్త్రములు చింపుకొని ద్రోహము ద్రోహమని అరచెను.

2dina 23:13 pravaeSasthalamu daggaranunna ataniki aerpaaTaina staMbhamunodda raaju niluvabaDi yuMDuTayu, adhipatulunu booralu ooduvaarunu raajunodda nuMDuTayu, daeSapu janulaMdarunu

saMtOshiMchuchu booralatO naadamulu chaeyuchuMDuTayu, gaayakulunu vaadyamulatO stutipaaTalu paaDuchuMDuTayu choochi vastramulu chiMpukoni drOhamu drOhamani arachenu.

2దిన 23:14 అప్పుడు యాజకుడైన యెహోయాదా యెహోవా మందిరములో ఆమెను చంపవలదు, ఆమెను పంక్తుల అవతలకు వెళ్లవేసి ఆమె పక్షము పూనువారిని కత్తిచేత చంపుడని సైన్యముమీదనున్న శతాధిపతులకు ఆజ్ఞ ఇచ్చెను.

2dina 23:14 appuDu yaajakuDaina yehOyaadaa yehOvaa maMdiramulO aamenu chaMpavaladu, aamenu paMktula avatalaku veLlavaesi aame pakshamu poonuvaarini kattichaeta chaMpuDani sainyamumeedanunna Sataadhipatulaku aaj~na ichchenu.

2దిన 23:15 కాబట్టి వారు ఆమెకు దారియిచ్చి, రాజనగరునొద్దనున్న గుఱ్ఱపు గుమ్మముయొక్క ప్రవేశస్థలమునకు ఆమె వచ్చినప్పుడు వారు ఆమెను అక్కడ చంపివేసిరి.

2dina 23:15 kaabaTTi vaaru aameku daariyichchi, raajanagarunoddanunna gu~r~rapu gummamuyokka pravaeSasthalamunaku aame vachchinappuDu vaaru aamenu akkaDa chaMpivaesiri.

2దిన 23:16 అప్పుడు యెహోయాదా జనులందరు యెహోవావారై యుండవలెనని జనులందరితోను రాజుతోను నిబంధనచేసెను.

2dina 23:16 appuDu yehOyaadaa janulaMdaru yehOvaavaarai yuMDavalenani janulaMdaritOnu raajutOnu nibaMdhanachaesenu.

2దిన 23:17 అంతట జనులందరును బయలు దేవతయొక్క గుడికి పోయి దాని పడగొట్టి, బలిపీఠములను విగ్రహములను తుత్తునియలుగా విరుగగొట్టి, బయలు యాజకుడైన మత్తానును బలిపీఠముల ముందర చంపిరి.

2dina 23:17 aMtaTa janulaMdarunu bayalu daevatayokka guDiki pOyi daani paDagoTTi, balipeeThamulanu vigrahamulanu tuttuniyalugaa virugagoTTi, bayalu yaajakuDaina mattaanunu balipeeThamula muMdara chaMpiri.

2దిన 23:18 మరియు మోషే యిచ్చిన ధర్మశాస్త్రమందు వ్రాయబడిన దానినిబట్టి ఉత్సాహముతోను గానముతోను యెహోవాకు అర్పింపవలసిన దహనబలులను దావీదు నియమించిన ప్రకారముగా అర్పించునట్లు, లేవీయులైన యాజకుల చేతిక్రింద నుండునట్టియు, యెహోవా మందిరమందు దావీదు పనులు పంచివేసినట్టియునైన యెహోవా మందిరపు కావలివారికి యెహోయాదా నిర్ణయించెను.

2dina 23:18 mariyu mOshae yichchina dharmaSaastramaMdu vraayabaDina daaninibaTTi utsaahamutOnu gaanamutOnu yehOvaaku arpiMpavalasina dahanabalulanu daaveedu niyamiMchina prakaaramugaa arpiMchunaTlu, laeveeyulaina yaajakula chaetikriMda nuMDunaTTiyu, yehOvaa maMdiramaMdu daaveedu panulu paMchivaesinaTTiyunaina yehOvaa maMdirapu kaavalivaariki yehOyaadaa nirNayiMchenu.

2దిన 23:19 యెహోవా మందిరములోనికి దేనిచేతనైనను అంటుతగిలినవారు ప్రవేశింపకుండునట్లు అతడు ద్వారములయొద్ద ద్వారపాలకులను ఉంచెను.

2dina 23:19 yehOvaa maMdiramulOniki daenichaetanainanu aMTutagilinavaaru pravaeSiMpakuMDunaTlu ataDu dvaaramulayodda dvaarapaalakulanu uMchenu.

2దిన 23:20 మరియు అతడు శతాధిపతులను ప్రధానులను జనుల అధికారులను దేశపు జనులనందరిని వెంటబెట్టుకొని యెహోవా మందిరములోనుండి రాజును తోడుకొనివచ్చెను; వారు ఎత్తయిన ద్వారముగుండ రాజనగరుచొచ్చి రాజ్యసింహాసనముమీద రాజును ఆసీనుని చేయగా

2dina 23:20 mariyu ataDu Sataadhipatulanu pradhaanulanu janula adhikaarulanu daeSapu janulanaMdarini veMTabeTTukoni yehOvaa maMdiramulOnuMDi raajunu tODukonivachchenu; vaaru ettayina dvaaramuguMDa raajanagaruchochchi raajyasiMhaasanamumeeda raajunu aaseenuni chaeyagaa

2దిన 23:21 దేశజనులందరు సంతోషించిరి. వారు అతల్యాను చంపిన తరువాత పట్టణము నెమ్మదిగా ఉండెను.


2dina 23:21 daeSajanulaMdaru saMtOshiMchiri. vaaru atalyaanu chaMpina taruvaata paTTaNamu nemmadigaa uMDenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# adhyaayamu 24

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 24:1 యోవాషు ఏలనారంభించినప్పుడు ఏడు సంవత్సరముల యీడుగలవాడై యెరూషలేములో నలువది ఏండ్లు ఏలెను; అతని తల్లి బెయేర్షెబా కాపురస్థురాలైన జిబ్యా.

2dina 24:1 yOvaashu aelanaaraMbhiMchinappuDu aeDu saMvatsaramula yeeDugalavaaDai yerooshalaemulO naluvadi aeMDlu aelenu; atani talli beyaershebaa kaapurasthuraalaina jibyaa.

2దిన 24:2 యాజకుడైన యెహోయాదా బ్రదికిన దినములన్నియు యోవాషు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను.

2dina 24:2 yaajakuDaina yehOyaadaa bradikina dinamulanniyu yOvaashu yehOvaa dRshTiki yathaarthamugaa pravartiMchenu.

2దిన 24:3 యెహోయాదా అతనికి యిద్దరు భార్యలను పెండ్లిచేసెను; అతడు కుమారులను కుమార్తెలను కనెను.

2dina 24:3 yehOyaadaa ataniki yiddaru bhaaryalanu peMDlichaesenu; ataDu kumaarulanu kumaartelanu kanenu.

2దిన 24:4 అంతట యెహోవా మందిరమును బాగుచేయవలెనని యోవాషునకు తాత్పర్యము పుట్టెను గనుక

2dina 24:4 aMtaTa yehOvaa maMdiramunu baaguchaeyavalenani yOvaashunaku taatparyamu puTTenu ganuka

2దిన 24:5 అతడు యాజకులను లేవీయులను సమకూర్చి మీరు యూదా పట్టణములకు పోయి మీ దేవుని మందిరము బాగుచేయుటకై ఇశ్రాయేలీయులందరియొద్దనుండి ధనమును ఏటేట సమకూర్చుచు, ఈ కార్యమును మీరు త్వరపెట్టవలెనని వారికాజ్ఞ ఇచ్చెను. వారు దానిని త్వరగా చేయకపోయినందున

2dina 24:5 ataDu yaajakulanu laeveeyulanu samakoorchi meeru yoodaa paTTaNamulaku pOyi mee daevuni maMdiramu baaguchaeyuTakai iSraayaeleeyulaMdariyoddanuMDi dhanamunu aeTaeTa samakoorchuchu, ee kaaryamunu meeru tvarapeTTavalenani vaarikaaj~na ichchenu. vaaru daanini tvaragaa chaeyakapOyinaMduna

2దిన 24:6 రాజు ప్రధానయాజకుడగు యెహోయాదాను పిలిచి ఆ దుర్మార్గురాలైన అతల్యా కుమారులు దేవుని మందిరమును పాడుచేసి, యెహోవా మందిర సంబంధమైన ప్రతిష్ఠోపకరణములన్నిటిని బయలుదేవత పూజకు ఉపయోగించిరి.

2dina 24:6 raaju pradhaanayaajakuDagu yehOyaadaanu pilichi aa durmaarguraalaina atalyaa kumaarulu daevuni maMdiramunu paaDuchaesi, yehOvaa maMdira saMbaMdhamaina pratishThOpakaraNamulananniTini bayaludaevata poojaku upayOgiMchiri.

2దిన 24:7 సాక్ష్యపు గుడారమును బాగుచేయుటకై యూదాలోనుండియు యెరూషలేములోనుండియు ఇశ్రాయేలీయుల సమాజకులచేత యెహోవా సేవకుడైన మోషే నిర్ణయించిన కానుకను లేవీయులతో నీవెందుకు చెప్పి తెప్పించలేదని యడిగెను.

2dina 24:7 saakshyapu guDaaramunu baaguchaeyuTakai yoodaalOnuMDiyu yerooshalaemulOnuMDiyu iSraayaeleeyula samaajakulachaeta yehOvaa saevakuDaina mOshae nirNayiMchina kaanukanu laeveeyulatO neeveMduku cheppi teppiMchalaedani yaDigenu.

2దిన 24:8 కాబట్టి రాజు ఆజ్ఞ చొప్పున వారు ఒక పెట్టెను చేయించి యెహోవా మందిరద్వారము బయట ఉంచిరి.

2dina 24:8 kaabaTTi raaju aaj~na choppuna vaaru oka peTTenu chaeyiMchi yehOvaa maMdiradvaaramu bayaTa uMchiri.

2దిన 24:9 మరియు దేవుని సేవకుడైన మోషే అరణ్యమందు ఇశ్రాయేలీయులకు నిర్ణయించిన కానుకను యెహోవా యొద్దకు జనులు తేవలెనని యూదాలోను యెరూషలేములోను వారు చాటించిరి.

2dina 24:9 mariyu daevuni saevakuDaina mOshae araNyamaMdu iSraayaeleeyulaku nirNayiMchina kaanukanu yehOvaa yoddaku janulu taevalenani yoodaalOnu yerooshalaemulOnu vaaru chaaTiMchiri.

2దిన 24:10 కాగా అధిపతులందరును జనులందరును సంతోషముగా కానుకలను తీసికొని వచ్చి చాలినంతమట్టుకు పెట్టెలో వేసిరి.

2dina 24:10 kaagaa adhipatulaMdarunu janulaMdarunu saMtOshamugaa kaanukalanu teesikoni vachchi chaalinaMtamaTTuku peTTelO vaesiri.

2దిన 24:11 లేవీయులు ఆ పెట్టెను రాజు విమర్శించు స్థలమునకు తెచ్చుచు వచ్చిరి; అందులో ద్రవ్యము విస్తారముగానున్నట్టు కనబడినప్పుడెల్ల, రాజుయొక్క ప్రధాన మంత్రియు ప్రధాన యాజకుడు నియమించిన పై విచారణకర్తయు వచ్చి, పెట్టెలోనున్న ద్రవ్యమును తీసి యథాస్థానమందు దానిని ఉంచుచు వచ్చిరి; వారీచొప్పున పలుమారు చేయుటచేత విస్తారమైన ద్రవ్యము సమకూర్చబడెను.

2dina 24:11 laeveeyulu aa peTTenu raaju vimarSiMchu sthalamunaku techchuchu vachchiri; aMdulO dravyamu vistaaramugaanunnaTTu

kanabaDinappuDella, raajuyokka pradhaana maMtriyu pradhaana yaajakuDu niyamiMchina pai vichaaraNakartayu vachchi, peTTelOnunna dravyamunu teesi yathaasthaanamaMdu daanini uMchuchu vachchiri; vaareechoppuna palumaaru chaeyuTachaeta vistaaramaina dravyamu samakoorchabaDenu.

2దిన 24:12 అప్పుడు రాజును యెహోయాదాయును యెహోవా మందిరపు పనిచేయువారికి దానినిచ్చి, యెహోవా మందిరమును బాగుచేయుటకై కాసెవారిని వడ్లవారిని, యెహోవా మందిరమును బలపరచుటకు ఇనుపపని యిత్తడిపని చేయువారిని కూలికి కుదిర్చిరి.

2dina 24:12 appuDu raajunu yehOyaadaayunu yehOvaa maMdirapu panichaeyuvaariki daaninichchi, yehOvaa maMdiramunu baaguchaeyuTakai kaasevaarini vaDlavaarini, yehOvaa maMdiramunu balaparachuTaku inupapani yittaDipani chaeyuvaarini kooliki kudirchiri.

2దిన 24:13 ఈలాగున పనివారు పని జరిగించి సంపూర్తి చేసిరి. వారు దేవుని మందిరమును దాని యథాస్థితికి తెచ్చి దాని బలపరచిరి.

2dina 24:13 eelaaguna panivaaru pani jarigiMchi saMpoorti chaesiri. vaaru daevuni maMdiramunu daani yathaasthitiki techchi daani balaparachiri.

2దిన 24:14 అది సిద్ధమైన తరువాత మిగిలిన ద్రవ్యమును రాజునొద్దకును యెహోయాదా యొద్దకును తీసికొనిరాగా వారు దానిచేత యెహోవా మందిరపు సేవయందు ఉపయోగపడునట్లును, దహనబలుల నర్పించుటయందు ఉపయోగపడునట్లును, ఉపకరణములను గరిటెలను వెండి బంగారముల ఉపకరణములను చేయించిరి. యెహోయాదాయున్న యన్నిదినములు యెహోవా మందిరములో దహనబలులు నిత్యమును అర్పింపబడెను.

2dina 24:14 adi siddhamaina taruvaata migilina dravyamunu raajunoddakunu yehOyaadaa yoddakunu teesikoniraagaa vaaru daanichaeta yehOvaa maMdirapu saevayaMdu upayOgapaDunaTlunu, dahanabalula narpiMchuTayaMdu upayOgapaDunaTlunu, upakaraNamulanu gariTelanu veMDi baMgaaramula upakaraNamulanu chaeyiMchiri. yehOyaadaayunna yannidinamulu yehOvaa maMdiramulO dahanabalulu nityamunu arpiMpabaDenu.

2దిన 24:15 యెహోయాదా దినములు గడచిన వృద్ధుడై చనిపోయెను; అతడు చనిపోయినప్పుడు నూట ముప్పది ఏండ్లవాడు.

2dina 24:15 yehOyaadaa dinamulu gaDachina vRddhuDai chanipOyenu; ataDu chanipOyinappuDu nooTa muppadi aeMDlavaaDu.

2దిన 24:16 అతడు ఇశ్రాయేలీయులలో దేవుని దృష్టికిని తన యింటివారి దృష్టికిని మంచివాడై ప్రవర్తించెను గనుక జనులు దావీదు పట్టణమందు రాజులదగ్గర అతని పాతిపెట్టిరి.

2dina 24:16 ataDu iSraayaeleeyulalO daevuni dRshTikini tana yiMTivaari dRshTikini maMchivaaDai pravartiMchenu ganuka janulu daaveedu paTTaNamaMdu raajuladaggara atani paatipeTTiri.

2దిన 24:17 యెహోయాదా చనిపోయిన తరువాత యూదా అధిపతులు వచ్చి రాజునకు నమస్కరింపగా రాజు వారి మాటకు సమ్మతించెను.

2dina 24:17 yehOyaadaa chanipOyina taruvaata yoodaa adhipatulu vachchi raajunaku namaskariMpagaa raaju vaari maaTaku sammatiMchenu.

2దిన 24:18 జనులు తమ పితరుల దేవుడైన యెహోవా మందిరమును విడచి, దేవతాస్తంభములకును విగ్రహములకును పూజచేసిరి; వారు, చేసిన యీ యపరాధము నిమిత్తము యూదావారిమీదికిని యెరూషలేము కాపురస్థులమీదికిని కోపము వచ్చెను.

2dina 24:18 janulu tama pitarula daevuDaina yehOvaa maMdiramunu viDachi, daevataastaMbhamulakunu vigrahamulakunu poojachaesiri; vaaru, chaesina yee yaparaadhamu nimittamu yoodaavaarimeedikini yerooshalaemu kaapurasthulameedikini kOpamu vachchenu.

2దిన 24:19 తన వైపునకు వారిని మళ్లించుటకై యెహోవా వారియొద్దకు ప్రవక్తలను పంపగా ఆ ప్రవక్తలు వారిమీద సాక్ష్యము పలికిరిగాని వారు చెవియొగ్గక యుండిరి.

2dina 24:19 tana vaipunaku vaarini maLliMchuTakai yehOvaa vaariyoddaku pravaktalanu paMpagaa aa pravaktalu vaarimeeda saakshyamu palikirigaani vaaru cheviyoggaka yuMDiri.

2దిన 24:20 అప్పుడు దేవుని ఆత్మ యాజకుడగు యెహోయాదా కుమారుడైన జెకర్యామీదికి రాగా అతడు జనులయెదుట నిలువబడి మీరెందుకు యెహోవా ఆజ్ఞలను మీరుచున్నారు? మీరు వర్ధిల్లరు; మీరు యెహోవాను విసర్జించితిరి గనుక ఆయన మిమ్మును విసర్జించియున్నాడని దేవుడు సెలవిచ్చుచున్నాడు అనెను.

2dina 24:20 appuDu daevuni aatma yaajakuDagu yehOyaadaa kumaaruDaina jekaryaameediki raagaa ataDu janulayeduTa niluvabaDi meereMduku yehOvaa aaj~nalanu meeruchunnaaru? meeru vardhillaru; meeru yehOvaanu visarjiMchitiri ganuka aayana mimmunu visarjiMchiyunnaaDani daevuDu selavichchuchunnaaDu anenu.

2దిన 24:21 అందుకు వారతనిమీద కుట్రచేసి, రాజు మాటనుబట్టి యెహోవా మందిరపు ఆవరణములోపల రాళ్లు రువ్వి అతని చావగొట్టిరి.

2dina 24:21 aMduku vaaratanimeeda kuTrachaesi, raaju maaTanubaTTi yehOvaa maMdirapu aavaraNamulOpala raaLlu ruvvi atani chaavagoTTiri.

2దిన 24:22 ఈ ప్రకారము రాజైన యోవాషు జెకర్యా తండ్రియైన యెహోయాదా తనకు చేసిన ఉప కారమును మరచినవాడై అతని కుమారుని చంపించెను; అతడు చనిపోవునప్పుడు యెహోవా దీని దృష్టించి దీనిని విచారణలోనికి తెచ్చునుగాక యనెను.

2dina 24:22 ee prakaaramu raajaina yOvaashu jekaryaa taMDriyaina yehOyaadaa tanaku chaesina upa kaaramunu marachinavaaDai atani kumaaruni chaMpiMchenu; ataDu chanipOvunappuDu yehOvaa deeni dRshTiMchi deenini vichaaraNalOniki techchunugaaka yanenu.

2దిన 24:23 ఆ సంవత్సరాంతమందు సిరియా సైన్యము యోవాషు మీదికి వచ్చెను; వారు యూదాదేశముమీదికిని యెరూషలేముమీదికిని వచ్చి, శేషములేకుండ జనుల అధిపతులనందరిని హతముచేసి, తాము పట్టుకొనిన కొల్లసొమ్మంతయు దమస్కు రాజునొద్దకు పంపిరి.

2dina 24:23 aa saMvatsaraaMtamaMdu siriyaa sainyamu yOvaashu meediki vachchenu; vaaru yoodaadaeSamumeedikini yerooshalaemumeedikini vachchi, SaeshamulaekuMDa janula adhipatulanaMdarini hatamuchaesi, taamu paTTukonina kollasommaMtayu damasku raajunoddaku paMpiri.

2దిన 24:24 సిరియనులు చిన్నదండుతో వచ్చినను యూదావారు తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించినందుకై యెహోవా వారిచేతికి అతివిస్తారమైన ఆ సైన్యమును అప్పగింపగా యోవాషుకు శిక్ష కలిగెను.

2dina 24:24 siriyanulu chinnadaMDutO vachchinanu yoodaavaaru tama pitarula daevuDaina yehOvaanu visarjiMchinaMdukai yehOvaa vaarichaetiki ativistaaramaina aa sainyamunu appagiMpagaa yOvaashuku Siksha kaligenu.

2దిన 24:25 వారు యోవాషును విడచిపోయినప్పుడు అతడు మిక్కిలి రోగియైయుండెను. అప్పుడు యాజకుడైన యెహోయాదా కుమారుల ప్రాణహత్య దోషము నిమిత్తము అతని సేవకులు అతనిమీద కుట్రచేసి, అతడు పడకమీద ఉండగా అతని చంపిరి. అతడు చనిపోయిన తరువాత జనులు దావీదు పట్టణమందు అతని పాతిపెట్టిరి గాని రాజుల సమాధులలో అతని పాతిపెట్టలేదు.

2dina 24:25 vaaru yOvaashunu viDachipOyinappuDu ataDu mikkili rOgiyaiyuMDenu. appuDu yaajakuDaina yehOyaadaa kumaarula praaNahatya dOshamu nimittamu atani saevakulu atanimeeda kuTrachaesi, ataDu paDakameeda uMDagaa atani chaMpiri. ataDu chanipOyina taruvaata janulu daaveedu paTTaNamaMdu atani paatipeTTiri gaani raajula samaadhulalO atani paatipeTTalaedu.

2దిన 24:26 అతనిమీద కుట్రచేసినవారు అమ్మోనీయురాలైన షిమాతు కుమారుడగు జాబాదు, మోయాబురాలైన షిమీతు కుమారుడగు యెహోజాబాదు అనువారు.

2dina 24:26 atanimeeda kuTrachaesinavaaru ammOneeyuraalaina shimaatu kumaaruDagu jaabaadu, mOyaaburaalaina shimeetu kumaaruDagu yehOjaabaadu anuvaaru.

2దిన 24:27 అతని కుమారులనుగూర్చియు, అతనిమీద చెప్పబడిన అనేకమైన దేవోక్తులనుగూర్చియు, అతడు దేవుని మందిరమును బాగుచేయుటనుగూర్చియు రాజుల సటీక గ్రంథములో వ్రాయబడియున్నది. అతనికి బదులుగా అతని కుమారుడైన అమజ్యా రాజాయెను.


2dina 24:27 atani kumaarulanugoorchiyu, atanimeeda cheppabaDina anaekamaina daevOktulanugoorchiyu, ataDu daevuni maMdiramunu baaguchaeyuTanugoorchiyu raajula saTeeka graMthamulO vraayabaDiyunnadi. ataniki badulugaa atani kumaaruDaina amajyaa raajaayenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# adhyaayamu 25

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 25:1 అమజ్యా యేలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యిరువది తొమ్మిది సంవత్సరములు యెరూషలేములో ఏలెను; అతని తల్లి యెరూషలేము కాపురస్థురాలు, ఆమె పేరు యెహోయద్దాను.

2dina 25:1 amajyaa yaelanaaraMbhiMchinappuDu iruvadi yayidaeMDlavaaDai yiruvadi tommidi saMvatsaramulu yerooshalaemulO aelenu; atani talli yerooshalaemu kaapurasthuraalu, aame paeru yehOyaddaanu.

2దిన 25:2 అతడు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను గాని పూర్ణహృదయముతో ఆయనను అనుసరింపలేదు.

2dina 25:2 ataDu yehOvaa dRshTiki yathaarthamugaa pravartiMchenu gaani poorNahRdayamutO aayananu anusariMpalaedu.

2దిన 25:3 రాజ్యము తనకు స్థిరమైనప్పుడు అతడు రాజైన తన తండ్రిని చంపిన రాజసేవకులను చంపించెను.

2dina 25:3 raajyamu tanaku sthiramainappuDu ataDu raajaina tana taMDrini chaMpina raajasaevakulanu chaMpiMchenu.

2దిన 25:4 అయితే తండ్రులు పిల్లలకొరకును పిల్లలు తండ్రులకొరకును చావకూడదు, ప్రతి మనిషి తన పాపముకొరకు తానే చావవలెనని మోషే గ్రంథమందలి ధర్మశాస్త్రమునందు వ్రాయబడియున్న యెహోవా ఆజ్ఞనుబట్టి అతడు వారి పిల్లలను చంపక మానెను.

2dina 25:4 ayitae taMDrulu pillalakorakunu pillalu taMDrulakorakunu chaavakooDadu, prati manishi tana paapamukoraku taanae chaavavalenani mOshae graMthamaMdali dharmaSaastramunaMdu vraayabaDiyunna yehOvaa aaj~nanubaTTi ataDu vaari pillalanu chaMpaka maanenu.

2దిన 25:5 అమజ్యా యూదావారినందరిని సమకూర్చి యూదా దేశమంతటను బెన్యామీనీయుల దేశమంతటను వారి వారి పితరుల యిండ్లనుబట్టి సహస్రాధిపతులను శతాధిపతులను నియమించెను. అతడు ఇరువది సంవత్సరములు మొదలుకొని అంతకు పై ప్రాయముగల వారిని లెక్కింపగా, ఈటెను డాళ్లను పట్టుకొని యుద్ధమునకు పోదగినట్టి యోధులు మూడులక్షలమంది కనబడిరి.

2dina 25:5 amajyaa yoodaavaarinaMdarini samakoorchi yoodaa daeSamaMtaTanu benyaameeneeyula daeSamaMtaTanu vaari vaari pitarula yiMDlanubaTTi sahasraadhipatulanu Sataadhipatulanu niyamiMchenu. ataDu iruvadi saMvatsaramulu modalukoni aMtaku pai

praayamugala vaarini lekkiMpagaa, eeTenu DaaLlanu paTTukoni yuddhamunaku pOdaginaTTi yOdhulu mooDulakshalamaMdi kanabaDiri.

2దిన 25:6 మరియు అతడు ఇశ్రాయేలువారిలోనుండి లక్షమంది పరాక్రమశాలులను రెండువందల మణుగుల వెండికి కుదిర్చెను.

2dina 25:6 mariyu ataDu iSraayaeluvaarilOnuMDi lakshamaMdi paraakramaSaalulanu reMDuvaMdala maNugula veMDiki kudirchenu.

2దిన 25:7 దైవజనుడైన యొకడు అతనియొద్దకు వచ్చి రాజా, ఇశ్రాయేలువారి సైన్యమును నీతోకూడ తీసికొనిపోవద్దు, యెహోవా ఇశ్రాయేలువారగు ఎఫ్రాయిమీయులలో ఎవరికిని తోడుగా ఉండడు.

2dina 25:7 daivajanuDaina yokaDu ataniyoddaku vachchi raajaa, iSraayaeluvaari sainyamunu neetOkooDa teesikonipOvaddu, yehOvaa iSraayaeluvaaragu ephraayimeeyulalO evarikini tODugaa uMDaDu.

2దిన 25:8 ఆలాగు పోవలెనని నీకున్నయెడల పొమ్ము, యుద్ధము బలముగా చేసినను దేవుడు నీ శత్రువు ఎదుట నిన్ను కూల్చును; నిలువబెట్టుటయు పడవేయుటయు దేవుని వశమేగదా అని ప్రకటింపగా

2dina 25:8 aalaagu pOvalenani neekunnayeDala pommu, yuddhamu balamugaa chaesinanu daevuDu nee Satruvu eduTa ninnu koolchunu; niluvabeTTuTayu paDavaeyuTayu daevuni vaSamaegadaa ani prakaTiMpagaa

2దిన 25:9 అమజ్యా దైవజనుని చూచి ఇశ్రాయేలువారి సైన్యమునకు నేనిచ్చిన రెండువందల మణుగుల వెండికి ఏమి చేసెదమని అడిగినందుకు దీనికంటె మరి యధికముగా యెహోవా నీకు ఇయ్యగలడని ఆ దైవజనుడు ప్రత్యుత్తరమిచ్చెను.

2dina 25:9 amajyaa daivajanuni choochi iSraayaeluvaari sainyamunaku naenichchina reMDuvaMdala maNugula veMDiki aemi chaesedamani aDiginaMduku deenikaMTe mari yadhikamugaa yehOvaa neeku iyyagalaDani aa daivajanuDu pratyuttaramichchenu.

2దిన 25:10 అప్పుడు అమజ్యా ఎఫ్రాయిములోనుండి తనయొద్దకు వచ్చిన సైన్యమును వేరుపరచి మీ యింద్లకు తిరిగివెళ్లుడని వారికి సెలవిచ్చెను; అందుకు వారి కోపము యూదావారిమీద బహుగా రగులుకొనెను, వారు ఉగ్రులై తమ యింద్లకు తిరిగిపోయిరి.

2dina 25:10 appuDu amajyaa ephraayimulOnuMDi tanayoddaku vachchina sainyamunu vaeruparachi mee yiMDlaku tirigiveLluDani vaariki

selavichchenu; aMduku vaari kOpamu yoodaavaarimeeda bahugaa ragulukonenu, vaaru ugrulai tama yiMDlaku tirigipOyiri.

2దిన 25:11 అంతట అమజ్యా ధైర్యము తెచ్చుకొని తన జనులతో కూడ బయలుదేరి ఉప్పుపల్లపు స్థలమునకు పోయి శేయీరువారిలో పదివేలమందిని హతము చేసెను.

2dina 25:11 aMtaTa amajyaa dhairyamu techchukoni tana janulatO kooDa bayaludaeri uppupallapu sthalamunaku pOyi SaeyeeruvaarilO padivaelamaMdini hatamu chaesenu.

2దిన 25:12 ప్రాణముతోనున్న మరి పదివేలమందిని యూదావారు చెరపట్టుకొని, వారిని ఒక పేటుమీదికి తీసికొనిపోయి ఆ పేటుమీదనుండి వారిని పడవేయగా వారు తుత్తునియలైపోయిరి.

2dina 25:12 praaNamutOnunna mari padivaelamaMdini yoodaavaaru cherapaTTukoni, vaarini oka paeTumeediki teesikonipOyi aa paeTumeedanuMDi vaarini paDavaeyagaa vaaru tuttuniyalaipOyiri.

2దిన 25:13 అయితే తనతోకూడ యుద్ధమునకు రావద్దని అమజ్యా తిరిగి పంపివేసిన సైనికులు షోమ్రోను మొదలుకొని బేత్‌హోరోనువరకు ఉన్న యూదాపట్టణములమీద పడి వారిలో మూడు వేలమందిని హతముచేసి విస్తారమైన కొల్లసొమ్ము పట్టుకొనిపోయిరి.

2dina 25:13 ayitae tanatOkooDa yuddhamunaku raavaddani amajyaa tirigi paMpivaesina sainikulu shOmrOnu modalukoni baet^hOrOnuvaraku unna yoodaapaTTaNamulameeda paDi vaarilO mooDu vaelamaMdini hatamuchaesi vistaaramaina kollasommu paTTukonipOyiri.

2దిన 25:14 అమజ్యా ఎదోమీయులను ఓడించి తిరిగివచ్చిన తరువాత అతడు శేయీరువారి దేవతలను తీసికొనివచ్చి తనకు దేవతలుగా నిలిపి వాటికి నమస్కరించి ధూపము వేసెను.

2dina 25:14 amajyaa edOmeeyulanu ODiMchi tirigivachchina taruvaata ataDu Saeyeeruvaari daevatalanu teesikonivachchi tanaku daevatalugaa nilipi vaaTiki namaskariMchi dhoopamu vaesenu.

2దిన 25:15 అందుకొరకు యెహోవా కోపము అమజ్యా మీద రగులుకొనెను. ఆయన అతనియొద్దకు ప్రవక్తను ఒకని పంపగా అతడు నీచేతిలోనుండి తమ జనులను విడిపింప శక్తిలేని దేవతలయొద్ద నీవెందుకు విచారణ చేయుదువని అమజ్యాతో ననెను.

2dina 25:15 aMdukoraku yehOvaa kOpamu amajyaa meeda ragulukonenu. aayana ataniyoddaku pravaktanu okani paMpagaa ataDu neechaetilOnuMDi tama janulanu viDipiMpa Saktilaeni daevatalayodda neeveMduku vichaaraNa chaeyuduvani amajyaatO nanenu.

2దిన 25:16 అతడు అమజ్యాతో మాటలాడుచుండగా రాజు అతని చూచి నీవు రాజుయొక్క ఆలోచనకర్తలలో ఒకడవైతివా? ఊరకొనుము; నేను నిన్ను చంపనేల అని చెప్పగా ఆ ప్రవక్త నీవు ఈలాగున చేసి నా ఆలోచనను అంగీకరింపకపోవుట చూచి దేవుడు నిన్ను నశింపజేయనుద్దేశించి యున్నాడని నాకు తెలియునని చెప్పి యూరకొనెను.

2dina 25:16 ataDu amajyaatO maaTalaaDuchuMDagaa raaju atani choochi neevu raajuyokka aalOchanakartalalO okaDavaitivaa? oorakonumu; naenu ninnu chaMpanaela ani cheppagaa aa pravakta neevu eelaaguna chaesi naa aalOchananu aMgeekariMpakapOvuTa choochi daevuDu ninnu naSiMpajaeyanuddaeSiMchi yunnaaDani naaku teliyunani cheppi yoorakonenu.

2దిన 25:17 అప్పుడు యూదారాజైన అమజ్యా ఆలోచన చేసికొని రమ్ము మనము ఒకరి ముఖమును ఒకరము చూచుకొందమని యెహూకు పుట్టిన యెహోయాహాజు కుమారుడును ఇశ్రాయేలు రాజునైన యెహోయాషునొద్దకు వర్తమానము పంపెను.

2dina 25:17 appuDu yoodaaraajaina amajyaa aalOchana chaesikoni rammu manamu okari mukhamunu okaramu choochukoMdamani yehooku puTTina yehOyaahaaju kumaaruDunu iSraayaelu raajunaina yehOyaashunoddaku vartamaanamu paMpenu.

2దిన 25:18 కాగా ఇశ్రాయేలురాజైన యెహోయాషు యూదారాజైన అమజ్యాకు ఈలాగు తిరుగ వర్తమానము పంపెను నీ కుమార్తెను నా కుమారునికిమ్మని లెబానోనులోనున్న ముండ్లచెట్టు లెబానోనులోనున్న దేవదారు వృక్షమునకు వర్తమానము పంపగా లెబానోనులో సంచరించు ఒక దుష్టమృగము ఆ ముండ్లచెట్టును త్రొక్కివేసెను.

2dina 25:18 kaagaa iSraayaeluraajaina yehOyaashu yoodaaraajaina amajyaaku eelaagu tiruga vartamaanamu paMpenu nee kumaartenu naa kumaarunikimmani lebaanOnulOnunna muMDlacheTTu lebaanOnulOnunna daevadaaru vRkshamunaku vartamaanamu paMpagaa lebaanOnulO saMchariMchu oka dushTamRgamu aa muMDlacheTTunu trokkivaesenu.

2దిన 25:19 నేను ఎదోమీయులను ఓడించితిని గదా యని నీవనుకొనుచున్నావు; నీ హృదయము నీవు గర్వించి ప్రగల్భములాడునట్లు చేయుచున్నది; యింటియొద్ద నిలిచియుండుము; నీవు నా జోలికి

వచ్చి కీడు తెచ్చుకొనుట యెందుకు? నీవును నీతోకూడ యూదావారును అపజయమొందుట యెందుకు?

2dina 25:19 naenu edOmeeyulanu ODiMchitini gadaa yani neevanukonuchunnaavu; nee hRdayamu neevu garviMchi pragalbhamulaaDunaTlu chaeyuchunnadi; yiMTiyodda nilichiyuMDumu; neevu naa jOliki vachchi keeDu techchukonuTa yeMduku? neevunu neetOkooDa yoodaavaarunu apajayamoMduTa yeMduku?

2దిన 25:20 జనులు ఎదోమీయుల దేవతలయొద్ద విచారణ చేయుచు వచ్చిరి గనుక వారి శత్రువులచేతికి వారు అప్పగింపబడునట్లు దేవుని ప్రేరణవలన అమజ్యా ఆ వర్తమానమును అంగీకరింపకపోయెను.

2dina 25:20 janulu edOmeeyula daevatalayodda vichaaraNa chaeyuchu vachchiri ganuka vaari Satruvulachaetiki vaaru appagiMpabaDunaTlu daevuni praeraNavalana amajyaa aa vartamaanamunu aMgeekariMpakapOyenu.

2దిన 25:21 ఇశ్రాయేలు రాజైన యెహోయాషు బయలుదేరగా యూదా దేశమునకు చేరిన బేత్షెమెషులో అతడును యూదా రాజైన అమజ్యాయును ఒకరి ముఖము ఒకరు చూచుకొనిరి.

2dina 25:21 iSraayaelu raajaina yehOyaashu bayaludaeragaa yoodaa daeSamunaku chaerina baetshemeshulO ataDunu yoodaa raajaina amajyaayunu okari mukhamu okaru choochukoniri.

2దిన 25:22 యూదావారు ఇశ్రాయేలువారియెదుట నిలువలేక ఓడిపోగా ప్రతివాడును తన తన గుడారమునకు పారిపోయెను.

2dina 25:22 yoodaavaaru iSraayaeluvaariyeduTa niluvalaeka ODipOgaa prativaaDunu tana tana guDaaramunaku paaripOyenu.

2దిన 25:23 అప్పుడు ఇశ్రాయేలురాజైన యెహోయాషు యెహోయాహాజునకు పుట్టిన యోవాషు కుమారుడును యూదారాజునైన అమజ్యాను బేత్షెమెషులో పట్టుకొని యెరూషలేమునకు తీసికొనివచ్చి, యెరూషలేము ప్రాకారమును ఎఫ్రాయిము గుమ్మము మొదలుకొని మూలగుమ్మమువరకు నాలుగువందల మూరల పొడుగున పడగొట్టెను.

2dina 25:23 appuDu iSraayaeluraajaina yehOyaashu yehOyaahaajunaku puTTina yOvaashu kumaaruDunu yoodaaraajunaina amajyaanu baetshemeshulO paTTukoni yerooshalaemunaku teesikonivachchi, yerooshalaemu praakaaramunu ephraayimu gummamu modalukoni

moolagummamuvaraku naaluguvaMdala moorala poDuguna paDagoTTenu.

2దిన 25:24 అతడు దేవుని మందిరములో ఓబేదెదోము నొద్దనున్న వెండియంతయు బంగారమంతయు ఉపకరణములన్నియు రాజు నగరునందున్న సొమ్మును కుదవపెట్టబడినవారిని తీసికొని షోమ్రోనునకు తిరిగివెళ్లెను.

2dina 25:24 ataDu daevuni maMdiramulO ObaededOmu noddanunna veMDiyaMtayu baMgaaramaMtayu upakaraNamulanniyu raaju nagarunaMdunna sommunu kudavapeTTabaDinavaarini teesikoni shOmrOnunaku tirigiveLlenu.

2దిన 25:25 ఇశ్రాయేలు రాజును యెహోయాహాజు కుమారుడునైన యెహోయాషు మరణమైన తరువాత యూదా రాజును యోవాషు కుమారుడునైన అమజ్యా పదునయిదు సంవత్సరములు బ్రదికెను.

2dina 25:25 iSraayaelu raajunu yehOyaahaaju kumaaruDunaina yehOyaashu maraNamaina taruvaata yoodaa raajunu yOvaashu kumaaruDunaina amajyaa padunayidu saMvatsaramulu bradikenu.

2దిన 25:26 అమజ్యా చేసిన యితర కార్యములు యూదా ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు వ్రాయబడియున్నవి.

2dina 25:26 amajyaa chaesina yitara kaaryamulu yoodaa iSraayaelu raajula graMthamaMdu vraayabaDiyunnavi.

2దిన 25:27 అమజ్యా యెహోవాను అనుసరించుట మానివేసిన తరువాత జనులు యెరూషలేములో అతనిమీద కుట్రచేయగా అతడు లాకీషునకు పారిపోయెను.

2dina 25:27 amajyaa yehOvaanu anusariMchuTa maanivaesina taruvaata janulu yerooshalaemulO atanimeeda kuTrachaeyagaa ataDu laakeeshunaku paaripOyenu.

2దిన 25:28 అయితే వారు అతని వెనుక లాకీషునకు మనుష్యులను పంపి అతని అక్కడ చంపి, గుఱ్ఱములమీద అతని శవము ఎక్కించి తీసికొనివచ్చి యూదాపట్టణమందు అతని తండ్రులయొద్ద అతని పాతిపెట్టిరి.

2dina 25:28 ayitae vaaru atani venuka laakeeshunaku manushyulanu paMpi atani akkaDa chaMpi, gu~r~ramulameeda atani Savamu ekkiMchi teesikonivachchi yoodaapaTTaNamaMdu atani taMDrulayodda atani paatipeTTiri.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 26

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 26:1 అంతట యూదా జనులందరును పదునారేండ్లవాడైన ఉజ్జియాను తీసికొని అతని తండ్రియైన అమజ్యాకు బదులుగా రాజుగా నియమించిరి.

2dina 26:1 aMtaTa yoodaa janulaMdarunu padunaaraeMDlavaaDaina ujjiyaanu teesikoni atani taMDriyaina amajyaaku badulugaa raajugaa niyamiMchiri.

2దిన 26:2 అతడు ఎలతును కట్టించి, రాజగు తన తండ్రి అతని పితరులతోకూడ నిద్రించిన తరువాత అది యూదావారికి తిరిగి వచ్చునట్లు చేసెను.

2dina 26:2 ataDu elatunu kaTTiMchi, raajagu tana taMDri atani pitarulatOkooDa nidriMchina taruvaata adi yoodaavaariki tirigi vachchunaTlu chaesenu.

2దిన 26:3 ఉజ్జియా యేలనారంభించినప్పుడు పదునారేండ్లవాడై యెరూషలేములో ఏబది రెండు సంవత్సరములు ఏలెను; అతని తల్లి యెరూషలేము కాపురస్థురాలు, ఆమె పేరు యెకొల్యా.

2dina 26:3 ujjiyaa yaelanaaraMbhiMchinappuDu padunaaraeMDlavaaDai yerooshalaemulO aebadi reMDu saMvatsaramulu aelenu; atani talli yerooshalaemu kaapurasthuraalu, aame paeru yekolyaa.

2దిన 26:4 అతడు తన తండ్రియైన అమజ్యా చర్య యంతటి ప్రకారము యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను.

2dina 26:4 ataDu tana taMDriyaina amajyaa charya yaMtaTi prakaaramu yehOvaa dRshTiki yathaarthamugaa pravartiMchenu.

2దిన 26:5 దేవుని ప్రత్యక్షత విషయమందు తెలివికలిగిన జెకర్యా దినములలో అతడు దేవుని ఆశ్రయించెను, అతడు యెహోవాను ఆశ్రయించినంత కాలము దేవుడు అతని వర్ధిల్లజేసెను.

2dina 26:5 daevuni pratyakshata vishayamaMdu telivikaligina jekaryaa dinamulalO ataDu daevuni aaSrayiMchenu, ataDu yehOvaanu aaSrayiMchinaMta kaalamu daevuDu atani vardhillajaesenu.

2దిన 26:6 అతడు బయలుదేరి ఫిలిష్తీయులతో యుద్ధముచేసి గాతు ప్రాకారమును యబ్నె ప్రాకారమును అష్డోదు ప్రాకారమును పడగొట్టి, అష్డోదు దేశములోను ఫిలిష్తీయుల ప్రదేశములలోను ప్రాకారపురములను కట్టించెను.

2dina 26:6 ataDu bayaludaeri philishteeyulatO yuddhamuchaesi gaatu praakaaramunu yabne praakaaramunu ashDOdu praakaaramunu paDagoTTi, ashDOdu daeSamulOnu philishteeyula pradaeSamulalOnu praakaarapuramulanu kaTTiMchenu.

2దిన 26:7 ఫిలిష్తీయులతోను గూర్బయలులో నివసించిన అరబీయులతోను మెహూనీయులతోను అతడు యుద్ధము చేయగా దేవుడు అతనికి సహాయము చేసెను.

2dina 26:7 philishteeyulatOnu goorbayalulO nivasiMchina arabeeyulatOnu mehooneeyulatOnu ataDu yuddhamu chaeyagaa daevuDu ataniki sahaayamu chaesenu.

2దిన 26:8 అమ్మోనీయులు ఉజ్జియాకు పన్నిచ్చువారైరి. అతడు అధికముగా బలాభివృద్ధినొందెను గనుక అతని కీర్తి ఐగుప్తు మార్గ ప్రదేశములన్నిటను వ్యాపించెను.

2dina 26:8 ammOneeyulu ujjiyaaku pannichchuvaarairi. ataDu adhikamugaa balaabhivRddhinoMdenu ganuka atani keerti aiguptu maarga pradaeSamulanniTanu vyaapiMchenu.

2దిన 26:9 మరియు ఉజ్జియా యెరూషలేములో మూలగుమ్మము దగ్గరను, పల్లపుస్థలముల గుమ్మము దగ్గరను, ప్రాకారపు మూలదగ్గరను, దుర్గములను కట్టించి గుమ్మములు దిట్టపరచెను.

2dina 26:9 mariyu ujjiyaa yerooshalaemulO moolagummamu daggaranu, pallapusthalamula gummamu daggaranu, praakaarapu mooladaggaranu, durgamulanu kaTTiMchi gummamulu diTTaparachenu.

2దిన 26:10 అదియుగాక షెఫేలా ప్రదేశములోను మైదాన ప్రదేశములోను అతనికి విస్తారమైన పశువులుండగా అతడు అరణ్యములో దుర్గములు కట్టించి అనేకమైన బావులు త్రవ్వించెను. వ్యవసాయమందు అతడు అపేక్షగలవాడు గనుక పర్వతములలోను కర్మెలులోను అతనికి వ్యవసాయకులును ద్రాక్షతోట పనివారును కలిగియుండిరి.

2dina 26:10 adiyugaaka shephaelaa pradaeSamulOnu maidaana pradaeSamulOnu ataniki vistaaramaina paSuvuluMDagaa ataDu araNyamulO durgamulu kaTTiMchi anaekamaina baavulu travviMchenu. vyavasaayamaMdu ataDu apaekshagalavaaDu ganuka parvatamulalOnu karmelulOnu ataniki vyavasaayakulunu draakshatOTa panivaarunu kaligiyuMDiri.

2దిన 26:11 యుద్ధమునకు ఉజ్జియాకు సైన్యము కలిగియుండెను; అందులోని యోధులు రాజు అధిపతులలో హనన్యా అనువాని చేతిక్రిందనుండిరి. ఖజానాదారుడగు మయశేయాయు ప్రధానమంత్రియగు యెహీయేలును వారి లెక్క ఎంతైనది చూచి వారిని పటాలముగా ఏర్పరచువారై యుండిరి.

2dina 26:11 yuddhamunaku ujjiyaaku sainyamu kaligiyuMDenu; aMdulOni yOdhulu raaju adhipatulalO hananyaa anuvaani chaetikriMdanuMDiri. khajaanaadaaruDagu mayaSaeyaayu pradhaanamaMtriyagu yeheeyaelunu vaari lekka eMtainadi choochi vaarini paTaalamugaa aerparachuvaarai yuMDiri.

2దిన 26:12 వారి పితరుల యిండ్ల పెద్దల సంఖ్యనుబట్టి పరాక్రమశాలులు రెండువేల ఆరువందల మందియైరి.

2dina 26:12 vaari pitarula yiMDla peddala saMkhyanubaTTi paraakramaSaalulu reMDuvaela aaruvaMdala maMdiyairi.

2దిన 26:13 రాజునకు సహాయము చేయుటకై శత్రువులతో యుద్ధము చేయుటయందు పేరుపొందిన పరాక్రమశాలులైన మూడులక్షల ఏడు వేల ఐదువందలమంది గల సైన్యము వారిచేతిక్రింద ఉండెను.

2dina 26:13 raajunaku sahaayamu chaeyuTakai SatruvulatO yuddhamu chaeyuTayaMdu paerupoMdina paraakramaSaalulaina mooDulakshala aeDu vaela aiduvaMdalamaMdi gala sainyamu vaarichaetikriMda uMDenu.

2దిన 26:14 ఉజ్జియా యీ సైన్యమంతటికి డాళ్లను ఈటెలను శిరస్త్రాణములను కవచములను విల్లులను వడిసెలలను చేయించెను.

2dina 26:14 ujjiyaa yee sainyamaMtaTiki DaaLlanu eeTelanu SirastraaNamulanu kavachamulanu villulanu vaDiselalanu chaeyiMchenu.

2దిన 26:15 మరియు అతడు అంబులనేమి పెద్ద రాళ్లనేమి ప్రయోగించుటకై ఉపాయశాలులు కల్పించిన యంత్రములను యెరూషలేములో చేయించి దుర్గములలోను బురుజులలోను ఉంచెను. అతడు స్థిరపడువరకు అతనికి ఆశ్చర్యకరమైన సహాయము కలిగెను గనుక అతని కీర్తి దూరముగా వ్యాపించెను.

2dina 26:15 mariyu ataDu aMbulanaemi pedda raaLlanaemi prayOgiMchuTakai upaayaSaalulu kalpiMchina yaMtramulanu yerooshalaemulO chaeyiMchi durgamulalOnu burujulalOnu uMchenu. ataDu sthirapaDuvaraku ataniki aaScharyakaramaina sahaayamu kaligenu ganuka atani keerti dooramugaa vyaapiMchenu.

2దిన 26:16 అయితే అతడు స్థిరపడిన తరువాత అతడు మనస్సున గర్వించి చెడిపోయెను. అతడు ధూపపీఠముమీద ధూపము వేయుటకై యెహోవా మందిరములో ప్రవేశించి తన దేవుడైన యెహోవామీద ద్రోహము చేయగా

2dina 26:16 ayitae ataDu sthirapaDina taruvaata ataDu manassuna garviMchi cheDipOyenu. ataDu dhoopapeeThamumeeda dhoopamu vaeyuTakai yehOvaa maMdiramulO pravaeSiMchi tana daevuDaina yehOvaameeda drOhamu chaeyagaa

2దిన 26:17 యాజకుడైన ఆజర్యాయు అతనితోకూడ ధైర్యవంతులైన యెహోవా యాజకులు ఎనుబది మందియు అతని వెంబడి లోపలికిపోయిరి.

2dina 26:17 yaajakuDaina aajaryaayu atanitOkooDa dhairyavaMtulaina yehOvaa yaajakulu enubadi maMdiyu atani veMbaDi lOpalikipOyiri.

2దిన 26:18 వారు రాజైన ఉజ్జియాను ఎదిరించి ఉజ్జియా, యెహోవాకు ధూపము వేయుట ధూపము వేయుటకై ప్రతిష్ఠింపబడిన అహరోను సంతతివారైన యాజకుల పనియేగాని నీ పని కాదు; పరిశుద్ధ స్థలములోనుండి బయటికి పొమ్ము, నీవు ద్రోహము చేసియున్నావు, దేవుడైన యెహోవా సన్నిధిని ఇది నీకు ఘనత కలుగజేయదని చెప్పగా

2dina 26:18 vaaru raajaina ujjiyaanu ediriMchi ujjiyaa, yehOvaaku dhoopamu vaeyuTa dhoopamu vaeyuTakai pratishThiMpabaDina aharOnu saMtativaaraina yaajakula paniyaegaani nee pani kaadu; pariSuddha sthalamulOnuMDi bayaTiki pommu, neevu drOhamu chaesiyunnaavu, daevuDaina yehOvaa sannidhini idi neeku ghanata kalugajaeyadani cheppagaa

2దిన 26:19 ఉజ్జియా ధూపము వేయుటకు ధూపార్తినిచేత పట్టుకొని రౌద్రుడై, యాజకులమీద కోపము చూపెను. యెహోవా మందిరములో ధూప పీఠము ప్రక్కనతడు ఉండగా యాజకులు చూచుచునేయున్నప్పుడు అతని నొసట కుష్ఠరోగము పుట్టెను.

2dina 26:19 ujjiyaa dhoopamu vaeyuTaku dhoopaartinichaeta paTTukoni raudruDai, yaajakulameeda kOpamu choopenu. yehOvaa maMdiramulO dhoopa peeThamu prakkanataDu uMDagaa yaajakulu choochuchunaeyunnappuDu atani nosaTa kushTharOgamu puTTenu.

2దిన 26:20 ప్రధానయాజకుడైన అజర్యాయును యాజకులందరును అతనివైపు చూడగా అతడు నొసట కుష్ఠము గలవాడై యుండెను. గనుక వారు తడవుచేయక అక్కడనుండి అతనిని బయటికి వెళ్లగొట్టిరి; యెహోవా తన్ను మొత్తెనని యెరిగి బయటికివెళ్లుటకు తానును త్వరపడెను.

2dina 26:20 pradhaanayaajakuDaina ajaryaayunu yaajakulaMdarunu atanivaipu chooDagaa ataDu nosaTa kushThamu galavaaDai yuMDenu. ganuka vaaru taDavuchaeyaka akkaDanuMDi atanini bayaTiki

veLlagoTTiri; yehOvaa tannu mottenani yerigi bayaTikiveLluTaku taanunu tvarapaDenu.

2దిన 26:21 రాజైన ఉజ్జియా తన మరణదినమువరకు కుష్ఠరోగియై యుండెను. కుష్ఠరోగియై యెహోవా మందిరములోనికి పోకుండ ప్రత్యేకింపబడెను గనుక అతడు ప్రత్యేకముగా ఒక యింటిలో నివసించుచుండెను; అతని కుమారుడైన యోతాము రాజు ఇంటివారికి అధిపతియై దేశపు జనులకు న్యాయము తీర్చుచుండెను.

2dina 26:21 raajaina ujjiyaa tana maraNadinamuvaraku kushTharOgiyai yuMDenu. kushTharOgiyai yehOvaa maMdiramulOniki pOkuMDa pratyaekiMpabaDenu ganuka ataDu pratyaekamugaa oka yiMTilO nivasiMchuchuMDenu; atani kumaaruDaina yOtaamu raaju iMTivaariki adhipatiyai daeSapu janulaku nyaayamu teerchuchuMDenu.

2దిన 26:22 ఉజ్జియా చేసిన యితర కార్యములనుగూర్చి ఆమోజు కుమారుడును ప్రవక్తయునైన యెషయా వ్రాసెను.

2dina 26:22 ujjiyaa chaesina yitara kaaryamulanugoorchi aamOju kumaaruDunu pravaktayunaina yeshayaa vraasenu.

2దిన 26:23 ఉజ్జియా తన పితరులతో కూడ నిద్రించెను. అతడు కుష్ఠరోగియని రాజుల సంబంధమైన శ్మశానభూమిలో అతని పితరులదగ్గర అతని పాతిపెట్టిరి. అతని కుమారుడైన యోతాము అతనికి బదులుగా రాజాయెను.

2dina 26:23 ujjiyaa tana pitarulatO kooDa nidriMchenu. ataDu kushTharOgiyani raajula saMbaMdhamaina SmaSaanabhoomilO atani pitaruladaggara atani paatipeTTiri. atani kumaaruDaina yOtaamu ataniki badulugaa raajaayenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 27

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 27:1 యోతాము ఏలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యెరూషలేములో పదునారు సంవత్సరములు ఏలెను; అతని తల్లి సాదోకు కుమార్తె; ఆమె పేరు యెరూషా.

2dina 27:1 yOtaamu aelanaaraMbhiMchinappuDu iruvadi yayidaeMDlavaaDai yerooshalaemulO padunaaru saMvatsaramulu aelenu; atani talli saadOku kumaarte; aame paeru yerooshaa.

2దిన 27:2 యెహోవా మందిరములో ప్రవేశించుట తప్ప అతడు తన తండ్రియైన ఉజ్జియాయొక్క చర్య యంతటి ప్రకారము చేయుచు యెహోవా దృష్టికి యథార్థముగానే ప్రవర్తించెను; అతని కాలములో జనులు మరింత దుర్మార్గముగా ప్రవర్తించుచుండిరి.

2dina 27:2 yehOvaa maMdiramulO pravaeSiMchuTa tappa ataDu tana taMDriyaina ujjiyaayokka charya yaMtaTi prakaaramu chaeyuchu yehOvaa dRshTiki yadhaarthamugaanae pravartiMchenu; atani kaalamulO janulu mariMta durmaargamugaa pravartiMchuchuMDiri.

2దిన 27:3 అతడు యెహోవా మందిరపు ఎత్తు ద్వారమును కట్టించి ఓపెలు దగ్గరనున్న గోడ చాలమట్టుకు కట్టించెను.

2dina 27:3 ataDu yehOvaa maMdirapu ettu dvaaramunu kaTTiMchi Opelu daggaranunna gODa chaalamaTTuku kaTTiMchenu.

2దిన 27:4 మరియు అతడు యూదా పర్వతములలో ప్రాకారపురములను కట్టించి అరణ్యములలో కోటలను దుర్గములను కట్టించెను.

2dina 27:4 mariyu ataDu yoodaa parvatamulalO praakaarapuramulanu kaTTiMchi araNyamulalO kOTalanu durgamulanu kaTTiMchenu.

2దిన 27:5 అతడు అమ్మోనీయుల రాజుతో యుద్ధముచేసి జయించెను గనుక అమ్మోనీయులు ఆ సంవత్సరము అతనికి రెండు వందల మణుగుల వెండిని పదివేల కొలల గోధుమలను పదివేల కొలల యవలను ఇచ్చిరి; ఈ ప్రకారముగా అమ్మోనీయులు మరు సంవత్సరమును మూడవ సంవత్సరమును అతనికి చెల్లించిరి.

2dina 27:5 ataDu ammOneeyula raajutO yuddhamuchaesi jayiMchenu ganuka ammOneeyulu aa saMvatsaramu ataniki reMDu vaMdala maNugula veMDini padivaela kolala gOdhumalanu padivaela kolala yavalanu ichchiri; ee prakaaramugaa ammOneeyulu maru saMvatsaramunu mooDava saMvatsaramunu ataniki chelliMchiri.

2దిన 27:6 ఈలాగున యోతాము తన దేవుడైన యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించి బలపరచబడెను.

2dina 27:6 eelaaguna yOtaamu tana daevuDaina yehOvaa dRshTiki yathaarthamugaa pravartiMchi balaparachabaDenu.

2దిన 27:7 యోతాము చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన యుద్ధములన్నిటినిగూర్చియు, అతని చర్యనుగూర్చియు ఇశ్రాయేలు యూదా రాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2dina 27:7 yOtaamu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina yuddhamulanniTinigoorchiyu, atani charyanugoorchiyu iSraayaelu yoodaa raajula graMthamaMdu vraayabaDiyunnadi.

2దిన 27:8 అతడు ఏలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యెరూషలేములో పదునారు సంవత్సరములు ఏలెను.

2dina 27:8 ataDu aelanaaraMbhiMchinappuDu iruvadi yayidaeMDlavaaDai yerooshalaemulO padunaaru saMvatsaramulu aelenu.

2దిన 27:9 యోతాము తన పితరులతో కూడ నిద్రించెను; అతడు దావీదు పట్టణమందు పాతిపెట్టబడెను; అతని కుమారుడైన ఆహాజు అతనికి బదులుగా రాజాయెను.

2dina 27:9 yOtaamu tana pitarulatO kooDa nidriMchenu; ataDu daaveedu paTTaNamaMdu paatipeTTabaDenu; atani kumaaruDaina aahaaju ataniki badulugaa raajaayenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 28

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 28:1 ఆహాజు ఏలనారంభించినప్పుడు ఇరువది సంవత్సరములవాడై యెరూషలేములో పదునారు సంవత్సరములు ఏలెను. అతడు తన పితరుడైన దావీదువలె యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తింపలేదు.

2dina 28:1 aahaaju aelanaaraMbhiMchinappuDu iruvadi saMvatsaramulavaaDai yerooshalaemulO padunaaru saMvatsaramulu aelenu. ataDu tana pitaruDaina daaveeduvale yehOvaa dRshTiki yathaarthamugaa pravartiMpalaedu.

2దిన 28:2 అతడు ఇశ్రాయేలు రాజుల మార్గములందు నడచి, బయలు దేవతా రూపములుగా పోత విగ్రహములను చేయించెను.

2dina 28:2 ataDu iSraayaelu raajula maargamulaMdu naDachi, bayalu daevataa roopamulugaa pOta vigrahamulanu chaeyiMchenu.

2దిన 28:3 మరియు అతడు బెన్ హిన్నోము లోయయందు ధూపము వేసి ఇశ్రాయేలీయుల యెదుటనుండి యెహోవా తోలివేసిన జనముల హేయక్రియలచొప్పున తన కుమారులను అగ్నిలో దహించెను.

2dina 28:3 mariyu ataDu ben^ hinnOmu lOyayaMdu dhoopamu vaesi iSraayaeleeyula yeduTanuMDi yehOvaa tOlivaesina janamula haeyakriyalachoppuna tana kumaarulanu agnilO dahiMchenu.

2దిన 28:4 అతడు ఉన్నతస్థలములలోను కొండలమీదను ప్రతి పచ్చనిచెట్టు క్రిందను బలులు అర్పించుచు ధూపము వేయుచు వచ్చెను.

2dina 28:4 ataDu unnatasthalamulalOnu koMDalameedanu prati pachchanicheTTu kriMdanu balulu arpiMchuchu dhoopamu vaeyuchu vachchenu.

2దిన 28:5 అందుచేత అతని దేవుడైన యెహోవా అతనిని సిరియా రాజు చేతి కప్పగించెను. సిరియనులు అతని ఓడించి అతని జనులలో చాలమందిని చెరపట్టుకొని దమస్కునకు తీసికొనిపోయిరి. అతడును ఇశ్రాయేలు రాజు చేతికి అప్పగింపబడెను; ఆ రాజు అతని లెస్సగా ఓడించెను.

2dina 28:5 aMduchaeta atani daevuDaina yehOvaa atanini siriyaa raaju chaeti kappagiMchenu. siriyanulu atani ODiMchi atani janulalO chaalamaMdini cherapaTTukoni damaskunaku teesikonipOyiri. ataDunu

iSraayaelu raaju chaetiki appagiMpabaDenu; aa raaju atani lessagaa ODiMchenu.

2దిన 28:6 రెమల్యా కుమారుడైన పెకహు యూదావారిలో పరాక్రమశాలులైన లక్ష ఇరువది వేలమందిని ఒక్కనాడు హతముచేసెను. వారు తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించినందున వారికిట్టిగతి పట్టెను.

2dina 28:6 remalyaa kumaaruDaina pekahu yoodaavaarilO paraakramaSaalulaina laksha iruvadi vaelamaMdini okkanaaDu hatamuchaesenu. vaaru tama pitarula daevuDaina yehOvaanu visarjiMchinaMduna vaarikiTTigati paTTenu.

2దిన 28:7 పరాక్రమశాలియైన ఎఫ్రాయిమీయుడగు జిఖ్రీ రాజసంతతివాడైన మయశేయాను సభా ముఖ్యుడైన అజ్రీకామును ప్రధాన మంత్రియైన ఎల్కానానును హతము చేసెను.

2dina 28:7 paraakramaSaaliyaina ephraayimeeyuDagu jikhree raajasaMtativaaDaina mayaSaeyaanu sabhaa mukhyuDaina ajreekaamunu pradhaana maMtriyaina elkonaanunu hatamu chaesenu.

2దిన 28:8 ఇదియు గాక ఇశ్రాయేలువారు తమ సహోదరులైన వీరిలోనుండి స్త్రీలనేమి కుమారులనేమి కుమార్తెలనేమి రెండు లక్షల మందిని చెరతీసికొనిపోయిరి. మరియు వారియొద్దనుండి విస్తారమైన కొల్లసొమ్ము తీసికొని దానిని షోమ్రోనునకు తెచ్చిరి.

2dina 28:8 idiyu gaaka iSraayaeluvaaru tama sahOdarulaina veerilOnuMDi streelanaemi kumaarulanaemi kumaartelanaemi reMDu lakshala maMdini cherateesikonipOyiri. mariyu vaariyoddanuMDi vistaaramaina kollasommu teesikoni daanini shOmrOnunaku techchiri.

2దిన 28:9 యెహోవా ప్రవక్తయగు ఓదేదు అను ఒకడు అచ్చట ఉండెను. అతడు షోమ్రోనునకు వచ్చిన సమూహము ఎదుటికిపోయి వారితో ఈలాగు చెప్పెను ఆలకించుడి, మీ పితరుల దేవుడైన యెహోవా యూదావారి మీద కోపించినందుచేత ఆయన వారిని మీచేతికి అప్పగించెను; మీరు ఆకాశమునంటునంత రౌద్రముతో వారిని సంహరించితిరి.

2dina 28:9 yehOvaa pravaktayagu Odaedu anu okaDu achchaTa uMDenu. ataDu shOmrOnunaku vachchina samoohamu eduTikipOyi vaaritO eelaagu cheppenu aalakiMchuDi, mee pitarula daevuDaina yehOvaa yoodaavaari meeda kOpiMchinaMduchaeta aayana vaarini meechaetiki appagiMchenu; meeru aakaaSamunaMTunaMta raudramutO vaarini saMhariMchitiri.

2దిన 28:10 ఇప్పుడు మీరు యూదావారిని యెరూషలేము కాపురస్థులను మీకొరకు దాసులుగాను దాసురాండ్రుగాను లోపరచుకొనదలచియున్నారు. మీ దేవుడైన యెహోవా దృష్టికి మీరు మాత్రము అపరాధులు కాకయున్నారా?

2dina 28:10 ippuDu meeru yoodaavaarini yerooshalaemu kaapurasthulanu meekoraku daasulugaanu daasuraaMDrugaanu lOparachukonadalachiyunnaaru. mee daevuDaina yehOvaa dRshTiki meeru maatramu aparaadhulu kaakayunnaaraa?

2దిన 28:11 యెహోవా మహోగ్రత మీమీద రేగియున్నది గనుక నా మాట ఆలకించి మీ సహోదరులలోనుండి మీరు చెరపట్టిన వీరిని విడచిపెట్టుడి.

2dina 28:11 yehOvaa mahOgrata meemeeda raegiyunnadi ganuka naa maaTa aalakiMchi mee sahOdarulalOnuMDi meeru cherapaTTina veerini viDachipeTTuDi.

2దిన 28:12 అప్పుడు ఎఫ్రాయిమీయుల పెద్దలలో యోహానాను కుమారుడైన అజర్యా మెషిల్లేమోతు కుమారుడైన బెరెక్యా షల్లూము కుమారుడైన యెహిజ్కియా హద్లాయి కుమారుడైన అమాశా అనువారు యుద్ధమునుండి వచ్చినవారికి ఎదురుగా నిలువబడి వారితో ఇట్లనిరి

2dina 28:12 appuDu ephraayimeeyula peddalalO yOhaanaanu kumaaruDaina ajaryaa meshillaemOtu kumaaruDaina berekyaa shalloomu kumaaruDaina yehijkiyaa hadlaayi kumaaruDaina amaaSaa anuvaaru yuddhamunuMDi vachchinavaariki edurugaa niluvabaDi vaaritO iTlaniri

2దిన 28:13 యెహోవా మనమీదికి అపరాధశిక్ష రప్పించునట్లు మీరు చేసియున్నారు. చెరపట్టిన వీరిని మీరు ఇక్కడికి రప్పింపకూడదు. మన పాపములను అపరాధములను పెంపుజేయుటకు మీరు పూనుకొనియున్నారు; మన అపరాధము అధికమైయున్నది. ఇశ్రాయేలువారమైన మన మీద మహోగ్రత రేగియున్నది.

2dina 28:13 yehOvaa manameediki aparaadhaSiksha rappiMchunaTlu meeru chaesiyunnaaru. cherapaTTina veerini meeru ikkaDiki rappiMpakooDadu. mana paapamulanu aparaadhamulanu peMpujaeyuTaku meeru poonukoniyunnaaru; mana aparaadhamu adhikamaiyunnadi. iSraayaeluvaaramaina mana meeda mahOgrata raegiyunnadi.

2దిన 28:14 కాగా అధిపతులును సమాజముగా కూడినవారును కన్నులార చూచుచుండగా ఆయుధస్థులు చెరపట్టినవారిని కొల్లసొమ్మును విడచిపెట్టిరి.

2dina 28:14 kaagaa adhipatulunu samaajamugaa kooDinavaarunu kannulaara choochuchuMDagaa aayudhasthulu cherapaTTinavaarini kollasommunu viDachipeTTiri.

2దిన 28:15 పేళ్లు ఉదాహరింపబడినవారు అప్పుడు లేచి చెరపట్టబడిన వారిని చేపట్టి దోపుసొమ్ముచేత వారిలో వస్త్రహీనులైన వారికి బట్టలు కట్టించి వారికి వస్త్రములను పాదరక్షలను ధరింపజేసి అన్నపానములిచ్చి తలలకు నూనె బెట్టించి వారిలో బలహీనులైన వారిని గాడిదలమీద ఎక్కించి ఖర్జూరవృక్షములుగల పట్టణమగు యెరికోకు వారి సహోదరులయొద్దకు వారిని తోడుకొనివచ్చిరి; తరువాత వారు షోమ్రోనునకు మరల వెళ్లిరి.

2dina 28:15 paeLlu udaahariMpabaDinavaaru appuDu laechi cherapaTTabaDina vaarini chaepaTTi dOpusommuchaeta vaarilO vastraheenulaina vaariki baTTalu kaTTiMchi vaariki vastramulanu paadarakshalanu dhariMpajaesi annapaanamulichchi talalaku noone beTTiMchi vaarilO balaheenulaina vaarini gaaDidalameeda ekkiMchi kharjooravRkshamulugala paTTaNamagu yerikOku vaari sahOdarulayoddaku vaarini tODukonivachchiri; taruvaata vaaru shOmrOnunaku marala veLliri.

2దిన 28:16 ఆ కాలమందు ఎదోమీయులు మరల వచ్చి యూదా దేశమును పాడుచేసి కొందరిని చెరపట్టుకొని పోగా

2dina 28:16 aa kaalamaMdu edOmeeyulu marala vachchi yoodaa daeSamunu paaDuchaesi koMdarini cherapaTTukoni pOgaa

2దిన 28:17 రాజైన ఆహాజు తనకు సహాయము చేయుడని అష్షూరు రాజులయొద్దకు వర్తమానము పంపెను.

2dina 28:17 raajaina aahaaju tanaku sahaayamu chaeyuDani ashshooru raajulayoddaku vartamaanamu paMpenu.

2దిన 28:18 ఫిలిష్తీయులు షెఫేలా ప్రదేశములోని పట్టణములమీదను యూదా దేశమునకు దక్షిణపు దిక్కుననున్న పట్టణములమీదను పడి బేత్షెమెషును అయ్యాలోనును గెదెరోతును శోకోను దాని గ్రామములను, తిమ్నాను దాని గ్రామములను, గిమ్జోనును దాని గ్రామములను ఆక్రమించుకొని అక్కడ కాపురముండిరి.

2dina 28:18 philishteeyulu shephaelaa pradaeSamulOni paTTaNamulameedanu yoodaa daeSamunaku dakshiNapu dikkunanunna paTTaNamulameedanu paDi baetshemeshunu ayyaalOnunu gederOtunu SOkOnu daani graamamulanu, timnaanu daani graamamulanu, gimjOnunu daani graamamulanu aakramiMchukoni akkaDa kaapuramuMDiri.

2దిన 28:19 ఆహాజు యూదాదేశమును దిగంబరినిగా చేసి యెహోవాకు ద్రోహము చేసియుండెను గనుక యెహోవా ఇశ్రాయేలు రాజైన ఆహాజు చేసినదానినిబట్టి యూదావారిని హీనపరచెను.

2dina 28:19 aahaaju yoodaadaeSamunu digaMbarinigaa chaesi yehOvaaku drOhamu chaesiyuMDenu ganuka yehOvaa iSraayaelu raajaina aahaaju chaesinadaaninibaTTi yoodaavaarini heenaparachenu.

2దిన 28:20 అష్షూరురాజైన తిగ్లత్పిలేసెరు అతనియొద్దకు వచ్చి అతని బాధపరచెనే గాని అతని బలపరచలేదు.

2dina 28:20 ashshooruraajaina tiglatpilaeseru ataniyoddaku vachchi atani baadhaparachenae gaani atani balaparachalaedu.

2దిన 28:21 ఆహాజు భాగము లేర్పరచి, యెహోవా మందిరములోనుండి యొక భాగమును, రాజనగరులోనుండి యొక భాగమును, అధిపతుల యొద్దనుండి యొక భాగమును తీసి అష్షూరు రాజునకిచ్చెను గాని అతడు అతనికి సహాయము చేయలేదు.

2dina 28:21 aahaaju bhaagamu laerparachi, yehOvaa maMdiramulOnuMDi yoka bhaagamunu, raajanagarulOnuMDi yoka bhaagamunu, adhipatula yoddanuMDi yoka bhaagamunu teesi ashshooru raajunakichchenu gaani ataDu ataniki sahaayamu chaeyalaedu.

2దిన 28:22 ఆపత్కాలమందు అతడు యెహోవా దృష్టికి మరి యధికముగా అతిక్రమములు జరిగించెను; అట్లు చేసినవాడు ఈ ఆహాజు రాజే.

2dina 28:22 aapatkaalamaMdu ataDu yehOvaa dRshTiki mari yadhikamugaa atikramamulu jarigiMchenu; aTlu chaesinavaaDu ee aahaaju raajae.

2దిన 28:23 ఎట్లనగా సిరియా రాజుల దేవతలు వారికి సహాయము చేయుచున్నవి గనుక వాటి సహాయము నాకును కలుగునట్లు నేను వాటికి బలులు అర్పించెదననుకొని, తన్ను ఓడించిన దమస్కువారి దేవతలకు బలులు అర్పించెను; అయితే అవి అతనికిని ఇశ్రాయేలువారికిని నష్టమునకే హేతువులాయెను.

2dina 28:23 eTlanagaa siriyaa raajula daevatalu vaariki sahaayamu chaeyuchunnavi ganuka vaaTi sahaayamu naakunu kalugunaTlu naenu vaaTiki balulu arpiMchedananukoni, tannu ODiMchina damaskuvaari daevatalaku balulu arpiMchenu; ayitae avi atanikini iSraayaeluvaarikini nashTamunakae haetuvulaayenu.

2దిన 28:24 ఆహాజు దేవుని మందిరపు ఉపకరణములను సమకూర్చి వాటిని తెగగొట్టించి యెహోవా మందిరపు తలుపులను మూసివేయించి యెరూషలేమునందంతట బలిపీఠములను కట్టించెను.

2dina 28:24 aahaaju daevuni maMdirapu upakaraNamulanu samakoorchi vaaTini tegagoTTiMchi yehOvaa maMdirapu talupulanu moosivaeyiMchi yerooshalaemunaMdaMtaTa balipeeThamulanu kaTTiMchenu.

2దిన 28:25 యూదా దేశములోని పట్టణములన్నిటిలోను అతడు అన్యుల దేవతలకు ధూపము వేయుటకై బలిపీఠములను కట్టించి, తన పితరుల దేవుడైన యెహోవాకు కోపము పుట్టించెను.

2dina 28:25 yoodaa daeSamulOni paTTaNamulanniTilOnu ataDu anyula daevatalaku dhoopamu vaeyuTakai balipeeThamulanu kaTTiMchi, tana pitarula daevuDaina yehOvaaku kOpamu puTTiMchenu.

2దిన 28:26 అతడు చేసిన యితర కార్యములనుగూర్చియు, అతని చర్య యంతటినిగూర్చియు యూదా ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2dina 28:26 ataDu chaesina yitara kaaryamulanugoorchiyu, atani charya yaMtaTinigoorchiyu yoodaa iSraayaelu raajula graMthamaMdu vraayabaDiyunnadi.

2దిన 28:27 ఆహాజు తన పితరులతో కూడ నిద్రించి యెరూషలేము పట్టణమునందు పాతిపెట్టబడెనుగాని ఇశ్రాయేలీయుల రాజుల సమాధులకు అతడు తేబడలేదు. అతని కుమారుడైన హిజ్కియా అతనికి బదులుగా రాజాయెను.

2dina 28:27 aahaaju tana pitarulatO kooDa nidriMchi yerooshalaemu paTTaNamunaMdu paatipeTTabaDenugaani iSraayaeleeyula raajula samaadhulaku ataDu taebaDalaedu. atani kumaaruDaina hijkiyaa ataniki badulugaa raajaayenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 29

## English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 29:1 హిజ్కియా యేలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యిరువదితొమ్మిది సంవత్సరములు యెరూషలేములో ఏలెను. అతని తల్లి జెకర్యా కుమార్తె, ఆమె పేరు అబీయా.

2dina 29:1 hijkiyaa yaelanaaraMbhiMchinappuDu iruvadi yayidaeMDlavaaDai yiruvaditommidi saMvatsaramulu yerooshalaemulO aelenu. atani talli jekaryaa kumaarte, aame paeru abeeyaa.

2దిన 29:2 అతడు తన పితరుడగు దావీదు చర్యయంతటి ప్రకారము యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను.

2dina 29:2 ataDu tana pitaruDagu daaveedu charyayaMtaTi prakaaramu yehOvaa dRshTiki yathaarthamugaa pravartiMchenu.

2దిన 29:3 అతడు తన యేలుబడియందు మొదటి సంవత్సరము మొదటి నెలను యెహోవా మందిరపు తలుపులను తెరచి వాటిని బాగుచేసి,

2dina 29:3 ataDu tana yaelubaDiyaMdu modaTi saMvatsaramu modaTi nelanu yehOvaa maMdirapu talupulanu terachi vaaTini baaguchaesi,

2దిన 29:4 యాజకులను లేవీయులను పిలువనంపి, తూర్పుగానున్న రాజవీధిలో వారిని సమకూర్చి

2dina 29:4 yaajakulanu laeveeyulanu piluvanaMpi, toorpugaanunna raajaveedhilO vaarini samakoorchi

2దిన 29:5 వారికీలాగు ఆజ్ఞ ఇచ్చెను లేవీయులారా, నా మాట ఆలకించుడి; ఇప్పుడు మిమ్మును మీరు ప్రతిష్ఠించుకొని, మీ పితరుల దేవుడైన యెహోవా మందిరమును ప్రతిష్ఠించి పరిశుద్ధస్థలములోనుండి నిషిద్ధ వస్తువులనన్నిటిని బయటికి కొనిపోవుడి.

2dina 29:5 vaarikeelaagu aaj~na ichchenu laeveeyulaaraa, naa maaTa aalakiMchuDi; ippuDu mimmunu meeru pratishThiMchukoni, mee pitarula daevuDaina yehOvaa maMdiramunu pratishThiMchi pariSuddhasthalamulOnuMDi nishiddha vastuvulananniTini bayaTiki konipOvuDi.

2దిన 29:6 మన పితరులు ద్రోహులై మన దేవుడైన యెహోవా దృష్టికి చెడునడతలు నడచి ఆయనను విసర్జించి, ఆయన నివాసమునకు పెడముఖము పెట్టుకొని దానిని అలక్ష్యముచేసిరి.

2dina 29:6 mana pitarulu drOhulai mana daevuDaina yehOvaa dRshTiki cheDunaDatalu naDachi aayananu visarjiMchi, aayana nivaasamunaku peDamukhamu peTTukoni daanini alakshyamuchaesiri.

2దిన 29:7 మరియు వారు మంటపముయొక్క ద్వారములను మూసివేసి దీపములను ఆర్పివేసి, పరిశుద్ధ స్థలమందు ఇశ్రాయేలీయులు దేవునికి ధూపము వేయకయు దహనబలులను అర్పింపకయు ఉండిరి.

2dina 29:7 mariyu vaaru maMTapamuyokka dvaaramulanu moosivaesi deepamulanu aarpivaesi, pariSuddha sthalamaMdu iSraayaeleeyulu daevuniki dhoopamu vaeyakayu dahanabalulanu arpiMpakayu uMDiri.

2దిన 29:8 అందుచేత యెహోవా యూదావారిమీదను యెరూషలేము కాపురస్థులమీదను కోపించి, మీరు కన్నులార చూచుచున్నట్లుగా వారిని ఆయన భీతికిని విస్మయమునకును నిందకును ఆస్పదముగా చేసెను.

2dina 29:8 aMduchaeta yehOvaa yoodaavaarimeedanu yerooshalaemu kaapurasthulameedanu kOpiMchi, meeru kannulaara choochuchunnaTlugaa vaarini aayana bheetikini vismayamunakunu niMdakunu aaspadamugaa chaesenu.

2దిన 29:9 కాబట్టి మన తండ్రులు కత్తిచేత పడిరి; మన కుమారులును కుమార్తెలును భార్యలును చెరలోనికి కొనపోబడిరి.

2dina 29:9 kaabaTTi mana taMDrulu kattichaeta paDiri; mana kumaarulunu kumaartelunu bhaaryalunu cheralOniki konapObaDiri.

2దిన 29:10 ఇప్పుడు మనమీదనున్న ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా మహోగ్రత చల్లారునట్లు ఆయనతో మనము నిబంధన చేయవలెనని నా మనస్సులో అభిలాష పుట్టెను.

2dina 29:10 ippuDu manameedanunna iSraayaeleeyula daevuDaina yehOvaa mahOgrata challaarunaTlu aayanatO manamu nibaMdhana chaeyavalenani naa manassulO abhilaasha puTTenu.

2దిన 29:11 నా కుమారులారా, తనకు పరిచారకులైయుండి ధూపము వేయుచుండుటకును, తన సన్నిధిని నిలుచుటకును, తనకు పరిచర్య చేయుటకును యెహోవా మిమ్మును ఏర్పరచుకొనెను గనుక మీరు అశ్రద్ధచేయకుడి.

2dina 29:11 naa kumaarulaaraa, tanaku parichaarakulaiyuMDi dhoopamu vaeyuchuMDuTakunu, tana sannidhini niluchuTakunu, tanaku paricharya chaeyuTakunu yehOvaa mimmunu aerparachukonenu ganuka meeru aSraddhachaeyakuDi.

2దిన 29:12 అప్పుడు కహాతీయులలో అమాశై కుమారుడైన మహతు అజర్యా కుమారుడైన యోవేలు, మెరారీయులలో అబ్దీ కుమారుడైన కీషు యెహాల్లెలేలు కుమారుడైన అజర్యా, గెర్షోనీయులలో జిమ్మా కుమారుడైన యోవాహు యోవాహు కుమారుడైన ఏదేను

2dina 29:12 appuDu kahaateeyulalO amaaSai kumaaruDaina mahatu ajaryaa kumaaruDaina yOvaelu, meraareeyulalO abdee kumaaruDaina keeshu yehaallelaelu kumaaruDaina ajaryaa, gershOneeyulalO jimmaa kumaaruDaina yOvaahu yOvaahu kumaaruDaina aedaenu

2దిన 29:13 ఎలీషాపాను సంతతివారిలో షిమీ యెహీయేలు, ఆసాపు కుమారులలో జెకర్యా మత్తన్యా

2dina 29:13 eleeshaapaanu saMtativaarilO shimee yeheeyaelu, aasaapu kumaarulalO jekaryaa mattanyaa

2దిన 29:14 హేమాను సంతతివారిలో యెహీయేలు షిమీ, యెదూతూను సంతతివారిలో షెమయా ఉజ్జీయేలు అను లేవీయులు నియమించబడిరి.

2dina 29:14 haemaanu saMtativaarilO yeheeyaelu shimee, yedootoonu saMtativaarilO shemayaa ujjeeyaelu anu laeveeyulu niyamiMchabaDiri.

2దిన 29:15 వీరు తమ సహోదరులను సమకూర్చి తమ్మును ప్రతిష్ఠించుకొని యెహోవా మాటలనుబట్టి రాజు ఇచ్చిన ఆజ్ఞచొప్పున యెహోవా మందిరమును పవిత్రపరచుటకు వచ్చిరి.

2dina 29:15 veeru tama sahOdarulanu samakoorchi tammunu pratishThiMchukoni yehOvaa maaTalanubaTTi raaju ichchina aaj~nachoppuna yehOvaa maMdiramunu pavitraparachuTaku vachchiri.

2దిన 29:16 పవిత్రపరచుటకై యాజకులు యెహోవా మందిరపు లోపలిభాగమునకు పోయి యెహోవా మందిరములో తమకు కనబడిన నిషిద్ధ వస్తువులన్నిటిని యెహోవా మందిరపు ఆవరణములోనికి తీసికొనిరాగా లేవీయులు వాటిని ఎత్తి కిద్రోను వాగులో పారవేసిరి.

2dina 29:16 pavitraparachuTakai yaajakulu yehOvaa maMdirapu lOpalibhaagamunaku pOyi yehOvaa maMdiramulO tamaku kanabaDina nishiddha vastuvulanniTini yehOvaa maMdirapu aavaraNamulOniki teesikoniraagaa laeveeyulu vaaTini etti kidrOnu vaagulO paaravaesiri.

2దిన 29:17 మొదటి నెల మొదటి దినమున వారు ప్రతిష్ఠ చేయనారంభించి, ఆ నెల యెనిమిదవ దినమున యెహోవా మంటపమునకు వచ్చిరి. ఈ ప్రకారము వారు ఎనిమిది దినములు యెహోవా మందిరమును ప్రతిష్ఠించుచు మొదటి నెల పదునారవ దినమున సమాప్తి చేసిరి.

2dina 29:17 modaTi nela modaTi dinamuna vaaru pratishTha chaeyanaaraMbhiMchi, aa nela yenimidava dinamuna yehOvaa maMTapamunaku vachchiri. ee prakaaramu vaaru enimidi dinamulu yehOvaa maMdiramunu pratishThiMchuchu modaTi nela padunaarava dinamuna samaapti chaesiri.

2దిన 29:18 అప్పుడు వారు రాజైన హిజ్కియాయొద్దకు పోయి మేము యెహోవా మందిరమంతటిని దహన బలిపీఠమును ఉపకరణములన్నిటిని సన్నిధి రొట్టెలుంచు బల్లను పవిత్రపరచి యున్నాము.

2dina 29:18 appuDu vaaru raajaina hijkiyaayoddaku pOyi maemu yehOvaa maMdiramaMtaTini dahana balipeeThamunu upakaraNamulanniTini sannidhi roTTeluMchu ballanu pavitraparachi yunnaamu.

2దిన 29:19 మరియు రాజైన ఆహాజు ఏలిన కాలమున అతడు ద్రోహముచేసి పారవేసిన ఉపకరణములన్నిటిని మేము సిద్ధపరచి ప్రతిష్ఠించియున్నాము, అవి యెహోవా బలిపీఠము ఎదుట ఉన్నవని చెప్పిరి.

2dina 33:10 yehOvaa manashshaekunu atani janulakunu vartamaanamulu paMpinanu vaaru cheviyoggakapOyiri.

2దిన 33:11 కాబట్టి యెహోవా అష్షూరు రాజుయొక్క సైన్యాధిపతులను వారిమీదికి రప్పించెను. మనష్షే తప్పించుకొనిపోకుండ వారు అతని పట్టుకొని, గొలుసులతో బంధించి అతనిని బబులోనునకు తీసికొనిపోయిరి.

2dina 33:11 kaabaTTi yehOvaa ashshooru raajuyokka sainyaadhipatulanu vaarimeediki rappiMchenu. manashshae tappiMchukonipOkuMDa vaaru atani paTTukoni, golusulatO baMdhiMchi atanini babulOnunaku teesikonipOyiri.

2దిన 33:12 అతడు శ్రమలో ఉన్నప్పుడు తన దేవుడైన యెహోవాను బతిమాలుకొని, తన పితరుల దేవుని సన్నిధిని తన్ను తాను బహుగా తగ్గించుకొని.

2dina 33:12 ataDu SramalO unnappuDu tana daevuDaina yehOvaanu batimaalukoni, tana pitarula daevuni sannidhini tannu taanu bahugaa taggiMchukoni.

2దిన 33:13 ఆయనకు మొరలిడగా, ఆయన అతని విన్నపములను ఆలకించి యెరూషలేమునకు అతని రాజ్యములోనికి అతని తిరిగి తీసికొని వచ్చినప్పుడు యెహోవా దేవుడై యున్నాడని మనష్షే తెలిసికొనెను.

2dina 33:13 aayanaku moraliDagaa, aayana atani vinnapamulanu aalakiMchi yerooshalaemunaku atani raajyamulOniki atani tirigi teesikoni vachchinappuDu yehOvaa daevuDai yunnaaDani manashshae telisikonenu.

2దిన 33:14 ఇదియైన తరువాత అతడు దావీదు పట్టణము బయట గిహోనుకు పడమరగా లోయయందు మత్స్యపు గుమ్మము వరకు ఓపెలు చుట్టును బహు ఎత్తుగల గోడను కట్టించెను. మరియు యూదా దేశములోని బలమైన పట్టణములన్నిటిలోను సేనాధిపతులను ఉంచెను.

2dina 33:14 idiyaina taruvaata ataDu daaveedu paTTaNamu bayaTa gihOnuku paDamaragaa lOyayaMdu matsyapu gummamu varaku Opelu chuTTunu bahu ettugala gODanu kaTTiMchenu. mariyu yoodaa daeSamulOni balamaina paTTaNamulanniTilOnu saenaadhipatulanu uMchenu.

2దిన 33:15 మరియు యెహోవా మందిరమునుండి అన్యుల దేవతలను విగ్రహమును తీసివేసి, యెరూషలేమునందును యెహోవా మందిర పర్వతమునందును తాను కట్టించిన బలిపీఠములన్నిటిని తీసి పట్టణము బయటికి వాటిని లాగివేయించెను.

2dina 33:15 mariyu yehOvaa maMdiramunuMDi anyula daevatalanu vigrahamunu teesivaesi, yerooshalaemunaMdunu yehOvaa maMdira parvatamunaMdunu taanu kaTTiMchina balipeeThamulanniTini teesi paTTaNamu bayaTiki vaaTini laagivaeyiMchenu.

2దిన 33:16 ఇదియుగాక అతడు యెహోవా బలిపీఠమును బాగుచేసి, దానిమీద సమాధాన బలులను కృతజ్ఞతార్పణలను అర్పించుచు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను సేవించుడని యూదా వారికి ఆజ్ఞ ఇచ్చెను.

2dina 33:16 idiyugaaka ataDu yehOvaa balipeeThamunu baaguchaesi, daanimeeda samaadhaana balulanu kRtaj~nataarpaNalanu arpiMchuchu iSraayaeleeyula daevuDaina yehOvaanu saeviMchuDani yoodaa vaariki aaj~na ichchenu.

2దిన 33:17 అయినను జనులు ఉన్నత స్థలములయందు ఇంకను బలులు అర్పించుచు వచ్చిరిగాని ఆ యర్పణలను తమ దేవుడైన యెహోవా నామమునకే చేసిరి.

2dina 33:17 ayinanu janulu unnata sthalamulayaMdu iMkanu balulu arpiMchuchu vachchirigaani aa yarpaNalanu tama daevuDaina yehOvaa naamamunakae chaesiri.

2దిన 33:18 మనష్షే చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు దేవునికి పెట్టిన మొరలనుగూర్చియు, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా పేరట అతనితో పలికిన దీర్ఘదర్శులు చెప్పిన మాటలనుగూర్చియు, ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2dina 33:18 manashshae chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu daevuniki peTTina moralanugoorchiyu, iSraayaeleeyula daevuDaina yehOvaa paeraTa atanitO palikina deerghadarSulu cheppina maaTalanugoorchiyu, iSraayaelu raajula graMthamaMdu vraayabaDiyunnadi.

2దిన 33:19 అతడు చేసిన ప్రార్థననుగూర్చియు, అతని మనవి వినబడుటనుగూర్చియు, అతడు చేసిన పాపద్రోహములన్నిటినిగూర్చియు, తాను గుణపడకముందు ఉన్నత స్థలములను కట్టించి

దేవతాస్తంభములను చెక్కిన విగ్రహములను అచ్చట నిలుపుటనుగూర్చియు, దీర్ఘదర్శులు రచించిన గ్రంథములలో వ్రాయబడియున్నది.

2dina 33:19 ataDu chaesina praarthananugoorchiyu, atani manavi vinabaDuTanugoorchiyu, ataDu chaesina paapadrOhamulanniTinigoorchiyu, taanu guNapaDakamuMdu unnata sthalamulanu kaTTiMchi daevataastaMbhamulanu chekkina vigrahamulanu achchaTa nilupuTanugoorchiyu, deerghadarSulu rachiMchina graMthamulalO vraayabaDiyunnadi.

2దిన 33:20 మనష్షే తన పితరులతోకూడ నిద్రించి తన నగరునందు పాతిపెట్టబడెను; అతని కుమారుడైన ఆమోను అతనికి మారుగా రాజాయెను.

2dina 33:20 manashshae tana pitarulatOkooDa nidriMchi tana nagarunaMdu paatipeTTabaDenu; atani kumaaruDaina aamOnu ataniki maarugaa raajaayenu.

2దిన 33:21 ఆమోను ఏలనారంభించినప్పుడు ఇరువది రెండేండ్లవాడై యెరూషలేములో రెండు సంవత్సరములు ఏలెను.

2dina 33:21 aamOnu aelanaaraMbhiMchinappuDu iruvadi reMDaeMDlavaaDai yerooshalaemulO reMDu saMvatsaramulu aelenu.

2దిన 33:22 అతడు తన తండ్రియైన మనష్షే నడచినట్లు యెహోవా దృష్టికి చెడునడత నడచెను;తన తండ్రియైన మనష్షే చేయించిన చెక్కుడు విగ్రహములన్నిటికి బలులు అర్పించుచు పూజించుచు

2dina 33:22 ataDu tana taMDriyaina manashshae naDachinaTlu yehOvaa dRshTiki cheDunaData naDachenu;tana taMDriyaina manashshae chaeyiMchina chekkuDu vigrahamulanniTiki balulu arpiMchuchu poojiMchuchu

2దిన 33:23 తన తండ్రియైన మనష్షే గుణపడినట్లు యెహోవా సన్నిధిని పశ్చాత్తప్తుడు కాకను గుణపడకను, ఈ ఆమోను అంతకంతకు ఎక్కువ ద్రోహకార్యములను చేయుచు వచ్చెను.

2dina 33:23 tana taMDriyaina manashshae guNapaDinaTlu yehOvaa sannidhini paSchaattaptuDu kaakanu guNapaDakanu, ee aamOnu aMtakaMtaku ekkuva drOhakaaryamulanu chaeyuchu vachchenu.

2దిన 33:24 అతని సేవకులు అతనిమీద కుట్రచేసి అతని నగరునందే అతని చంపగా

2dina 33:24 atani saevakulu atanimeeda kuTrachaesi atani nagarunaMdae atani chaMpagaa

2దిన 33:25 దేశ జనులు ఆమోను రాజుమీద కుట్ర చేసినవారినందరిని హతముచేసి అతని కుమారుడైన యోషీయాను అతని స్థానమందు రాజుగా నియమించిరి.

2dina 33:25 daeSa janulu aamOnu raajumeeda kuTra chaesinavaarinaMdarini hatamuchaesi atani kumaaruDaina yOsheeyaanu atani sthaanamaMdu raajugaa niyamiMchiri.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# adhyaayamu 34

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 34:1 యోషీయా యేలనారంభించినప్పుడు ఎనిమిదేండ్లవాడై యెరూషలేములో ముప్పది యొక సంవత్సరము ఏలెను.

2dina 34:1 yOsheeyaa yaelanaaraMbhiMchinappuDu enimidaeMDlavaaDai yerooshalaemulO muppadi yoka saMvatsaramu aelenu.

2దిన 34:2 అతడు యెహోవా దృష్టికి నీతి ననుసరించుచు, కుడికైనను ఎడమకైనను తొలగకుండ తన పితరుడైన దావీదు చూపిన ప్రవర్తనకు సరిగా ప్రవర్తించెను.

2dina 34:2 ataDu yehOvaa dRshTiki neeti nanusariMchuchu, kuDikainanu eDamakainanu tolagakuMDa tana pitaruDaina daaveedu choopina pravartanaku sarigaa pravartiMchenu.

2దిన 34:3 తన యేలుబడియందు ఎనిమిదవ సంవత్సరమున తానింకను బాలుడై యుండగానే అతడు తన పితరుడైన దావీదుయొక్క దేవుని యొద్ద విచారించుటకు పూనుకొనినవాడై, పండ్రెండవయేట ఉన్నత స్థలములను దేవతాస్తంభములను పడగొట్టి, చెక్కిన విగ్రహములను పోత విగ్రహములను తీసివేసి, యూదా దేశమును యెరూషలేమును పవిత్రము చేయనారంభించెను.

2dina 34:3 tana yaelubaDiyaMdu enimidava saMvatsaramuna taaniMkanu baaluDai yuMDagaanae ataDu tana pitaruDaina daaveeduyokka daevuni yodda vichaariMchuTaku poonukoninavaaDai, paMDreMDavayaeTa unnata sthalamulanu daevataastaMbhamulanu paDagoTTi, chekkina vigrahamulanu pOta vigrahamulanu teesivaesi, yoodaa daeSamunu yerooshalaemunu pavitramu chaeyanaaraMbhiMchenu.

2దిన 34:4 అతడు చూచుచుండగా జనులు బయలు దేవతల బలిపీఠములను పడగొట్టి, వాటిపైన ఉన్న సూర్య దేవతల విగ్రహములను అతని ఆజ్ఞచొప్పున నరికివేసి, దేవతా స్తంభములను చెక్కిన విగ్రహములను పోత విగ్రహములను తుత్తునియలుగా కొట్టి చూర్ణముచేసి, వాటికి బలులు అర్పించినవారి సమాధులమీద చల్లివేసిరి.

2dina 34:4 ataDu choochuchuMDagaa janulu bayalu daevatala balipeeThamulanu paDagoTTi, vaaTipaina unna soorya daevatala vigrahamulanu atani aaj~nachoppuna narikivaesi, daevataa staMbhamulanu chekkina vigrahamulanu pOta vigrahamulanu tuttuniyalugaa koTTi choorNamuchaesi, vaaTiki balulu arpiMchinavaari samaadhulameeda challivaesiri.

2దిన 34:5 బయలుదేవత యాజకుల శల్యములను బలిపీఠములమీద అతడు కాల్పించి, యూదాదేశమును యెరూషలేమును పవిత్రపరచెను.

2dina 34:5 bayaludaevata yaajakula Salyamulanu balipeeThamulameeda ataDu kaalpiMchi, yoodaadaeSamunu yerooshalaemunu pavitraparachenu.

2దిన 34:6 ఆ ప్రకారము అతడు మనష్షే ఎఫ్రాయిము షిమ్యోను దేశములవారి పట్టణములలోను, నఫ్తాలి మన్యమునందును, చుట్టుపట్లనున్న పాడు స్థలములన్నిటను బలిపీఠములను పడగొట్టెను.

2dina 34:6 aa prakaaramu ataDu manashshae ephraayimu shimyOnu daeSamulavaari paTTaNamulalOnu, naphtaali manyamunaMdunu, chuTTupaTlanunna paaDu sthalamulanniTanu balipeeThamulanu paDagoTTenu.

2దిన 34:7 బలిపీఠములను దేవతా స్తంభములను పడగొట్టి చెక్కిన విగ్రహములను చూర్ణముచేసి, ఇశ్రాయేలీయుల దేశమంతటనున్న సూర్యదేవతా విగ్రహములన్నిటిని నరికివేసి అతడు యెరూషలేమునకు తిరిగివచ్చెను.

2dina 34:7 balipeeThamulanu daevataa staMbhamulanu paDagoTTi chekkina vigrahamulanu choorNamuchaesi, iSraayaeleeyula daeSamaMtaTanunna sooryadaevataa vigrahamulanniTini narikivaesi ataDu yerooshalaemunaku tirigivachchenu.

2దిన 34:8 అతని యేలుబడియందు పదునెనిమిదవ సంవత్సరమున, దేశమును మందిరమును పవిత్రపరచుట యైన తరువాత, అతడు అజల్యా కుమారుడైన షాఫానును, పట్టాణాధిపతి యైన మయశేయాను, రాజ్యపు దస్తావేజుల మీదనున్న యోహాహాజు కుమారుడగు యోవాహాజును, తన దేవుడైన యెహోవా మందిరమును బాగుచేయుటకై పంపెను.

2dina 34:8 atani yaelubaDiyaMdu padunenimidava saMvatsaramuna, daeSamunu maMdiramunu pavitraparachuTa yaina taruvaata, ataDu ajalyaa kumaaruDaina shaaphaanunu, paTTaaNaadhipati yaina mayaSaeyaanu, raajyapu dastaavaejula meedanunna yOhaahaaju kumaaruDagu yOvaahaajunu, tana daevuDaina yehOvaa maMdiramunu baaguchaeyuTakai paMpenu.

2దిన 34:9 వారు ప్రధానయాజకుడైన హిల్కీయాయొద్దకు వచ్చి, ద్వారపాలకులైన లేవీయులు మనష్షే ఎఫ్రాయిమీయుల దేశములయందు ఇశ్రాయేలువారిలో శేషించియున్న వారందరియొద్దనుండియు,

యూదా బెన్యామీనీయులందరి యొద్దనుండియు కూర్చి, దేవుని మందిరములోనికి తీసికొనివచ్చిన ద్రవ్యమును అతనికి అప్పగించిరి.

2dina 34:9 vaaru pradhaanayaajakuDaina hilkeeyaayoddaku vachchi, dvaarapaalakulaina laeveeyulu manashshae ephraayimeeyula daeSamulayaMdu iSraayaeluvaarilO SaeshiMchiyunna vaaraMdariyoddanuMDiyu, yoodaa benyaameeneeyulaMdari yoddanuMDiyu koorchi, daevuni maMdiramulOniki teesikonivachchina dravyamunu ataniki appagiMchiri.

2దిన 34:10 వారు దానిని యెహోవా మందిరపు పనిమీదనున్న పై విచారణకర్తల కియ్యగా, దాని బాగుచేయుటకును, యూదా రాజులు పాడుచేసిన యిండ్లకు దూలములను అమర్చుటకును

2dina 34:10 vaaru daanini yehOvaa maMdirapu panimeedanunna pai vichaaraNakartala kiyyagaa, daani baaguchaeyuTakunu, yoodaa raajulu paaDuchaesina yiMDlaku doolamulanu amarchuTakunu

2దిన 34:11 చెక్కిన రాళ్లను జోడింపు పనికి మ్రానులను కొనుటకై యెహోవా మందిరమునందు పనిచేయువారికిని శిల్పకారులకును దానినిచ్చిరి.

2dina 34:11 chekkina raaLlanu jODiMpu paniki mraanulanu konuTakai yehOvaa maMdiramunaMdu panichaeyuvaarikini Silpakaarulakunu daaninichchiri.

2దిన 34:12 ఆ మనుష్యులు ఆ పనిని నమ్మకముగా చేసిరి. వారి మీది పై విచారణకర్తలు ఎవరనగా, మెరారీయులైన లేవీయులగు యహతు ఓబద్యా అనువారును, పని నడిపించుటకు ఏర్పడిన కహాతీయులగు జెకర్యా మెషుల్లాము అనువారును, లేవీయులలో వాద్య ప్రవీణులైన వారు వారితోకూడ ఉండిరి.

2dina 34:12 aa manushyulu aa panini nammakamugaa chaesiri. vaari meedi pai vichaaraNakartalu evaranagaa, meraareeyulaina laeveeyulagu yahatu Obadyaa anuvaarunu, pani naDipiMchuTaku aerpaDina kahaateeyulagu jekaryaa meshullaamu anuvaarunu, laeveeyulalO vaadya praveeNulaina vaaru vaaritOkooDa uMDiri.

2దిన 34:13 మరియు బరువులు మోయువారిమీదను, ప్రతివిధమైన పని జరిగించువారిమీదను ఆ లేవీయులు పై విచారణకర్తలుగా నియమింపబడిరి. మరియు లేవీయులలో లేఖకులును పరిచారకులును ద్వారపాలకులునైనవారు ఆ యా పనులమీద నియమింపబడిరి.

2dina 34:13 mariyu baruvulu mOyuvaarimeedanu, prativividhamaina pani jarigiMchuvaarimeedanu aa laeveeyulu pai vichaaraNakartalugaa niyamiMpabaDiri. mariyu laeveeyulalO laekhakulunu parichaarakulunu dvaarapaalakulunainavaaru aa yaa panulameeda niyamiMpabaDiri.

2దిన 34:14 యెహోవా మందిరములోనికి తేబడిన ద్రవ్యమును బయటికి తీసికొనివచ్చినప్పుడు, మోషేద్వారా యెహోవా దయచేసిన ధర్మశాస్త్రము గల గ్రంథము యాజకుడైన హిల్కీయాకు కనబడెను.

2dina 34:14 yehOvaa maMdiramulOniki taebaDina dravyamunu bayaTiki teesikonivachchinappuDu, mOshaedvaaraa yehOvaa dayachaesina dharmaSaastramu gala graMthamu yaajakuDaina hilkeeyaaku kanabaDenu.

2దిన 34:15 అప్పుడు హిల్కీయా యెహోవా మందిరమందు ధర్మశాస్త్రము గల గ్రంథము నాకు దొరికెనని శాస్త్రియగు షాఫానుతో చెప్పి ఆ గ్రంథమును షాఫానుకు అప్పగించెను.

2dina 34:15 appuDu hilkeeyaa yehOvaa maMdiramaMdu dharmaSaastramu gala graMthamu naaku dorikenani Saastriyagu shaaphaanutO cheppi aa graMthamunu shaaphaanuku appagiMchenu.

2దిన 34:16 షాఫాను ఆ గ్రంథమును రాజునొద్దకు తీసికొనిపోయి రాజుతో ఇట్లనెను నీ సేవకులకు నీవు ఆజ్ఞాపించినదంతయు వారు చేయుచున్నారు.

2dina 34:16 shaaphaanu aa graMthamunu raajunoddaku teesikonipOyi raajutO iTlanenu nee saevakulaku neevu aaj~naapiMchinadaMtayu vaaru chaeyuchunnaaru.

2దిన 34:17 యెహోవా మందిరమునందు దొరికిన ద్రవ్యమును వారు పోగుచేసి పై విచారణకర్తల చేతికిని పనివారి చేతికిని దాని అప్పగించియున్నారు.

2dina 34:17 yehOvaa maMdiramunaMdu dorikina dravyamunu vaaru pOguchaesi pai vichaaraNakartala chaetikini panivaari chaetikini daani appagiMchiyunnaaru.

2దిన 34:18 మరియు యాజకుడైన హిల్కీయా నాకు ఒక గ్రంథము ఇచ్చెనని రాజు ఎదుట మనవిచేసికొని, శాస్త్రియగు షాఫాను రాజు సముఖమున దానినుండి చదివి వినిపించెను.

2dina 34:18 mariyu yaajakuDaina hilkeeyaa naaku oka graMthamu ichchenani raaju eduTa manavichaesikoni, Saastriyagu shaaphaanu raaju samukhamuna daaninuMDi chadivi vinipiMchenu.

2దిన 34:19 అతడు ధర్మశాస్త్రపు మాటలు చదివి వినిపింపగా రాజు విని తన వస్త్రములను చింపుకొని

2dina 34:19 ataDu dharmaSaastrapu maaTalu chadivi vinipiMpagaa raaju vini tana vastramulanu chiMpukoni

2దిన 34:20 హిల్కీయాకును, షాఫాను కుమారుడైన అహీకాముకును, మీకా కుమారుడైన అబ్దోనుకును, శాస్త్రియగు షాఫానుకును, రాజు సేవకుడైన అశాయాకును ఈలాగున ఆజ్ఞ ఇచ్చెను

2dina 34:20 hilkeeyaakunu, shaaphaanu kumaaruDaina aheekaamukunu, meekaa kumaaruDaina abdOnukunu, Saastriyagu shaaphaanukunu, raaju saevakuDaina aaSaayaakunu eelaaguna aaj~na ichchenu

2దిన 34:21 మీరు వెళ్లి దొరకిన యీ గ్రంథములోని మాటల విషయమై నాకొరకును, ఇశ్రాయేలు యూదావారిలో శేషించియున్నవారికొరకును యెహోవాయొద్ద విచారించుడి. మన పితరులు ఈ గ్రంథమునందు వ్రాయబడియున్న సమస్తమును అనుసరింపకయు, యెహోవా ఆజ్ఞలను గైకొనకయు నుండిరి గనుక యెహోవా కోపము మనమీదికి అత్యధికముగా వచ్చియున్నది.

2dina 34:21 meeru veLli dorakina yee graMthamulOni maaTala vishayamai naakorakunu, iSraayaelu yoodaavaarilO SaeshiMchiyunnavaarikorakunu yehOvaayodda vichaariMchuDi. mana pitarulu ee graMthamunaMdu vraayabaDiyunna samastamunu anusariMpakayu, yehOvaa aaj~nalanu gaikonakayu nuMDiri ganuka yehOvaa kOpamu manameediki atyadhikamugaa vachchiyunnadi.

2దిన 34:22 అప్పుడు హిల్కీయాయును రాజు నియమించినవారును సంగతినిగూర్చి విచారణచేయుటకై హర్హషుకు పుట్టిన తిక్వా కుమారుడును వస్త్రశాలకు పైవిచారణకర్తయునగు షల్లూముయొక్క భార్యయైన హుల్దా అను ప్రవక్త్రియొద్దకు పోయిరి. ఆమె అప్పుడు యెరూషలేమునకు చేరిన యుపభాగములో కాపురముండెను. వారు ఆమెతో సంగతి చెప్పగా

2dina 34:22 appuDu hilkeeyaayunu raaju niyamiMchinavaarunu saMgatinigoorchi vichaaraNachaeyuTakai harhashuku puTTina tikvaa kumaaruDunu vastraSaalaku paivichaaraNakartayunagu shalloomuyokka bhaaryayaina huldaa anu pravaktriyoddaku pOyiri. aame appuDu yerooshalaemunaku chaerina yupabhaagamulO kaapuramuMDenu. vaaru aametO saMgati cheppagaa

2దిన 34:23 ఆమె వారితో ఇట్లనెను ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా

2dina 34:23 aame vaaritO iTlanenu iSraayaeleeyula daevuDaina yehOvaa selavichchunadaemanagaa

2దిన 34:24 ఆలకించుడి, నేను ఈ స్థలముమీదికిని దాని కాపురస్థులమీదికిని యూదారాజు సముఖమున చదివి వినిపింపబడిన గ్రంథమునందు వ్రాయబడియున్న శాపములన్నిటిని రప్పించెదను.

2dina 34:24 aalakiMchuDi, naenu ee sthalamumeedikini daani kaapurasthulameedikini yoodaaraaju samukhamuna chadivi vinipiMpabaDina graMthamunaMdu vraayabaDiyunna SaapamulanniTini rappiMchedanu.

2దిన 34:25 వారు నన్ను విసర్జించి యితర దేవతలకు ధూపము వేసి, తమచేతి పనులవలన నాకు కోపము పుట్టించియున్నారు గనుక నా కోపము ఈ స్థలముమీద మితిలేకుండ కుమ్మరింపబడును. నాయొద్దకు మిమ్మును పంపినవానికి ఈ వార్త తెలుపుడి.

2dina 34:25 vaaru nannu visarjiMchi yitara daevatalaku dhoopamu vaesi, tamachaeti panulavalana naaku kOpamu puTTiMchiyunnaaru ganuka naa kOpamu ee sthalamumeeda mitilaekuMDa kummariMpabaDunu. naayoddaku mimmunu paMpinavaaniki ee vaarta telupuDi.

2దిన 34:26 మరియు యెహోవాయొద్ద విచారించుడని మిమ్మును పంపిన యూదారాజుకు మీరు ఈ మాట తెలియజెప్పుడి నీవు ఎవనిమాటలు వినియున్నావో ఇశ్రాయేలీయుల దేవుడైన ఆ యెహోవా సెలవిచ్చునదేమనగా

2dina 34:26 mariyu yehOvaayodda vichaariMchuDani mimmunu paMpina yoodaaraajuku meeru ee maaTa teliyajeppuDi neevu evanimaaTalu viniyunnaavO iSraayaeleeyula daevuDaina aa yehOvaa selavichchunadaemanagaa

2దిన 34:27 నీ మనస్సు మెత్తనిదై యీ స్థలముమీదను దాని కాపురస్థులమీదను దేవుడు పలికిన మాటలను నీవు విననప్పుడు నా సన్నిధిని నిన్ను నీవు తగ్గించుకొని నీ వస్త్రములు చింపుకొని నా సన్నిధిని కన్నీరు విడిచితివి గనుక నీ మనవిని నేను ఆలకించితిని.

2dina 34:27 nee manassu mettanidai yee sthalamumeedanu daani kaapurasthulameedanu daevuDu palikina maaTalanu neevu vininappuDu naa sannidhini ninnu neevu taggiMchukoni nee vastramulu chiMpukoni naa sannidhini kanneeru viDichitivi ganuka nee manavini naenu aalakiMchitini.

2దిన 34:28 నేను నీ పితరులయొద్ద నిన్ను చేర్చుదును; నెమ్మదిగలవాడవై నీవు నీ సమాధిలోనికి చేర్చబడుదువు; ఈ స్థలముమీదికిని దాని కాపురస్థులమీదికిని నేను రప్పించు అపాయము నీవు కన్నులార చూడవు.

2dina 34:28 naenu nee pitarulayodda ninnu chaerchudunu; nemmadigalavaaDavai neevu nee samaadhilOniki chaerchabaDuduvu; ee sthalamumeedikini daani kaapurasthulameedikini naenu rappiMchu apaayamu neevu kannulaara chooDavu.

2దిన 34:29 వారు రాజునొద్దకు ఈ వర్తమానము తీసికొనిరాగా రాజు యూదా యెరూషలేములోని పెద్దలనందరిని పిలువనంపించి

2dina 34:29 vaaru raajunoddaku ee vartamaanamu teesikoniraagaa raaju yoodaa yerooshalaemulOni peddalanaMdarini piluvanaMpiMchi

2దిన 34:30 వారిని సమకూర్చెను. రాజును, యూదా వారందరును, యెరూషలేము కాపురస్థులును, యాజకులును, లేవీయులును, జనులలో పిన్నపెద్దలందరును యెహోవా మందిరమునకు రాగా యెహోవా మందిరమందు దొరకిన నిబంధన గ్రంథపు మాటలన్నియు వారికి వినిపింపబడెను.

2dina 34:30 vaarini samakoorchenu. raajunu, yoodaa vaaraMdarunu, yerooshalaemu kaapurasthulunu, yaajakulunu, laeveeyulunu, janulalO pinnapeddalaMdarunu yehOvaa maMdiramunaku raagaa yehOvaa maMdiramaMdu dorakina nibaMdhana graMthapu maaTalanniyu vaariki vinipiMpabaDenu.

2దిన 34:31 పిమ్మట రాజు తన స్థలమందు నిలువబడి నేను యెహోవాను అనుసరించుచు, ఆయన ఇచ్చిన ఆజ్ఞలను శాసనములను కట్టడలను పూర్ణమనస్సుతోను పూర్ణహృదయముతోను గైకొనుచు, ఈ గ్రంథమందు వ్రాయబడిన నిబంధన మాటల ప్రకారముగా ప్రవర్తించుదునని యెహోవా సన్నిధిని నిబంధన చేసికొనెను.

2dina 34:31 pimmaTa raaju tana sthalamaMdu niluvabaDi naenu yehOvaanu anusariMchuchu, aayana ichchina aaj~nalanu Saasanamulanu kaTTaDalanu poorNamanassutOnu poorNahRdayamutOnu gaikonuchu, ee graMthamaMdu vraayabaDina nibaMdhana maaTala prakaaramugaa pravartiMchudunani yehOvaa sannidhini nibaMdhana chaesikonenu.

2దిన 34:32 మరియు అతడు యెరూషలేమునందున్న వారినందరిని బెన్యామీనీయులనందిరిని అట్టి నిబంధనకు ఒప్పుకొనజేసెను గనుక యెరూషలేము కాపురస్థులు తమ పితరుల దేవుడైన దేవుని నిబంధన ప్రకారము ప్రవర్తించిరి.

2dina 34:32 mariyu ataDu yerooshalaemunaMdunna vaarinaMdarini benyaameeneeyulanaMdirini aTTi nibaMdhanaku oppukonajaesenu ganuka yerooshalaemu kaapurasthulu tama pitarula daevuDaina daevuni nibaMdhana prakaaramu pravartiMchiri.

2దిన 34:33 మరియు యోషీయా ఇశ్రాయేలీయులకు చెందిన దేశములన్నిటిలోనుండి హేయమైన విగ్రహములన్నిటిని తీసివేసి, ఇశ్రాయేలీయులందరును తమ దేవుడైన యెహోవాను సేవించునట్లు చేసెను. అతని దినములన్నియు వారు తమ పితరుల దేవుడైన యెహోవాను అనుసరించుట మానలేదు.


2dina 34:33 mariyu yOsheeyaa iSraayaeleeyulaku cheMdina daeSamulanniTilOnuMDi haeyamaina vigrahamulanniTini teesivaesi, iSraayaeleeyulaMdarunu tama daevuDaina yehOvaanu saeviMchunaTlu chaesenu. atani dinamulanniyu vaaru tama pitarula daevuDaina yehOvaanu anusariMchuTa maanalaedu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

# adhyaayamu 35

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 35:1 మరియు యోషీయా యెరూషలేమునందు యెహోవాకు పస్కాపండుగ ఆచరించెను. మొదటి నెల పదునాల్గవ దినమున జనులు పస్కాపశువును వధించిరి.

2dina 35:1 mariyu yOsheeyaa yerooshalaemunaMdu yehOvaaku paskaapaMDuga aachariMchenu. modaTi nela padunaalgava dinamuna janulu paskaapaSuvunu vadhiMchiri.

2దిన 35:2 అతడు యాజకులను వారి వారి పనులకు నిర్ణయించి, యెహోవా మందిరసేవను జరిగించుటకై వారిని ధైర్యపరచి

2dina 35:2 ataDu yaajakulanu vaari vaari panulaku nirNayiMchi, yehOvaa maMdirasaevanu jarigiMchuTakai vaarini dhairyaparachi

2దిన 35:3 ఇశ్రాయేలీయులకందరికి బోధ చేయువారును యెహోవాకు ప్రతిష్ఠితులునైన లేవీయులకు ఈలాగు ఆజ్ఞ ఇచ్చెను పరిశుద్ధమైన మందసమును మీరిక మీ భుజముల మీద మోయక, ఇశ్రాయేలీయుల రాజైన దావీదు కుమారుడగు సొలొమోను కట్టించిన మందిరములో దాని నుంచుడి, మీ దేవుడైన యెహోవాకును ఆయన జనులైన ఇశ్రాయేలీయులకును సేవ జరిగించుడి.

2dina 35:3 iSraayaeleeyulakaMdariki bOdha chaeyuvaarunu yehOvaaku pratishThitulunaina laeveeyulaku eelaagu aaj~na ichchenu pariSuddhamaina maMdasamunu meerika mee bhujamula meeda mOyaka, iSraayaeleeyula raajaina daaveedu kumaaruDagu solomOnu kaTTiMchina maMdiramulO daani nuMchuDi, mee daevuDaina yehOvaakunu aayana janulaina iSraayaeleeyulakunu saeva jarigiMchuDi.

2దిన 35:4 ఇశ్రాయేలీయుల రాజైన దావీదు వ్రాసియిచ్చిన క్రమము చొప్పునను అతని కుమారుడైన సొలొమోను వ్రాసి ఇచ్చిన క్రమము చొప్పునను మీ మీ పితరుల యిండ్లకు ఏర్పాటైన వరుసలనుబట్టి మిమ్మును సిద్ధపరచుకొనుడి.

2dina 35:4 iSraayaeleeyula raajaina daaveedu vraasiyichchina kramamu choppunanu atani kumaaruDaina solomOnu vraasi ichchina kramamu choppunanu mee mee pitarula yiMDlaku aerpaaTaina varusalanubaTTi mimmunu siddhaparachukonuDi.

2దిన 35:5 జనుల ఆ యా భాగములకు లేవీయులకు కుటుంబములలో ఆ యా భాగములు ఏర్పాటగునట్లుగా మీరు పరిశుద్ధ స్థలమందు నిలిచి, వారి వారి పితరుల కుటుంబముల వరుసలనుబట్టి జనులైన మీ సహోదరులకొరకు సేవచేయుడి.

2dina 35:5 janula aa yaa bhaagamulaku laeveeyulaku kuTuMbamulalO aa yaa bhaagamulu aerpaaTagunaTlugaa meeru pariSuddha sthalamaMdu nilichi, vaari vaari pitarula kuTuMbamula varusalanubaTTi janulaina mee sahOdarulakoraku saevachaeyuDi.

2దిన 35:6 ఆప్రకారము పస్కా పశువును వధించి మిమ్మును ప్రతిష్ఠించుకొని, మోషేద్వారా యెహోవా యిచ్చిన ఆజ్ఞలను అనుసరించి, దానిని మీ సహోదరులకొరకు సిద్ధపరచుడి.

2dina 35:6 aaprakaaramu paskaa paSuvunu vadhiMchi mimmunu pratishThiMchukoni, mOshaedvaaraa yehOvaa yichchina aaj~nalanu anusariMchi, daanini mee sahOdarulakoraku siddhaparachuDi.

2దిన 35:7 మరియు యోషీయా తన స్వంత మందలో ముప్పది వేల గొఱ్ఱపిల్లలను మేకపిల్లలను మూడువేల కోడెలను అక్కడనున్న జనులకందరికి పస్కాపశువులుగా ఇచ్చెను.

2dina 35:7 mariyu yOsheeyaa tana svaMta maMdalO muppadi vaela go~r~rapillalanu maekapillalanu mooDuvaela kODelanu akkaDanunna janulakaMdariki paskaapaSuvulugaa ichchenu.

2దిన 35:8 అతని అధిపతులును జనులకును యాజకులకును లేవీయులకును మనఃపూర్వకముగా పశువులు ఇచ్చిరి. యెహోవా మందిరపు అధికారులైన హిల్కీయాయు, జెకర్యాయు, యెహీయేలును పస్కాపశువులుగా యాజకులకు రెండువేల ఆరువందల గొఱ్ఱలను మూడువందల కోడెలను ఇచ్చిరి.

2dina 35:8 atani adhipatulunu janulakunu yaajakulakunu laeveeyulakunu mana@hpoorvakamugaa paSuvulu ichchiri. yehOvaa maMdirapu adhikaarulaina hilkeeyaayu, jekaryaayu, yeheeyaelunu paskaapaSuvulugaa yaajakulaku reMDuvaela aaruvaMdala go~r~ralanu mooDuvaMdala kODelanu ichchiri.

2దిన 35:9 కొనన్యాయు, అతని సహోదరులైన షెమయాయు, నెతనేలును, లేవీయులలో నధిపతులగు హషబ్యాయు, యెహీయేలును యోజాబాదును పస్కాపశువులుగా లేవీయులకు అయిదువేల గొఱ్ఱలను ఐదువందల కోడెలను ఇచ్చిరి.

2dina 35:9 konanyaayu, atani sahOdarulaina shemayaayu, netanaelunu, laeveeyulalO nadhipatulagu hashabyaayu, yeheeyaelunu yOjaabaadunu paskaapaSuvulugaa laeveeyulaku ayiduvaela go~r~ralanu aiduvaMdala kODelanu ichchiri.

2దిన 35:10 ఈ ప్రకారము సేవ జరుగుచుండగా రాజాజ్ఞనుబట్టి యాజకులు తమ స్థలములోను లేవీయులు తమ వరుసలలోను నిలువబడిరి.

2dina 35:10 ee prakaaramu saeva jaruguchuMDagaa raajaaj~nanubaTTi yaajakulu tama sthalamulOnu laeveeyulu tama varusalalOnu niluvabaDiri.

2దిన 35:11 లేవీయులు పస్కాపశువులను వధించి రక్తమును యాజకులకియ్యగా వారు దాని ప్రోక్షించిరి. లేవీయులు పశువులను ఒలువగా

2dina 35:11 laeveeyulu paskaapaSuvulanu vadhiMchi raktamunu yaajakulakiyyagaa vaaru daani prOkshiMchiri. laeveeyulu paSuvulanu oluvagaa

2దిన 35:12 మోషే గ్రంథములో వ్రాయబడిన ప్రకారము జనుల కుటుంబముల విభాగము చొప్పున యెహోవాకు అర్పణగా ఇచ్చుటకు దహనబలి పశుమాంసమును యాజకులు తీసికొనిరి.

2dina 35:12 mOshae graMthamulO vraayabaDina prakaaramu janula kuTuMbamula vibhaagamu choppuna yehOvaaku arpaNagaa ichchuTaku dahanabali paSumaaMsamunu yaajakulu teesikoniri.

2దిన 35:13 వారు ఎడ్లనుకూడ ఆ ప్రకారముగానే చేసిరి. వారు విధిప్రకారము పస్కాపశు మాంసమును నిప్పుమీద కాల్చిరిగాని యితరమైన ప్రతిష్ఠార్పణలను కుండలలోను బొరుసులలోను పెనములలోను ఉడికించి జనులకందరికి త్వరగా వడ్డించిరి.

2dina 35:13 vaaru eDlanukooDa aa prakaaramugaanae chaesiri. vaaru vidhiprakaaramu paskaapaSu maaMsamunu nippumeeda kaalchirigaani yitaramaina pratishThaarpaNalanu kuMDalalOnu borusulalOnu penamulalOnu uDikiMchi janulakaMdariki tvaragaa vaDDiMchiri.

2దిన 35:14 తరువాత లేవీయులు తమకొరకును యాజకులకొరకును సిద్ధముచేసిరి. అహరోను సంతతివారగు యాజకులు దహనబలి పశుమాంసమును క్రొవ్వును రాత్రివరకు అర్పింపవలసివచ్చెను గనుక లేవీయులు తమ కొరకును అహరోను సంతతివారగు యాజకులకొరకును సిద్ధపరచిరి.

2dina 35:14 taruvaata laeveeyulu tamakorakunu yaajakulakorakunu siddhamuchaesiri. aharOnu saMtativaaragu yaajakulu dahanabali paSumaaMsamunu krovvunu raatrivaraku arpiMpavalasivachchenu ganuka laeveeyulu tama korakunu aharOnu saMtativaaragu yaajakulakorakunu siddhaparachiri.

2దిన 35:15 మరియు ఆసాపు సంతతివారగు గాయకులును, ఆసాపు హేమానులును, రాజునకు దీర్ఘదర్శియగు యెదూతూనును దావీదు నియమించిన ప్రకారముగా తమ స్థలమందుండిరి;

ద్వారములన్నిటియొద్దను ద్వారపాలకులు కనిపెట్టుచుండిరి. వారు తమచేతిలో పని విడిచి అవతలికి వెళ్లిపోకుండునట్లు వారి సహోదరులగు లేవీయులు వారికొరకు సిద్ధపరచిరి.

2dina 35:15 mariyu aasaapu saMtativaaragu gaayakulunu, aasaapu haemaanulunu, raajunaku deerghadarSiyagu yedootoonunu daaveedu niyamiMchina prakaaramugaa tama sthalamaMduMDiri; dvaaramulanniTiyoddanu dvaarapaalakulu kanipeTTuchuMDiri. vaaru tamachaetilO pani viDichi avataliki veLlipOkuMDunaTlu vaari sahOdarulagu laeveeyulu vaarikoraku siddhaparachiri.

2దిన 35:16 ఈ ప్రకారము రాజైన యోషీయా యిచ్చిన ఆజ్ఞనుబట్టి వారు పస్కాపండుగ ఆచరించి, యెహోవా బలిపీఠముమీద దహనబలులను అర్పించుటచేత ఆ దినమున ఏమియు లోపములేకుండ యెహోవా సేవ జరిగెను.

2dina 35:16 ee prakaaramu raajaina yOsheeyaa yichchina aaj~nanubaTTi vaaru paskaapaMDuga aachariMchi, yehOvaa balipeeThamumeeda dahanabalulanu arpiMchuTachaeta aa dinamuna aemiyu lOpamulaekuMDa yehOvaa saeva jarigenu.

2దిన 35:17 అక్కడనున్న ఇశ్రాయేలీయులు, ఆ కాలమందు పస్కాను పులియని రొట్టెల పండుగను ఏడు దినములు ఆచరించిరి.

2dina 35:17 akkaDanunna iSraayaeleeyulu, aa kaalamaMdu paskaanu puliyani roTTela paMDuganu aeDu dinamulu aachariMchiri.

2దిన 35:18 ప్రవక్తయగు సమూయేలు దినములు మొదలుకొని ఇశ్రాయేలీయులలో పస్కాపండుగ అంత ఘనముగా ఆచరింపబడి యుండలేదు. యోషీయాయు, యాజకులును, లేవీయులును, అక్కడనున్న యూదా ఇశ్రాయేలువారందరును, యెరూషలేము కాపురస్థులును ఆచరించిన ప్రకారము ఇశ్రాయేలు రాజులందరిలో ఒక్కడైనను పస్కాపండుగను ఆచరించి యుండలేదు.

2dina 35:18 pravaktayagu samooyaelu dinamulu modalukoni iSraayaeleeyulalO paskaapaMDuga aMta ghanamugaa aachariMpabaDi yuMDalaedu. yOsheeyaayu, yaajakulunu, laeveeyulunu, akkaDanunna yoodaa iSraayaeluvaaraMdarunu, yerooshalaemu kaapurasthulunu aachariMchina prakaaramu iSraayaelu raajulaMdarilO okkaDainanu paskaapaMDuganu aachariMchi yuMDalaedu.

2దిన 35:19 యోషీయా యేలుబడియందు పదునెనిమిదవ సంవత్సరమున ఈ పస్కాపండుగ జరిగెను.

2dina 35:19 yOsheeyaa yaelubaDiyaMdu padunenimidava saMvatsaramuna ee paskaapaMDuga jarigenu.

2దిన 35:20 ఇదంతయు అయిన తరువాత యోషీయా మందిరమును సిద్ధపరచినప్పుడు ఐగుప్తురాజైన నెకో యూఫ్రటీసు నదియొద్దనున్న కర్కెమీషుమీదికి దండెత్తి వెళ్లుచుండగా యోషీయా అతనిమీదికి బయలుదేరెను.

2dina 35:20 idaMtayu ayina taruvaata yOsheeyaa maMdiramunu siddhaparachinappuDu aigupturaajaina nekO yoophraTeesu nadiyoddanunna karkemeeshumeediki daMDetti veLluchuMDagaa yOsheeyaa atanimeediki bayaludaerenu.

2దిన 35:21 అయితే రాజైన నెకో అతనియొద్దకు రాయబారులను పంపి-- యూదారాజా నీతో నాకేమి? పూర్వమునుండి నాకు శత్రువులగువారిమీదికేగాని నేడు నీమీదికి నేను రాలేదు. దేవుడు త్వరచేయుమని నాకు ఆజ్ఞాపించెను గనుక దేవుడు నాతోకూడ ఉండి నిన్ను నశింపజేయకుండునట్లు ఆయన జోలికి నీవు రావద్దని చెప్పనాజ్ఞాపించెను.

2dina 35:21 ayitae raajaina nekO ataniyoddaku raayabaarulanu paMpi-- yoodaaraajaa neetO naakaemi? poorvamunuMDi naaku Satruvulaguvaarimeedikaegaani naeDu neemeediki naenu raalaedu. daevuDu tvarachaeyumani naaku aaj~naapiMchenu ganuka daevuDu naatOkooDa uMDi ninnu naSiMpajaeyakuMDunaTlu aayana jOliki neevu raavaddani cheppanaaj~naapiMchenu.

2దిన 35:22 అయినను యోషీయా అతనితో యుద్ధము చేయగోరి, అతనియొద్దనుండి తిరిగిపోక మారువేషము ధరించుకొని, యెహోవా నోటి మాటలుగా పలుకబడిన నెకో మాటలను వినక మెగిద్దో లోయయందు యుద్ధము చేయవచ్చెను.

2dina 35:22 ayinanu yOsheeyaa atanitO yuddhamu chaeyagOri, ataniyoddanuMDi tirigipOka maaruvaeshamu dhariMchukoni, yehOvaa nOTi maaTalugaa palukabaDina nekO maaTalanu vinaka megiddO lOyayaMdu yuddhamu chaeyavachchenu.

2దిన 35:23 విలుకాండ్రు రాజైన యోషీయామీద బాణములు వేయగా రాజు తన సేవకులను చూచి-- నాకు గొప్ప గాయము తగిలెను, ఇక్కడనుండి నన్ను కొనిపోవుడని చెప్పెను.

2dina 35:23 vilukaaMDru raajaina yOsheeyaameeda baaNamulu vaeyagaa raaju tana saevakulanu choochi--naaku goppa gaayamu tagilenu, ikkaDanuMDi nannu konipOvuDani cheppenu.

2దిన 35:24 కావున అతని సేవకులు రథము మీదనుండి అతని దింపి, అతనికున్న వేరు రథముమీద అతని ఉంచి యెరూషలేమునకు అతని తీసికొనివచ్చిరి. అతడు మృతిబొంది తన పితరుల సమాధులలో ఒకదానియందు పాతిపెట్టబడెను. యూదా యెరూషలేము వారందరును యోషీయా చనిపోయెనని ప్రలాపము చేసిరి.

2dina 35:24 kaavuna atani saevakulu rathamu meedanuMDi atani diMpi, atanikunna vaeru rathamumeeda atani uMchi yerooshalaemunaku atani teesikonivachchiri. ataDu mRtiboMdi tana pitarula samaadhulalO okadaaniyaMdu paatipeTTabaDenu. yoodaa yerooshalaemu vaaraMdarunu yOsheeyaa chanipOyenani pralaapamu chaesiri.

2దిన 35:25 యిర్మీయాయు యోషీయానుగూర్చి ప్రలాపవాక్యము చేసెను, గాయకులందరును గాయకురాండ్రందరును తమ ప్రలాపవాక్యములలో అతనిగూర్చి పలికిరి; నేటివరకు యోషీయానుగూర్చి ఇశ్రాయేలీయులలో ఆలాగు చేయుట వాడుక ఆయెను. ప్రలాపవాక్యములలో అట్టివి వ్రాయబడియున్నవి.

2dina 35:25 yirmeeyaayu yOsheeyaanugoorchi pralaapavaakyamu chaesenu, gaayakulaMdarunu gaayakuraaMDraMdarunu tama pralaapavaakyamulalO atanigoorchi palikiri; naeTivaraku yOsheeyaanugoorchi iSraayaeleeyulalO aalaagu chaeyuTa vaaDuka aayenu. pralaapavaakyamulalO aTTivi vraayabaDiyunnavi.

2దిన 35:26 యోషీయా చేసిన యితర కార్యములన్నిటినిగూర్చియు, యెహోవా ధర్మశాస్త్రవిధుల ననుసరించి అతడు చూపిన భయభక్తులనుగూర్చియు,

2dina 35:26 yOsheeyaa chaesina yitara kaaryamulanniTinigoorchiyu, yehOvaa dharmaSaastravidhula nanusariMchi ataDu choopina bhayabhaktulanugoorchiyu,

2దిన 35:27 అతడు చేసిన సమస్త క్రియలనుగూర్చియు ఇశ్రాయేలు యూదారాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది.


2dina 35:27 ataDu chaesina samasta kriyalanugoorchiyu iSraayaelu yoodaaraajula graMthamaMdu vraayabaDiyunnadi.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 dinavRttaaMtamulu

## adhyaayamu 36

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2దిన 36:1 అప్పుడు దేశపు జనులు యోషీయా కుమారుడైన యెహోయాహాజును స్వీకరించి యెరూషలేములో అతని తండ్రి స్థానమున అతనిని రాజుగా నియమించిరి.

2dina 36:1 appuDu daeSapu janulu yOsheeyaa kumaaruDaina yehOyaahaajunu sveekariMchi yerooshalaemulO atani taMDri sthaanamuna atanini raajugaa niyamiMchiri.

2దిన 36:2 యెహోయాహాజు ఏలనారంభించినప్పుడు ఇరువది మూడేండ్లవాడై యెరూషలేములో మూడు నెలలు ఏలెను.

2dina 36:2 yehOyaahaaju aelanaaraMbhiMchinappuDu iruvadi mooDaeMDlavaaDai yerooshalaemulO mooDu nelalu aelenu.

2దిన 36:3 ఐగుప్తు రాజు యెరూషలేమునకు వచ్చి అతని తొలగించి, ఆ దేశమునకు రెండువందల మణుగుల వెండిని రెండు మణుగుల బంగారమును జుల్మానాగా నిర్ణయించి

2dina 36:3 aiguptu raaju yerooshalaemunaku vachchi atani tolagiMchi, aa daeSamunaku reMDuvaMdala maNugula veMDini reMDu maNugula baMgaaramunu julmaanaagaa nirNayiMchi

2దిన 36:4 అతని సహోదరుడైన ఎల్యాకీమును యూదామీదను యెరూషలేముమీదను రాజుగా నియమించి, అతనికి యెహోయాకీము అను మారు పేరుపెట్టెను. నెకో అతని సహోదరుడైన యెహోయాహాజును పట్టుకొని ఐగుప్తునకు తీసికొనిపోయెను.

2dina 36:4 atani sahOdaruDaina elyaakeemunu yoodaameedanu yerooshalaemumeedanu raajugaa niyamiMchi, ataniki yehOyaakeemu anu maaru paerupeTTenu. nekO atani sahOdaruDaina yehOyaahaajunu paTTukoni aiguptunaku teesikonipOyenu.

2దిన 36:5 యెహోయాకీము ఏలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యెరూషలేములో పదకొండు సంవత్సరములు ఏలెను. అతడు తన దేవుడైన యెహోవా దృష్టికి చెడునడత నడచుటచేత

2dina 36:5 yehOyaakeemu aelanaaraMbhiMchinappuDu iruvadi yayidaeMDlavaaDai yerooshalaemulO padakoMDu saMvatsaramulu aelenu. ataDu tana daevuDaina yehOvaa dRshTiki cheDunaData naDachuTachaeta

2దిన 36:6 అతనిమీదికి బబులోనురాజైన నెబుకద్నెజరు వచ్చి అతని బబులోనునకు తీసికొనిపోవుటకై గొలుసులతో బంధించెను.

2dina 36:6 atanimeediki babulOnuraajaina nebukadnejaru vachchi atani babulOnunaku teesikonipOvuTakai golusulatO baMdhiMchenu.

2దిన 36:7 మరియు నెబుకద్నెజరు యెహోవా మందిరపు ఉపకరణములలో కొన్నిటిని బబులోనునకు తీసికొనిపోయి బబులోనులోనున్న తన గుడిలో ఉంచెను.

2dina 36:7 mariyu nebukadnejaru yehOvaa maMdirapu upakaraNamulalO konniTini babulOnunaku teesikonipOyi babulOnulOnunna tana guDilO uMchenu.

2దిన 36:8 యెహోయాకీము చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు హేయదేవతలను పెట్టుకొనుటనుగూర్చియు, అతని సకల ప్రవర్తననుగూర్చియు ఇశ్రాయేలు యూదారాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది. అతని కుమారుడైన యెహోయాకీను అతనికి బదులుగా రాజాయెను.

2dina 36:8 yehOyaakeemu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu haeyadaevatalanu peTTukonuTanugoorchiyu, atani sakala pravartananugoorchiyu iSraayaelu yoodaaraajula graMthamaMdu vraayabaDiyunnadi. atani kumaaruDaina yehOyaakeenu ataniki badulugaa raajaayenu.

2దిన 36:9 యెహోయాకీను ఏలనారంభించినప్పుడు ఎనిమిదేండ్లవాడై యెరూషలేములో మూడు నెలల పది దినములు ఏలెను. అతడు యెహోవా దృష్టికి చెడునడత నడిచెను

2dina 36:9 yehOyaakeenu aelanaaraMbhiMchinappuDu enimidaeMDlavaaDai yerooshalaemulO mooDu nelala padi dinamulu aelenu. ataDu yehOvaa dRshTiki cheDunaData naDichenu

2దిన 36:10 ఏడాదినాటికి, రాజైన నెబుకద్నెజరు దూతలను పంపి యెహోయాకీనును బబులోనునకు రప్పించి, అతని సహోదరుడైన సిద్కియాను యూదామీదను యెరూషలేము మీదను రాజుగా నియమించెను. మరియు అతడు రాజు వెంట యెహోవా మందిరములోని ప్రశస్తమైన ఉపకరణములను తెప్పించెను.

2dina 36:10 aeDaadinaaTiki, raajaina nebukadnejaru dootalanu paMpi yehOyaakeenunu babulOnunaku rappiMchi, atani sahOdaruDaina sidkiyaanu yoodaameedanu yerooshalaemu meedanu raajugaa niyamiMchenu. mariyu ataDu raaju veMTa yehOvaa maMdiramulOni praSastamaina upakaraNamulanu teppiMchenu.

2దిన 36:11 సిద్కియా యేలనారంభించినప్పుడు ఇరువది యొకటేండ్లవాడై యెరూషలేములో పదకొండు సంవత్సరములు ఏలెను.

2dina 36:11 sidkiyaa yaelanaaraMbhiMchinappuDu iruvadi yokaTaeMDlavaaDai yerooshalaemulO padakoMDu saMvatsaramulu aelenu.

2దిన 36:12 అతడు తన దేవుడైన యెహోవా దృష్టికి చెడునడత నడచుచు, ఆయన నియమించిన ప్రవక్తయైన యిర్మీయా మాట వినకయు, తన్ను తాను తగ్గించుకొనకయు ఉండెను.

2dina 36:12 ataDu tana daevuDaina yehOvaa dRshTiki cheDunaData naDachuchu, aayana niyamiMchina pravaktayaina yirmeeyaa maaTa vinakayu, tannu taanu taggiMchukonakayu uMDenu.

2దిన 36:13 మరియు దేవుని నామమునుబట్టి తనచేత ప్రమాణముచేయించిన నెబుకద్నెజరు రాజుమీద అతడు తిరుగుబాటు చేసెను. అతడు మొండితనము వహించి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వైపు తిరుగక తన మనస్సును కఠినపరచుకొనెను.

2dina 36:13 mariyu daevuni naamamunubaTTi tanachaeta pramaaNamuchaeyiMchina nebukadnejaru raajumeeda ataDu tirugubaaTu chaesenu. ataDu moMDitanamu vahiMchi iSraayaeleeyula daevuDaina yehOvaa vaipu tirugaka tana manassunu kaThinaparachukonenu.

2దిన 36:14 అదియుగాక యాజకులలోను జనులలోను అధిపతులగువారు, అన్యజనులు పూజించు హేయమైన విగ్రహములను పెట్టుకొని బహుగా ద్రోహులై, యెహోవా యెరూషలేములో పరిశుద్ధపరచిన మందిరమును అపవిత్రపరచిరి.

2dina 36:14 adiyugaaka yaajakulalOnu janulalOnu adhipatulaguvaaru, anyajanulu poojiMchu haeyamaina vigrahamulanu peTTukoni bahugaa drOhulai, yehOvaa yerooshalaemulO pariSuddhaparachina maMdiramunu apavitraparachiri.

2దిన 36:15 వారి పితరుల దేవుడైన యెహోవా తన జనులయందును తన నివాసస్థలమందును కటాక్షము గలవాడై వారియొద్దకు తన దూతలద్వారా వర్తమానము పంపుచు వచ్చెను. ఆయన

2dina 36:15 vaari pitarula daevuDaina yehOvaa tana janulayaMdunu tana nivaasasthalamaMdunu kaTaakshamu galavaaDai vaariyoddaku tana dootaladvaaraa vartamaanamu paMpuchu vachchenu. aayana

2దిన 36:16 పెందలకడ లేచి పంపుచువచ్చినను వారు దేవుని దూతలను ఎగతాళిచేయుచు, ఆయన వాక్యములను తృణీకరించుచు, ఆయన ప్రవక్తలను హింసించుచు రాగా, నివారింప శక్యముకాకుండ యెహోవా కోపము ఆయన జనులమీదికి వచ్చెను.

2dina 36:16 peMdalakaDa laechi paMpuchuvachchinanu vaaru daevuni dootalanu egataaLichaeyuchu, aayana vaakyamulanu tRNeekariMchuchu, aayana pravaktalanu hiMsiMchuchu raagaa, nivaariMpa SakyamukaakuMDa yehOvaa kOpamu aayana janulameediki vachchenu.

2దిన 36:17 ఆయన వారిమీదికి కల్దీయుల రాజును రప్పింపగా అతడు వారికి పరిశుద్ధ స్థలముగానున్న మందిరములోనే వారి యౌవనులను ఖడ్గముచేత సంహరించెను. అతడు యౌవనులయందైనను, యువతులయందైనను, ముసలివారియందైనను, నెరసిన వెండ్రుకలుగల వారియందైనను కనికరింపలేదు. దేవుడు వారినందరిని అతని చేతికప్పగించెను.

2dina 36:17 aayana vaarimeediki kaldeeyula raajunu rappiMpagaa ataDu vaariki pariSuddha sthalamugaanunna maMdiramulOnae vaari yauvanulanu khaDgamuchaeta saMhariMchenu. ataDu yauvanulayaMdainanu, yuvatulayaMdainanu, musalivaariyaMdainanu, nerasina veMDrukalugala vaariyaMdainanu kanikariMpalaedu. daevuDu vaarinaMdarini atani chaetikappagiMchenu.

2దిన 36:18 మరియు బబులోనురాజు పెద్దవేమి చిన్నవేమి దేవుని మందిరపు ఉపకరణములన్నిటిని, యెహోవా మందిరపు నిధులలోనిదేమి రాజు నిధులలోనిదేమి అధిపతుల నిధులలోనిదేమి, దొరకిన ద్రవ్యమంతయు బబులోనునకు తీసికొనిపోయెను.

2dina 36:18 mariyu babulOnuraaju peddavaemi chinnavaemi daevuni maMdirapu upakaraNamulanniTini, yehOvaa maMdirapu nidhulalOnidaemi raaju nidhulalOnidaemi adhipatula nidhulalOnidaemi, dorakina dravyamaMtayu babulOnunaku teesikonipOyenu.

2దిన 36:19 అదియుగాక కల్దీయులు దేవుని మందిరమును తగులబెట్టి, యెరూషలేము ప్రాకారమును పడగొట్టి, దానియొక్క నగరులన్నిటిని కాల్చివేసిరి. దానిలోని ప్రశస్తమైన వస్తువులన్నిటిని బొత్తిగా పాడుచేసిరి.

2dina 36:19 adiyugaaka kaldeeyulu daevuni maMdiramunu tagulabeTTi, yerooshalaemu praakaaramunu paDagoTTi, daaniyokka nagarulanniTini kaalchivaesiri. daanilOni praSastamaina vastuvulanniTini bottigaa paaDuchaesiri.

2దిన 36:20 ఖడ్గముచేత హతులు కాకుండ తప్పించుకొనిన వారిని అతడు బబులోనునకు తీసికొనిపోయెను. రాజ్యము పారసీకులదగువరకు వారు అక్కడనే యుండి అతనికిని అతని కుమారులకును దాసులైరి.

2dina 36:20 khaDgamuchaeta hatulu kaakuMDa tappiMchukonina vaarini ataDu babulOnunaku teesikonipOyenu. raajyamu paaraseekuladaguvaraku vaaru akkaDanae yuMDi atanikini atani kumaarulakunu daasulairi.

2దిన 36:21 యిర్మీయాద్వారా పలుకబడిన యెహోవా మాట నెరవేరుటకై విశ్రాంతిదినములను దేశము అనుభవించువరకు ఇది సంభవించెను. దేశము పాడుగానున్న డెబ్బది సంవత్సరముల కాలము అది విశ్రాంతిదినముల ననుభవించెను.

2dina 36:21 yirmeeyaadvaaraa palukabaDina yehOvaa maaTa neravaeruTakai viSraaMtidinamulanu daeSamu anubhaviMchuvaraku idi saMbhaviMchenu. daeSamu paaDugaanunna Debbadi saMvatsaramula kaalamu adi viSraaMtidinamula nanubhaviMchenu.

2దిన 36:22 పారసీక దేశపు రాజైన కోరెషు ఏలుబడియందు మొదటి సంవత్సరమున యిర్మీయాద్వారా పలుకబడిన తన వాక్యమును నెరవేర్చుటకై యెహోవా పారసీకదేశపు రాజైన కోరెషు మనస్సును ప్రేరేపింపగా అతడు తన రాజ్యమందంతటను చాటించి వ్రాతమూలముగా ఇట్లు ప్రకటన చేయించెను

2dina 36:22 paaraseeka daeSapu raajaina kOreshu aelubaDiyaMdu modaTi saMvatsaramuna yirmeeyaadvaaraa palukabaDina tana vaakyamunu neravaerchuTakai yehOvaa paaraseekadaeSapu raajaina kOreshu manassunu praeraepiMpagaa ataDu tana raajyamaMdaMtaTanu chaaTiMchi vraatamoolamugaa iTlu prakaTana chaeyiMchenu

2దిన 36:23 పారసీకదేశపు రాజైన కోరెషు ఆజ్ఞాపించునదేమనగా ఆకాశమందలి దేవుడైన యెహోవా లోకమందున్న సకలజనములను నా వశముచేసి, యూదా దేశమందున్న యెరూషలేములో తనకు మందిరమును కట్టించుమని నాకు ఆజ్ఞ ఇచ్చియున్నాడు; కావున మీలో ఎవరు ఆయన జనులైయున్నారో వారు బయలుదేరవచ్చును; వారి దేవుడైన యెహోవా వారికి తోడుగా నుండునుగాక.

2dina 36:23 paaraseekadaeSapu raajaina kOreshu aaj~naapiMchunadaemanagaa aakaaSamaMdali daevuDaina yehOvaa lOkamaMdunna sakalajanamulanu naa vaSamuchaesi, yoodaa daeSamaMdunna yerooshalaemulO tanaku maMdiramunu kaTTiMchumani naaku aaj~na ichchiyunnaaDu; kaavuna meelO evaru aayana janulaiyunnaarO vaaru bayaludaeravachchunu; vaari daevuDaina yehOvaa vaariki tODugaa nuMDunugaaka.